14-08Pg1exHMNWJQE.qxd:14-08Pg1exHMNWJQE.qxd 1/1/02 8:10 AM Page 1

ఆదివారం గత వారం రోజుల్లో జరిగిన విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,
14-8-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 194 పేజీలు: 16 వెల: 6.50

## ట్రంప్, మోడీ మధ్య త్వరలో చర్చలు

5లో

## బ్రిటన్ జైళ్ల నుంచి 26 వేల మంది ఖైదీలు విడుదల



# జల విలయం

- ఎడతెగని భారీ వర్షాలతో నగరాలన్నీ సాగరాలే.. • పల్లెలు, పట్టణాల్లో దారులన్నీ గోదారులే • వరదముంపుతో కకావికలం • నిండుకుండల్లా జలాశయాలు • దాదాపు అన్ని ప్రాంతాల్లో 10 నుంచి 25 సెం.మీ. వర్షపాతం • స్కూళ్లు, ఆఫీసులు బంద్ • స్తంభించిన జనజీవనం

బుధవారం ప్రకాశం బ్యారేజి వద్ద వరద నీటితో ఉప్పొంగుతున్న కృష్ణమ్మ

## నదులు పరవళ్లు

ఉమ్మడి రాయలసీమ జిల్లాల్లో వర్షాలు జోరుగా కురుస్తున్నాయి. వైఎస్సార్ కడప జిల్లాలో వానలు దంచికొడుతున్నాయి. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు పెన్నా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. సిద్ధవట వద్ద నది పరవళ్లు తొక్కుతోంది. కొంతకాలంగా వర్షాభావంతో ఎడారిని తలపించిన పెన్నానది ఒక్కసారిగా జలకళను సంతరించుకుంది. క్రమంగా నీటిమట్టం పెరుగుతోంది. వైఎస్సార్ కడప జిల్లాలో జలపాతాలు సవ్వడి చేస్తున్నాయి. కొండాపురం మండలం చామలూరు వద్ద బాలప్పకోన సమీపంలోని ఎర్రమలకొండల పైనుంచి దిగువకు నీరు దూకుతూ కనువిందు చేస్తోంది. చుట్టూ దట్టమైన అడవి మధ్యలో ఎత్తైన కొండపై నుంచి సుమారు 30 అడుగుల కిందికి పాలనురగలా పడుతోంది. దాదాపు ఆరేళ్ల తర్వాత జలపాతం కనువిందు చేయడంతో దానిని తిలకించేందుకు >>2



శ్రీశైలం ప్రాజెక్టు 7 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్న దృశ్యం



బుధవారం నాగార్జునసాగర్ అన్ని గేట్లు ఎత్తివేసిన దృశ్యం

## విజయవాడలో ముగ్గురు మృతి

### మృతుల్లో టిడిపి నేత మధు

### వర్షపు నీటిలో మునిగిన వేల ఎకరాల పంట

### గుంటూరు,పల్నాడు,ఒంగోలు, ఉభయ గోదావరి కర్నూలు జిల్లాలో భారీ వర్షాలు

### పొంగుతున్న బుడమేరు, ప్రకాశం బ్యారేజీకి భారీగా చేరుతున్న వరద నీరు

## వచ్చే 24 గంటల్లో అతి భారీ వర్షాలు

**విజయవాడ,ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ద్రోణితో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షం కురుస్తోంది. భారీ వర్షానికి వాగులు, వంకలు పొంగిపొర్లి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. జలాశయాలు నిండుకుండలా మారాయి. ప్రాజెక్టులకు వరద ప్రవాహం పెరగడంతో గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. వేల ఎకరాల్లో పొలాలు నీటమునిగాయి. పొలాలను చూసి రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. విజయవాడలో గత అర్ధరాత్రి కురుస్తున్న వర్షానికిలోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కు కున్నాయి. వర్ష ప్రభావంతో రెండు చోట్ల ఇద్దరు మృతి చెందారు. రాత్రిపూట వర్షం >>2



నీట మునిగిన పంటపొలాలు

## వరద ముంపులో విజయవాడ



విజయవాడలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తుండటంతో.. కృష్ణా నది, బుడమేరు పొంగిపొర్లుతున్నాయి. ఈ నేపథ్యంలో.. కృష్ణా నది, బుడమేరు పరివాహక ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్చరించారు. ఫ్లడ్ అలర్ట్ జారీ చేసి, లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఇక, భారీ వర్షాల కారణంగా అచ్చంపేటమాదిపాడు రహదారిపైకి వరద నీరు వచ్చి చేరింది. దీంతో అమరావతి విజయవాడ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ఏలూరు, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, బాపట్ల, పల్నాడు, గుంటూరు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తాజా బులిటిన్‌లో తెలిపింది.

## రేపటినుంచే మహిళలకు ఉచిత బస్సు



### 'స్త్రీశక్తి' పథకానికి శ్రీకారం

### 'వార్త'తో రాష్ట్ర రవాణా మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**కడప, ఆగస్టు 13, ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఉచిత బస్సు ప్రయాణానికి రేపటి నుండి శ్రీకారం చుట్టనుంది. ఎన్నికల హామీల్లో భాగంగా సూపర్‌సిక్స్ పథకంలో భాగంగా స్త్రీశక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నారు. ఉచిత ప్రయాణం మహిళలకు వరంగా చెప్పవచ్చు. దేశంలోనే రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఇతర రాష్ట్రాల కంటే ఆదర్శంగా ఉంటుంది. మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసే స్త్రీ శక్తి పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రారంభించనున్నామని ఈ పథకాన్ని పరిశీలన ద్వారా మరింత అధ్యయనం చేసి ఇంకా మంచి ఏర్పాట్లు చేయాలన్నది రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ఉద్దేశం అని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వార్తకు తెలిపారు. రోడ్డు రవాణా సంస్థకు 11,495 బస్సులు ఉన్నాయి ఇందులో ఆర్టీసికి సంబంధించి 8716 >>2



బుధవారం విజయవాడలో విద్యుత్ అధికారులతో సమీక్ష జరుపుతున్న సిఎం చంద్రబాబు

### విద్యుత్ రంగంలో స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు

### రెన్యువబుల్ ఎనర్జీలో వ్యయం తగ్గింపే కీలకం

### వినియోగదారులపై భారం వేయకుండా ప్రత్యామ్నాయ ఆదాయానికి మార్గాలు: సిఎం చంద్రబాబు

## గ్రీన్ ఎనర్జీ కారిడార్‌గా ఏపి

### 8.9% పెరగనున్న విద్యుత్ వినియోగం

**విజయవాడ ఆగస్టు 13,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రీన్ ఎనర్జీ కారిడార్ గా ఏపీని తీర్చిద్దిద్దేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకీ మారుతున్న డైనమిక్స్‌కు అనుగుణంగా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలుఉండాలని సిఎం స్పష్టం చేశారు. బుధవారం సిఎం క్యాంపు కార్యాలయంలో విద్యుత్ సరఫరా పరిస్థితి, విద్యుత్ ప్రాజెక్టులు, పెట్టుబడులు, విద్యుత్ ఛార్జీల భారం తగ్గింపు తదితర అంశాలపై సిఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు ఆ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సిఎస్ కె.విజయానంద్, ఎపి ట్రాన్స్ కో, జెన్ కో అధికారులు హాజరయ్యారు. ప్రస్తుతం పునరుత్పాదక విద్యుత్ వేగంగా విస్తరించి జనజీవనంలోకి వచ్చేసిందని.. ఇక భవిష్యత్ అంతా గ్రీన్ ఎనర్జీదేనని సిఎం స్పష్టం చేశారు. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిలో వ్యయం ఎలా తగ్గించాలన్న అంశంపై అధ్యయనం చేసి ప్రజలకు ఆ ప్రయోజనాలను అందించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వచ్చే రెండు మూడేళ్లలో రాష్ట్రంలో విద్యుత్ వినియోగం మరో 8.9 శాతం మేర పెరిగే అవకాశముందన్న సిఎం అందుకు అనుగుణంగా గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేసేలా ప్రణాళికలు చేసుకోవాలన్నారు. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాంటి సాంకేతికతను వినియోగించి గ్రీన్ ఎనర్జీలో అతితక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి చేసే మార్గాలను అన్వేషించాలని అన్నారు.

మరోవైపు రాష్ట్రంలోని వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల భారం మోపేందుకు వీల్లేదని సీఎం అధికారులకు తేల్చిచెప్పారు. నాన్ టారిఫ్ ఆదాయ మార్గాలను అన్వేషించాలని సూచించారు. ప్రస్తుతం ఎపి ట్రాన్స్‌కోవేసిన ఫైబర్ ఆప్టిక్ నెట్వర్క్‌ను లీజుకు ఇవ్వటం >>2

## విజయవాడలోనే స్వాతంత్ర్య వేడుకలు

### ఇందిరాగాంధీ క్రీడా మైదానంలో ఘనంగా ఏర్పాట్లు

**విజయవాడ,ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో రాష్ట్ర స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుగుతున్నాయి.తొలుత వీటిని ఎపి సచివాలయం వెనుక ప్రదేశంలో నిర్వహించాలని భావించారు.అక్కడ వేడుకల నిర్వహణకు అనుకున్న అనుకూలత లేకపోవడంతో ప్రతి ఏడాది మాదిరిగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను విజయవాడ ఇందిరాగాంధీ నగరపాలకసంస్థ క్రీడామైదానంలో జరుగుతాయి.ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు చేపట్టిన తుది ఏర్పాట్లను ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జిల్లా కలెక్టర్ డా.జి లక్ష్మీశ నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబుతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15వ తేది శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించేందుకు >>2



బుధవారం సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం భేటీ అయిన దృశ్యం

## జిల్లాల పేర్ల మార్పుపై సెప్టెంబర్ 15కు నివేదిక

### మంత్రుల బృందం నిర్ణయం

**విజయవాడ.ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** జిల్లా, మండల, గ్రామాల పేర్లు, సరిహద్దుల మార్పులపై వచ్చే నెల 15 తేదీ నాటికి తమ నివేదిక సిఎం చంద్రబాబుకు సమర్పించాలని మంత్రుల బృందం (జిఒఎం) నిర్ణయించింది. రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తోపాటు ఏడుగురు మంత్రులతో ఏర్పాటైన జిఒఎం తొలిసారిగా బుధవారం వెలగపూడిలోని సచివాలయంలో భేటి అయ్యింది. ఈ సమావేశానికి మంత్రి అనగానితోపాటు మంత్రులు పి.నారాయణ, వంగలపూడి అనిత, బిసి జనార్ధన్ రెడ్డి, నిమ్మల రామానాయుడు, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్ తోపాటు రెవెన్యూ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. డిసెంబర్ 31లోగా జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పుల ప్రక్రియ మొత్తంగా ముగించాల్సి ఉన్నందున జిఒఎం తన నివేదికను సెప్టెంబర్ 15వ తేదీ నాటికి సిఎం చంద్రబాబు నాయుడుకి అందజేస్తుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. గత ప్రభుత్వం జిల్లాల పునర్వ్యభజన సక్రమంగా చేయని కారణంగా ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, వాటన్నింటిని సరిచేసేందుకే జిఒఎంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈనెల 29, 30 తేదీల్లో మంత్రుల బృందం రెండు గ్రూపులుగా ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో పర్యటిస్తుందని, ఆ సమయంలో ప్రజాప్రతినిధులు, ప్రజల నుండి వినతులు స్వీకరిస్తామని చెప్పారు. >>2

## ఏదీ ప్రజాస్వామ్యం?

### రేవంత్ ద్వారా చంద్రబాబుతో టచ్‌లో ఉన్న రాహుల్

### రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదనడానికి పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలే ఉదాహరణ: మాజీ సిఎం జగన్



**విజయవాడ,ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కనిపించడం లేదని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆరోపించారు. స్థానిక వైఎస్సా ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ అందుకు మంగళవారం పులివెందుల, ఒంటిమిట్టలో జరిగిన ఉపఎన్నికలు ప్రత్యక్ష ఉదాహరణ అన్నారు.రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా పోలింగ్ బూత్‌ల్లో పార్టీకి సంబంధించిన ఏజెంట్ లేకుండా ఎన్నికలు నిర్వహించారన్నారు. వైయస్సార్సీ ప్రతిపక్ష పార్టీ. అయినా నిన్నటి ఎన్నికల్లో పోలింగ్ బూత్‌ల్లో మా పార్టీ ఏజెంట్లను తరిమేశారు.

పోలీసుల ప్రోద్భలంతో, బూత్‌ల్లోకి ఏజెంట్లను పోనివ్వలేదు. మా పార్టీ పోలింగ్ ఏజెంట్ల వద్ద ఉన్న ఫామ్-12 లను టిడిపి వారు, పోలీసులు లాక్కుని చింపేశారు. గతంలోఎక్కడా అలా జరగలేదు. ఆ స్థాయిలో ప్రజాస్వామ్యం దిగజారిపోవడం చరిత్రలో చూసి ఉండమన్నారు.

ప్రతి బూత్‌కు సంబంధించిన వెబ్ కాస్టింగ్ వైయస్సార్సీ అభ్యర్థులకు ఇచ్చే ధైర్యంఉందా? అలాగే పోలింగ్ బూత్ ఆవరణల్లో సిసి ఫుటేజ్ బయట పెడతారా? ఆ ధైర్యం ఉందా?ఎవరెవరు బయటి నుంచి వచ్చి, పోలింగ్‌బూత్‌లు ఆక్రమించి దొంగ ఓట్లు వేశారనేది మీకు చూపుతామన్నారు. ఎంత దారుణంగా నిన్నటి ఎన్ని >>2

14-08pg2exHMNWJQE.qxd:14-08pg2exHMNWJQE.qxd 1/1/02 7:54 AM Page 1





బుధవారం న్యూఢిల్లీలో సింగపూర్ డిప్యూటీ పిఎం కిమ్‌యాంగ్ నాయకత్వంలో ప్రతినిధి బృందం రాష్ట్రపతి ముర్ముతో భేటీ అయిన దృశ్యం

# జల విలయం

>> కురవడంతో సరిగా కనిపించక కొత్తపేట కోమలవిలాస్ సెంటర్‌లో నిర్మాణం కోసం తీసిన గుంతలో టీడీపీ నాయకుడు మధు పడిపోయారు. కేకలు వేయడంతో గమనించిన స్థానికులు అతడిని బయటకు లాగారు. మధును ఇంటికి తరలించిన తర్వాత వాంతులు కావడంతో ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మధు మృతి చెందారు. వర్షాలకు లయోలా కాలేజ్ దగ్గర మురుగుకాలువలో పడి మరో వ్యక్తి మృతి చెందాడు. మరో వ్యక్తి చెట్టు వానలకు చెట్టు కూలిపడటంతో మృతి చెందాడు. వన్‌టౌన్ పాతబస్తీ, కొత్తపేట, కేబిఎన్ కళాశాల, బెజ్జల మెడ తదితర ప్రాంతాలు జలమయం అయ్యాయి. నడుం లోతు నీరు కారణంగా ద్విచక్ర వాహనాల కొన్ని మరమ్మతులకు గురయ్యాయి. విద్యాదపురం బస్టాండులోకి బాగా వర్షం నీరు వచ్చి నిలిచిపోయింది. గుణదల పెద్ద వంతెన వద్ద వరద నీరుతోపాటు బుడమేరు నీరు కూడా చేరి ప్రవహిస్తోంది. రాత్రంతా ఎడతెరిపి లేకుండా వాన కురవడంతో పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం తడిసి ముద్దయింది. దాచేపల్లి, మాచవరం మండలాల్లో వాన ప్రభావం ఎక్కువగా ఉంది. రోడ్లన్నీ జలమయమయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో మోకాళ్ల లోతు నీళ్లు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దాచేపల్లి నుంచి మాదినపాడు, అగ్రహారం కొత్తూరు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. శంకరాపురం, బట్రుపాలెం, కాట్రపాడు గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. చర్లగుడిపాడు వద్ద నల్లవాగు ఉధృతికి వాహనదారులు అవస్థలు పడుతున్నారు. వచ్చే 2 రోజుల్లో పల్నాడు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. మాచవరం మండలంలోనూ వర్షం బీభత్సం సృష్టించింది. పొలాలను వరద నీరు ముంచెత్తింది. రోడ్లపై పెద్ద ఎత్తున నీరు ప్రవహించడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ద్రోణితో గుంటూరు జిల్లాలో మంగళవారం రాత్రి నుంచి భారీ వర్షం కురుస్తోంది. మంగళగిరిలో కురిసిన భారీ వర్షానికి టిడ్కో ఇళ్లు నీటమునిగాయి. మంగళగిరి ఎన్నారై ఆసుపత్రి కూడలి వద్ద రహదారిపై వరదనీరు ప్రవహిస్తుండటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. తుళ్లూరు మండలం పెదపరిమి వద్ద కోటేళ్లవాగు పొంగి ప్రవహిస్తోంది. లాం వద్ద కొండవీటి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో గుంటూరుతాడికొండ మధ్య రాకపోకలకు అంతరాయంఏర్పడింది. దుగ్గిరాల, తెనాలి, కొల్లిపర మండలాల పరిధిలో పంటపొలాల్లోకి వరదనీరు చేరింది. అమరావతి రాజధాని ప్రాంతంలోపాటు చుట్టుపక్కలున్న మంగళగిరి, తాడికొండ, పెదపరిమి, నీరుకొండ ప్రాంతాల్లో ఎక్కడికక్కడ వర్షపు నీరు నిలిచిపోయింది. మంగళవారం అర్ధరాత్రి కురిసిన వర్షంతో రాజధాని కోసం కొత్తగా ఆమోదించిన పెద్దమద్దూరు, ప్రతిపాదిత మోతడక, నిడుముక్కల ప్రాంతాల్లో వాగులు పొంగుతున్నాయి. ఎద్దువాగు పొంగడంతో అమరావతి విజయవాడ, కొట్టేళ్లవాగు, కొండవీటివాగు పొంగడంతో గుంటూరు తాడికొండ అమరావతి మధ్య రాకపోకలు నిలిచాయి. జాతీయ రహదారిపై కాజ టోల్‌గేట్ వద్ద నీరు నిలిచి రాకపోకలు తీవ్ర అంతరాయం కలిగింది. మంగళగిరి టిక్కో కాలనీ నీటమునిగింది. విజయవాడ దగ్గర బుడమేరులోకి నీరురావడంతో కట్టపక్కన ఉంటున్న ఇళ్లలోకి నీరు వచ్చి చేరింది. ఉండవల్లిలో వరిపొలాలు నీటమునిగాయి. ఇబ్రహీంపట్నంలో పలుకాలనీల్లో అడుగుమేర నీరొచ్చింది. బుధవారం అర్ధరాత్రికి మరింత నీరొచ్చి చేరే ప్రమాదం ఉంది. మరోవైపు రాజధానిలోకి వచ్చి చేరే నీరు బయటకు వెళ్లే కాలువల్లో అడ్డంకులు ఏర్పడ్డాయి. జాతీయ రహదారితోపాటు, 8,9,10,11 రోడ్లపై వంతెనల నిర్మాణాల సమయంలో కాలువలుపూడిపోయాయి. వాటిని సరిచేయలేదు. వెంకటపాలెం సమీపంలో జాతీయ రహదారి నిర్మాణ సమయంలో పాలవాగు వంతెన వద్ద కాలువ పూడుకుపోయింది. దీన్ని క్లియర్ చేయలేదు. కొండవీటివాగు నుండి వచ్చే నీరుకూడా ఇదే మార్గంనుండి బయటకు వెళ్లాల్సి ఉంటుంది. మార్గం లేకపోవడంతో నీరు నిలిచిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం

## 48 గంటల్లో ఉత్తరాంధ్ర దక్షిణ ఒడిశా మీదుగా కదిలే అవకాశం

**విజయవాడ,ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** కడప జిల్లాలోని గండికోట జలాశయం నిండుకుండలా మారింది. గండికోట జలాశయానికి 12,500 క్యూసెక్కుల కృష్ణా జలాలు వస్తున్నాయి. గండికోట పూర్తిస్థాయి నీటిమట్టం 26 టీఎంసీలు కాగా ప్రస్తుతం 20 టీఎంసీలుగా కొనసాగుతోంది. గండికోట నుంచి రెండు గేట్లు ద్వారా 7,500 క్యూసెక్కులను మైలవరం రిజర్వాయర్‌కు పంపుతున్నారు. మైలవరం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 6.5 టీఎంసీలు కాగా ప్రస్తుతం 6 టీఎంసీలకు చేరింది. మైలవరం జలాశయం నుంచి పెన్నా నదికి 7,500 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ఎగువన కురుస్తున్న వర్షాలకు పెద్దముడియం మండలంలో కుందూనది వంతెనపై 2 అడుగుల వరద ప్రవహిస్తోంది. కుందూనది ఉధృతంగా ప్రవహిస్తుండడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. నెమళ్లదిన్నె వద్ద నీటిలోకి దిగకుండా అధికారులు చర్యలు చేపట్టారు. భారీ వర్షాలకు నీటి వనరులు జలకళ సంతరించుకున్నాయి. జలాశయాలు నిండుకుండలా మారాయి. ప్రాజెక్టులకు వరద ప్రవాహం పెరగడంతో గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజ్‌కి వరద కొనసాగుతోంది.

ప్రకాశం బ్యారేజ్ ఇన్‌ఫ్లో 2లక్షల77వేల688 క్యూసెక్కులుగా ఉంది. బ్యారేజ్ 40 గేట్లను 7 అడుగుల మేర ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. మరో 30 గేట్లను 6 అడుగుల మేర ఎత్తి నీటిని కిందికి వదులుతున్నారు. ప్రకాశం బ్యారేజ్ ఔట్ ఫ్లో 2లక్షల72వేల750 క్యూసెక్కులు. ప్రకాశం బ్యారేజ్ నుంచి కాల్వలకు 4వేల938 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఎగువ పరివాహక ప్రాంతాల నుంచి శ్రీశైలం ప్రాజెక్ట్ కు భారీగా వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల, సుంకేశుల నుంచి శ్రీశైలానికి లక్షా 66 వేల 957 క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తోంది. దీంతో శ్రీశైలం ప్రాజెక్ట్ 6 గేట్లను 10 అడుగుల మేర పైకెత్తి నీటిని విడుదల చేస్తున్నారు. స్పిల్ వే నుంచి లక్షా 62 వేల 942 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. శ్రీశైలం ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుత నీటిమట్టం 883 అడుగులుగా నమోదైంది. శ్రీశైలం ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి నిల్వ 215.807 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటినిల్వ 204.35 టీఎంసీలుగా ఉంది. కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో ముమ్మరంగా విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. ఎగువన కురుస్తున్న వర్షాలు, ప్రాజెక్టుల నుంచి వచ్చి చేరుతున్న వరదతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిండుకుండలా మారింది. ప్రాజెక్టు 26 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# సెప్టెంబర్ 15కు నివేదిక

>> ఇప్పటికే ప్రభుత్వం వద్దకు వచ్చిన అనేక సూచనలపై చర్చించామని, రానున్న కాలంలోనూ వినతులు స్వీకరించి వాటన్నింటినీ క్రోడీకరించి సెప్టెంబర్ 15వ తేదీ నాటికే నివేదికను సిఎంకు అందజేస్తామని చెప్పారు. ప్రజలు ఇప్పటి నుండే కలెక్టర్లకు తమ వినతులను ఇవ్వొచ్చునని, వినతులు ఇచ్చేందుకు సెప్టెంబర్ 2 అఖరు తేదీ అని చెప్పారు. జిల్లా, డివిజన్, మండల, గ్రామాల పేర్లు, సరిహద్దుల మార్పులతోపాటు కొత్త జిల్లాల ఏర్పాటు అంశాన్ని కూడా జిఒఎం పరిశీలిస్తుందని చెప్పారు. అయితే నియోజకవర్గాలతో జిఒఎంకు సంబంధం లేదని, వాటి జోలికి పోవడం లేదని అన్నారు. పరిపాలనా సౌలభ్యం, ప్రజలకు అందుబాటులో ఉండటం, ప్రభుత్వానికి ఆదాయం పెరగడం లక్ష్యంగా తమ సూచనలు ఉంటాయని చెప్పారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా కేంద్రాలతో పాటు గిరిజనులకు అందుబాటులో ఉండేవిధంగా రెండు గిరిజన ప్రాంతాలను కూడా మంత్రుల బృందం పర్యటించి వారి నుండి అభిప్రాయాలు తీసుకుంటుందని చెప్పారు.

**ప్రజల నుండి వినతులు**

జిఒఎం సమావేశం జరుగుతూ ఉండగానే దాదాపు 15 మంది జిల్లా, మండల, గ్రామాల పేర్లు, సరిహద్దుల మార్పుపై మంత్రుల బృందానికి తమ వినతులను సమర్పించారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ గుంటూరు లేదా పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా పేరు పెట్టాలని వినతి పత్రం సమర్పించారు. అలాగే చీరాల నుండి వచ్చిన కొందరు బాపట్ల జిల్లా కేంద్రాన్ని చీరాలకు మార్చాలని, బాపట్ల జిల్లాకు దుగ్గిరాల గోపాల క్రిష్ణయ్య పేరు పెట్టాలని కోరారు. శ్రీకాకుళం జిల్లా మురపాక నుండి వచ్చిన బిఎస్ నాయుడుతోపాటు ఆ గ్రామస్తులు తమ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని కోరారు. క్రిష్ణా జిల్లా మడిచర్ల గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ మరియు ఆ గ్రామ ప్రజలు తమ గ్రామాన్ని బాపులపాడు మండలం నుండి తీసేసి నూజివీడు మండలంలో గానీ, ముసునూరు మండలంలో గానీ కలపాలని కోరారు.

# మహిళలకు ఉచిత బస్సు

>> బస్సులు,అద్దె బస్సులు ఈ 2779 ఉన్నాయి.ఈ బస్సుల ద్వారా ఆర్టీసీకి ఏడాదికి7176 కోట్ల ఆదాయం వస్తుంది. సగటున రోజుకు ఆర్టీసీకి 15 కోట్లు ఆదాయం వస్తుంది. ప్రతిరోజు ఆర్టిసి 33.55 లక్షల మంది ప్రయాణికులను గమ్యాన్ని చేరుస్తోంది. 38.59 కిలోమీటర్ల పరిధిలో ఆర్టీసీకి నెట్వర్క్ ఉందని మంత్రి స్పష్టం చేశారు. ప్రతిరోజు 14,123 గ్రామాలకు ఆర్టీసీ బస్సు సర్వీసులు నడుపుతోందన్నారు. ప్రతి బస్సులో ఆక్యుపెన్సి రేట్ 73.67 శాతం. అయితే ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేసిన తర్వాత ఈ రేటు ఏ మేరకు పెరుగుతుందో పరిశీలించాల్సి ఉందని మంత్రి పేర్కొన్నారు. అంతేకాకుండా రద్దీకి అనుగుణంగా బస్సులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే ఎలక్ట్రికల్ బస్సులు అదనంగా తీసుకోవాలని నిర్ణయించాం. రద్దీకి అనుగుణంగా దాదాపు 1500 మంది డ్రైవర్లను పిలిచిన వెంటనే డ్యూటీకి వచ్చేలా ఏర్పాటు చేసేందుకు టెండర్లు పిలిచేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు మంత్రి మండిపల్లి తెలిపారు. పరిస్థితిని బట్టి మహిళకు మరింత మెరుగైన సేవలు ఆర్టీసీ ద్వారా ఉచితంగా అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రధాన లక్ష్యమని తెలిపారు. రద్దీకి అనుగుణంగా మహిళలకు ఆర్టీసీ డిపోల్లో కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు ఉచిత మహిళల ప్రయాణం ద్వారా ఆర్థికంగా ప్రతి ఏటా 2400 కోట్లు భారమైన వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. ఈ పథకాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్ది ఇతర రాష్ట్రాలు ఆంధ్ర వైపు చూసేలా చేస్తామని రాంప్రసాద్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్,మెట్రో బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణం అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ ఐదురకాల బస్సులే రాష్ట్రంలో 85 శాతం పైబడి ప్రయాణికులను రవాణా చేయడం గుర్తుంచుకోవాలని వెల్లడించారు. అందుకే ఈ బస్సుల్లో ఉచితంగా ప్రయాణాన్ని కల్పించినట్లు వివరించారు. మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అధ్యయనం చేసేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని,ఈ కమిటీ అధ్యయనం తర్వాత తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటారని మంత్రి పేర్కొన్నారు. అంతేకాక ఎన్నికల హామీలన్ని యుద్ధప్రాతిపదికన అమలు చేస్తామని రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు.

# స్వాతంత్ర్య వేడుకలు

>> నగరపాలక సంస్థ, సాధారణ పరిపాలన శాఖ, వైద్య ఆరోగ్య, విద్యుత్, పోలీస్, ఫైర్ శాఖలతో సమన్వం చేసుకుని ఇటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రణాళికబద్ధంగా అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలన్నారు. వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులకు కేటాయించిన విధులను తూచా తప్పకుండా పాటించాలని ఆదేశించారు. సామాన్య ప్రజలకు విఐపిలు, వివిఐపిలకు ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాట్లు ఉండాలని, వాహనాలకు కేటాయించిన పార్కింగ్ ను మరొకసారి పరిశీలించి లోటుపాట్లు లేకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఏర్పాట్ల పరిశీలనలో ఆర్డీవో కే చైతన్య, అడిషనల్ సిపి కేజీవి సరిత, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# నదులు పరవళ్లు

>> స్థానికులతో పాటు పర్యాటకులు తరలి వస్తున్నారు.

చాపాడు మండలం సీతారామపురం వద్ద కుందూనదిపై ఉన్న వంతెన ప్రమాదకరంగా మారింది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి వస్తున్న వరద నీటితో పాటు కర్నూలు, నంద్యాల, వైఎస్సార్ కడప జిల్లాల్లో కురుస్తున్న వర్షాలతో కుందూ పరివాహక ప్రాంతంలోని వాగులు, వంకల నుంచి నీరు వచ్చి చేరుతోంది. ఫలితంగా సీతారామపురం వద్ద దాదాపు 18,000ల క్యూసెక్కుల వరద వస్తున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

వరద ప్రవాహం వెంట వస్తున్న గుర్రపు డెక్క పెద్ద ఎత్తున కొట్టుకొని వంతెన కింద నుంచి వరద వెళ్లే మార్గంలో అడ్డుపడుతోంది. నిర్లక్ష్యం చేసే వంతెనకు ప్రమాదం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

14-08-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
షష్ఠి రా.2.07
రేవతి ఉ.9.05
వర్జ్యం : రా.3.51-5.21
దు.ఉ.10.06-10.57, 2) 3.11-4.02
రాహుకాలం – మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** దూరప్రయాణాలు చేయవలసి వస్తుంది. సంతాన విద్యావిషయంలో పట్ల శ్రద్ధ కనబరుస్తారు.

**వృషభం:** ముఖ్యమైన వ్యవహారాలలో తొందరపాటు వద్దు. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉంటుంది.

**మిథునం:** దూరప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. ఉద్యోగులకు బదిలీల సూచన.

**కర్కాటకం:** సన్నిహితులకు మీ సహాయ సహకారాలు అందిస్తారు. క్రీడలయందు ఆసక్తి కలిగివుంటారు.

**సింహం:** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కన్య :** పదేపదే మీ సహాయాన్ని అర్థించే కొందరిని మీకు దూరంగా ఉంటుతారు.

**తుల :** ఇంటాబయటా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి.

**వృశ్చికం:** సన్నిహితులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**ధనుస్సు:** సంఘంలో మీకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు లభిస్తుంది. గృహం కొనుగోలుచేస్తారు.

**మకరం:** కుటుంబంలో శుభకార్యాలు నిర్వహిస్తారు. భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**కుంభం:** క్రయ విక్రయాలలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం శ్రేయస్కరం.

**మీనం :** ఆర్థికాభివృద్ధిని సాధిస్తారు. స్థలాలు, గృహం కొనుగోలు చేస్తారు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# గ్రీన్ ఎనర్జీ కారిడార్‌గా ఏపి

>> ద్వారా అదనపు ఆదాయాన్ని సాధించాలని సూచించారు. ఈ మార్గం ద్వారా దాదాపు రూ.7 వేల కోట్ల వరకూ ఆదాయం వచ్చే అవకాశముందని సీఎం అన్నారు.

**బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోళ్లు తగ్గించాలి..**

రాష్ట్రంలో 9 శాతంగా ఉన్న విద్యుత్ పంపిణీ నష్టాలు గణనీయంగా తగ్గాల్సి ఉందని ముఖ్య మంత్రి స్పష్టం చేశారు. ట్రాన్స్‌మిషన్ లైన్లను ఆధునీకరించి సరైన నిర్వహణ చేపడితే పంపిణీ నష్టాలు గణనీయంగా తగ్గించుకోవచ్చని అన్నారు. గతంలో ఎనర్జీ ఆడిటింగ్ ద్వారా విద్యుత్ చౌర్యం, పంపిణీ నష్టాలను వెలుగులోకి తెచ్చామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విద్యుత్ ఆడిటింగ్ చేపట్టిన తర్వాతే ఉత్పత్తి, సరఫరా, పంపిణీలను సమర్ధంగా నిర్వహించగలిగామని వెల్లడించారు. ప్రస్తుతం విద్యుత్ వినియోగంపై లోతైన అధ్యయనం చేయాలని సిఎం ఆదేశించారు. అలాగే బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోళ్లను గణనీయంగా తగ్గించాలని సిఎం అధికారులకు సూచించారు. ప్రతీ యూనిట్ కొనుగోలు వ్యయాన్ని రూ.4.80 పైసలకు తగ్గించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని సిఎస్ విజయానంద్ ముఖ్యమంత్రికి వివరించారు.

మరోవైపు సెన్సార్లు, డ్రోన్లు ఇతర సాంకేతిక పరికరాల సాయంతో ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితుల్ని అంచనా వేసి అవసరమైన మేరకు విద్యుత్ ఉత్పత్తిని పెంచుకునేందుకు ఆస్కారం ఉందని సిఎం స్పష్టం చేశారు. ఈ ఏడాది మార్చి ఏప్రిల్ నెలల్లో విద్యుత్ వినియోగం 270 మిలియన్ యూనిట్ల వరకూ పెరిగిందని.. వ్యవసాయానికికూడా విద్యుత్ వినియోగం పెరిగినట్టు అధికారులు సిఎంకు వివరించారు. ఈ ఏడాది సెప్టెం బరు నుంచి 2026 మార్చి నెలల మధ్య కూడా 12,700 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని అంచనా వేస్తున్నట్టు వెల్లడించారు. దీనిపైస్పందించిన సిఎం విద్యుత్ డిమాండ్‌కు తగినట్టుగా ఉత్పత్తి పెంచుకోవాలనిఆదేశించారు. కొనుగోళ్లను తగ్గించేందుకు పవర్‌స్వాపింగ్ లాంటి విధానాలనుఅనుసరించాలని సూచించారు.

**విద్యుత్ ఉత్పత్తి వ్యయం తగ్గాలి..**

విద్యుత్ ఉత్పత్తి వ్యయంపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకు అవకాశమున్న ప్రాంతాలను అన్వేషించాలని సూచించారు. విండ్ పొటెన్షియల్‌ఉన్న ప్రాంతాల్లో ఆయా ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తే పెద్ద మొత్తంలో విద్యుత్‌ఉత్పత్తి సాధ్యమనితద్వారా వ్యయాన్ని తగ్గించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ప్రస్తుతం థర్మల్ విద్యుత్ ప్రతీ యూనిట్‌కు రూ.56 మేర వ్యయం అవుతోందని.. పవన విద్యుత్ కేవలం రూ4.6 కే యూనిట్ ఉత్పత్తి అవుతోందని అన్నారు. ఏపిలో 65 గిగావాట్ల పవన విద్యుత్ ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉందని అన్నారు. అటు పంప్డ్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటుకు రాయలసీమలో విస్తృత అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పునరుత్పాదక విద్యుత్ రంగంలో 2024 జూన్ నుంచి ఇప్పటి వరకూ రూ.3.19 లక్షల కోట్ల ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యాయని అధికారులు వివరించారు.

**సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టు వేగవంతం కావాలి..**

రాష్ట్రంలో పిఎం సూర్యఘర్ సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టు ప్రస్తుత పురోగతిపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఎస్సీ, ఎస్టీ బీసీలతో పాటు ఇతర వర్గాలకు సోలార్ రూఫ్‌టాప్ కింద ఎన్ని యూనిట్లు ఏర్పాటు చేశారన్న అంశాన్ని ఎప్పటికప్పుడు తెలియచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ పురోగతిపై ప్రతీ నెలా తానే స్వయంగా సమీక్షిస్తానని తెలిపారు. ప్రతీ నియోజకవర్గంలో కనీసం 10 వేల ఇళ్లకు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టామని, దీనికి అనుగుణంగా కార్యాచరణ చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడా వ్యవసాయానికి స్మార్ట్ మీటర్లు పెట్టవద్దని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. అన్ని విద్యుత్ సంస్థలు అందించే పౌర సేవల్ని వాట్సప్ మనమిత్రద్వారా అందించాలని పేర్కొన్నారు. ఎపి జెన్కో థర్మల్ యూనిట్లకు అవసరమైన బొగ్గు సేకరణలోనూ కేంద్ర నుంచి సహకారం కోరాలని సూచించారు. మరోవైపు విద్యుత్ ప్రమాదాలు, లోవోల్టేజి సమస్యలు, లీకేజీలు రాకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలని స్పష్టం చేశారు. పాతబడిన విద్యుత్ లైన్లను కూడా ఎఐ ద్వారా విశ్లేషించి వాటిని మార్చాలని సిఎంసూచించారు. దీని కోసం ప్రిడిక్టివ్ మెయింటె నెన్స్ సాంకేతికతను ఉపయోగించాలని సిఎం పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా విద్యుత్‌సరఫరా జరగాలని సిఎం విద్యుత్ అధికారులను



బుధవారం అమరావతిలో క్యాన్సర్ ఆస్పత్రికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలకృష్ణ

## అమరావతిలో బసవతారకం

# కేన్సర్ కేర్ క్యాంపస్

**విజయవాడ,ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో క్యాన్సర్ ఆసుపత్రికి మొదటి విడతలో రూ.750 కోట్లు ఖర్చు చేస్తున్నామని హిందుపురం శాసనసభ్యుడు నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. ఇందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారు, దాతలు ముందుకొస్తున్నారని చెప్పారు. మొదటి విడత పనులు 2028 కల్లా పూర్తిచేసి వైద్యసేవలు అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు, కేంద్రానికి కృతజ్ఞతలు తెలియజేశారు. గుండె జబ్బుల స్థానంలో కేన్సర్ జబ్బులు ఇటీవల పెరిగాయని తెలిపారు. క్యాన్సర్ పరిశోధనలు కూడా ఇక్కడే నిర్వహించేలా సౌకర్యాలు కల్పించనున్నట్లు బాలకృష్ణ వివరించారు. రాజధాని అమరావతిలోని తుళ్లూరు సమీపంలో బసవతారకం కేన్సర్ ఆసుప్రతికి నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ ఛైర్మన్, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ పాల్గొని భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ అత్యుత్తమ కేన్సర్ ఆసుపత్రిగా దేశంలోనే బసవతారకం కేన్సర్ ఆసుప్రతి మంచి పేరు తెచ్చుకుంది. అత్యాధునిక క్యాన్సర్ వైద్యాన్ని తక్కువ ఖర్చుతో అందిస్తున్నాం. అదేవిధంగా రోగులకు రేడియేషన్ కోసం అత్యాధునిక వైద్య పరికరాలను ఏర్పాటు చేశాం. మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ ద్వారా ప్రజల వద్దకు వెళ్లి పరీక్షలు నిర్వహిస్తున్నాం. హాస్పిటల్‌కి క్యాన్సర్ నిపుణులు నోరి దత్తాత్రేయ ఇస్తున్న సహకారం మరువలేనిది.అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి 2019లో శంకుస్థాపన జరిగిందని బాలకృష్ణ పేర్కొన్నారు. ఆ తర్వాత కొన్ని అంధకార పరిస్థితులు ఏర్పడ్డాయని చెప్పారు. రాజధాని అమరావతిలో 21 ఎకరాల్లో బసవతారకం కేన్సర్ ఆసుప్రతిని ఏర్పాటు చేయనున్నారు. ఈ క్యాంపస్‌లో సమగ్ర క్యాన్సర్ చికిత్స, పరిశోధనతోపాటు రోగుల సంరక్షణకు ఎక్సలెన్సీ సెంటర్ అందుబాటులోకి తెస్తారు. తొలి దశలో 500 పడకల సామర్థ్యంతో విస్తృత శ్రేణి ఆంకాలజీ సేవలు అందించనున్నారు. అదేవిధంగా రూ.750 కోట్ల పెట్టుబడితో మౌలిక సదుపాయాలు, అధునాతన పరికరాలు ఏర్పాటు చేయనున్నారు. వ్యాధి నివారణ, ముందస్తు గుర్తింపు, చికిత్స తదితర ప్రక్రియలకు ఇంటిగ్రేటెడ్ కేర్ మోడల్‌తో ఏర్పాటుచేసి 2028 నాటికి ఆపరేషన్లు ప్రారంభించాలని భావిస్తున్నారు. రెండో దశలో పడకల స్థాయి వెయ్యికి పెంచుతారు. ప్రత్యేక విభాగాలు, పరిశోధన విభాగాల ఏర్పాటు, క్లిష్టమైన, అధునాతన కేన్సర్‌కేసులకు ప్రాంతీయ రిఫరల్‌కేంద్రంగా ఈ క్యాంపస్‌ను తీర్చిదిద్దనున్నారు.



బుధవారం హైకోర్టులో న్యాయమూర్తులు ప్రమాణం స్వీకారం చేస్తున్న దృశ్యం

## ఎపి హైకోర్టు న్యాయమూర్తులుగా

# నలుగురు ప్రమాణ స్వీకారం

**విజయవాడ,ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానంలో నలుగురు అదనపు న్యాయ మూర్తులు న్యాయమూర్తులుగా ప్రమాణం చేశారు.రాష్ట్ర హైకోర్టులో ఇప్పటి వరకూ అదనపు న్యాయమూర్తులుగా పని చేస్తున్న జస్టిస్ హరినాథ్ నూనెపల్లి,జస్టిస్ కిరణ్మయి మండవ (కిరణ్మయి కనపర్తి),జస్టిస్ సుమతి జగడం,జస్టిస్ న్యాపతి విజయ్‌లను న్యాయమూర్తులుగా నియమిస్తూ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదేశాలు జారీ చేశారు.ఆ ఆదేశాలకు అనుగుణంగా బుధవారం రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం మొదటి కోర్టు హాల్లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఆనలుగురు అదనపు న్యాయమూర్తులచే న్యాయమూర్తులుగా ప్రమాణం స్వీకారం చేయించారు. హైకోర్టు మొదటి కోర్టు హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, ఎపి బార్ కౌన్సిల్ అధ్యక్షులు ద్వారకానాథ్ రెడ్డి, హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కె.చిదంబరం,అదనపు సొలిసిటర్ జనరల్ ధనంజయ,అదనపు అడ్వకేట్ జనరల్ పి.సాంబశివ ప్రతాప్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీ నారాయణ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పార్థసారధి, పలువురు ఇతర రిజిస్ట్రార్లు,సీనియర్ న్యాయవాదులు,బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు,ఎపి లీగల్ సర్వీసెస్ అథారిటీ,ఎపి జుడీషియల్ అకాడమీ ప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏదీ ప్రజాస్వామ్యం?

>> కలు జరిగాయంటే.. ఎక్కడైనా ఏ ఊరి ఓటర్లు ఆ ఊరిలోనే ఓట్లు వేస్తారు. ఎప్పుడైనా, ఎక్కడైనా అదే జరుగుతుంది. ఓటర్లు వారి సొంత ఊళ్లలోనే ఓటేయడం సహజం. ఎప్పుడూ అదే జరుగుతుంది.కానీ, ఇక్కడ చంద్రబాబు కుట్రలు ఎలా ఉన్నాయంటే.. పోలింగ్ బూత్‌లు మార్చేశారు. ఎర్రబల్లి నుంచి నల్లపురెడ్డిపల్లికి, నల్లగొండవారిపల్లి నుంచి నల్లపురెడ్డిపల్లికి, మళ్లీ నల్లపురెడ్డిపల్లి వారు ఎర్రబల్లికి.. ఇంకా నల్లపురెడ్డిపల్లి నుంచి నల్లగొండవారిపల్లికి పోయి ఓటు వేయాలంట. 4 కి.మీ నడిచి పోవాలని చూశారు. అలా పోలింగ్ సెంటర్లు అక్కడిది ఇక్కడ.. ఇక్కడిది అక్కడికి మార్చారు. ఓట్లు వేయకూడదు. అదే వారి లక్ష్యమన్నారు.దాదాపు 10,600 ఓట్లకు గానూ, 4 వేల ఓట్లకు సంబంధించిన పరిస్థితి ఇది. స్కెచ్ అక్కడే మొదలైంది. అంటే, ఇంకా వారి ఆలోచన ఏమిటంటే, ఓటర్లు 4 కి.మీ నడిచి పోతుంటే బెదిరించాలి. దాడి చేసి అడ్డగించాలి. ఓటేయకుండా చూడాలి. నిన్న అదే జరిగింది. పులివెందుల జడ్పీటీసీ కింద ఆరు పంచాయితీలు, 15 పోలింగ్ కేంద్రాలు ఉంటే.. ఆ ఆరు పంచాయితీల్లో భద్రత పేరుతో 700 మంది పోలీసులను పెట్టారు. ప్రజలకు భద్రత కోసం కాదు. కేవలం వారిని భయపెట్టడం కోసమే అంత మంది పోలీసులు. ఉ.4 గం. కల్లా ఇతర గ్రామాల నుంచి వచ్చిన వారు ఆయా గ్రామాల్లో మకాం వేశారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ఒక్కో బూత్‌కు దాదాపు 400 మంది పాగా వేశారు. పోలీసుల సమక్షంలోనే అదంతా జరిగిందని ఆరోపించారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి: సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఆగస్టు 13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. బుధవారం సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ సమీక్షకు మంత్రులు వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, సీఎస్ విజయానంద్ తదితరులు హాజరయ్యారు. విపత్తు నిర్వహణ, వ్యవసాయం, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు కూడా ఈ అత్యవసర సమీక్షలో పాల్గొన్నారు. వాతావరణ శాఖ సూచనల మేరకు రాగల రెండు మూడు రోజుల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అప్రమత్తత చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో వాగులు వంకల నుంచి వచ్చే ఆకస్మిక వరద ప్రవాహాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ దిగువన ఉన్న ప్రాంతాలకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం కృష్ణా నదిలో రేపటికల్లా 5 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చే అవకాశం ఉందని అధికారులు సీఎంకు వివరించారు. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ నుంచి 3.09 లక్షల క్యూసెక్కుల నీరు 35 గేట్లుఎత్తి దిగువకు విడుదల చేస్తున్నామని తెలిపారు. కాలువలకు 5 వేల క్యూసెక్కుల మేర నీరు విడిచిపెట్టినట్టు అధికారులు సీఎంకు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం ప్రకాశం బ్యారేజికి దిగువన ఉన్న ప్రాంతాల ప్రజల్ని అప్రమత్తం చేయాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. మరోవైపు ఎగువన నాగార్జునసాగర్, పులిచింతల గేట్లను కూడా ఎత్తినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

గరుగుబిల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త:

ఎర్రన్న గుడి వద్ద బుధవారం ఉదయం 9:15 నిమిషాల సమయంలో పెద్దూరు గ్రామం నివాసి అయిన తెర్లి అప్పలనాయుడు పెద్దూరు గ్రామం నుండి పార్వతీపురం తన మోటార్ సైకిల్ పై వెళుతుండగా ఎర్రన్న గుడి జంక్షన్ దగ్గర వీరఘట్టం వైపు నుండి పార్వతీపురం వైపు వెళుతున్న టాటా ఏస్ నెంబర్ ఏపీ 39 యుజెడ్ 84 95 గల డ్రైవర్ టాటా ఏసీని అతివేగంగా అజాగ్రత్తగా హారన్ కొట్టకుండా వచ్చి తెర్లి అప్పలనాయుడును తన మోటార్ సైకిల్ను గుద్దించగా అప్పలనాయుడుకు రక్త గాయాలైనవి వెంటనే 108 అంబులెన్స్లో పార్వతీపురం ఆసుపత్రికి తరలించడం జరిగింది హాస్పటల్లో ఇచ్చిన స్టేట్మెంట్ ప్రకారం కేసును నమోదు చేయడం జరిగింది దర్యాప్తు కొనసాగుతున్నది.

## మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ర్యాలీ

మక్కువ ఆగస్టు 13 ప్రభాతవార్త:



పనసభద్ర పంచాయతీ ఎర్ర సామంత వలస గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో మక్కువ పోలీస్ శాఖ ఎస్ఐ శ్రీనివాసరావు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. నాటు సారా, గంజాయి ఇతరత్రా మాదకద్రవ్యాలు సేవించడం వలన కలిగే నష్టాలను వివరిస్తూ విద్యార్థులు ప్లకార్డులు పట్టుకొని గ్రామమంతా ర్యాలీ నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు గ్రామస్తులకు విద్యార్థులకు ఎస్ ఐ శ్రీనివాస్ తెలియజేస్తూ మాదకద్రవ్యాల వినియోగించడం, అమ్మటం రెండును చట్ట వ్యతిరేకమైన చర్యలని అలాంటి వాటిని విక్రయించిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## నీలకంఠాపురంలో నషా ముక్తభారత్ అభియాన్ ర్యాలీ

కురుపాం ఆగస్టు 13 ప్రభాతవార్త



కురుపాం మండలం నీలకంఠాపురం ఎస్సై నీలకంఠా రావు ఆధ్వర్యంలో విద్యార్థులచే నషా ముక్త భారత్ అభియాన్ ర్యాలీ నిర్వహించారు. బుధవారం నీలకంఠాపురంలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు చే నీలకంఠాపురంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వినియోగించడం వల్ల కలిగే నష్టాలను అనర్థాలను గురించి విద్యార్థులకు వివరించారు వాటికి దూరంగా ఉండి శ్రద్ధతో చదువుకొని ఉజ్వల భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ పతాకం ఎగరాలి : మంత్రి సంధ్యారాణి

సాలూరు ఆగస్ట్ 13 ప్రభాత వార్త



పట్టణంలో "హర్ ఘర్ తిరంగా" ర్యాలీ ఉత్సాహంగా నిర్వహించగా మంత్రి సంధ్యారాణి పాల్గొని ప్రజలలో దేశభక్తి స్ఫూర్తిని మరింత పెంచారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కార్యాలయం నుండి బయలుదేరి స్టేట్ బ్యాంక్ వరకు ర్యాలీ కొనసాగింది. మంత్రి సంధ్యారాణితో పాటుగా ప్రభుత్వ అధికారులు,ప్రజా ప్రతినిధులు,సామాజిక సంస్థల ప్రతినిధులు ఇంకా విద్యార్థులు, టీడీపీ నాయకులు కార్యకర్తలు చేతుల్లో జాతీయ పతాకాలు పట్టు కొని "వందే మాతరం" భారత్ మాతాకి జై వంటి దేశభక్తి నినాదాలు చేస్తూ ర్యాలీ ముందుకుసాగింది. మంత్రి మాట్లాడుతూ ప్రతి ఇంటి మీద జాతీయ పతాకం ఎగరేయడం ద్వారా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలన్నారు. అలాగే దేశ పట్ల ప్రతి పౌరుడి బాధ్యతగా ఉండాలని అలాగే మనలో ఐక్యత,సోదర భావంతో పాటుగా దేశసేవా భావాలను పెంపొందిస్తాయని స్పష్టం చేశారు. ఎంపీడీఓ గొల్లపల్లి పార్వతి, డాక్టర్ శివకుమార్, నిమ్మాది చిట్టి,పప్పుల మోహన్ టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు అండగా హెల్పింగ్ హేండ్ సేవా సంస్థ

గుర్ల,ఆగస్ట్ 13 ప్రభాతవార్త



మండలంలోని పోలయ వలస గ్రామంలో చదువుల సూరి కుటుంబానికి హెల్పింగ్ హాండ్స్ సొసైటీ సభ్యులు నెలకు సరిపడా సరుకులను బుధవారం వితరణ చేసి అండగా నిలిచారు.ఈ మేరకు ఈ నెల 10న పోలయవలస గ్రామములో అగ్నిప్రమాదం జరగడంతో సర్వసింగ్ కోల్పోయి నిరాశ్రయులయ్యారు ఈ నేపథ్యంలో చదువుల సూరి కుటుంబానికి పోలయవలస గ్రామయువత ఆధ్వర్యంలో నడుస్తున్న హెల్పింగ్ హేండ్స్ సేవా సంస్థ సభ్యులు నెలకు సరిపడ నిత్యావసర వస్తువులను,దుస్తులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేసి అండగా నిచ్చారు. ఈ సందర్భంగా ఆ సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను అభినందనీయమని గ్రామ పెద్దలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్ సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## కురుపాంలో తిరంగా ర్యాలీ

కురుపాం, ఆగస్ట్13 ప్రభాతవార్త



కురుపాం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. బుధవారం స్థానిక సావిత్రీ బాయి మహాత్మ జ్యోతి బాఫూలే ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో జాతీయ జెండా చేత పట్టుకొని భారత్ మాతాకీ జై, వందేమాతరం నినాదాలతో ప్రధాన రహదారి మీదుగా బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. తిరంగా ర్యాలీని ఉద్దేశించి ప్రిన్సిపల్ పి. సత్యనారాయణ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నా శుభ సందర్భమును స్వతంత్ర సమరయోధులు ప్రాణ త్యాగ ఫలితంగా మనకి స్వతంత్రం వచ్చిందని అన్నారు. బిజెపి సీనియర్ నాయకులు బోటు అనిల్ కుమార్ మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆదేశాలు...మేరకు రాష్ట్రవ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎన్. శ్రీను, అడ్డేపల్లి నిర్మల, గౌడు బాలంకి, పొట్నూరు శ్రీను, పాఠశాల సిబ్బంది, పాఠశాల చైర్మన్ దొనక మణి పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ,ట్రాక్టర్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ళ,500 ట్రాక్టర్లతో భారీ ర్యాలీ


లక్కవరపుకోటఔ ఆగస్ట్13 ప్రభాతవార్త



అందరి కడుపు నింపే రైతన్నకు ఏ కష్టం రాకూడదని, శ్రమతో సేద్యం చేస్తూ రక్తంతో పంటలు పండిస్తున్న అన్నదాతకు అండగా నిలిచి, అతనికష్టంలో కొంతైనా పంచుకోవాలనే సదుద్దేశంతోనే ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాతా సుఖీభవ పథకం ప్రవేశపెట్టారని ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి తెలిపారు. బుధవారం లక్కవరపుకోట మండలం గోల్డ్ స్టార్ జంక్షన్ నుంచి ఎస్.కోట పట్టణ కేంద్రంలో గల దేవి జంక్షన్ వరకు జరిగిన అన్నదాతా సుఖీభవ విజయోత్సవ వేడుకకు హాజరై 500కి పైగా ట్రాక్టర్లతో చేపట్టిన ర్యాలీలో స్వయంగా ట్రాక్టర్ నడిపి ఎమ్మెల్యే రైతుల్ని ఉత్సాహపరిచారు. అనంతరం అన్నదాతలతో కలిసి ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. వర్షాలు తక్కువగా ఉన్నప్పటికీ వీటిలో రిజర్వాయర్లు, 90% నీటితో నిండి కలకల్లాడుతున్నాయి అన్నారు. ఆంధ్రప్రదేశ్లో ధాన్యం సేకరణ గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగింది అని. 48 గంటల్లోనే రైతులు ఖాతాల్లో పంట డబ్బులు జమయ్యాయన్నారు. మామిడి మిర్చి పొగాకు రైతులు కష్టాలు ప్రభుత్వం అర్థం చేసుకొని, వారికి గిట్టుబాటు ధర దక్కేలా ప్రభుత్వం చూసిందని వరదల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి రూ.300 కోట్ల రూపాయల నష్టపరిహారం అందించిందని తెలిపారు. పోలవరం ఇతర సాగునీటి ప్రాజెక్ట్స్ పనులు వేగంగా సాగుతున్నాయి అన్నారు. కూటమి ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన అన్నదాతా సుఖీభవ పథకం ఆర్థిక సాయం రైతుల్లో ఆనందాన్ని నింపిందని ఇలాగే.. పంటలకు గిట్టుబాటు ధర సహా అన్ని అంశాల్లో ఆరుగాలం శ్రమించే రైతులకు ప్రభుత్వం అండగా ఉంటే, ఆ శ్రమజీవులు నేలలో బంగారం పండిస్తారు. రాష్ట్ర కార్యనిర్వా హక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పలరాం ప్రసాద్, దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లునాయుడు, మండల పార్టీ అధ్యక్షులు గొంప వెంకటరావు,గొరపల్లి రాము, గవర మరియు వెలమ కార్పొరేషన్ డైరెక్టర్లు మల్ల రామకృష్ణ, మాకిరెడ్డి శ్రీ లక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ కోళ్ల శ్రీను, డైరెక్టర్లు గొంప పోతునాయుడు, గంటుపల్లి దేముడు నాయుడు, ఇందుకూరి శ్రీనురాజు, కృష్ణ, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన

కురుపాం, ఆగస్ట్13 ప్రభాతవార్త



సమాచార హక్కు చట్టంపై పిఏసిఎస్ సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. బుధవారం పిఏసిఎస్ అధ్యక్షుడు డోలు కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో సభ్యులకు జిల్లా సహకార అధికారి వారి ఆదేశాల మేరకు సమాచార హక్కు చట్టం 2005పై అవగాహన సదస్సును పిఏసిఎస్ కార్యాలయము వద్ద నిర్వహించారు. సంఘ సభ్యులకు సదరు చట్టంపై వివరముగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ చైర్ పర్సన్ డోల్లు కిషోర్ కుమార్ ఇంచార్జ్ సీఈఓ జి.రాము, సిబ్బంది సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలకు కంప్యూటర్లు,టివిలు,స్మార్ట్ ఫోన్లు

విజయవాడ,ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:

కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ, ఠాగూర్ గ్రంథాలయంలో బుధవారంఉదయం శివశ్రీ చారిటబుల్ ట్రస్ట్,,శిక్షణ ఫౌండేషన్ (బెంగుళూరు) కృష్ణాజిల్లాలో ఎంపిక చేసిన శాఖా గ్రంథాలయాలకు స్మార్ట్ మొబైల్ ఫోన్లను, రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ డైరెక్టర్ ఏ కృష్ణమోహన్,ప్రాజెక్టు మేనేజర్ వి. స్వాతిదేవ్ అందజేసారు.ఈ సందర్భంగా డైరెక్టర్ కృష్ణమోహన్ మాట్లాడుతూ జిల్లాలో 70 శాఖా గ్రంథాలయాలను ఎంపిక చేశారన్నారు,ఈరోజు స్మార్ట్ మొబైల్ ఫోన్లను అందచెయ్యడం జరిగినది.యువతకు,, మహిళలకు,, నిరుద్యోగులకు,, విద్యార్థులకు,,ఈ డిజిటల్ లైబ్రరీ వ్యవస్థ ద్వారా ఎంతో ఉపయోగం ఉందని తెలియజేశారు. ప్రాజెక్టు మేనేజర్ వి. స్వాతిదేవ్ మాట్లాడుతూ ఈ డిజిటల్ లైబ్రరీ వ్యవస్థ చాలా అవసరమని,, ఎంపిక చేసిన గ్రంథాలయాలకు రెండు.కంప్యూటర్స్,,ఒక స్మార్ట్ టీవీ, ఒకస్మార్ట్ ఫోన్,,ఉచిత ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.శిక్షణ ఫౌండేషన్ టీం ప్రతినిధులు డి. సత్యనారాయణ్ఙ. రాజారావు, బి. బుచ్చిబాబు, బి. కార్తీక్ మరియు కార్యదర్శి పాల్గొన్నారు.

## వర్షాలు, వరదలపై సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులు నమ్మవద్దు

### - సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధం




విజయవాడ,ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:

వర్షాలు,వరదలపై సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులు నమ్మవద్దని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రజలకు విజ్ఞప్తి చేసారు.భారీ వర్షాల రీత్యా అన్ని సహాయక చర్యలు చేపట్టామని తెలిపారు. ముంపు ప్రమాదం ఉన్న ప్రాంతాల వారిని సురక్షిత ప్రదేశాలకు తరలిస్తామన్నారు.ఇందుకు అన్ని స్థాయిల అధికార యంత్రాంగం అందుబాటులో ఉందని తెలిపారు. ఒక వైపు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు. మరోవైపు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. అందులోభాగంగా బుధవారం సచివాలయంలో ఉన్నతాధికారులతో రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. అల్పపీడన ప్రభావంతో రేపు.. అంటే గురువారం కోస్తా జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షాలు కురవనున్నాయని వాతా వరణ శాఖ హెచ్చరించిందని.. ఈ క్రమం లోర జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలంటూ అధికారు లకు సూచించారు. వర్ష ప్రభావ ప్రాంతాల్లోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఒక వేళ.. ఎటువంటి పరిస్థితులు ఎదురైనా వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికార యంత్రాంగానికి కీలక సూచన చేశారు. క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండా లంటూ అధికారులకు సూచించారు. వర్ష ప్రభావ ప్రాంతాల్లోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఒక వేళ.. ఎటువంటి పరిస్థితులు ఎదురైనా వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండా లని అధికార యంత్రాంగానికి కీలక సూచన చేశారు. సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉండాలన్నారు. అయితే ప్రమాదకరంగా ఉన్న హోర్డింగ్స్, నెలకూలిన వృక్షాలను వెంటనే తొలగించాలని వారికి సూచించారు. విజయవాడలోని ప్రకాశం బ్యారేజి వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 3,19,133 క్యూసెక్కులుగా ఉందని వివరించారు. వరద ప్రవాహం కారణంగా.. మొదటి ప్రమాద హెచ్చ రిక వరకు నీరు చేరే అవకాశం ఉందన్నారు.నదీ పరివాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకో వాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
మునిసిపల్ పాలన & అర్బన్ డెవలప్‌మెంట్ (A1) విభాగం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నం. 01/2025-26/TO-T3 తేది: 06.08.2025
పనిపేరు: బొబ్బిలి మునిసిపాలిటీలో TIDCO లే అవుట్‌లలో ప్రస్తుత బోర్ల యొక్క పునర్నిర్మాణం. అంచనా విలువ : రూ.2,80,000/-. స్వీకరణకు చివరి తేదీ/సమయం: 29.08.2025 మ.3.00గం. వరకు. తదుపరి వివరాలు ap ఇప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (PH), విజయనగరం.
DIPR.NO. 17261/CL/ADVT/1/1/2022-23 తేది: 13.08.2025

## ఆక్వాకల్చర్ రంగాన్ని ప్రపంచ స్థాయిలో నిలుపుతాం

### వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

విజయవాడ, ఆగస్టు 13, ప్రభాతవార్త ప్రతినిధి



ఆక్వాకల్చర్ రంగాన్నిఅంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసి, ప్రపంచ స్థాయిలో నిలుపుతామని వ్యవసాయం, సహకారం, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమలు మరియు మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. బుధవారం వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర ఆక్వాకల్చర్ అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం మంత్రి అధ్యక్షతన జరిగింది. రాష్ట్రంలోని మత్స్య సంపద, ఉత్పత్తి నాణ్యత, ఎగుమతి అవకాశాలు, మరియు రైతుల ఆదాయాన్ని పెంచే విధానాలపై సమగ్రంగా అధికారులతో చర్చించారు. రాష్ట్రంలో అక్వాకల్చర్ అభివృద్ధికి సంబంధించి కీలక అంశాలపై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ మత్స్యశాఖలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణ అనుకూల పద్ధతులు, శాస్త్రీయ విధానాల వినియోగం ద్వారా ఉత్పత్తి పెంపుతో పాటు, అంతర్జాతీయ మార్కెట్‌లో ఆంధ్రప్రదేశ్ స్థాయిని మరింత బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర మత్స్యకారులు, ఆక్వా రైతులు, పరిశ్రమకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, పర్యావరణం మరియు ప్రజారోగ్యం రక్షణ ప్రథమ కర్తవ్యమని, రైతుల సంక్షేమం, ఎగుమతుల ప్రోత్సాహం, కొత్త ఉపాధి అవకాశాల దిశగా రాష్ట్రానికి మైలురాయిగా నిలుస్తాయని మంత్రి స్పష్టం చేశారు తమ ఆక్వా చెరువులను ఆన్లైన్లో సులభంగా నమోదు చేసుకోవచ్చని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ విధానం ద్వారా లైసెన్స్ పొందే ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందని అన్నారు. ప్రభుత్వ ప్రయోజన పథకాలు పొందడానికి ప్రతి అక్వాకల్చర్ రైతు తమ చెరువులను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. సముద్ర ఆహార ఎగుమతుల నాణ్యతను, ట్రేసబిలిటీని మెరుగుపరచడంలో ఇది ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు. డిపట్టా, అసైన్, సీజేఎఫ్ఎస్ భూములపై చేపల పెంపకం చేస్తున్న రైతులకు ఏపీ ఎస్ ఏ డి ఏ చట్టం ప్రకారం సాగు ధ్రువీకరణ పత్రం ఇవ్వబడుతుందని తెలిపారు. దీని ద్వారా వారు ప్రభుత్వ పథకాలు మరియు ఆర్థిక సహాయం పొందే అవకాశం కలుగుతుందని తెలియజేశారు. కొన్ని ప్రాంతాల్లో పౌల్ట్రీ వ్యర్థాలను చేపల ఆహారంగా వాడుతున్నట్లు గుర్తించామని మంత్రి అన్నారు. ఇది ప్రజారోగ్యానికి హానికరంతో పాటు నీటి కాలుష్యం కావడంతో ఈ ప్రక్రియను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. రైతులు వెంటనే ఈ విధానాన్ని నిలిపివేయాలని ఆదేశించారు. చెరువుల యజమానులు చికెన్ వ్యర్థాలను చేపల ఆహారంగా వేసినట్లు రుజువైతే వెంటనే వారి లైసెన్స్ లను రద్దు చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.సముద్ర . జలాశయ ఫిష్ కల్చర్ విధానాలకు ఆమోదం..రాష్ట్రంలో మారికల్చర్ రిజర్వాయర్ కేజ్ కల్చర్ విధానాలకు కమిటీ ఆమోదం తెలిపింది. ప్రయోగాత్మకంగా సముద్ర తీరప్రాంతాలు మరియు జలాశయాల్లో చేపల పెంపకాన్ని ప్రోత్సహించి, మత్స్యకారులు మరియు మహిళా మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపరచడమే లక్ష్యం. అనువైన 4-5 ప్రాంతాలను ఎంపిక చేసిన తీరప్రాంతాల్లో సముద్ర నాచు సాగును ప్రోత్సహించడం ద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. భవిష్యత్ లో మరింత విస్తరించేందుకు చర్యలు తీసకుంటారు. 2025 ఆగస్టు 27 నుండి భారతీయ రొయ్య ఎగుమతులపై అమెరికా విధిస్తున్న 50 టారిఫ్‌ల ప్రభావాన్ని తగ్గించేందుకు మంత్రి ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. ఎంపీఇడిఏ సహకారంతో దక్షిణ కొరియా, యూరోప్, యూకే, మిడిల్ ఈస్ట్, రష్యా, ఆఫ్రికా వంటి కొత్త మార్కెట్లను అన్వేషించాలని సూచించారు. యూకేతో కుదిరిన ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ అవకాశాలను వినియోగించుకోవాలని అన్నారు.

## రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ముగ్గురు ఎంపిక..

గజపతినగరం, ఆగస్టు 13 (ప్రభాతవార్త )



మండలంలోని గంగచొల్లపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి కోకో పోటీలకు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ సి.హెచ్. సత్యనారాయణ బుధవారం తెలిపారు. ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఈనెల 29న జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో రాష్ట్ర స్థాయి కోకో పోటీలు జరగనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా జట్టు ఎంపిక ప్రక్రియ లో భాగంగా విజయనగరం విజ్జి స్టేడియంలో జరిగిన సెలక్షన్లు తన పాఠశాల విద్యార్థినిలు ఎంపికయ్యారని తెలిపారు.ఎంపికైన టీ. పూర్ణిమ, ఏ .గౌరీశ్రీ , జె.దీక్షిత ప్రధానోపాధ్యాయులు మోపాడ బంగారు రాజు , సర్పంచ్ సంగమయ్య ,ఎంపీటీసీ కనకల పైడన్న, కనకల మురళి, విద్యా కమిటీ చైర్మన్ తాలాడ నాగమణి అభినందించారు. ఈ నెల 20, 21వ తేదీల్లో విశాఖపట్నంలో జరిగే జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

## ఇసుక రీచ్‌లకు ఇన్చార్జిల నియామకం

కొమరాడ, ఆగస్టు 13, ప్రభాతవార్త:

ఉచిత ఇసుక దుర్వినియోగం జరగకుండా,ప్రభుత్వ ఆదేశాలు, శాసనసభ్యులు సూచనలు మేరకు కొమరాడ మండలంలోని వివిధ ఇసుక రేవుల కు ఇన్చార్జిలను నియమించినట్లు కొమరాడ ఎంపీడీవో రమేష్ తెలిపారు. ప్రజలు కు ఇబ్బందులు లేకుండా, ఉచిత ఇసుక దుర్వినియోగం జరగకుండా పలువురు,రెవెన్యూ, పంచాయతీ అధికారులను కల్లికోట,శిలవరం,కోటిపాం ఇసుక రీచ్ ల వద్ద నియామకం చేసినట్లు తెలిపారు. ఉచిత ఇసుక కావలసిన వారు సమీపంలో గల సచివాలయంలో నమోదు చేయించుకో ని,సంబంధిత రశీదు తీసుకుని ఇసుక రేవులో ఉచిత ఇసుక తీసుకోవాలని ఎంపీడీవో కోరారు.

## గోముకి రిజర్వాయర్ నుండి నీరు విడుదల

మక్కువ ఆగస్టు 13 ప్రభాతవార్త:



మండలంలో గల గోముకి రిజర్వాయర్ నుండి నీటిని బుధవారం 12 గంటలకు గేట్లు ఎత్తి దిగువకు 300 క్యూసెక్కుల నీటిని విడిచిపెట్టినట్లు ఏ ఈ రాజశేఖర్ తెలిపారు. ఎగువన కురిసిన వానలకు గోముకి నది ద్వారా రిజర్వాయర్కు ఇన్ఫ్లో ఎక్కువ వస్తున్న కారణంగా నీటిని విడిచి పెట్టామని తెలిపారు.

## నాటు తుపాకీల కోసం కార్డెన్ సెర్చ్

శృంగవరపుకోట,ఆగస్టు13,ప్రభాతవార్త



నాటు తుపాకీల కోసం పోలీసులు జల్లెడ పడుతున్నారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలతో ఎస్.కోట సీఐ వివిఎన్.మూర్తి ఆధ్వర్యంలో ఎస్.కోటలోని శ్రీనివాస కాలనీ,బర్మా కాలనీ మండల పరిధిలోని అడ్డతీగ గ్రామంలో బుధవారం కార్డెన్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. నాటు తుపాకీలు కలిగి ఉండడం నేరమని తుపాకీలు ఉంటే స్వచ్ఛందంగా అప్పగించాలని తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పించారు.మొత్తం 63ఇళ్ళల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ సత్యనారాయణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వరి, వేరుశెనగ పంటలకు సస్యరక్షణ చర్యలు పాటించాలి

కోటబొమ్మాళి-ప్రభాతవార్త:



ఖరీఫులో వరి, వేరుశెనగ పంటలను సాగుచేస్తున్న రైతులు పంటలకు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు, యాజమాన్య పద్దలు పాటించాలని టెక్కలి ఏడీఏ కె . జగన్మోహన్‌రావు అన్నారు. ఆయన బుధవారం మండలంలోగల రేగులపాడు గ్రామంలో నిర్వహించిన పొలంపిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు రైతుల ఖాతాలో అన్నదాత సుఖీభవ డబ్బులు జమకాకపోతే మీ రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎస్. గోవిందరావు, సిబ్బంది గణపతి, రైతులు పాల్గొన్నారు.

VIZIANAGARAM MUNICIPAL CORPORATION
e-Proc.NIT No.1269/22/E/TO/2025-26, Dt.12-08-2025.
Selection of Architect / Consulting Firm for
"Preparation of DPR for construction of Modern abattoir, Vizianagaram"

| | |
|---|---|
| Download start date & time | Dt.14-08-2025 from 3.30 P.M. |
| Download end date & time | Dt.29-08-2025 upto 3.30 P.M. |
| Bid Submission Closing Date & Time | Dt.29-08-2025 upto 4.00 P.M. |
| Bid opening date & time | Dt: 29-08-2025 after 4.30 P.M. |

Contact Nos.9849908295, 9849907020.
Further details can be seen at www.apeprocurement.gov.in.
COMMISSIONER

ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపి సిఆర్డీఏ)
లెనిన్ సెంటర్, గవర్నరుపేట, విజయవాడ - 520002
నోటీసు
ఆన్‌లైన్ ప్రతిపాదన నెం.:FP/AP/REDIV/536825/2025 తేది:26/06/2025
విషయం: అమరావతి రాజధాని నగరంలోని E13 ట్రంక్ రోడ్డును NH 16 కు అనుసంధానించే రోడ్డు నిర్మాణం కోసం గుంటూరు డివిజన్‌లోని తాడేపల్లి RF లోని కంపార్ట్‌మెంట్ నెం. 132 లో 0.21 హెక్టార్ల పునఃమళ్లింపు ప్రతిపాదన. కమిషనర్, APCRDA, విజయవాడ.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనను పరిశీలించిన అనంతరం ప్రాదేశిక అధికృత కమిటీ ఆమోదం ఆధారంగా పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, ప్రాదేశిక కార్యాలయం, చెన్నైకు అనుబంధంగా విజయవాడలోని ఉప కార్యాలయం వారి నుంచి ముందస్తు అనుమతి కోరుతూ... 18-06-2025న మార్పులు చేసిన 1980 వన సంరక్షణ అధినియం సెక్షన్ 2(1) కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన FP/AP/REDIV/536825/2025 ను సూచించడమైనది. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనను పరిశీలించిన తర్వాత, అమరావతి రాజధాని నగరంలోని E13 ట్రంక్ రోడ్డును NH 16కి అనుసంధానించే రోడ్డు నిర్మాణం కోసం తాడేపల్లి రిజర్వ్ ఫారెస్ట్ (RF), గుంటూరు డివిజన్‌లోని కంపార్ట్‌మెంట్ నెంబర్ 132లో 0.21 హెక్టార్ల పునఃమళ్లింపు ప్రతిపాదనకు వన సంరక్షణ ఏవమ్ సంవర్ధన్ అధినియం, 1980 సెక్షన్ 2(1) కింద కేంద్ర ప్రభుత్వం ఫేజ్-I క్లియరెన్స్ ఈ క్రింది షరతులకు లోబడి, కమిషనర్, APCRDA, విజయవాడకు, సూత్రప్రాయంగా ఆమోదం మంజూరు చేయబడింది. ఈ అనుమతి క్రింది నిబంధనలకు లోబడి మంజూరు చేయబడింది:

| క్ర.సంఖ్య | షరతులు |
|---|---|
| 1. సాధారణ షరతులు | |
| 1.1 | మార్చబడిన అటవీ భూమి యొక్క చట్టపరమైన స్థితిలో ఎటువంటి మార్పు లేదు. |
| 1.2 | ప్రాజెక్టు కోసం ఉపయోగించిన మొత్తం అటవీ ప్రాంతం 0.21 హెక్టార్లకు మించకూడదు. |
| 1.3 | బదిలీ చేయబడిన అటవీ భూమి సరిహద్దును, ప్రాజెక్టు ఖర్చుతో గుర్తించాలి. అందులో నాలుగు అడుగుల ఎత్తులో సిమెంట్ కాంక్రీట్ స్తంభాలను ఏర్పాటు చేయాలి. ప్రతి పిల్లర్‌కు సీరియల్ నంబర్ ఉండాలి. ప్రతి పిల్లర్ ముందు, వెనుక బేరింగ్ మరియు స్తంభానికి స్తంభానికి మధ్య సరైన దూరం ఉండాలి. అటవీ భూమి యొక్క ఛాయాచిత్రాలు హద్దు నిర్ధారణను సమ్మతి నివేదికతో పాటు సమర్పించాలి. |
| 1.4 | పరిహార అటవీ పెంపకానికి మరియు నిర్వహణకు అయ్యే ఖర్చును యూజర్ ఏజెన్సీ ప్రస్తుత వేతన రేటు ప్రకారం రాష్ట్ర అటవీ శాఖకు బదిలీ చేస్తుంది. ఈ పథకంలో తదుపరి సంవత్సరాలకు షెడ్యూల్ చేయబడిన పనులకు అంచనా వేసిన వ్యయ పెరుగుదలకు తగిన నిబంధనలు ఉండవచ్చు. |
| 1.5 | గౌరవనీయులైన భారత సుప్రీంకోర్టు తేదీ 28.03.2008, 24.04.2008 మరియు 09.05.2008 తేదీలలో రిట్ పిటిషన్ (సివిల్) నం. 202/1995 మరియు ఈ మంత్రిత్వ శాఖ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఈ ప్రతిపాదన ప్రకారం, మళ్లించబడుతున్న అటవీ భూమి యొక్క నికర ప్రస్తుత విలువ (NPV) ను అటవీ శాఖకు బదలాయించవలెను. ఈ విషయంలో ఈ మంత్రిత్వ శాఖ జారీ చేసిన మార్గదర్శకాలు 05.02.2009 తేదీ 5-3/2007-FC ద్వారా ఇవ్వబడ్డాయి. |
| 1.6 | ప్రస్తుత రేటు ప్రకారం నికర ప్రస్తుత విలువ (NPV) చెల్లించే సమయంలో, గౌరవనీయులైన భారత సుప్రీంకోర్టు తుది నిర్ణయం ప్రకారం, వినియోగదారు ఏజెన్సీ నిర్ణయించబడితే, అదనపు NPV మొత్తాన్ని చెల్లించడానికి ఒక హామీని ఇవ్వాలి. |
| 1.7 | యూజర్ ఏజెన్సీ పర్యావరణ (రక్షణ) చట్టం, 1986 నిబంధనల ప్రకారం పర్యావరణ అనుమతి పొందాలి. |
| 1.8 | రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అటవీ భూమిలో ఎటువంటి కార్మికుల క్యాంపులు నిర్వహించకూడదు. |
| 1.9 | వినియోగదారు ఏజెన్సీ, సైట్‌లో పనిచేస్తున్న కార్మికులు మరియు సిబ్బందికి ఇంధనం, సాధ్యమైనంత వరకు ప్రత్యామ్నాయ ఇంధనం అందించాలి. తద్వారా సమీప అటవీ ప్రాంతాలకు ఎటువంటి హాని మరియు ఒత్తిడి రాకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలి. |
| 1.10 | అటవీ భూమి ప్రతిపాదనలలో ఉద్దేశించిన ప్రాజెక్టులో నిర్దేశించినవి మినహా మరే ఇతర ఉద్దేశ్యాలకు ఉపయోగించకూడదు. |
| 1.11 | ప్రతిపాదించిన లేఅవుట్ ప్లాన్ కేంద్ర ప్రభుత్వం యొక్క ముందస్తు ఆమోదం లేకుండా మార్పు చేయకూడదు. |
| 1.12 | మార్పుటకు ప్రతిపాదించబడిన అటవీ భూమి కేంద్ర ప్రభుత్వం యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఏదేని ఇతర ఏజెన్సీ, శాఖ, లేదా వ్యక్తులకు ఎట్టి పరిస్థితులలోనూ బదలాయించకూడదు. |
| 1.13 | అటవీ భూమి పరిసర ప్రాంతాలలో వృక్ష, జంతుజాలమునకు ఎటువంటి నష్టం కలుగకూడదు. |
| 1.14 | వృక్షాలను నరికే పనిని తప్పనిసరి అయినప్పుడే మాత్రమే చేయాలి మరియు రాష్ట్ర అటవీ శాఖ యొక్క పర్యవేక్షణలో మాత్రమే ఆ పని చేయాలి. |
| 1.15 | అటవీ భూమిని మళ్లించాల్సి ఉంటే, షెడ్యూల్డ్ తెగలు మరియు ఇతర సాంప్రదాయేతర అటవీ నివాసుల (అటవీ హక్కుల గుర్తింపు) చట్టం, 2006 ప్రకారం, MoEF జారీ చేసిన సంబంధిత మార్గదర్శకాలకు అనుగుణంగా హక్కుల పరిష్కారాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయాలి. |
| 1.16 | వినియోగదారు ఏజెన్సీ మరియు రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టుకు వర్తించే విధంగా, ప్రస్తుతానికి అమలులో ఉన్న అన్ని చట్టాలు, నియమాలు, నిబంధనలు మరియు మార్గదర్శకాల నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలి. |
| 1.17 | అడవులు మరియు వన్యప్రాణుల పరిరక్షణ, రక్షణ మరియు అభివృద్ధి దృష్ట్యా, ఈ మంత్రిత్వ శాఖ యొక్క సంబంధిత ప్రాంతీయ కార్యాలయం ఎప్పటికప్పుడు నిర్దేశించే ఏదైనా ఇతర షరతు వర్తిస్తుంది |
| 1.18 | ఏదైనా షరతులు పాటించుటలో ఉల్లంఘనకు వన(సంరక్షణ్ ఏవం సంవర్ధన్) అధినియం, 1980 చట్టం, నియమావళి మరియు సంబంధిత మార్గదర్శకాల ప్రకారం నిర్దేశించిన విధంగా చర్యలు తీసుకోబడును. |
| 1.19 | ఈ ఆమోదం కింద మళ్లింపు వ్యవధి, వినియోగదారు ఏజెన్సీ లేదా ప్రాజెక్ట్ జీవితకాలం తరవున మంజూరు చేయబడే లీజు వ్యవధితో సహ-ముగింపు అవుతుంది, ఏది తక్కువైతే అది. |
| 2. ప్రామాణిక షరతులు | |
| 2.1 | N/A |
| 3. నిర్దిష్టమైన షరతులు | |
| 3.1 | వర్తించే పరిహార అటవీకరణకు సంబంధించిన ఛార్జీలు, ఏవైనా ఉంటే, యూజర్ ఏజెన్సీ నుండి వసూలు చేయబడతాయి. |
| 3.2 | ఈ ప్రతిపాదన కింద మళ్లించబడుతున్న అటవీ భూమి యొక్క నికర ప్రస్తుత విలువ (NPV), వర్తించే విధంగా, ఏదైనా ఉంటే, మంత్రిత్వ శాఖ జారీ చేసిన మార్గదర్శకం ప్రకారం 06/01/2022 తేదీ నం.5-3/2011-FC (వాల్యూం-I) ద్వారా యూజర్ ఏజెన్సీ ఆన్‌లైన్‌లో బదిలీ చేస్తుంది. అవసరమైన నిధులను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా సంబంధిత రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతం యొక్క CAMPA ఖాతాకు బదిలీ చేస్తారు. |
| 3.3 | మళ్లించబడే అటవీ ప్రాంతం మరియు CA ప్రాంతం యొక్క KML ఫైల్, వర్తిస్తే, e-గ్రీన్ వాచ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయబడుతుంది. |

పైన పేర్కొన్న నిబంధనలు అమలైనట్లుగా నివేదిక అందిన అనంతరం, ఈ ప్రతిపాదనను 1980 వనం సంరక్షణ ఎవం సంవర్దన్ అధినియం యొక్క విభాగం 2 (1) ప్రకారం తుది అనుమతికి పరిశీలించబడుతోంది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం తుది ఆమోదం పొందే వరకు అటవీ భూమి బదిలీ అమలు చేయబడదు. అదనంగా, ఈ ప్రాథమిక అనుమతి ఈ లేఖ జారీ తేదీ నుండి 2 సంవత్సరాల పాటు మాత్రమే చెల్లుబాటుగా ఉంటుందని గమనించాలి, నిర్దేశించిన 2 సంవత్సరాల్లో పై నిబంధనలను పాటించకపోతే, ఈ ప్రాథమిక అనుమతి దానికదే రద్దయినదిగాపరిగణించబడుతుంది.
Sd/- కమిషనర్, ఏపి సిఆర్డిఏ, విజయవాడ.

వార్త

తోటి వారికి మీ వల్ల హెచ్చు ఉపకారమూ, సాధ్యమైనంత తక్కువ అపకారమూ జరిగేటట్టు చూసుకోవడమే సరైన ప్రవర్తన.

-హెచ్. లాంగ్‌ఫెలో


# ఈ వాచాలత దేనికోసం?

ఇరు దేశాల మధ్య లేదా ఇరు వర్గాల మధ్య సంబంధాలు బెడిసికొట్టినప్పుడు అటువారు ఇటు వారిపై, ఇటు వారు అటువారిపై వ్యాఖ్యలు చేసేటప్పుడు ఎంతో సంయమనం అవసరం. కానీ దాయాది దేశం ఎన్నోసార్లు భంగపడినా ఇండియాపై తన వాచాలత ప్రదర్శిస్తూనే ఉంది. మీదు మిక్కిలి పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిఫ్ మునీర్ మాత్రం అనేకసార్లు తమ దేశ వైషమ్యాలను పదేపదే కుట్రపూరిత మాటలతో హెచ్చరికలతో భారత్ మీద తెగబడుతున్నాడు. ఒకపక్క రెండు దేశాల మధ్య 'కాల్పుల విరమణ ఒప్పందం' అమలులో ఉన్నా మునీర్ మాత్రం తన అక్కసునంతా వెళ్లగక్కుతున్నారు. తన ద్వేషపూరిత వ్యాఖ్యానాలతో భారత్‌కు హెచ్చరికలు పంపడంలో ద్వేషాన్ని రగల్చడంలో ఆయనకు ఆయనే సాటి. ఆ కారణంచేతనే ఆనాటి పుల్వామా దాడి జరిగింది. పహల్గామ్‌లో యాత్రికులపై ఉగ్రదాడి జరిగిందంటే మునీర్ వ్యాఖ్యల పర్యవసానమే. ఉగ్రదాడులకు ప్రేరేపించింది. ఇన్నాళ్లు తన స్వదేశంలో నుంచే భారత్ మీద అవాకులు చవాకులు పేలిన అసీంతాజాగా అమెరికా గడ్డ మీదనుంచి భారత్‌కు హెచ్చరికలు చేస్తున్నాడు. అమెరికా నుంచి ఆ దేశ మిత్రదేశమైన భారత్‌పై ప్రేలాపనలుఎవరి వత్తాసుతో చేసినవో అర్థంచేసుకోలేని పరిస్థితి లేదు. భారత్ ఈ విషయంలో ఎంతో అప్రమత్తమై ఉన్నా యుద్ధకాంక్షతో ఉన్న పాక్ వైపరీత్యాలను అడుగడుగునా గుర్తించి ఎదుర్కోవాల్సిందే. ఇప్పుడు భారత్ అదే ధోరణిలో ముందడుగు వేస్తోంది. అమెరికా భారత్‌తో ట్రేడ్ డీల్స్ కుదుర్చుకోవడానికి ఒత్తిడి చేసే క్రమంలో పాక్‌ను ప్రయోగిస్తోందనే అభిప్రాయం కలుగుతోంది. భారతదేశ విభజన క్రమంలో దాదాపు పదిలక్షల మంది ఊచకోతకు గురయ్యారు. ఆ తర్వాతైనా ఎవరికి వారు వారి దేశాలను అభివృద్ధి చేసుకోవడంలో నిమగ్నమవ్వాల్సి ఉండగా పాకిస్థాన్ భారత్‌పై కయ్యానికి కాలుదువ్వుతోంది. నిన్నమొన్నటి కాల్పుల విరమణతో బుద్ధి తెచ్చుకోవాల్సింది పోయి పాక్ మళ్లీ మునీర్‌ను ముందుకు తెస్తోంది.మరోవైపు బెనజీర్ భుట్టో తనయుడు బిలావల్‌భుట్టో కూడా భారత్‌పై రెచ్చిపోతున్నాడు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాక్‌తో సింధుజలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసింది. ఇప్పుడు సింధుజలాల గురించి పాక్ ఆర్మీ అధ్యక్షుడు ఆసిం మునీర్, బిలావల్ ఇద్దరూ కవ్వింపు మాటలు మాట్లాడుతున్నారు. సింధు నదిపై భారత్ ఆనకట్ట కడితే క్షిపణులతో పేల్చేస్తామని అమెరికాలోని ప్రవాస పాకిస్థానీ యుల సభలో ఆసిమ్ మునీర్ అన్న మాటలివి. భారత్ అనేది తళతళమెరిసే మెర్సిడెస్, హైవేపై ఫెరారీలా పరుగెడ్తుంది. పాకిస్థాన్ ఇసుక రాళ్లతో నిండిన డకోటా ట్రక్కు. ఎవరు ఎవరిని ఢీకొంటే ఎంత నష్టమో అర్థం చేసుకోవడం మంచిదని మునీర్ హితోక్తి హెచ్చరికలు చేస్తున్నాడు. పాకిస్థాన్‌తో పెట్టుకుంటే భారత్‌కు నష్టమని పాక్ ఆర్మీచీఫ్ వ్యాఖ్య. మేం మునిగితే సగం ప్రపంచాన్ని తమతోనే తీసుకెళ్తామని అందుకు అణుప్రయోగంసిద్ధంగా ఉందని హెచ్చరికలు చేశాడు.పాక్ ఉనికికి ముప్పువాటిల్లు తోందంటే చూస్తూ ఊరుకోబోమని, సగం ప్రపంచాన్ని తమతో తీసుకెళ్తామని యుద్ధం తీసుకొస్తామన్న ఆరోపణలు చేశారు. మునీర్ చేసిన వ్యాఖ్యలన్నీ భారత్ లక్ష్యంగాచేసినవే. అమెరికాలో ఉండగా మరో దేశస్థుడెవరూ భారత్ మీద అణుబెదిరింపులు చేయరు,చేయలేరు. కానీ మునీర్ తనకు ట్రంప్ ఇస్తున్న ప్రాముఖ్యాన్ని బట్టి భారత్ మీద మరింత రెచ్చిపోయాడు.పాకిస్థాన్ వద్ద క్షిపణులకుకొదవేం లేదు. కాల్పుల విరమణ సందర్భంగా జరిగిన వ్యవహారంలో భారత్‌కు స్పష్టత లేనందున మునీర్ తన పాక్‌ను మోస్తూ యుద్ధకాంక్షను వ్యక్తం చేస్తున్నాడు. ఇదంతా విభజన తాలూకు ఆవేదన, ఇటీవల యుద్ధాల్లో తోకముడిచిన సందర్భంలో అక్కసు.తాజాగా యుద్ధ సమయంలోభారత్ తీసుకున్న కఠిన చర్యలు కారణంగా పాక్ రగిలిపోతోంది. దీనికితోడు పాక్‌కు అనవసర ప్రాధాన్యత కల్పించడంతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చర్యలు కూడా అగ్నికి ఆజ్యం పోస్తున్నట్లుగా ఉంది. ఇకపోతే పాకిస్థాన్ మాజీ మంత్రి బిలావల్ భుట్టో సింధుజలాల ఒప్పందం ఇలాగే కొనసాగితే భారత్‌పై యుద్ధం తప్పమరో ప్రత్యామ్నాయం ఉండదని తేల్చి పారేశారు. కాల్పుల విరమణ జరిగి మూడు నెలలు అయిపోయింది. భారత్ కూడా సర్దుకుంటోందనే అంచనాతో పాక్ ప్రధాని కూడా యూటర్న్ తీసుకున్నట్లు మాట్లాడుతున్నారు.పరోక్షంగా కూడా ఆయనకు భారత్‌తో సంధి కలిసి రాదనే ఉద్దేశంతో ఉన్నారు. అయితే భారత ప్రధాని నరేంద్రమోడీ 'ఆపరేషన్ సిందూర్' కొనసాగుతూనే ఉందనిభారత్ సైన్యం అప్రమత్తంగానే ఉన్నదని ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోగలమన్న ఆలోచనతో ఉన్నారు. పాక్‌కు బుద్ధి చెప్పే ప్రయత్నంలో సింధు నదీ జలాల ఒప్పందం అమలును భారత్ ఆపేసింది. దాంతో పాక్‌లో నదీ జలాల కొరత ఏర్పడింది. వందే వంటలకు కూడా నీళ్లు అందని పరిస్థితి. ఈ నేపథ్యంలో బిలావల్ ప్రజల తరఫున తానున్నానంటూ చెప్పుకునే ప్రయత్నంలో భారత్‌కు వార్నింగ్ ఇచ్చాడు.పాక్‌లోని అన్ని ప్రావిన్స్‌ల ప్రజలు భారత్‌తో పోరాడేందుకు ముందుకు కదిలి భారత్‌ను ఓడిస్తారని, భారత్‌కు ఓటమి తప్పదన్న ధోరణిని వ్యక్తం చేశాడు.సింధునదీ జలాల ఒప్పందం నిలుపుదలతో 250మిలియన్ల మంది పాకిస్థాన్ వాసులకుఆహార కొరతఏర్పడే ప్రమాదముందని ఆదేశ ఆర్థిక వేత్తల అంచనా. మళ్లీ అలాంటి పరిస్థితి ఏర్పడకుండా భారత్‌తో చెలిమికి ముందడుగు వేయాల్సిన పాకిస్థాన్ యుద్ధ జ్వాలలు రేకె త్తించే ప్రయత్నాల దిశగా కదులుతోంది. ఈ దశలో పాక్ దుశ్చేష్టలపైన, ట్రంప్ ఆగడాలపైన ఓ కన్నేసి ఉండాల్సిన సమయం ఆసన్నమైంది.



అభ్యుదయాన్ని సాధించాలి అంటే చరిత్రను పునరావృతం చేయడం కాదు. కొత్త చరిత్రను సృష్టించాలి.

మహాత్మా గాంధీ



మనం స్వీకరించే ఆనందం కన్నా మరొకరికి ఆనందం పంచడం వల్ల మనకు మరింత ఆనందం లభిస్తుంది.

షేక్స్‌పియర్

# ట్రంప్ టారిఫ్‌లు భారత్‌కు సమస్యే!

**ట్రంప్ రాజనీతిజ్ఞుడుగా కాకుండా రాజకీయ నాయకుడిగా ఈ రెండవ టర్మ్‌లో వ్యవహరిస్తుండటం అత్యంత దురదృష్టకరం. ప్రధాని మోడీని నిజమైన స్నేహితుడిగా అభివర్ణించి, ఆ దేశంలోని భారతీయుల సహకారాన్ని ఎన్నికలలో వాడుకోటానికి వేసిన ఎత్తుగడగా ఇప్పుడు అందరూ అంటున్నారు. అయినా ఏం లాభం! మన దేశ రాజకీయ నిపుణులు, వారి ఆలోచనలు కూడా పదును పెట్టి, వ్యూహ, ప్రతివ్యూహాలతో ఇలాంటి సమస్యలను పరిష్కరిస్తేనే భారత్ సాధించిన ఆర్థికాభివృద్ధి కుంటుపడకుండా ఉంటుంది. అమెరికా ఇప్పటికే యు.కె, ఇండోనేషియా, ఫిలిప్పైన్స్, జపాన్, సౌత్‌కొరియా దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకున్నది. రష్యాతోపాటు అరబ్ దేశాలతో సామరస్య ఒప్పందాలు త్వరితగతిన ఏర్పరుచుకుంటేనే, చమురు సమస్యతోపాటు అమెరికన్ హెచ్చుటారిఫ్‌ల సమస్యను భారత్ అధిగమించగలదు. భారత్ ఈ విషయంలో వెనుకడుగు వేయదనే ప్రస్తుతం ఆశావాదంతో ఉండక తప్పదు.**



రావులపాటి సీతారాం రావు

అమెరికా 'టారిఫ్'ను ఆయుధంగా వాడి ఆర్థికంగా పోయిన ప్రాముఖ్యతను పునఃప్రతిష్ఠింపజేయాలని చూస్తున్నది. డొనాల్డ్ ట్రంప్ రాజకీయాల్లో ఉన్నా బిజినెస్ పరంగా ఆలోచించే నాయకుడు. అందుకనే దౌత్య వ్యవహారాల్లో ఏది ఆయన ప్రకటించినా రాజకీయ వాసన బదులు వాణిజ్య వాసనలు గుబాళిస్తున్నాయి. ఏ విధంగా ట్రంప్ తలపెట్టిన హెచ్చు టారిఫ్‌లు భారత్‌ను ప్రభావితం చేస్తాయని విశ్లేషించినప్పుడు ఆర్థిక నష్టాలు మెండుగానే ఉండే సూచనలు కనపడ్తున్నాయి. వాటిని అధిగమించడానికి భారత్ ప్రభుత్వం నడుం బిగించి కొన్ని చర్యలు తలపెట్టినట్లు ఉంది. ఆ హడావిడి ప్రభుత్వంలోని అధికారుల మాటలు, చేతల ద్వారా బహిర్గతమవుతున్నాయి. జులై 30 నాడు యు.ఎస్ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ ఇండియా దేశ దిగుమతులపై 25 శాతం టారిఫ్‌తోపాటు పెనాల్టీలు వేస్తున్నట్లుగా ప్రకటించడం అందరికీ తెలిసిన విషయమే. ఈ ప్రకటనతో ముందు ముందు అమెరికాతో చేసుకోబోయే ద్వైపాక్షిక ఒడంబడికల ప్రభావం ఏరకమైన అనిశ్చిత వాతావరణం భారత్ ఆర్థిక స్థితిగతులపై ఉంటుందో అని ఆర్థిక నిపుణులు లెక్కలు వేస్తున్నారు. ప్రభుత్వమూ ఆ పనిలోనే మునిగిని తేలుతున్నది. ఆక్వారంగంలో కూడా దిగుమతులపై దాదాపు 50 శాతం టారిఫ్ ఉంటుందని హెచ్చరించటం వల్ల తెలుగు రాష్ట్రాలు ప్రత్యేకంగా నిరాశకు లోనవుతున్నాయి. ఆ రంగంలో ఉన్నవారు ఎదుర్కోబోయే ఒడిదుడుకులలో తలపట్టుకొని, ప్రభుత్వాలు ఏవిధంగా తమకు సహాయపడగలవో అని సంబంధిత అధికారుల, పలుకుబడి ఉన్న ప్రభుత్వంలో ఉన్న నాయకుల చుట్టూ తిరుగుతున్నారు. సమస్యకు పరిష్కారం ప్రధాన మంత్రి మోడీ చేతుల్లో ఉంది. అయితే ప్రపంచ దేశాల మధ్య నడిచే ఏ ఒప్పందం అయినా రాజకీయంగా ఎవరు ఏ ప్రకటనలు చేసినా,వాస్తవ పరిస్థితులు దేశాల మధ్య సంబంధాలు, హేతుబద్ధమైన నిర్ణయాలు తీసుకోవటంలో ప్రభావం చూపుతాయి. అందుకనే ఒక్కొక్కప్పుడు దేశ నాయకుల ప్రకటనలకు వాస్తవ ఒప్పందాలకు పొంతన కుదరదు. అనుకోనిరీతిలో బెదిరిస్తున్న దేశం స్థానంలో మరో దేశం రంగం మీద ప్రత్యక్షమయి, మేమున్నాం పర్వాలేదు అని భరోసా ఇవ్వటం కూడా కొత్తేమీ కాదు. అందుకనే కొంచెం దూరంగా ఉన్న రష్యా, భారత్ విషయంలో అమెరికా వ్యవహారం న్యాయబద్ధంగా లేదు. నేనున్నాను భారత్‌కు చేయూతనివ్వడానికి అనే సంకేతం ఇవ్వడం భారత్‌కు అనుకూలమైన పరిణామంగా భావించక తప్పదు. ప్రధాని మోడీకి నిర్ణయాలు తీసుకోవటంలో ఒక వెసులుబాటు కల్పించినట్లయింది. అమెరికా ఒక అడుగు వెనక్కు వేయడానికి అవకాశం దొరికినట్లయింది. దౌత్య సంబంధాలు ఎప్పుడూ ఒకే మాదిరి ఉండవు. కాలానుగుణంగా మార్పులు అనివార్యం. ట్రంప్ ప్రకటన, ఇండియా, రష్యాతో ఎనర్జీ మిలటరీ ఎక్విప్మెంట్



పరంగా పెట్టుకున్న సంబంధాల వల్ల ఈ టారిఫ్ విధానాలు మేము అవలంబించాల్సి వస్తున్నది అని చెప్పకనే చెప్పినట్లు అయింది. ఇంతకు మునుపు 'బ్రిక్స్ దేశాల మీద వేసిన పెనాల్టీలను దృష్టిలో పెట్టుకొని అంచనాలు వేస్తే భారత్ దాదాపు 35 శాతం టారిఫ్‌కు లోబడి ఉండాల్సి వస్తుంది. అమెరికాలో భారత్ నుంచి వస్తువులు దిగుమతులు చేసుకుంటున్నవారు ఈ టారిఫ్‌లు చెల్లించాల్సి వస్తుంది. అంటే ఇండియన్ ఇంపోర్టెడ్ గుడ్స్ ఎక్కువ ధరలు చెల్లించాల్సి వస్తుంది. భారత్‌కు ఈ పరిణామం రానున్న కాలంలో సమస్యగా మారుతుంది. దుస్తులు, విలువైన రాళ్లు, ఆటోపార్ట్స్, లెదర్ వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాల్లాంటివి దారుణంగా ఈ టారిఫ్ వల్ల నష్టపోతాయి. వియత్నాం, కాంబోడియా లాంటి దేశాలు, భారత్‌తో పోలిస్తే తక్కువ టారిఫ్ చెల్లింపుల వల్ల లాభపడ్తాయి. భారత్‌ను ఇరుకునపెట్టే ఈ ట్రేడ్ సమస్య నుంచి అనేక రకాల చర్యలు తీసుకుంటేనే అధిగమించగలదు. ట్రేడ్ డీల్స్‌లో ఒప్పందాలు దేశాల మధ్య కుదుర్చుకోవటానికి చాలా కాలం పడుతుంది! 2025 ఫిబ్రవరిలో నరేంద్రమోడీ, డొనాల్డ్ ట్రంప్ ఒక ప్రకటన చేశారు. వారు కుదుర్చుకోబోయే ట్రేడ్ ఒప్పందపు మొదటి భాగం కొద్ది రోజుల్లో పూర్తవుతుందని! ఇప్పటివరకు ఆ ఒప్పందం కుదిరిన సంగతి ఇరు దేశాలూ మాట్లాడటం లేదు. మీడియాలో వివరాలు కనపడటం లేదు. ఈ మధ్యనే భారత్ – బ్రిటన్‌ల మధ్య కుదిరిన కాంప్రహెన్సివ్ ఎకనామిక్, ట్రేడ్ ఒప్పందం దాదాపు మూడేళ్లచర్యల తర్వాతనే సాధ్యపడింది. ఇండియా ఈ హెచ్చు టారిఫ్‌లు చెల్లించాల్సిందేనా? ఏదో ఒక ఒప్పందంతో రెండు దేశాల మధ్య ఏర్పడిన ఈసమస్య తీరిపోతుందని, ట్రంప్ టారిఫ్‌లను వెనక్కి తీసుకుంటదని ఊహాగానాలు వినిపిస్తున్నా భారత్‌లోని అధికారులూ, ప్రభుత్వంలోని నాయకులూ మౌనంగా ఉండటమే ఈ సమస్యకు పరిష్కారం లేదని చెప్పకనే చెప్పినట్లు భావించక తప్పదు. ట్రంప్ మాత్రం టారిఫ్‌లు వెనక్కి తీసుకోవటం లేదని ఖండితంగా చెప్తున్నారు. అయితే 2025 సంవత్సరంలోని మొదటి భాగం ట్రేడ్ ఒప్పందం కుదిరినట్లేనని ఇరుదేశాలూ సంకేతాలు ఇస్తున్నా ఎంతవరకు సాధ్యం అవుతుందో చెప్పటం కష్టం. రష్యాను ట్రంప్ ఈ టారిఫ్ సమస్యతో ఇండియాకు ముడిపెట్టి అంతకు మునుపు రష్యా, అమెరికాల సానుకూల ఒప్పందాలను పక్కకు నెట్టేసి భారత్‌కు దౌత్య పరంగా ఇబ్బందిని కలిగించడానికి ప్రయత్నిస్తున్నది నూటికి నూరుపాళ్ల నిజం. ట్రంప్ రాజనీతిజ్ఞుడుగా కాకుండా రాజకీయ నాయకుడిగా ఈ రెండవ టర్మ్‌లో వ్యవహరిస్తుండటం అత్యంత దురదృష్టకరం. ప్రధాని మోడీని నిజమైన స్నేహితుడిగా అభివర్ణించి, ఆ దేశంలోని భారతీయుల సహకారాన్ని ఎన్నికలలో వాడుకోటానికి వేసిన ఎత్తుగడగా ఇప్పుడు అందరూ అంటున్నారు. అయినా ఏంలాభం! మన దేశ రాజకీయ నిపుణులు,వారి ఆలోచనలు కూడా పదును పెట్టి, వ్యూహ, ప్రతివ్యూహాలతో ఇలాంటి సమస్యలను పరిష్కరిస్తేనే భారత్ సాధించిన ఆర్థికాభివృద్ధి కుంటుపడకుండా ఉంటుంది. అమెరికా ఇప్పటికే యు.కె, ఇండోనేషియా, ఫిలిప్పైన్స్, జపాన్, సౌత్‌కొరియా దేశాలతో ఒప్పం దాలు కుదుర్చుకున్నది. రష్యాతోపాటు అరబ్ దేశాలతో సామరస్య ఒప్పందాలు త్వరితగతిన ఏర్పరుచుకుంటేనే, చమురు సమస్యతోపాటు అమెరికన్ హెచ్చుటారిఫ్‌ల సమ స్యను భారత్ అధిగమించగలదు. భారత్ ఈ విషయంలో వెనుకడుగు వేయదనే ప్రస్తుతం ఆశావాదంతో ఉండక తప్పదు. ●

# ప్రమాదం అంచున ప్రజాస్వామ్యం!

ఫిరోజ్ ఖాన్

ఫాసిజం అనేది ఒక్క రాత్రిలో రాదు. మెల్లమెల్లగా దేశంలోకి చొచ్చుకు వస్తుంది. వ్యవస్థలను క్రమంగా బలహీనపరుస్తుంది. ఆ తర్వాత ప్రజాస్వామ్యాన్ని పూర్తిగాసమాధి చేస్తుంది.జర్మనీలో నాజీ అనుభవాలను దృష్టిలో ఉంచుకొని చాలా మంది చరిత్రకారులు,రచయితలు చేసిన వ్యాఖ్యలివి. ప్రస్తుతం భారతదేశం అటువైపే ప్రయాణిస్తున్నదా? అనే తీవ్రమైన ఆందోళన ప్రజాస్వామ్యవాదులను కలచివేస్తున్నది. ఎన్నికల నిర్వహణలో ఎలక్షన్ కమిషన్ వ్యవహరిస్తున్న తీరును ఇటీవల రాహుల్ గాంధీ బయటపెట్టాక ఈ ఆందోళన మరింత పెరిగింది. ఇండియాలో కూడా అలాంటి సిద్ధాం తాలను అనుసరిస్తున్నారా అనే అనుమానం వ్యక్తమవుతున్నది.ఈ అనుమానం వాస్తవరూపం దాల్చే దారిలో అడుగులు పడక ముందే ప్రజలు, ముఖ్యంగా యువత మేల్కొనాల్సిన అవసరముంది. లేకుంటే ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడి, ప్రజల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. దేశంలో ప్రస్తుతం జరుగుతున్న కొన్ని పరిణామాలు ఆనాటి జర్మనీలో నాజీల పాలనా లక్షణాలను గుర్తుకు తెస్తున్నాయని విమర్శకులు, మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాజీ పాలనలో హిట్లర్ ఒక్కడినే దేశరక్షకుడిగా చిత్రీకరించారు.అప్పుడు జర్మనీలో జాతీయతను ఒక ఆయుధంగా మలిచి ప్రశ్నించే, విమర్శించే వారిని దేశద్రోహులుగా ముద్రవేసేవారు. ఇప్పుడు ఇండియాలోనూ భారత్ మాతాకీ జై వంటి నినాదాలను జాతీయతకు, తమ రాజకీయ ఎజెండాకు ఒక సాధనంగా మలుచుకుంటున్నారు. భారత్‌లో విపక్ష పార్టీల నేతలు, వారి కుటుంబ సభ్యులపై ఈడీ, సిబిఐ, ఐటీ వంటి ప్రభుత్వ సంస్థల ద్వారా వారిని బలహీనపర్చే కార్యక్రమం కొనసాగుతున్నది. ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే నేతలు, మేధావులు, సామాజిక కార్యకర్తలపై దేశద్రోహం ముద్రవేసి అనేకసంవత్సరాలుగా జైళ్లలో ఉంచుతున్నారు. సీఏఏ, ఎన్ఆర్సీ వంటి చట్టాలు ఇందులో భాగమే అనే అభిప్రాయాలున్నాయి. గోరక్షకుల దాడులు, మత మార్పిడి ఆరోపణలతో దాడులు, మణిపూర్‌లో జాతి హింస వంటివి ఈ వివక్షను స్పష్టంగా సూచిస్తున్నాయి. ముఖ్యంగా ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాల్సిన ఎలక్షన్ కమిషన్‌పై వస్తున్న తీవ్రమైన ఆరోపణలు ఇందుకు నిదర్శనం. అయితే ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేసేలాఈసీ సరైన జవాబు ఇవ్వకపోవడం ఈ అనుమానాలను మరింత బలోపేతం చేస్తున్నది. కొన్నేళ్లుగా వెలువడుతున్న తీర్పులను చూస్తే న్యాయవ్యవస్థపైనా ఒత్తిడి ఉన్నట్లు స్పష్టమవుతున్నది. అంతేకాకుండా గతంలో బిజెపి ప్రతినిధిగా పని చేసిన ఒక నాయకురాలిని బాంబే హై కోర్టు జడ్జిగా ప్రతిపాదించడం కూడా ఇందులో భాగమేననే చర్చ జరుగుతున్నది. ఎలాంటి నేరం చేయకున్నా దేశంలోని అనేకమంది కవులు, రచయితలు, ప్రొఫెసర్లు, న్యాయవాదులు జైళ్లలో మగ్గుతున్నారు. కానీ బహిరంగంగా మారణహోమానికి పిలుపునిచ్చే వారికి మాత్రం బెయిల్ దొరుకుతున్నది అని అరుంధతి రాయ్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. విమర్శనాత్మక ఆలోచనలను అణచివేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. విమర్శలు చేసినందుకు జేఎన్‌యూ వంటి వర్సిటీల్లో విద్యార్థులు, ప్రొఫెసర్లు దాడులకు గురైన సందర్భాలు ఉన్నాయి. ఇదీ జర్మనీలో నాజీల విధానాన్ని గుర్తుకు తెస్తున్నాయన్నారు. జోసెఫ్ గోబెల్స్ నాయకత్వంలోని ప్రచార మంత్రిత్వ శాఖ జర్మనీలో మీడియాను పూర్తిగా నియంత్రించింది. ఇప్పుడు భారతదేశంలో మీడియా స్వేచ్ఛ క్రమంగా క్షీణిస్తున్నదని రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ వంటి సంస్థలు గుర్తించాయి. 2025 వరల్డ్ ఫ్రీడమ్ ఇండెక్స్ ప్రకారం 180దేశాల్లో మీడియా స్వేచ్ఛలో ఇండియా 151వ స్థానంలో ఉన్నది. అంతేకాకుండా ప్రతిసంవత్సరం వివిధ కారణాలతో వందలాది మంది జర్నలిస్టులను అరెస్ట్‌చేస్తున్నారు. జర్నలిస్టుల హత్యలు సైతం జరుగుతున్నాయి. నాజీల పాలనలో మీడియా అంతా ప్రభుత్వ అనుకూల వార్తలను మాత్రమే ప్రసారం చేసేది. భారత్‌లోనూ ప్రస్తుతం మీడియా ప్రభుత్వ వ్యతిరేక వార్తలకు చోటివ్వకుండా ప్రభుత్వ భజననే చేస్తున్నది. భారతదేశ ప్రధాన ప్రతిపక్షనేత లేవనెత్తిన సందేహాలను దేశవ్యాప్తంగా అనేక పత్రికలు,ఎలక్ట్రానిక్ మీడియా కవర్ చేయకపోవడం, అప్రధాన వార్తగా ప్రచురించడం ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నది. ఇంటర్నెట్ షట్‌డౌన్‌లు, సోషల్ మీడియా కంటెంట్‌ను బ్లాక్ చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. ప్రస్తుతం దేశపాలకులు అనుసరిస్తున్న విధానాలు ప్రజల్లో ఒకరకమైన అనుమానం, భయాన్ని సృష్టిస్తున్నాయి. చరిత్ర చెప్పిన పాఠాలనుంచి ప్రజలు ఇప్పటికైనా నేర్చుకోవాలి. ప్రజాస్వామ్య పరిరక్షణకు ముందుకు కదలాలి.ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం ప్రతిపౌరుడీ బాధ్యత. ●

# ఆర్థిక క్రమశిక్షణతోనే కుటుంబాల్లో ఆనందాలు!

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

ధనం మూలం ఇదం జగత్ ప్రపంచంధనంతోనే నడుస్తుంది. డబ్బు ఎవరికీ చేదుకాదు. ధనమేరా అన్నిటికీ మూలం. ధనం విలువ తెలుసుకొనుట మానవ ధర్మం. డిజిటల్ యుగంలో ఆర్థిక వనరులే అన్నింటినీ శాసిస్తున్నాయి. నేటి మానవ బంధాలన్నీ వాణిజ్య బంధాలుగా మారాయి. డబ్బు సంపాదించడం ఒక ఎత్తు, సంపాదించిన డబ్బును వినియోగించడం మరోఎత్తు. ఎంత సంపాదించామన్నదాని కన్న ఎంత ఆదా చేస్తున్నామన్నది ముఖ్యమని మన జీవిత అనుభవాలు స్పష్టం చేస్తున్నాయి. ఆర్థిక క్రమశిక్షణ కొరవడిన కుటుంబాలు బజారున పడడం చూస్తున్నాం. ఆదాయాన్ని క్రమ ప్రణాళికతో ఖర్చుచేయడం వల్ల ఆ వ్యక్తితో పాటు కుటుంబం కూడా సుఖసంతోషాలతో, ధైర్యంగా జీవనయానం కొనసాగిస్తారు. అనాలోచితంగా, విచ్చలవిడిగా ఖర్చు చేసిన వారు ఎంత సంపాదించినా ప్రయోజనం శూన్యమే. నేటి ఆదాయం రేపటికి పునాది కావాలి. ఆర్థిక క్రమశిక్షణ చిన్నతనం నుంచే అలవాటు కావాలి. ఉన్నత విద్యావంతుల్లో కూడా ఆర్థిక నిరక్షరాస్యత కనిపిస్తున్నది. ఆర్థిక అవగాహన లేమితో కుటుంబాలు అశాంతి నెలవులుగా మారుతున్నాయి. నేటి పిల్లలు, యువతలో ఆర్థిక నిరక్షరాస్యత రాజ్యమేలుతున్నది. ఎంత సంపాదించామన్నది ముఖ్యం కాదని, ఆదాయంలో ఎంత పొదుపు చేశామన్నదే ప్రధానమని మరిచిన ఏఐ ప్రపంచంలో మనం ఉన్నాం. నేటి పిల్లల నుంచి కురువృద్ధుల వరకు అందరికీ ఆర్థిక అక్షరాస్యత కల్పించటానికి ప్రతి ఏటా 14 ఆగస్టున 'జాతీయ ఆర్థిక అవగాహన దినం' లేదా నేషనల్ ఫైనాన్సియల్ అవేర్నెస్ డే' పాటించడం జరుగుతోంది. మన విద్యా వ్యవస్థలో కూడా ఆర్థిక అక్షరాస్యతను బోధించడం లేదు. చిన్న పిల్లలకు పాకెట్ మనీ ఇచ్చినప్పుడు వారు గల్ల గురిగిలో వేసి దాచుకోవడం మనకు తెలుసు. అదే అలవాటు క్రమంగా ఆర్థిక క్రమశిక్షణకు పునాదిగా మారుతుంది. చిన్నతనంలోనే విచ్చలవిడిగా ఖర్చు చేయడం అలవాటు అయితే రేపటి వారి భవిత అంధకారంలోకి జారిపోవడం ఖాయమని తెలుసుకోవాలి. పిల్లాడి స్థాయిలో అలవాటు అయిన ఆర్థిక క్రమశిక్షణ రేపటి కుటుంబ శాంతికి పునాదిగా మారుతుంది. జాతీయ ఆర్థిక అవగాహన దినం వేదికగా వేతనం పొందడం, పొదుపు చేయడం, ఆర్థిక ప్రణాళికలు వేయడం, కనీస ఖర్చులు చేయడం, తప్పని పరిస్థితుల్లో అప్పు చేయడం, ఆస్తులను పెట్టుకోవడం లేదా కాపాడుకోవడం లాంటి అంశాలను అవగాహన కలిగించాలి. మన నెలసరి ఆదాయంలో కొంత కుటుంబ ఖర్చులకు, కొంత పిల్లల చదువులకు, కొంత అత్యవసర సామాజిక ఖర్చులకు వెచ్చించిన పిదప తప్పనిసరిగా కొంత డబ్బును పొదుపు లేదా ఆదా చేయడం అలవాటుగా మారాలి. నేడు పొదుపు చేసినధనం రేపటి ఊహించని అత్యవసర సమయాల్లో మనల్ని ఆదుకుంటుంది. పొదుపు చేసిన డబ్బును సరైన పద్ధతిలో పెట్టుబడి పెడుతూ, మన ఆస్తిని పెంచుకోవచ్చు. ఉద్యోగ నిర్వహణలో నైపుణ్యాలున్నట్లే, మన ఆదాయాన్ని సరైన పద్ధతిలో ఖర్చు చేసే ఆర్థిక నైపుణ్యాలను కూడా నేర్చుకోవాలి. చిరిగిన బట్టలు వేసుకోవడం, తెగిన చెప్పును తిరిగి తిరిగి



వాడడం, కనీస అవసరాలకు ఖర్చు చేయకపోవడం, తింటే ఖర్చు అవుతుందని కాలే కడుపుతో పడుకోవడం లాంటివని పిసినారి గుణాలుగా భావిస్తాం. విలాసాలను కూడా కనీస అవసరాలు అనుకుంటూ, గోరుతో పోయే దానిని గొడ్డలి దాకా తెచ్చుకున్నట్లు, తక్కువ ఖర్చుతో జరిగే పనికి అనేక రెట్లు అధికంగా ధనాన్ని నీటి వలె ఖర్చు చేయడం వల్ల భవిష్యత్తు చిక్కుల్లో పడుతుంది. రుణ విష వలయంలోకి నెట్టి వేస్తుంది. డబ్బు ఉన్నపుడు ఎగిరి పడడం, లేనప్పుడు కుంగి పోవడం ధీరత్వం కాదు. అప్పులు చేయడం, ఆర్థిక చిక్కులతో ఆత్మహత్య చేసుకోవడం వీరత్వం కాదు. ప్రాధాన్యాలను మరిచి విచక్షణారహితంగా ఖర్చు చేయవద్దు.కనీస అవసరాలకు, విలాసాలకు మధ్య వ్యత్యాసం తెలుసుకోవాలి. మన పిల్లలకు పాఠశాల స్థాయి నుంచి కంప్యూటర్ లిటరసీ నేర్పినట్లే, ఆ చిన్నారులకు ఫైనాన్సియల్ లిటరసీ కూడా నేర్పాలి. ఆకర్షణీయ వేతనం అందించిన విద్యకు సరి సమానంగా ఆదాయాన్ని ఖర్చు చేసే ఆర్థిక అక్షరాస్యత కూడా అవసరమని తెలుసుకోవాలి. చాప ఉన్నంత వరకే కాళ్లు చాపుకున్నట్లు, ఆదాయ పరిమితులను గమనించి ఖర్చులను కుదించుకోవాలి. అనారోగ్యాలు, ప్రమాదాలు చెప్పి రావు కాబట్టి రేపటి అత్యవసరాలను నేటి పొదుపు ఆదుకునే విధంగా ప్రణాళికలు వేసుకోవాలి. దీపం ఉన్నప్పుడే ఇళ్లు చక్క బెట్టుకున్నట్లు, డబ్బు ఉన్నప్పుడే ఆదా చేయడం నేర్చుకోవాలి. మన నెలసరి ఆదాయంలో కొంత మొత్తం పొదుపు చేయడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని తెలుసుకోవాలి. ఆదా చేసిన వ్యక్తుల్లో ధైర్యం, మనో శాంతి, భయం తొలగడం, ప్రతికూల సమయాలను ఎదుర్కోగలగడమనే ధీమా, కుటుంబ సభ్యుల భద్రత, ఆనంద ఆరోగ్యకర వాతావరణం, పిల్లలకు ఆర్థిక క్రమశిక్షణ అలవడడం, ఆస్తులను పెంచడం, పిల్లలకు ఉన్నత చదువులను అందించగలగడం లాంటి ప్రయోజనాలు కలుగుతాయి. ప్రేమ పేరుతో గాని లేదా ఫాల్స్ ప్రిస్టేజ్ కోసం అంటూ పిల్లలు లేదా యువత అడిగినంతనే అధిక మొత్తంలో డబ్బును అందించడం వల్ల ఆ చిన్నారులకు లేదా యువతకు విచ్చలవిడిగా ఖర్చు చేయడం దురలవాటుగా మారుతుంది. నేడు చేసిన పొదుపు రేపటికి భరోసాను అందిస్తుంది. కుటుంబ అవసరాలు, పిల్లల విద్యకు తగిన ఖర్చులకు వెనకాడకుండా కొంత సొమ్మును విధిగా పొదుపు చేయాలి. ఉద్యోగంలో చేరిన రోజే పదవి విరమణ తేదీ ఖరారు అవుతుంది కాబట్టి తొలినాళ్ల నుంచే పొదుపుమార్గం ఎంచుకోవాలి. ఆర్థిక క్రమశిక్షణతో వృత్తిలో ఎదుగుదల, సాఫీగా వైవాహిక జీవితం కొనసాగడం, సొంత ఇల్లు కల సాకారం కావడం, పిల్లలకు ఉన్నత విద్య అందించడం, ఊహించని ఖర్చులను తట్టుకోవడం, వాహనాలను కలిగి ఉండడం లాంటి ప్రయోజనాలు కలుగుతాయి. తెలియకపోవడం తప్పుకాదు, తెలిసి పొదుపు చేయకపోవడం తప్పు అని గమనించాలి. ఆర్థిక క్రమశిక్షణ కొరవడిన కుటుంబాల్లో గొడవలు, అప్పుల బాధలు, అశాంతి, భవిష్యత్తు పట్ల అనిశ్చితి,మానసిక ఒత్తిడితో అనారోగ్యాలు, కుటుంబ పోషణలో ఇబ్బందులు, పిల్లల పెంపకంలో అవాంతరాలు లాంటి అవాంఛనీయ పరిస్థితులు ఎదురవుతాయి. నాడు నగదుతో మాత్రమే జరిగిన క్రయవిక్రయాలు నేటి యువత చేతుల్లో క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డులు, ఆన్‌లైన్ చెల్లింపులు, ఈ వాణిజ్యాలు లాంటి సౌకర్యాలు కొన్ని సందర్భాల్లో ప్రమాదకర పరిస్థితులకు దారి తీయడం చూస్తున్నాం. నేటి యువత ఆర్థిక అక్షరాస్యత ప్రాధాన్యాన్ని తెలుసుకొని, పొదుపుకు ప్రాధాన్యమిస్తూ, ఖర్చులకు పరిమితులను ఏర్పరచుకొని ముందుకు సాగితే వారి భవిష్యత్తు సాఫీగా, ఆనందంగా కొనసాగుతుంది.. ●

# ప్రజావాక్కు



## నిజాయితీకి తూట్లు..

ఆంధ్రప్రదేశ్ ఇంటర్ విద్యావ్యవస్థలో రెగ్యులర్, ఎం.టి.ఎస్, పార్ట్ టైం, కాంట్రాక్ట్, గెస్ట్ అని ఐదు రకాల నియామకాలతో ప్రభుత్వం ద్వారా తరగతులు నడుస్తున్నాయి. అందరు చేసేది పని ఒకటే.కాని వేతనాల వ్యత్యాసం కొండకు కొమ్మకు ఉన్నంత ఉంటుంది. వీరిలోనే అన్ని రకాలఉన్నత విద్యావంతులున్నప్పటికీ గౌరవ మర్యాదల్లో కూడా చాలా వ్యత్యాసముంటుంది. ఏదో ఒక రూపంలో పని చేయించుకొని పబ్బంగడుపుకొనే ధోరణే తప్ప మానవతా దృక్పథంతో ఆలోచించేవారు లేరు.అంతే కాదు గెస్ట్ లెక్చరర్ల వంటికొన్ని నియామకాలు,అనుభవానికి, ఉన్నత విద్యలకు, అవకాశమివ్వాలని ఉన్నతాధికారుల గైడెన్స్ ఉన్నప్పటికీ,ప్రజాప్రతినిధులు సిఫారసు చేసినప్పటికీ లక్ష్య పెట్టక అక్కడి అధికారులు లంచాలు, బంధుప్రీతితో తన జాబులో పనిలా తమకనుకూలురను నియమించుకొని నిజాయితీకి తూట్లు పొడిచారు.

- డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

## వైవిధ్యమే దేశ బలం

భారత దేశ వైవిధ్యం గురించి మనం పుస్తకాలలో భారత దేశ వైవిధ్యమే భారత దేశ బలం అని చదివాము. కానీ ఇప్పుడు ఆ వైవిధ్యత స్థానాన్ని ఆధిపత్య భావనలు ఆక్రమించాయి.అయితే ఆవైవిధ్యత కేవలం మనుషుల మధ్యనే కాదు జీవరాశుల మధ్య కూడా ఉంది. తెలంగాణలో కూడా దక్కని ఉర్దూ భాషా ఈ ప్రాంత సంస్కృతిలోను సాంప్రదాయంలోను కలిసి ఈ ప్రాంతానికి వైవిధ్యం అందింది. కానీ ఈ దేశ పాలకులు బీహార్‌లో చేస్తున్నదేమిటి సర్ పేరుతో దేశ పౌరులకు ఓటు లేకుండా చేస్తున్నారు.

- భారత అవినాష్, జనగామ

## బలి పశువులను చేస్తున్నారు

ఎలక్షన్ కమిషన్ పై రాహుల్ గాంధీ పేల్చిన బాంబు చిన్నదేమి కాదు. ఓట్లు చోరీ జరిగిందని నిరూపించడానికి ఆయన విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఈనాటికి కూడా ఇంకా పాత పద్ధతిలోనే ఓటింగ్ జరుపుతున్నారు. రాజకీయపార్టీలు రాజకీయ నాయకులు వారి వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీ ప్రయోజనాల కోసం, ఉన్నత అధికారులను,ఉద్యోగులను బలి పశువులుగా చేస్తూ ఉంటారు.

- వీరగంట భాస్కర్ రావు,బొబ్బిలి

## మాతృభాషలో విద్యకు ప్రాధాన్యమివ్వాలి

భారత విద్యావ్యవస్థలో రోటు లెర్నింగ్ పద్ధతి ఇంకా ప్రబలంగా ఉంది. విద్యార్థులు పాఠ్యాంశాలను కంఠస్థం చేయడంలోనే పరిమితం అవ్వడంతో, వారి ఆలోచన శక్తి, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలు పరిమితమవుతున్నాయి. ఈ పరిస్థితిని మార్చేందుకు సృజనాత్మకత, లేటరల్ థింకింగ్, సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధి అత్యవసరం. విద్య పరీక్షల మార్కులకు మాత్రమే పరిమితం కాకుండా, విద్యార్థుల మేధో వికాసానికి దోహదపడేలా ఉండాలి. ప్రపంచంలోని ఉత్తమ విద్యా విధానాలు వ్యక్తిత్వ వికాసం, స్వతంత్ర ఆలోచన, సృజనాత్మకతకు ప్రాధాన్యం ఇస్తున్నాయి. భారత విద్యలో కూడా ఇలాంటి మార్పులు అవసరం. పుస్తకాలతో పాటు ప్రాక్టికల్ అను భవం ఇవ్వడం ద్వారా నేర్చుకున్న విషయాలను జీవితంలో అన్వయించగలిగే సామర్థ్యంపెరుగుతుంది.మాతృభాషలో విద్యకుప్రాధాన్యమివ్వడం భావనాత్మక స్పష్టతకుదోహదం చేస్తుంది.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## అన్నిటికి అమెరికా పై ఆధారమేనా?

మన దేశంలో విద్య నుండి ఉద్యోగం వ్యాపారం అన్నీ రంగాలు అమెరికా పై ఆధారపడుతున్నాయి. మన దేశంలో చదివి విదేశంలో ఉద్యోగం. మన దేశంలో గ్రాడ్యుయేట్ అమెరికాలో ఉన్నత విద్య. అమెరికాలో వరుడితోనే వివాహం. ఇలా ప్రతిదీ అమెరికాపై ఆధార పడుతున్నాం. వ్యాపార ఎగుమతులు దిగుమతులకు కూడా ఆ దేశంపైనే విపరీతంగా ఆధార పడిన మనం ఇప్పుడు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అనే పరిస్థితిలోఉన్నాం.కావునా ఇకనైనా అమెరికా పై అతిగా ఆధార పడవద్దు. ప్రపంచంలో అనేక దేశాలున్నాయి అని గ్రహించాలి. అగ్రరాజ్యం అహంకారం తొలగించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## మూగ జీవులపై ప్రేమ

మూగ జీవులను రక్షించండి అంటూ గోలపెడుతున్న ఈ మానవతావాదులు, ఈ జంతు ప్రేమికులకు ఆ వీధి కుక్కల స్వైర్య విహారం వల్ల ఎంత మంది పసిపిల్లల ప్రాణాలకు హానికరం వస్తోందో, ఎంతమంది రేబిస్ వాత పడి బాధ పడుతున్నారో కనబడుట లేదా. ఇటువంటి సమయంలో సుప్రీం కోర్ట్ వారి వాత కొంతవరకూ ఎంతో సమంజసం. జంతు జాలంపై మక్కువ చూపేవారిని ఒక డాగ్స్ క్లబ్‌గా ఏర్పడి చక్కగా చూసుకోమంటే ఒక్కడు మళ్ళీ కనపడడు.

- గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

మన విభాగం: ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

14-8Pg5.qxd:14-8Pg5.qxd 1/1/02 6:29 AM Page 1



# ట్రంప్, మోడీ మధ్య త్వరలో చర్చలు!



## సెప్టెంబర్ 26న అమెరికాకు ప్రధాని మోడీ

## ఐరాస సర్వసభ్యసమావేశంలో ప్రసంగం

## అనంతరం సుంకాల వివాదంపై ట్రంప్‌తో భేటీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** భారత్‌తో వాణిజ్యసుంకాలు అధికంగా విధించి వాణిజ్య యుద్ధానికి తెరతీసిన ట్రంప్ ఇపుడు భారత్‌తో సంప్రదింపులకు ఆసక్తిచూపిస్తున్నారు. 50శాతం సుంకాలు విధించి భారత్‌ను చిక్కుల్లోకి నెట్టాలని చూస్తున్న ట్రంప్ మరోవైపు పాకిస్థాన్‌తో దోస్తీకి తహతహలాడుతున్నారు. ఐఎంఎఫ్ రుణమంజూరులో ప్రాధాన్యత ఇవ్వడం, ఆసిమ్‌మునీర్‌కు రెండుసార్లు ఆతిథ్యం ఇచ్చి భారత్‌పై రెచ్చగొట్టే వ్యాఖ్యలను ప్రోత్సహించడం వంటి చర్యలకు పాల్పడుతున్న సంగతి ప్రపంచదేశాలకు తెలిసిందే. మరోపక్క భారత్‌తో చర్చలు సంప్రదింపులకు ఆసక్తిచూపిస్తున్న ట్రంప్‌ను దారిలోకి తెచ్చుకోవాలని భారత్‌సైతం పావులు కదుపుతోంది. కయ్యానికి కాలుదువ్వే వైఖరి లేదని, మిత్రదేశంతో చర్చలు సంప్రదింపులద్వారా పరిష్కరించుకోవాలనే చూస్తోంది. ఆదిశగా వచ్చే సెప్టెంబరు 26న న్యూయార్క్‌లో జరిగే ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో ప్రసంగించేందుకు మోడీ వెళ్తున్నారు. సమితికు చెందిన ఈ ప్రతిష్ఠాత్మక సమావేశాల సందర్భంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సహా పలు దేశాల ప్రభుత్వాధినేతలతో భారత ప్రధాని భేటీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రత్యేకించి ట్రంప్ మోడీ భేటీకి అధికారికంగా షెడ్యూల్‌ను ఫిక్స్ చేయించేందుకు భారత విదేశాంగ శాఖ కసరత్తు మొదలుపెట్టిందని సంబంధిత వర్గాలు అంటున్నాయి. డొనాల్డ్ ట్రంప్ కూడా మోదీతో భేటీకి ఆసక్తితోనే ఉన్నారని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ సమావేశం ద్వారా అమెరికాతో ఏర్పడిన పొరపొచ్చాలను తొలగించుకొని, రాజీకి వచ్చే దిశగా భారత్ ప్రయత్నాలు చేసే ఛాన్స్ ఉందని పరిశీలకులు అంటున్నారు. ఒకవేళ ఈ భేటీ సవ్యంగా జరిగితే, అక్టోబరులో క్వాడ్ సదస్సు కోసం భారత్‌కు రావాల్సిందిగా ట్రంప్‌ను ప్రధాని మోడీ ఆహ్వానించే అవకాశం ఉంది. క్వాడ్ కూటమిలో అమెరికా, భారత్‌తో పాటు ఆస్ట్రేలియా, జపాన్‌లు సభ్యదేశాలుగా ఉన్నాయి. వాస్తవానికి జూన్ నెలలో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌తో పాటు భారత ప్రధాని మోడీని వైట్‌హౌస్‌కు ట్రంప్ ఆహ్వానించారు. అయితే ఆ ఆహ్వానాన్ని భారత్ తిరస్కరించింది. మునీర్‌తో కలిసి ట్రంప్‌తో భేటీ అయ్యేందుకు నో చెప్పింది. నాటి నుంచే భారత్ అమెరికా మధ్య గ్యాప్ పెరుగుతూ వచ్చింది. చివరిసారిగా ఈ ఏడాది ఫిబ్రవరిలో వైట్ హౌస్ వేదికగా ట్రంప్‌తో నరేంద్రమోదీ సమావేశమయ్యారు. ఏడు నెలల గ్యాప్ తర్వాత సెప్టెంబరు చివరి వారంలో ఈ ఇద్దరూ మళ్లీ భేటీ కాబోతున్నారు. ట్రంప్ మోదీ భేటీకి సంబంధించిన అజెండాలో భారత్ అమెరికా మధ్య జరగాల్సిన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం ఉండే అవకాశం ఉంది. భారత వ్యవసాయ రంగాన్ని, డైరీ రంగాన్ని అమెరికా కంపెనీల కోసం తెరిచేందుకు భారత్ విముఖంగా ఉంది. అయితే ఆ రంగాల్లోనూ తమ కంపెనీలకు ప్రవేశాన్ని కల్పించాల్సిందే అని అమెరికా వాదిస్తోంది. ఈ విభేదాల వల్లే ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై ఇరుదేశాల నడుమ పలు విడతలుగా చర్చలు జరిగినా, ఏకాభిప్రాయం మాత్రం కుదరలేదు. దీంతో తొలుత భారతదేశానికి చెందిన వస్తు, ఉత్పత్తులపై అమెరికా 25 శాతం అదనపు దిగుమతి సుంకాన్ని విధించింది. ఆ తర్వాత కూడా ట్రేడ్ డీల్‌పై పురోగతి జరగకపోవడంతో ఈ సుంకాన్ని రెట్టింపు చేసి 50 శాతానికి చేర్చింది. ఇది ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానుంది. అంటే భారత్‌పై 50 శాతం సుంకం అమల్లోకి వచ్చిన దాదాపు నెల రోజుల తర్వాత ట్రంప్‌తో మోడీ భేటీ కాబోతున్నారు. ఈ సుంకాలను పూర్వ స్థితికి చేర్చాలని, వాణిజ్య ఒప్పందంపై చర్చలను ముందుకు తీసుకెళ్లాలని అమెరికాను భారత్ కోరే అవకాశం ఉంది. కేంద్ర బిందువుగా రష్యా ముడి చమురు ప్రస్తుతం భారత్‌పై అమెరికా ఆగ్రహం పెరిగేందుకు కారణమవుతున్న మరో ప్రధాన అంశం రష్యా ముడి చమురు. రష్యా నుంచి క్రూడ్ ఆయిల్‌ను కొనే అతిపెద్ద దేశంగా భారత్ ఉండటం అనేది అమెరికాను కలవరపరుస్తోంది. ముడి చమురును కొని భారత్ అందిస్తున్న నిధుల వల్లే ఉక్రెయిన్‌తో నేటికీ రష్యా యుద్ధాన్ని కొనసాగించగలుగుతోంది అనేది అగ్రరాజ్యం అభిప్రాయం. దీనిపై ట్రంప్‌కు మోడీక్లారిటీ ఇచ్చే అవకాశం ఉంది. చౌక ధరకు లభిస్తోందనే ఏకైక కారణంతోనే రష్యా నుంచి ముడి చమురును కొంటున్నామని భారత్ మొదటినుంచీ చెబుతోంది. భారతదేశ ఇంధన భద్రత కోసమే రష్యా ముడి చమురును కొంటున్నాం తప్ప, ఉక్రెయిన్ రష్యా యుద్ధంపై తమకు ఆసక్తి లేదని భారత్ అంటోంది. ఈ అంశాలను వివరించి భారత్‌పై ట్రంప్‌కు ఏర్పడిన దురుద్దేశాలను దూరం చేసేందుకు ప్రధానమంత్రి మోడీ ప్రయత్నించే అవకాశం ఉందని పరిశీలకులు అంటున్నారు.

# బీహార్ సర్‌లో 11 ధృవపత్రాల పరిశీలన మంచిదేకదా!



## పిటిషనర్లకు సుప్రీం బెంచ్ సూటి ప్రశ్నలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** బీహార్‌లో ఓటర్ల జాబితాను సవరించాలనే ఎన్నికల కమిషన్ (ఇసి) నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు బుధవారం మరోసారి విచారించింది. ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఏడు ధ్రువీకరణ పత్రాలకంటే ప్రస్తుతం 11 పత్రాలను అనుమతించడం ఓటర్లకు ప్రయోజనకరంగా ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ఆధార్ మినహా అనేక ఇతర డాక్యుమెంట్లను పరిగణలోకి తీసుకోవడాన్ని ధర్మాసనం గుర్తు చేసింది. గతంలో బీహార్‌లో నిర్వహించిన రివిజన్‌లో ఏడు ధ్రువీకరపత్రాలను అనుమతించారని, ప్రత్యేక సవరణలో 11 డాక్యుమెంట్లను ఈసీ అనుమతి ఇస్తుందని.. దీన్ని పరిశీలిస్తే ఓటర్లకు అనుకూలంగానే కనిపిస్తుందని ధర్మాసనం తెలిపింది. ఆధార్ అనుమతించడం లేదనే పిటిషనర్ల వాదనను అర్థం చేసుకున్నప్పటికీ అనేక పత్రాలను పరిగణలోకి తీసుకుంటున్నట్లుగా ధర్మాసనం గుర్తు చేసింది. అయితే, ఈ వాదనలతో పిటిషనర్ తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ విభేదించారు. ధ్రువపత్రాల సంఖ్య ఎక్కువగా ఉన్నా అందరికీ అందుబాటులో లేవని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాస్‌పోర్టులను ఉదహరించారు. బీహార్‌లో కేవలం ఒకటి నుంచి రెండుశాతం మంది వద్దే పాస్ పోర్టులు ఉన్నాయన్నారు. దీనికి స్పందించిన ధర్మాసనం 36లక్షల మందికి పాస్‌పోర్టులు ఉన్నాయని, ఇది మంచి సంఖ్యగానే కనిపిస్తోందని చెప్పింది. ప్రభుత్వ విభాగాల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్న తర్వాతే ధ్రువపత్రాల జాబితా రూపొందిస్తారని జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ తెలిపారు. ఇదిలా ఉండగా పౌరులను చేర్చడం, కానివారిని ఓటరు జాబితా నుంచి మినహాయించడం ఎన్నికల కమిషన్ అధికార పరిధిలోనిదని ధర్మాసనం పేర్కొంది. సర్‌లో ఆధార్, ఓటర్ కార్డును పౌరసత్వానికి రుజువుగా పరిగణించలేమన్న ఈసీ వాదనలను సమర్థించింది. పార్లమెంట్ లోపల, వెలుపల 'సర్' అంశంపై వివాదం పెరుగుతున్న నేపథ్యంలో ఈసీ చేపట్టిన ఈ కార్యక్రమంపై విశ్వాసం కోల్పోవడమే సమస్య అని అంతకు మించి ఏమీ లేదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

# కౌన్‌బనేగా కరోడ్‌పతిలో ఆర్మీ అధికారులు!

## యూనిఫామ్‌తో రావడంపై నెట్టింట విమర్శల వెల్లువ

**న్యూఢిల్లీ,ఆగస్టు 13:** ప్రముఖ రియాలిటీ షో ఖకౌన్ బనేగా కరోడ్‌పతిఖ (కేబీసీ)లో భారత సైనిక అధికారులు పాల్గొనడం వివాదానికి దారితీసింది. పహల్గామ్ దాడి అనంతరం భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించిన వివరాలు వెల్లడించిన కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ఈ షోలో కనిపించడంతో సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేగింది. సాయుధ దళాలను వ్యక్తిగత ప్రచారం (పీఆర్), రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారంటూ నెటిజన్లు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 15న ప్రసారం కానున్న ఈ ప్రత్యేక ఎపిసోడ్‌కు సంబంధించిన టీజర్‌ను నిర్వాహకులు ఇటీవలే విడుదల చేశారు. ఇందులో హోస్ట్ అమితాబ్ బచ్చన్ సైనిక అధికారులకు ఘన స్వాగతం పలికారు. ఈ ప్రోమోలో కల్నల్ ఖురేషి మాట్లాడుతూ పాకిస్థాన్ పదేపదే ఉగ్ర చర్యలకు పాల్పడుతోంది. దీనికి గట్టిగా బదులివ్వడం అవసరం, అందుకే ఆపరేషన్ సిందూర్ చేపట్టామని వివరించారు. ఈ ఎపిసోడ్‌లో వీరితో పాటు, భారత నావికాదళంలో యుద్ధనౌకకు కమాండర్‌గా నియమితులైన తొలి మహిళా అధికారి కమాండర్ ప్రేరణా దేవ్‌స్థలే కూడా పాల్గొన్నారు. అయితే, అత్యంత కీలకమైన ఆపరేషన్‌లో పాల్గొన్న అధికారులు ఇలా యూనిఫాంలో ఒక ఎంటర్‌టైన్‌మెంట్ షోలో కనిపించడంపై నెటిజన్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఏ దేశంలోనైనా కీలకమైన సైనిక ఆపరేషన్ తర్వాత అధికారులు ఇలా టీవీ షోలలో పాల్గొనడం చూశామా అన్నారు.



# బ్రిటన్ జైళ్లనుంచి 26 వేలమంది ఖైదీల విడుదల



**లండన్, ఆగస్టు 13:** సుమారు 26 వేల మంది ఖైదీలను బ్రిటన్ సర్కారు విడుదలచేసింది. జైళ్లలో సరిపోను స్థలం లేకపోవడం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల ప్రధాని కీర్ స్టార్మర్ సాఫ్ట్‌జస్టిస్ కార్యక్రమాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఆయన బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటికే బ్రిటన్ జైళ్లలో ఉన్న సుమారు 26 వేల మంది ఖైదీలు రిలీజైనట్లు తెలుస్తోంది. సుదీర్ఘ కాల శిక్షను అనుభవిస్తున్న ఖైదీలు కూడా ఫ్రీ అయినట్లు వెల్లడించారు. ఖైదీలతో జైళ్లు నిండిపోయాయని, జైళ్లను ఫ్రీగా మార్చాలన్న ఉద్దేశంతో సాఫ్ట్ జస్టిస్ ప్రోగ్రామ్‌ను మొదలుపెట్టినట్లు ప్రధాని స్టార్మర్ ఇటీవల తెలిపారు. ప్రభుత్వ డేటా ప్రకారం సెప్టెంబర్ 2024 నుంచి మార్చి 2025 వరకు 14 ఏళ్లకుపైగా శిక్ష పడిన సుమారు 248 మంది జైళ్ల నుంచి రిలీజయ్యారు. విడుదలైన ఖైదీల్లో 2600 విదేశీయులు కూడా ఉన్నారు. స్టార్మర్ ప్రభుత్వ స్కీమ్ కింద ప్రతి నెల సగటున 3461 మందిని విడుదల చేస్తున్నారు. 40 శాతం శిక్షను అనుభవించిన ఖైదీలను ఎక్కువగా రిలీజ్ చేశారు. అయితే ఈ ఏడాది కాలం పూర్తి అయ్యేలోగా దాదాపు 45 వేల మంది ఖైదీలు జైళ్ల నుంచి విడుదల అయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. రిలీజైన ఖైదీలు ప్రధాని స్టార్మర్‌కు థ్యాంక్స్ తెలిపారు. జీవితకాలం లేబర్‌పార్టీ ఓటర్లుగా మిగిలిపోతామన్నారు. కానీ కొందరు ఖైదీలు రిలీజైన వెంటనే మళ్లీ నేరాలకు పాల్పడినట్లు తెలుస్తోంది. జైళ్లలో రద్దీని తగ్గించేందుకే ఖైదీలను విడుదల చేస్తున్నట్లు న్యాయశాఖ ప్రతినిధి ఒకరు తెలిపారు.



# బీహార్ బిజెపి నేతలకు రెండేసి ఓట్లు!

## ఆర్జేడి చీఫ్ తేజస్వియాదవ్ ధ్వజం

**పాట్నా,ఆగస్టు 13:** కేంద్ర ఎన్నికల సంఘంపై ఆర్‌జేడీ అగ్రనేత తేజస్వి యాదవ్ మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. బీహార్‌లోని బిజెపినేతలు, కార్యకర్తలకు ఒకే అసెంబ్లీ స్థానాల్లో రెండు చొప్పున ఓటరు ఐడీలను ఈసీ జారీ చేస్తోందని ఆయన ఆరోపించారు. విపక్ష నేతలు, కార్యకర్తల ఓట్లను మాత్రం తొలగిస్తోందన్నారు. తద్వారా రాష్ట్రంలోని ఓటరు జాబితాను తారుమారు చేసేందుకు బిజెపితో కలిసి ఈసీ పనిచేస్తోందని తేజస్వి ఆరోపించారు. బుధవారం పట్నాలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంతకుముందు బీహార్ డిప్యూటీ సీఎం విజయ్ సిన్హా గురించి తాము చెప్పామని, ఆ తర్వాతే అది నేరం, తప్పు అని అందరూ చెప్పడం మొదలుపెట్టారని గుర్తుచేశారు. ముజఫర్‌పూర్ మేయర్, ఆమె బంధువులకు రెండు ఓట్లున్నాయని బీహార్‌లోని ముజఫర్‌పూర్ మేయర్, బిజెపి నేత నిర్మలాదేవికి కూడా ఒకే అసెంబ్లీ స్థానంలో 2 ఓటరు ఐడీలు ఉన్నాయని తేజస్వి ఆరోపించారు. వాటిలోనూ సమాచారం భిన్నంగా ఉందన్నారు. నిర్మలాదేవికి చెందిన ఇద్దరు సమీప బంధువులకు కూడా 2 చొప్పున ఓటరు ఐడీలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ సందర్భంగా ఇతర రాష్ట్రాలకు చెందినవారి పేర్లను ఓటరు జాబితాల్లో చేర్చారని తేజస్వి ధ్వజమెత్తారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపించిన తరుణంలో ఇలా జరగడం దారుణమన్నారు. గుజరాత్ ప్రజలు ఇప్పుడు బీహార్ ఓటర్లుగా మారుతున్నారని తేజస్వి చెప్పారు. గుజరాత్ వాస్తవ్యుడైన బీహార్ రాష్ట్ర బిజెపి ఇంఛార్జి భీఖూభాయ్ దల్సానియాకు కూడా పట్నాలో ఓటుహక్కు వచ్చిందన్నారు.

# యశ్వంత్‌వర్మ పై పార్టీల నోటీసును అనుమతించిన స్పీకర్ ఓం బిర్లా

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను అభిశంసించాలంటూ వివిధ పార్టీలు ఇచ్చిన నోటీసును లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అనుమతించారు. దీంతో ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్లయింది. నిబంధనల ప్రకారం ఈ అభియోగాలపై విచారణకు త్రిసభ్య కమిటీని ఆయన నియమించారు. దీనిలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ కుమార్, మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మణీంద్ర మోహన్ శ్రీవాస్తవ, కర్ణాటక హైకోర్టు సీనియర్ న్యాయవాది బి.వి.ఆచార్య ఉన్నారు. 91 సంవత్సరాల ఆచార్య దాదాపు ఆరు దశాబ్దాలుగా న్యాయవాద వృత్తిలో ఉన్నారు. కమిటీ వీలైనంత త్వరలో నివేదిక సమర్పిస్తుందని, అది అందేవరకు న్యాయమూర్తి తొలగింపు ప్రతిపాదన పెండింగ్‌లో ఉంటుందని ఓం బిర్లా ప్రకటించారు. జస్టిస్ వర్మను పదవి నుంచి తొలగించాలని 146 మంది లోక్‌సభ సభ్యులు ప్రతిపాదన సమర్పించారని తెలిపారు. జస్టిస్ యశ్వంత్ వర్మ ఢిల్లీ హైకోర్టులో సేవలందిస్తున్నప్పుడు అధికారిక నివాసంలో మార్చి 14న పెద్ద ఎత్తున నోట్లకట్టలు లభ్యమయ్యాయి. దానిపై అంతర్గత త్రిసభ్య సంఘం విచారణ జరిపింది.

# సుప్రీం తీర్పును పునఃపరిశీలిస్తాం



## చీఫ్‌జస్టిస్ గవాయి

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** ఢిల్లీలో తీవ్రమైన సమస్యగా మారిన వీధికుక్కల బెడదపై సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించిన సంగతి తెలిసిందే. వీటి వల్ల రేబిస్ మరణాలు పెరుగుతున్నాయని, 8 వారాల్లోపు వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని జస్టిస్ పార్థివాలా, జస్టిస్ ఆర్.మహదేవన్ లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. ఈ తీర్పుపై పలువురు ప్రముఖులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తీర్పుపై పునరాలోచించాలని కోరతూ చీఫ్ జస్టిస్ కు లేఖ రాశారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు స్పందించింది. ఈ విషయంలో ప్రజల భద్రతకు, మూగజీవాల హక్కులకు మధ్య కచ్చితమైన సమతుల్యత సాధించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది. వీధికుక్కల సమస్యకు భావోద్వేగాలతో కాకుండా హేతుబద్ధమైన పరిష్కారం కనుగొనాలని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయపడింది. వీధికుక్కల దాడులు, వాటి నియంత్రణకు సంబంధించిన పలు పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ మాట్లాడుతూ, సమాజంలో వీధికుక్కలకు ఆహారం పెట్టే జంతు ప్రేమికులు ఉన్నారు, అదే సమయంలో వాటిని చూసి భయపడే సామాన్య ప్రజలూ ఉన్నారు. ఈ సమస్యకు పరిష్కారం కనుగొనేటప్పుడు ఇరువర్గాల వాదనలను పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. సమస్య తీవ్రతను తాము గుర్తిస్తున్నామని, దీనికి ఒక ఆచరణాత్మకమైన పరిష్కారం కనుగొనడమే లక్ష్యమని తెలిపారు. కొన్ని ప్రాంతాలలో వీధికుక్కలు ప్రజలపై, ముఖ్యంగా పిల్లలపై దాడులకు పాల్పడుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని ధర్మాసనం పేర్కొంది. అయితే, వాటిని విచక్షణారహితంగా చంపడం కూడా పరిష్కారం కాదని స్పష్టం చేసింది. జంతు జనన నియంత్రణ (ఏబీసీ) నిబంధనలను సమర్థవంతంగా అమలు చేయడంలో స్థానిక సంస్థల పాత్ర కీలకమని గుర్తుచేసింది. ఈ సమస్యను మానవజంతు సంఘర్షణగా చూడకుండా, ఇద్దరికీ ఆమోదయోగ్యమైన మార్గాన్ని అన్వేషించాలని సూచించింది. ఈ అంశంపై ఒక సమగ్రమైన పరిష్కార మార్గాన్ని కనుగొనేందుకు ప్రయత్నిస్తామని చెబుతూ, తదుపరి విచారణను వాయిదా వేసింది. ఈ వివాదానికి శాశ్వత పరిష్కారం చూపే దిశగా కోర్టు చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుని సతీమణి అరెస్టు




**సియోల్, ఆగస్టు 13:** దక్షిణకొరియా మాజీ అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ సతీమణి, మాజీ ఫస్ట్ లేడీ కిమ్ కియోన్ హీని అరెస్టు చేశారు. స్టాక్ మార్కెట్‌లో అవకతవకలు, మోసాలకు పాల్పడినట్లు ఆమెపై ఆరోపణలు ఉన్నాయి. మార్షల్ చట్టం అమలు చేసిన కేసులో ఇప్పటికే మాజీ అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌ను జైల్లో వేసిన విషయం తెలిసిందే. సియోల్‌లో సుమారు నాలుగు గంటల పాటు మాజీ ఫస్ట్ లేడీ కిమ్‌ను విచారించారు. తాను ఏ తప్పు చేయలేదని ఆమె పేర్కొన్నారు. కానీ కోర్టు మాత్రం అరెస్టు వారెంట్ జారీ చేసింది. సాక్ష్యాధారాలను తారుమారు చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో కోర్టు ఆ ఆదేశాలు ఇచ్చింది. గతంలో కూడా మాజీ దేశాధ్యక్షులను జైలుకీడ్చిన ఘటనలు ఉన్నాయి.

# నిన్న ఆసిఫ్‌మునీర్.. నేడు ప్రధాని షరీఫ్!

## సింధుజలాలపై నోరుపారేసుకుంటున్న పాక్ ప్రముఖులు

**ఇస్లామాబాద్, ఆగస్టు 13:** సింధు నదీ జలాల విషయంలో భారత్, పాకిస్థాన్ మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. తమ దేశానికి చెందిన ఒక్క నీటి చుక్కను కూడా శత్రువులు లాక్కోలేరని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా భారత్‌ను ఉద్దేశించి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఇస్లామాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, మా నీటిని అడ్డుకుంటామని బెదిరిస్తే, ఒక్క చుక్కను కూడా మీరు తీసుకోలేరని గుర్తుంచుకోండి. అలాంటి ప్రయత్నం చేస్తే గట్టి గుణపాఠం చెబుతామని వ్యాఖ్యానించారు. పహల్గామ్‌లో 26 మంది పౌరుల మృతికి కారణమైన ఉగ్రదాడి జరిగిన మరుసటి రోజైన ఏప్రిల్ 23న, 1960 నాటి సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. నీటి ప్రవాహాన్ని అడ్డుకునే ఏ ప్రయత్నాన్నైనా యుద్ధ చర్యగా పరిగణిస్తామని పాకిస్థాన్ పలుమార్లు స్పష్టం చేసింది. కేవలం ప్రధాని మాత్రమే కాకుండా, పాక్ సైన్యాధిపతి జనరల్ అసిమ్ మునీర్ కూడా తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. అమెరికాలోని ఫ్లోరిడాలో ప్రవాస పాకిస్థానీయులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భారత్ డ్యామ్ కట్టే వరకు వేచి చూస్తాం, కట్టిన తర్వాత దాన్ని నాశనం చేస్తాం. సింధు నది భారతీయుల కుటుంబ ఆస్తి కాదని హెచ్చరించారు. పాక్ సైన్యాధిపతి వ్యాఖ్యలపై భారత విదేశాంగ శాఖ తీవ్రంగా స్పందించింది. పాకిస్థాన్ పదేపదే అణు బెదిరింపులకు పాల్పడటం వారి నైజమని, ఉగ్రవాద గ్రూపులతో అక్కడి సైన్యం కుమ్మక్కైందనడానికి ఇదే నిదర్శనమని పేర్కొంది. ఇటువంటి బెదిరింపులకు భారత్ తలొగ్గదని, దేశ భద్రత కోసం అన్ని చర్యలూ తీసుకుంటుందని స్పష్టం చేసింది. స్నేహపూర్వక దేశమైన అమెరికా గడ్డపై నుంచి ఇలాంటి వ్యాఖ్యలు రావడం విచారకరమని కూడా తెలిపింది. ఇదే అంశంపై



పాక్ మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో చేసిన వ్యాఖ్యలకు బీజేపీ నేత, నటుడు మిథున్ చక్రవర్తి ఘాటుగా బదులిచ్చారు. శాంతిని ప్రేమించే పాక్ ప్రజలతో తమకు ఎలాంటి విరోధం లేదని, కానీ అక్కడి ప్రభుత్వ పెద్దలకే తమ హెచ్చరిక అని ఆయన స్పష్టం చేశారు.

# సంక్షిప్తంగా..

## భారత్, చైనా మధ్య నేరుగా విమాన సర్వీసులు



**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** దాదాపు ఐదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత్ చైనా దేశాల మధ్య డైరెక్ట్ ఫ్లైట్ సర్వీసెస్ పునఃప్రారంభం కాబోతున్నాయి. భారత్‌చైనా మధ్య నిలిచిపోయిన విమాన సర్వీసులను సెప్టెంబర్ నెలలో పునరుద్ధరించే అవకాశం ఉందని బ్లూమ్‌బర్గ్ నివేదిక వెల్లడించింది. ఎయిర్ ఇండియా, ఇండిగో తదితర విమానయాన సంస్థలు చైనాకు సర్వీసులను నడిపేందుకు సిద్ధంగా ఉండాలని కేంద్రం సూచించినట్లు తెలిపింది. గల్వాన్ లోయలో 2020లో జరిగిన సైనిక ఘర్షణలతో భారత్‌చైనా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఆ సమయంలోనే రెండు దేశాల మధ్య డైరెక్టుగా నడిపే విమాన సర్వీసులను రద్దుచేశారు. అదేవిధంగా చైనాకు సంబంధించిన పలు యాప్‌లను భారత్ నిషేధించింది. చైనా పెట్టుబడులపై కూడా కేంద్ర ప్రభుత్వం సుముఖత చూపలేదు. చైనా దిగుమతులపై భారత్ కఠిన ఆంక్షలు విధించింది. అయితే ఇటీవలి కాలంలో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గించే దిశగా చర్యలు కొనసాగించడంతో సానుకూల సంకేతాలు కనిపిస్తున్నాయి.

## ఐర్లాండ్‌లో మరో జాత్యంహంకార దాడి

డబ్లిన్, ఆగస్టు 13: డబ్లిన్‌లోని ఫెయిర్‌వ్యూ పార్క్‌లో ఆదివారం సాయంత్రం 5:30 గంటల సమయంలో ఒక భారతీయుడిపై ముగ్గురు టీనేజర్లు దాడి చేశారు. ఈ ఘటనలో బాధితుడు తీవ్రంగా గాయపడ్డాడు. అతడికి ఆసుపత్రిలో ఎనిమిది కుట్లు వేయాల్సి వచ్చింది. బాధితుడు తన అనుభవాన్ని వివరిస్తూ, నేను పార్క్ నుంచి ఇంటికి నడుస్తుండగా, ఒక టీనేజర్ ఎలక్ట్రిక్ స్కూటర్‌పై వచ్చి నా కడుపులో తన్నాడు. నేను దూరంగా వెళ్లడానికి ప్రయత్నించగా, మరో ఇద్దరు వచ్చి నన్ను కొట్టడం ప్రారంభించారు. నేను నేలపై పడిపోయిన తర్వాత కూడా వారు నాపై దాడి కొనసాగించారు. ఒక వ్యక్తి తన మెటల్ వాటర్ బాటిల్‌తో నా కంటి మీద కొట్టాడని తెలిపాడు. ఈ ఘటన సమయంలో అక్కడ ఉన్న కొంతమంది చూస్తూ ఉన్నారే తప్ప జోక్యం చేసుకోలేదని, అయితే ఇద్దరు టీనేజ్ యువకులు తనకు సహాయం చేసి పోలీసులకు సమాచారం అందించారని బాధితుడు చెప్పాడు. ప్రస్తుతం ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కామన్‌వెల్త్ క్రీడల నిర్వహణకు భారత్ బిడ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** 2030 కామన్వెల్త్ క్రీడల ఆతిథ్యం దిశగా భారత్ ఒక కీలక ముందడుగు వేసింది. ఈ మెగా క్రీడల నిర్వహణకు భారత్ దాఖలు చేయనున్న బిడ్‌కు భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అధికారికంగా ఆమోదముద్ర వేసింది. బుధవారం జరిగిన ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో (ఎస్‌జీఎం) ఈ మేరకు ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరాన్ని ప్రధాన వేదికగా ప్రతిపాదిస్తూ ఈ బిడ్‌ను సిద్ధం చేస్తున్నారు. ఈ పోటీ నుంచి కెనడా వైదొలగడంతో 2030 కామన్వెల్త్ క్రీడల ఆతిథ్య హక్కులను పొందేందుకు భారత్‌కు అవకాశాలు గణనీయంగా మెరుగుపడ్డాయి. ఇప్పటికే ప్రాథమిక ఆసక్తిని వ్యక్తం చేసిన భారత్, తుది బిడ్ పత్రాలను ఆగస్టు 31 లోపు సమర్పించాల్సి ఉంది. ఈ క్రీడల నిర్వహణకు అయ్యే పూర్తి ఖర్చును కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని ఐఓఏ స్పష్టం చేసింది. ఈ సమావేశం అనంతరం ఐఓఏ జాయింట్ సెక్రటరీ కల్యాణ్ చౌబే మాట్లాడుతూ, జనరల్ హౌస్ ఈ ప్రతిపాదనను ఏకగ్రీవంగా ఆమోదించింది.

## ఎదురు కాల్పుల్లో భారత్ జవాను మృతి

**ఉరి, ఆగస్టు 13:** జమ్మూకశ్మీర్‌లోని ఉరి సెక్టార్ సమీపంలో ఇవాళ ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. నియంత్రణ రేఖవద్ద జరిగిన కాల్పుల్లో ఓ సైనికుడు మృతిచెందాడు. ఇండియా, పాక్ సైనిక దళాలు ఫైరింగ్‌కు దిగాయి. చొరబాటు యత్నాన్ని ఆపే సమయంలో ఈ ఘటన జరిగింది. ఆర్మీ వర్గాల ప్రకారం ఈనెల 12వ తేదీ రాత్రి కొందరు చొరబాటుకు ప్రయత్నించారు. అయితే రెగ్యులర్‌కు భిన్నంగా ఈ చొరబాటు సాగినట్లు చెబుతున్నారు. చొరబాటు దారులకు అండగా పాకిస్థాన్ ఆర్మీ ఫైరింగ్ జరిపినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ బోర్డర్ యాక్షన్ టీమ్‌లు ఈ ప్రయత్నానికి సహకరించినట్లు స్పష్టమవుతోంది. చొరబాటు జరిగే సమయంలో ఎదురుకాల్పులు జరిగాయి. ఆ సమయంలో గాయపడ్డ జవాను ప్రాణాలు కోల్పోయాడు.



14-08pg6exHMNWJQEP.qxd:14-08pg6exHMNWJQEP.qxd 1/1/02 7:37 AM Page 1





## అక్టోబర్ 7న పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం

**విజయనగరం, ఆగస్టు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం ఖరారయ్యింది. అక్టోబరు 6న అమ్మవారి తొలేళ్ల ఉత్సవం, 7న సిరిమానోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కె.శిరీష, సిరిమాను పూజారి బంటుపల్లి వెంకటరావు ప్రకటించారు. అమ్మవారి దేవస్థానం కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఉత్సవ వివరాలను వెల్లడించారు. పైడితల్లి అమ్మవారి ఉత్సవాలకు సెప్టెంబరు 12న పందిరాటతో శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ఆరోజున చదురగుడి వద్ద ఉదయం 9.30 గంటలకు, వనం గుడివద్ద 11 గంటలకు పందిరి రాట వేస్తామని చెప్పారు. అదే రోజున అమ్మవారి మండల దీక్ష, ఉదయం 8 గంటలకు చదురగుడి వద్ద ప్రారంభిస్తామన్నారు. అక్టోబరు 2న అర్ధమండల దీక్ష ప్రారంభమవుతుందన్నారు. 6వ తేదీ సోమవారం తొలేళ్ల ఉత్సవం, 7వ తేదీ మంగళవారం సిరిమానోత్సవం జరుగుతుందని తెలిపారు. పెద్ద చెరువులో 14న తెప్పోత్సవాన్ని, 19వ తేదీ ఆదివారం కలశజ్యోతి ఊరేగింపు వనం గుడివద్ద సాయంత్రం 5.30 గంటలకు ప్రారంభమవుతుందని చెప్పారు.

21వ తేదీన ఉయ్యాల కంబాల ఉత్సవాన్ని నిర్వహిస్తామని, 22న చండీహోమం, పూర్ణాహుతితో పైడిమాంబ ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు. అదేరోజు అమ్మవారి దీక్షదారులు దీక్ష విరమణ చేస్తారని చెప్పారు.

## రైళ్ల ఆపరేషన్ ఈగిల్ ద్వారా భారీగా గంజాయి,చాక్లెట్లు స్వాధీనం : డిజిపి హరీష్ కుమార్ గుప్తా

### - ఈగల్ జరిపిన ఆపరేషన్ లో 43 కేజీల గంజాయి, 436 గంజాయి చాకెట్లు స్వాధీనం

**విజయవాడ, ఆగస్ట్ 13, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా రైళ్ల ద్వారా గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ చేపట్టిన "ఆపరేషన్ ఈగల్" వరుస విజయాలు సాధిస్తుందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్నారు. ఏజెన్సీ ఏరియాలో గంజాయిపై ఉక్కుపాదం మోపి, గంజాయి ఉనికే రాష్ట్రంలో లేకుండా చేసామన్నారు. గంజాయి స్మగ్లర్లు ప్రత్యామ్నాయ మార్గాల వైపు దృష్టి సారించామన్నారు., సరిహద్దు రాష్ట్రమైన ఒరిస్సా నుండి రైళ్ల ద్వారా రాష్ట్రం మీదుగా గంజాయి స్మగ్లింగ్ కు పాల్పడుతున్న నేపథ్యంలో, వారిని లక్ష్యంగా చేసుకుని ఈగల్ ఐజీపీ ఆకే రవికృష్ణ నేతృత్వంలో, జీఆర్పీ, ఆర్పీఎఫ్, సీఆర్పీఎఫ్ స్థానిక పోలీసుల సమన్వయంతో చేపట్టిన "ఆపరేషన్ ఈగల్" ద్వారా రాష్ట్రంలోని వివిధ రైల్వే స్టేషన్లలో గంజాయి.గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.53 రైళ్లలో ఈగల్ జరిపిన ఈ ఆపరేషన్ లో 43 కేజీల గంజాయి, 436 గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకోని 10 ఎన్డీపీఎస్ కేసులు నమోదు చేసి 10 మందిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. కోరమండల్ ఎక్స్ ప్రెస్ (12841) విజయవాడలో 445 గ్రాముల (79 గంజాయి చాక్లెట్లు) స్వాధీనం, బీహార్ కు చెందిన ఒకరిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. రాయఘడ గుంటూరు ఎక్స్ ప్రెస్ (17244) విజయనగరం.4.3 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని కర్నూలుకు చెందిన ముగ్గురి అరెస్ట్ చేసామన్నారు. కోర్బా విశాఖపట్నం ఎక్స్ ప్రెస్ (18517) విజయనగరం.15.8 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని రాజస్థాన్, ఢిల్లీకి చెందిన ఇద్దరి అరెస్ట్ చేసామన్నారు.ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ ఎక్స్ ప్రెస్ (20853) తెనాలిలో 107 గంజాయి చాక్లెట్లు స్వాధీనం. కోరమండల్ ఎక్స్ ప్రెస్ (12841) విజయవాడలో 220 గ్రాములు (40 గంజాయి చాక్లెట్లు) స్వాధీనం చేసుకుని ఝార్ఖండ్ కు చెందిన వ్యక్తి అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. వివేక్ ఎక్స్ ప్రెస్ (22851) ఒంగోలులో 3.72 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. టాటానగర్ ఎర్నాకులం ఎక్స్ ప్రెస్ (18189) గూడూరులో 12 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని తమిళనాడుకు చెందిన ఒకరి అరెస్ట్ చేసామన్నారు. కొత్తవలస రైల్వే స్టేషన్, ప్లాట్ ఫామ్ రెండులో 1.133 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని ఒకరిని అరెస్ట్ చేసారు. కొత్తవలస రైల్వే స్టేషన్, ప్లాట్ ఫామ్‌లో 26.289 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు.ఈ కేసులో నిందితుడు పరారీలో ఉన్నాడన్నారు.ప్రశాంతి ఎక్స్ ప్రెస్ (18463) అనంతపురంలో 1050 గ్రాముల (210 గంజాయి చాక్లెట్లు) స్వాధీనం చేసుకుని ఒడిశాకు చెందిన వ్యక్తి అరెస్ట్ చేసామన్నారు. ఆపరేషన్ ఈగల్ అమలు ద్వారా రైల్వే మార్గంలో మత్తు పదార్థాల రవాణా నెట్వర్క్ లపై పటిష్ట పర్యవేక్షణ, నిఘా ద్వారా గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపడం జరిగిందన్నారు. రైళ్ల ద్వారా ఒడిశా నుండి ఇతర రాష్ట్రాలకు తరలి వెళుతున్న గంజాయిని అడ్డుకోవడంలో ఈ ఆపరేషన్ కీలకపాత్ర పోషించిందని డీజీపీ అన్నారు. ఒడిశా నుండి ఆంధ్రప్రదేశ్ మీదుగా బీహార్, ఢిల్లీ, తమిళనాడు, ఝార్ఖండ్ కు అక్రమంగా స్మగ్లింగ్ చేస్తున్న గంజాయి నెట్ వర్క్ మీద పెద్ద ఎత్తున విజయం సాధించడం జరిగిందని డీజీపీ తెలిపారు.

ఈ ఆపరేషన్ నిరంతరం కొనసాగుతుందని అన్నారు.

ఈ ఆపరేషన్ లో పాల్గొన్న పోలీసు సిబ్బంది. అధికారులను డీజీపీ ఈ సందర్భంగా అభినందించారు.



## ప్రభుత్వానికి వంత పాడుతున్న ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల పరిస్థితి ఏమిటి?

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ధ్వజం

**అనంతపురం, ఆగస్టు 13 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో పనిచేసే కొందరు అధికారులు, ప్రజాప్రతిథులు అడ్డు అదుపు లేకుండా పనిచేస్తున్నారని, గత ప్రభుత్వంలో పనిచేసిన కొందరు ఐఎఎస్, ఐపీఎస్‌లపై ఇప్పుడు కేసులు పెట్టారని విషయాన్ని గుర్తు పెట్టుకోకుండా ఇప్పుడు కూటమీ ప్రభుత్వంలో కొందరు అధికారులు అదే రూట్లో వ్యవహరించడంలో అర్థం ఏమిటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వంలో పనిచేసే అధికారులు, కొందరు ప్రజాప్రతినిధులు చట్టానికి అతీతులుగా పనిచేస్తున్నారని వీరి మూలంగా రాష్ట్ర ప్రజలు భయాందోళనలో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. అనంతపురం ఎమ్మెల్యే దౌర్జన్యాలు, ఆ క్రమలకు పాల్పడుతుంటే కూటమి ప్రభుత్వం ఎందుకు మోనంగా ఉందని ఆయన విమర్శించారు. బుధవారం అనంతపురంలో సిపిఐ జిల్లా 25వ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా మహాసభ ప్రాంగణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. 1952 నుండి అనంతపురం జిల్లాలో ఎమ్మెల్యేలుగా గెలిచిన ఎంతోమంది కమ్యూనిస్టులు, కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల మహనీయులు గెలుపొందారని వారంతా అభివృద్ధి, ప్రజా సంక్షేమ అభివృద్ధి బాటలు వేశారని అయితే కూటమి ప్రభుత్వంలో గెలిచిన అనంతపురం ఎమ్మెల్యే బరితెగించారని కబ్జాలు, రౌడీయిజం, ధగాకోరుకు పాల్పడే వాటికి పూనుకోవడం దుర్మార్గమని మండిపడ్డారు. నగరంలో పేదలు, మధ్యతరగతి ప్రజలు జీవించే హక్కు కూడా కోల్పోతున్నారని ఆందోళన చెందారు. స్థానిక ఎమ్మెల్యే అనుచరులమంటూ చెప్పుకుని, పబ్లిక్‌గా దందాలు చేస్తూ భూకబ్జాలు చేస్తూ భయాందోళనలు రేకెత్తిస్తున్నారని దీనికి పోలీస్ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రశాంత వాతావరణం కల్పించాల్సిన ఐఎఎస్, ఐపీఎస్‌లు ఎక్కడున్నారని నిలదీశారు. సుపరిపాలన తొలి అడుగు అంటూ చంద్రబాబు రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తుంటే తొలి ఏడాదిలోనే అనంతపురంలో కబ్జాలు దందాలు చేస్తుంటే ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. గత వైసీపీ ప్రభుత్వంలో అధికార పక్షానికి వంతుపాడి ఇష్టారాజ్యంగా వ్యవహరించిన ఆరుగురు ఐపీఎస్‌లు కేసులు ఎదుర్కొంటున్నారని డిజి ర్యాంకు ఆరు మంది అధికారులు జైలుకెళ్లడం బాధగా లేదా అని ప్రశ్నించారు. ఇప్పుడు కూడా అధికార పక్షానికి వంతు పాడుతున్న ఐఎఎస్, ఐపీఎస్‌లు జ్ఞానోదయం కలిగి చట్టానికి దగ్గరగా పనిచేయాలని సూచించారు.

చంద్రబాబు నాయుడు వైఖరిలో మార్పు రాకపోతే ఉమ్మడి జిల్లాలో ఆ పార్టీ కనుమరుగవుతుందన్నారు.

## నిరతాన్న ప్రసాద వితరణకు విరాళం



దాతలకు అమ్మవారి చిత్రపటం ప్రదానం

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 13, ప్రభాతవార్త** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో నిర్వహించే నిత్యాన్నదాన ప్రసాద వితరణకు కర్ణాటక రాష్ట్రం బెంగుళూరుకు చెందిన పిల్లా రవి దంపతులు రూ.2,00,000/లు విరాళమును ఆలయ అధికారులకు అందించారు. దాతలకు స్వామి అమ్మవార్ల దర్శనం ఏర్పాటు చేసి, దర్శనానంతరం వేదపండితులచే వేదాశీర్వచనం, స్వామి అమ్మవార్ల వస్త్ర ప్రసాదం, అమ్మవారి చిత్రపటం అందచేశారు.

## గిరిజన మహిళపై ఎస్సై రాజశేఖర్ లైంగిక వేధింపులు

### - కోరిక తీర్చమని రాత్రివేళల్లో వీడియో కాల్స్

**అనంతపురం, ఆగస్టు 13 ప్రభాతవార్త బ్యూరో** శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం పట్నం పోలీస్‌స్టేషన్ ఎస్ఐ రాజశేఖర్ వికృత చేష్టలు పోలీస్ శాఖలో విమర్శలకు దారితీసింది. ఒక మహిళపై లైంగిక వేధింపులకు పాల్పడిన సంఘటనలో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ రత్న విచారణకు ఆదేశించడంతోపాటు ఎస్సైని విధుల నుంచి తప్పించి వీఆర్ పంపడం చర్చనీయాంశంగా మారింది. ఈ సంఘటన సంబంధించి వివరాల్లోకెళ్తే ... న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌కు గిరిజన మహిళ వెళ్తే ఆ గిరిజన మహిళను ఎస్సై రాజశేఖర్ వేధింపులకు గురిచేశాడు. నా కోరిక తీరిస్తే నీ జీవితం అందలం ఎక్కిస్తానని నీకు నీ భర్తకు ఇబ్బందులు తప్పవని ఎస్సై బెదిరించాడని ఆవేదన వ్యక్తం చేసింది. ముదిగుబ్బ మండల పరిధిలోని పట్నం పోలీస్ స్టేషన్ గరువు తాండ గ్రామానికి చెందిన ఒక గిరిజన మహిళ తన బంధువుల సమస్యపై పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా మీ సమస్య తీరుస్తాను మీ ఫోన్ నెంబరు ఇవ్వండి అంటూ నంబర్ తీసుకొని అప్పటి నుండి రోజు మహిళను లొంగ తీసుకునేందుకు మాట మాట కలుపుతూ వచ్చాడు. గత రెండు నెలలుగా ఆ మహిళను వేధిస్తూ వచ్చాడు. వేధింపులు ఎక్కువ కావడంతో తన భర్తకు విషయం తెలపడంతో అతను ఎస్ఐ రాజశేఖర్‌కు ఫోన్ చేసి ఇలాంటి అసభ్యకర మాటలను మాట్లాడవద్దు అంటూ నీ బుద్ధి మార్చుకోండి అంటూ హెచ్చరించడంతో అతనికి గట్టి వార్నింగ్ ఇచ్చినట్లు తెలిపారు. అయితే అతను రక్షక భటుడు అనే పదాన్ని మర్చి రాత్రిపూట వీడియో కాల్స్ చేసి తను న్యూడ్ వీడియోలను

ఆ మహిళకు చూపించాడు ఆ మహిళ ఎస్సై రాజశేఖర్ చేసిన వీడియో కాల్‌ను రికార్డ్ చేశారు. ఎస్సై పై చర్యలు తీసుకోవాలంటూ ఆ గిరిజన మహిళ సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న కలిసి ఫిర్యాదు చేశారు. బాధ్యతాయుతంగా ప్రవర్తించాల్సిన ఎస్సై రాజశేఖర్ ఇలాంటి ప్రవర్తన పోలీసు వ్యవస్థకే మచ్చ లాంటిది అన్నారు. పోలీస్‌స్టేషన్ ఒక దేవాలయం లాంటిది అంటూ ఉన్నతాధికారులు పదే పదే చెప్తూ ఉంటారు.

## లిక్కర్ స్కాం నిందితులకు మళ్లీ రిమాండ్ పొడిగింపు

### - హడావిడి చేసిన చెవిరెడ్డి భాస్కరరెడ్డి

**విజయవాడ,ఆగస్టు13,ప్రభాతవార్తప్రతినిధి:** లిక్కర్ స్కామ్ కేసులోని 12 మంది నిందితులకు ఏసీబీ కోర్టు మరోసారి రిమాండ్ పొడిగించింది. ఆగస్ట్ 26వ తేదీ వరకు వీరికి రిమాండ్ పొడిగిస్తున్నట్లు ఏసీబీ కోర్టు బుధవారం ఆదేశాలు జారీ చేసింది. అనంతరం నిందితులను కోర్టు నుంచి పోలీసులు జైలుకు తరలించారు. ఆ క్రమంలో వారిని జీపు ఎక్కించే క్రమంలో వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మరోసారి హడావుడి చేశారు. తానేమీ తప్పు చేయలేదని.. అన్యాయంగా తనను ఈ కేసులో ఇరికించారంటూ చెవిరెడ్డి ఆవేశంతో బిగ్గరగా అరిచారు. అక్రమంగా తమపై కేసులు పెట్టిన అధికారులు తప్పకుండా శిక్ష అనుభవిస్తారంటూ మండిపడ్డారు. తాను బ్రాహ్మణ పిల్లల కోసం వేద పాఠశాలను నడుపుతున్నానని పేర్కొన్నారు. అంతేకాకుండా మొదటి నుంచీ తాను మద్యానికి దూరమని స్పష్టం చేశారు. తాను మద్యం ముట్టను.. విక్రయించను.. విక్రయించలేదంటూ చెవిరెడ్డి బిగ్గరగా వ్యాఖ్యలు చేశారు.తమపై రాజకీయంగా కక్ష ఉంటే మరో కేసు పెట్టండంటూ ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన సవాల్ విసిరారు. తాను చిన్ననాటి నుంచి దూరం పెట్టిన మద్యం కేసును తనపై మోపడం అన్యాయమన్నారు. ఈ ప్రభుత్వ పెద్దలు తప్పు చేశారని విమర్శించారు. దానిని కప్పి పుచ్చుకునేందుకు ఇంకో తప్పు చేస్తున్నారని ఆరోపించారు. భగవంతుడు అన్నీ చూస్తూ ఉంటాడు.. తప్పకుండా తగిన శిక్ష అనుభవిస్తారంటూ కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి నిప్పులు చెరిగారు. సీటలిక్కర్ కేసులోని 12 మంది నిందితులను ఏసీబీ కోర్టులో సిట్ అధికారులు హాజరుపరిచారు. ఈ క్రమంలో కోర్టులో రాజ్ కసిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సిట్ అధికారులపై విమర్శలతో విరుచుకుపడ్డారు. హైదరాబాద్‌లో లిక్కర్ కేసులో భాగంగా సిట్ సీజ్ చేసిన రూ.11 కోట్లపై తనకు అనుమానాలు ఉన్నాయని రాజ్ కసిరెడ్డి కోర్టులో వాదించారు. అధికారులు రూ.11 కోట్ల విషయంలో.. ఆధారాలు ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. కాల్ డేటా రికార్డ్స్‌ను స్వచ్ఛంద సంస్థతో విచారణ జరిపితే.. అసలు విషయం బయటకు వస్తాయని కోర్టుకు విన్నవించుకున్నారు. సీబీఐ, సిట్ కలిసి ఆధారాలను ధ్వంసం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. గతంలో కూడా సిట్ అధికారులపై రాజ్ కసిరెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. తనకు బెయిల్ రాకుండా అడ్డుకునేందుకు సిట్ ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు.

## ప్రజాస్వామ్యంలో ప్రజలే లీడర్లు

### మంత్రి పయ్యావుల కేశవ్



**సచివాలయం,ఆగస్టు 13,ప్రభాతవార్త :** ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే లీడర్లని వారు ఇచ్చే తీర్పును ఆమోదించడానికి ప్రతి ఒక్కరూ సిద్ధ పడాలని రాష్ట్ర ఆర్థిక శాఖమంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు.రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖమంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ పులివెందుల్లో ప్రజాస్వామ్యంగా ఎన్నికలు జరిగాయని,అక్కడి ప్రజలు పండుగ చేసుకుంటున్నారని దీంతో ప్రజలకు భయం పోయి జగన్‌కు భయం మొదలైందన్నారు.పులివెందుల ప్రజలు 11మందికి ఇచ్చిన తీర్పును మీరు ఆమోదించలేదన్నారు.భవిష్యత్తులో వచ్చే తీర్పులను కూడామీరు ఆమోదించేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు.పులివెందుల్లో జడ్పిటీసీ ఉప ఎన్నికలు జరుగుతుంటే తాడేపల్లి ప్యాలెస్‌లో ప్రకంపనాలు వస్తున్నాయి.మాజీ సీఎం జగన్మోహనరెడ్డి నిరాశతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నాడని ఎద్దేవ చేశారు. వైసీపీ క్యాడర్ పార్టీని వదిలిపోతున్నారని ప్రజలు ఛీ కొడుతున్నారని పేర్కొన్నారు.జగన్ లిక్కర్ స్కామ్ పరిణామాలతో గత మూడు మాసాల నుంచి ఆందోళన చెందుతున్నాడన్నారు.ఆయన పదవీకాలంలో మొదటి మూడేళ్ళలో మూడుసార్లు,చవరి సమయంలోరెండుసార్లు పాత్రికేయులు సమావేశాల నిర్వహించారని తెలిపారు.ఎస్ఈసి ని నిమ్మలగడ్డ రమేష్‌పై వ్యక్తిగత దూషణలు చేయడానికి ఒక ప్రెస్ మీట్ పెట్టాడన్నారు.కానీ ఆయన ఇప్పుడు ప్రతిరోజూ పాత్రికేయుల సమావేశాలు పెడుతూ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నారు.ఆయన సీఎంగా ఉన్నప్పుడు 2020లో కడపలో 79శాతం జెడ్పిటీసీలు,76శాతం ఎంపిటీసీలు ఏకగ్రీవంగా జరిగాయంటే ఆయన పిరియడ్ లో ప్రజాస్వామ్యం ఏ విధంగా ఫరిఢవిల్లిందో ఇదే నిదర్శనమని పేర్కొన్నారు.జగన్ సిఎం గా ఉన్నప్పుడు దేశంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన సిబిఐ అవినాష్‌రెడ్డిని కనీసం టచ్ చేయలేక పోయింది.కానీ ఇప్పుడు ఒక కానిస్టేబుల్ వెళ్ళి మీరు ప్రివెంటివ్ అరెస్టులో ఉన్నారని తీసుకురావడం జరిగిందన్నారు.దటీజ్ ద పవర్ ఆఫ్ గవర్నమెంట్ ఇన్ దిస్ గవర్నమెంట్ అని తెలిపారు.మొదటి సారి మీరు ప్రజాస్వామ్యం,రాజ్యాంగం,చట్టాల గురించి మాట్లాడుతుంటే మాకుఎంతో సంతోషంగా ఉందని వాటిపై మరింత అవగాహన కల్పించేందుకు అసెంబీల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.మీరు,మీ ఎమ్మెల్యేలు హాజరు కావాలన్నారు.

## సింగూరు ప్రాజెక్టు క్రస్ట్ గేట్లు ఎత్తివేత

### ఇన్ ఫ్లో 4,336 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 8,959 క్యూసెక్కులు

**పుల్‌కల్,అగస్టు 13ప్రభాతవార్త:** పుల్కల్ మండలంలోని ఎం. బాగారెడ్డి సింగూరు ప్రాజెక్టుకు పెద్ద ఎత్తున వరద నీటి ప్రవా హం వస్తున్నది. ఎగువ ప్రాంతాలైన కర్ణాటక, మహారాష్ట్రలలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టులోకి వరద తీవ్రత అం తకంతకు పెరుగతున్నది.బుధవారం సాయంత్రానికి ప్రాజెక్టులోకి 4.338 క్యూసెక్కుల నీరు వరద రూపంలో వచ్చి చేరుతున్నట్లు నీటి పారుదల శాఖ అధికా రులు తెలి పారు.ప్రాజెక్టు 11వ నంబరు క్రస్టు 1.5 మీటరు ఎత్తు ఎత్తి నీటిని దిగువకు వదిలారు. ఇం దులో క్రస్ట్ గేట్ ద్వారా 7,694 క్యూసెక్కులు, జెన్కో గేట్ ద్వారా 1.265 క్యూసెక్కులు మొత్తంగా 8.959 క్యూసెక్కుల నీరు దిగువకు వెళుతున్నట్లు ఆ శాఖ అధికారులు వెల్లడించారు. కాగా ప్రాజెక్టులో 29.917 టీఎంసీల నీటి సామర్థ్యానికి గాను, ప్రస్తుతం ప్రాజెక్టులో 22284 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదలవుతున్న దృష్ట్యా మత్స్యకారులు. గొర్రెల కాపరులు నది పరివాహక ప్రాంతానికి వెళ్ళ కూడదని పుల్కల్,చౌటకూర్ తహసీలార్లు కృష్ణ, అనుదీప్‌లు సూచించారు.

## కేంద్ర నిరక్ష్యంపై పోరాటం: వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త :** రాష్ట్రానికి అవసరమైన యూరియా ఎరువుల సరఫరాలో కేంద్రం నిర్లక్ష్యం చూపుతోందని, దీనిపై పోరాటం చేస్తామని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రైతులతో, వ్యవసాయంతో కేంద్రం ఆటలాడుతోందని ఆరోపించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో రాష్ట్రం తరఫున ఎన్ని లేఖలు రాసిన కూడా చేసింది ఏమీ లేదన్నారు. కేంద్రం రాష్ట్రం మీద సవతి తల్లి ప్రేమను చూపిస్తుందని చెప్పారు. ఈ ఖరీఫ్‌లో రాష్ట్రానికి 9.80 లక్షల టన్నుల యూరియా కేటాయించినా, ఏప్రిల్ నుండి జూలై వరకు 32 శాతం కొరత ఏర్పడిందని తెలిపారు.

## మంత్రి శ్రీధర్‌బాబుకు అరుదైన గౌరవం

### ఇండియాస్ 100 మోస్ట్ ఇన్‌ఫ్లూయెన్షియల్ పీపుల్ ఇన్ ఎఐ-2025 జాబితాలో చోటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు12:** రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం దక్కింది. అనలిటిక్స్ ఇండియా మ్యాగజైన్ తాజాగా ప్రకటించిన ఇండియాస్ 100 మోస్ట్ ఇన్‌ఫ్లూయెన్షియల్ పీపుల్ ఇన్ ఏఐ - 2025 జాబితాలో ఆయనకు చోటు లభించింది. తమ సమర్థవంతమైన నాయకత్వం, నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహమిస్తూ భారత్ ను ఏఐ రంగంలో అగ్రగామిగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్న వ్యక్తులకు ఇందులో చోటు కల్పించారు. విధాన రూపకర్తల విభాగంలో మంత్రి శ్రీధర్ బాబుతో పాటు కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, పీయూష్ గోయల్, కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, ఇండియా ఏఐ మిషన్ సలహాదారు ఆకృత్ వైష్, ఇండియా ఏఐ మిషన్ సీఈవో, ఎన్ఐసీ డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్, ఎన్ పీసీఐ సీఈవో దిలీప్ అస్బే, నీతి ఆయోగ్ మాజీ సీఈవో అమితాబ్ కాంత్, నాస్కామ్ మాజీ అధ్యక్షులు దేబజాని ఘోష్ తదితర ప్రముఖులను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు ప్రకటించారు. మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో ఏఐ రంగంలో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ మారిందని, అందుకే ఆయనను ఈ జాబితాలో చేర్చినట్లు అనలిటిక్స్ ఇండియా మ్యాగజైన్ నిర్వాహకులు ప్రకటించారు.

**సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్సహంతోనే ఈ గుర్తింపు ; మంత్రి శ్రీధర్ బాబు :** ఇది నా ఒక్కడికి లభించిన గుర్తింపుకాదు. యావత్తు తెలంగాణ ప్రజలకు దక్కిన గౌర వం. సమ్మిళిత వృద్ధి, మెరుగైన జీవితాలను అందించాలనన్నారు.

## సారథ్యం పేరుతో రాష్ట్రంలో విస్తృతంగా పర్యటన

### ప్రజల్లో మంచి స్పందన : బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్

**నెల్లూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త-అగ్రికల్చర్ :** పార్టీ బలోపేతం కోసం సారథ్యం పేరుతో రాష్ట్రమంతటా పర్యటించి నిస్తేజంగా ఉన్న పార్టీని పరుగులు పెట్టించేందుకు కృషి చేస్తున్నామని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్. మాధవ్ పేర్కొన్నారు. నెల్లూరులోని బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సారథ్యంలో భాగంగా బిజెపి పార్టీ నాయకత్వాన్ని బలోపేతం చేసుకుంటూ, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటిస్తున్నానని పివిఎన్. మాధవ్ తెలిపారు. గత నెల 27వ తారీకున కడప నుంచి ప్రారంభమై అన్ని జిల్లాల్లో పర్యటిస్తూ నెల్లూరు జిల్లాకు రావడం జరిగిందన్నారు. సభలు, సమావేశాలు, ర్యాలీలతో పార్టీకి వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నానని చెప్పారు. తన పర్యటనలో ప్రముఖ వ్యక్తుల్ని కలవడం, ప్రధాన సమస్యలపై చర్చించి నిర్ణయం తీసుకోవడం, ఆయా ప్రాంతాల్లో ఉన్న మహానుభావుల గురించి పార్టీ కార్యకర్తలకు తెలియజేస్తూ, పార్టీ క్యాడర్ ప్రేరణ పొందేలా కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. ఎక్కడికెళ్లినా పార్టీ కార్యకర్తల్లో, నాయకత్వంలో మంచి స్పందన లభిస్తోందని అన్నారు. సెమీ కండక్టర్ పరిశ్రమకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం శుభపరిణామం అని, 460 కోట్ల రూపాయలతో ఈ పరిశ్రమ రాష్ట్రానికి గేమ్ ఛేంజర్ కాబోతుందని వివరించారు. రాష్ట్రానికి వివిధ అభివృద్ధి పథకాలకు కేంద్రం నుంచి పది లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు రావడం మంచి శుభ పరిణామం అన్నారు. తిరుపతిలో ఎలక్ట్రానిక్ పరిశ్రమ, భోగాపురం, అమరావతిలో ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులు 1,84,000 కోట్లతో గ్రీన్ హైడ్రోజన్ పరిశ్రమ, విశాఖలో ఆదానీ డేటా సెంటర్, మూలపేట పోర్టు, మచిలీపట్నం పోర్టు, తదితర అభివృద్ధి కార్యక్రమాలతో గుజరాత్ ను దాటి మన రాష్ట్రం అభివృద్ధిని సాధించబోతుందన్నారు. అంతే కాకుండా దుబాయ్ లో సక్సెస్ అయిన లూ లూ కంపెనీ ద్వారా మెగా మాల్స్, ఇంటర్నేషనల్ స్థాయి కన్వెన్షన్ సెంటర్లు వస్తాయని వివరించారు. కూటమి ప్రభుత్వంలో మీర్నుడి నామినేటెడ్ పదవుల్లో మీ పార్టీకి ఎందుకు అన్యాయం చేసుకుంటున్నారని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, నామినేటెడ్ పదవుల్లో మా పార్టీనే జనసేన పార్టీ, టిడిపి పార్టీలో కూడా కొంత అసంతృప్తి ఉందని వాటన్నిటిని సరి చేసేందుకు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లాల శ్రీనివాసులతో సంప్రదింపులు జరిపామని వెల్లడించారు. నెల్లూరు జిల్లాలో ఆర్టీసీ జోనల్ చైర్మన్ పదవి సురేష్ రెడ్డికి, తెలుగు సంస్కృతి భాషల పరిరక్షణ చైర్మన్గా ఆర్డీ విల్సన్ కు పదవులు రావడం మంచి పరిణామం అన్నారు. పార్టీలో కార్యకర్తలకు నాయకత్వ లక్షణాలు పెంపొందించి జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే విధంగా కార్యకర్తల్లో చైతన్యం తీసుకొస్తున్నామని చెప్పారు. నెల్లూరు ఎయిర్పోర్ట్ విషయంలో కొంత జాప్యం జరుగుతుందని దీనిపై కూడా అధినాయకత్వంతో చర్చిస్తామని చెప్పారు. రాబోయే పరిశ్రమలతో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు రాబోతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో 128 దేవాలయాలపై దాడులు జరిగాయని చెప్పారు. కొండ బిట్రగుంట అంతర్వేదిలో గత ప్రభుత్వంలో రథాలు తగలబెట్టినా ఎలాంటి విచారణ చేపట్టకుండా చిన్నచిన్న కారణాలతో జరిగాయి అంటూ, కేసులు మూసి వేయడం జరిగిందన్నారు. వీటిని సహించబోమని హిందూ దేవాలయాల పైన దేవుళ్ళ పైన దాడులు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, కర్నాటి ఆంజనేయ రెడ్డి, గుండ్లపల్లి భరత్ కుమార్, వంశీధర్ రెడ్డి, వాకాటి నారాయణరెడ్డి, దయాకర్ రెడ్డి, విజయలక్ష్మి ౖ, సురేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పికప్ వ్యాన్ ట్రక్కు ఢీ: 11 మంది మృతి

**దౌసా,(రాజస్థాన్), ఆగస్టు 13:** రాజస్థాన్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 11మంది స్పాట్లోనే మరణించారు. రాజస్థాన్ లోని దౌసాజిల్లాలో బుధవారం తెల్లవారు జామున ప్యాసింజర్ పికప్ వ్యాన్ ట్రక్కును ఢీకొట్టడంతో ఏడుగురు చిన్నారులు సహా 11మంది మరణించారు. మరో 9మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహా యక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను వెంటనే ఆసు పత్రికి తరలించారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు చెప్పారు. బాధితులంతా ఉత్తర ప్రదేశ్‌కి చెందిన వారుగా తెలుస్తోంది. వీరంతా ఖాతు శ్యామ్, సాలాసర్ బాలాజీ ఆలయాలకు సందర్శించి తిరిగి వస్తుండగా మనోహర్పూర్ హైవేపై తెల్లవారు జామున 4గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగిందని దౌసా పోలీసు సూపరింటెండెంట్ సాగర్ తెలిపారు. ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన పికప్ వ్యాన్‌లో 20మంది ప్రయాణిస్తున్నారని, హైవే సర్వీస్ లేన్‌లో ఆగి ఉన్న వ్యాన్ ఢీకొట్టిందని అధికారులు చెప్పారు. గాయపడిన ముగ్గురువ్యక్తులు స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారని, తొమ్మిదిమందిని తదుపరి వైద్యసంరక్షణ కోసంసూచించామన్నారు.

## వారంరోజుల్లో లొంగిపోవాలని రెజ్లర్ సుశీల్‌కు సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** ఒలింపిక్ పతక విజేత రెజ్లర్ సుశీల్‌కుమార్‌కు ఇచ్చిన బెయిల్‌ను సుప్రీంకోర్టు రద్దుచేసింది. వారం రోజుల్లో లొంగిపోవాలని ఆదేశించింది. గత మార్చి నాలుగోతేదీ ఢిల్లీ హైకోర్టుజారీచేసిన బెయిల్ ఉత్తర్వులను జస్టిస్ సంజయ్ కరోల్,జస్టిస్‌ప్రశాంత్‌కుమార్ మిశ్రాతో కూడిన సుప్రీంకోర్టు బెంచ్ రద్దుచేసింది. జూనియర్ జాతీయ రెజ్లింగ్ ఛాంపియన్‌సాగర్ ధన్కర్ హత్యకేసులో సుశీల్‌కుమార్‌పై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. తనకుమారుడి హత్యకేసులో నేరారోపణలు ఎదుర్కొంటున్న సుశీల్‌కుమార్‌కు ఇన్నిరోజులు బెయిల్ ఇవ్వడంపై సాగర్ తండ్రి అశోక్ ధన్కర్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసారు. కుమార్ తరపున ప్రముఖ న్యాయవాది మహేశ్ జెత్మలానీ, ధన్కర్ తరపున సిద్ధార్థ మృదుల్ వాదనలు వినిపించారు.

2021లో ఢిల్లీ ఛత్రసాల్ స్టేడియంలో ధన్కర్‌తోపాటు ఆతడి ఇద్దరుస స్నేహితులపైసుశీల్‌కుమార్ దాడి చేసినట్లు కేసులు నమోదయ్యాయి. ఈ కేసులో తీవ్ర గాయాలతో ధన్కర్ ప్రాణాలు విడిచినట్లు పోస్టుమార్టంలో తేలింది. అరెస్టునుంచి 18 రోజులపాటు సుశీల్‌కుమార్ తప్పించుకున్నాడు. చివరికి ముంద్కా ప్రాంతంలో ఒక అథ్లెట్‌నుంచి నగదు తీసుకుని పరారవుతుండగా పోలీసులు పట్టుకున్నారు.





# చివరకు న్యాయమే గెలిచింది

## వీఎంఆర్డీయే ఛైర్మన్ ప్రణవ్‌పై పెట్టిన అక్రమ కేసు కొట్టివేసిన జిల్లా కోర్ట్

విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 13, ప్రభాత వార్త :

వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ హయంలో వీఎంఆర్డీయే చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ పై పెట్టిన అక్రమ కేసును కొట్టి వేస్తూ విశాఖ జిల్లా కోర్టు న్యాయమూర్తి ఎం.ప్రదీప్ కుమార్ తుది తీర్పు వెలువరించారు. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో ఋషికొండ ప్యాలెస్ నిర్మాణంపై నాడు 8వ పేజీలో

# గాజువాకలో దేవన్ రెడ్డి సుడిగాలి పర్యటన

## 71వ వార్డులో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం.. జనసేన నుంచి వైసీపీలోకి భారీ చేరికలు..


8లో



# జీవీఎంసీ అభివృద్ధికి రెవెన్యూ వసూలపై దృష్టి సారించండి


8లో

జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

# మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విశాఖపట్నం పోర్ట్ అథారిటీలో ప్రతిజ్ఞ



విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 13, ప్రభాతవార్త

కేంద్ర సామాజిక న్యాయ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్య రహిత భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటోంది. మాదకద్రవ్యాల నుండి విముక్తి కలిగిన సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా అనేక కార్యక్రమాలను రూపొందించి ఆచరిస్తున్నారు. ఇందులో భాగంగా విశాఖపట్నం పోర్ట్ అథారిటీ సాంబమూర్తి ఆడిటోరియంలో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సమూహ ప్రతిజ్ఞా కార్యక్రమం బుధవారం నిర్వహించింది.ఈ కార్యక్రమంలో విపిఏ శాఖాధిపతులు, అధికారులు, సిబ్బంది విస్తృతంగా పాల్గొని మాదకద్రవ్య రహిత సమాజం నిర్మాణానికి కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటించారు. మాదకద్రవ్యాల వ్యసనాన్ని అరికట్టడంలో మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడంలో బృంద కార్యక్రమాల ఆవశ్యకతను ప్రతిజ్ఞా కార్యక్రమం గుర్తు చేసింది. ప్రస్తుతం కొనసాగుతున్న ఎన్ఎంబీఏ ప్రచారం ఆగస్టు 1 నుండి 31 వరకు భౌతిక మరియు ఆన్‌లైన్ పద్ధతుల ద్వారా దేశవ్యాప్తంగా 3 కోట్ల మందిని చేరుకోవడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ముఖ్యంగా ఆగస్టు 13న నిర్వహించే కార్యక్రమాలు, ఇప్పటివరకు సాధించిన విజయాలను జరుపుకోవడం, ముఖ్యంగా యువతతో పాటు వివిధ వర్గాలను భాగస్వామ్యం చేయడం, మాదకద్రవ్య రహిత సమాజం సందేశాన్ని కథనాలు, ప్రదర్శనలు, అనుభవ వర్ణనలు ద్వారా బలపరచడం, మరియు సామాజిక చైతన్యాన్ని, ప్రజా ఆధారిత చర్యలను ప్రేరేపించడం 8వ పేజీలో

# ర్యాగింగ్‌పై అవగాహన ర్యాలీ

## జెండా ఊపి ప్రారంభించిన గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు



8లో

# చిచ్చర పిడుగు 'భవజ్ఞ'

## శ్రీ ప్రకాష్‌లో విద్యార్థిని వరుస సంచలనాలు



విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 13, ప్రభాతవార్త

శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో కుంచెపట్టి, న్యాయ నిర్ణేతల మనసును కొల్లగొట్టి, పిట్టకొంచెం కూతఘనం అన్నట్లు విజయాల మీద విజయాలు సాధిస్తూ నేటి మేటి చిత్రలేఖి నిగా దినదినాభివృద్ధి చెందుతూ ఉన్న చిన్నారి చలపరెడ్డి భవజ్ఞ విద్యార్థులందరికీ స్ఫూర్తి దాయకం. ఆమెను అలా తీర్చిదిద్దిన పాఠశాల అమోఘం అద్వితీయం. తన చిన్న నాటి నుండి తన తల్లిదండ్రులైన చలపరెడ్డి మధు బాబు, శ్వేత గారాల ముద్దుల పట్టి భవజ్ఞ కు ఇచ్చిన సహాయ సహకారాలు, పాఠశాల ప్రోత్సాహం తిరుగులేనిది.

### 2019 చిన్నారి చిత్రలేఖన ప్రస్థానానికి నాంది..

2019 గూగుల్ చిత్రలేఖన పోటీలో జాతీయ పైన లిస్ట్ స్థాయిని కైవసం చేసుకొని తన మూడవ తరగతి లోనే చిత్ర లేఖన పోటీలలో ప్రస్థానాన్ని ప్రారంభించింది. విశాఖపట్నం కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన చిత్రలేఖన పోటీలో 2019లో కన్సోలేషన్ బహుమతిని, 2020లో ప్రథమ స్థానాన్ని దక్కించుకున్నది. 2020లో తన కళారంగములో మెరుపులా దూసుకు పోతున్నది. 2020 సురనందన్ భారతి చిత్రలేఖన పోటీలో గ్రూప్- బి నుంచి తృతీయ స్థానాన్ని పొంది 500 రూపాయల నగదు బహుమతిని అంతర్జాతీయ వోసప్ ఆర్ట్ ఫ్రమ్ హార్ట్ పోటీలో ఫైనలిస్ట్‌గా, విశాఖపట్నం ఐ.ఎస్.హెచ్.ఏ. ఆర్.ఈ. జాతీయ కె12 పోటీలో గ్రూప్-ఎ నుంచి ప్రథమ స్థానాన్ని పొందడమే కాకుండా 2000 రూపాయల నగదు బహుమతి అందుకున్నది. శ్రీదర్శిని కళాయికూడం చిత్రలేఖన పోటీలో అంతర్జాతీయ స్థాయిలో 8వ స్థానాన్ని మరియు పతకాన్ని, ఖరగ్ పూర్ జాతీయస్థాయి చిత్రలేఖనం పోటీలో నాలుగవ స్థానాన్ని కైవసం చేసుకున్నది 2020 ఐఎస్ఈఏ జాతీయస్థాయి చిత్రలేఖన పోటీలో ఫైన్ లిస్ట్‌గా ఎంపికైనది. శ్రీ కళాక్షేత్ర ఉత్తమ పురస్కార్ జాతీయస్థాయి చిత్రలేఖన పోటీలో, 2020 కాసుల చిత్రకళ అకాడమీ జాతీయస్థాయి చిత్రలేఖనం పోటీలో బాల ప్రతిభా అవార్డును దక్కించుకుంది. 2021లో తన కళకు మరింత మెరుగులు దిద్దుకుంది. 2021లో మరల ఖరగ్ పూర్ జాతీయస్థాయి చిత్రలేఖనం పోటీలో ఐదవ స్థానాన్ని మరియు ట్రోఫీని దక్కించుకుంది. వెల్మామాల్ చిత్రలేఖన పోటీలో ఐదవ స్థానాన్ని మరియు అంతర్జాతీయ స్థాయిలో రెండవ స్థానాన్ని పొంది 5000 రూపాయల నగదు బహుమతి అందుకున్నది. వెల్లూరు డిపార్ట్మెంట్స్ ఆఫ్ పోస్ట్ చిత్రలేఖన పోటీలోప్రథమ బహుమతి పొంది 400 రూపాయల నగదు బహుమతి పొందింది. ద హిందూ వార్తాపత్రికవారు ప్రపంచ ఓజోన్ దినోత్సవ సందర్భంగా నిర్వహించిన పోస్టర్ డిజైనింగ్ చిత్రలేఖన పోటీలో ద్వితీయ స్థానాన్ని మరియు జ్ఞాపికను దక్కించుకున్నది. సీఈడీఆర్ పూణె రాష్ట్రస్థాయి చిత్రలేఖన పోటీలో ఎంగ్రేడ్ ను మరియు పతాకాన్ని, 2021లో జాతీయస్థాయిలో ఎ గ్రేడ్‌ను సాధించింది. అదే సంవత్సరములో %చీూజ% ఎన్.టీ.పీ.సీ. రాష్ట్రస్థాయి చిత్రలేఖనం పోటీలో 8వ పేజీలో

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన సిపి శంఖబ్రత బాగ్చి



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో పోలీస్ బ్యారెక్స్ లో రేపు జరగబోయే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల భద్రత ఏర్పాట్లను సీపీ శంఖబ్రత బాగ్చి బుధవారం పరిశీలించారు.. అర్మ్డ్ రిజర్వు పరిసరాలను, వేదికను, వివిసిపి భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది కవాతును ప్రత్యేకించి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగాభద్రతా ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.గౌరవ ముఖ్య అతిథి వచ్చే సమయం,జెండా వందనం, అతిథులు గౌరవార్థం ఇచ్చే వందన సమర్పణ వంటి విషయాలను పరిశీలించారు. అనంతరం కవాతు పరిశీలన వాహనంలో ముఖ్యఅతిథితో వెళ్ళే ఆర్మూర్ రిజర్వ్ బలగాలు, సివిల్ పోలీసులు, మరియు హెూంగార్డ్స్ తో పాటు ఎన్.సి.సి, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులను పరిశీలించి పోలీస్ కవాతు రిహార్సల్స్ ను పరిశీలిస్తూ వివిధ విభాగాల నుండి గౌరవ వందనం స్వీకరించారు.కట్టు దిట్టమైన బందోబస్తు ఏర్పాట్లతో భద్రతా పరంగా ఎటువంటి అసౌకర్యం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ తగిన భద్రత చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేడుకుల 8వ పేజీలో



# దువ్వాడలో సెనర్జిస్ కంపెనీ ఉద్యోగుల ఆందోళన

గాజువాక,ఆగస్టు 13,ప్రభాతవార్త

దువ్వాడ వీఎస్సీ జెడ్ ఆవరణలో సెనర్జిస్ కంపెనీ ఉద్యోగులు బుధవారం ఆందోళన బాట చేపట్టి రోడ్డెక్కి నినాదాలు చేశారు. రాజీవ్ నగర్ నుంచి కూర్మన్నపాలెం వరకు ర్యాలీ నిర్వహించి యాజమాన్యం విధానాలను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ఏడాది కాలంలో ఆరు నెలలు మాత్రమే జీతాలు ఇచ్చారని, బకాయిలు చెల్లిస్తామని యాజమాన్యం లిఖితపూర్వకంగా హామీ ఇచ్చిందని. అయితే నేటి వరకు అమలు చేయకుండా ఇచ్చిన మాట తప్పిందని మండిపడ్డారు. ఎంతో కష్టపడుతున్న తమకు సకాలంలో జీతాలు చెల్లించకపోవడం దారుణమంటూ కార్మికులు మండిపడ్డారు. ఆందోళన కార్యక్రమంలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## అనంతపద్మనాభస్వామి ఆలయానికి ఇన్వర్టరును వితరణ చేసిన ఎంపీపీ



పద్మనాభం, ఆగస్టు 13, ప్రభాతవార్త

పద్మనాభంలో వేంచేసియున్న అనంత పద్మనాభస్వామి ఆల యానికి బుధవారం ఎంపీపీ రాంబాబు వేలాది రూపాయల విలువ గల ఇన్వర్టరును వితరణ చేసారు. కరెంటు లేని సమయంలో అర్చకులు, భక్తులు ఇబ్బందులు పడకుండా ఉండేం దుకు సుమారు నలబై వేల రూపాయల విలువ గల ఇన్వర్టరును వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాలాడ పద్మనాభం పాల్గొన్నారు.

## విద్యార్థులు ర్యాగింగ్ అనే చెడు సంస్కృతికి దూరంగా ఉండాలి

### - పెందుర్తి సీఐ సతీష్ కుమార్



( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త) విద్యార్థులు ర్యాగింగ్ అనే భూతానికి దూరంగా ఉండాలని పెందుర్తి సీఐ సతీష్ కుమార్ సూచించారు. ర్యాగింగ్ నిర్మూలన, మహిళల భద్రత, మత్తు పదార్థాల దుష్ప్రభావా లపై పెందుర్తి నర్వలోని విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజ నీరింగ్ కాలేజ్‌లో విద్యార్థినీ-విద్యార్థులతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరస్పర స్నేహభావంతో సౌహార్ద వాతావరణంలో చదువుకోవాలని సూచించారు. తదుపరి, ఆయన మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, వాటి వలన కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాల గురించి చైతన్యం కలిగించారు. ముఖ్యంగా గంజాయి సేవించడం, రవాణా చేయడం వంటి చర్యలు చట్టపరంగా శిక్షార్హమని, అలాంటి తప్పిదాల వలన భవిష్యత్తు నశించిపోవచ్చని విద్యార్థులకు వివరించారు. అలాగే, మహిళల భద్రత అంశంపై మాట్లాడుతూ, మహిళలపై జరుగుతున్న నేరాల రకాల గురించి, వాటికి సంబంధించిన శిక్షల వివరాలను తెలియజేశారు. విద్యార్థినులు ఎటువంటి ఇబ్బంది లేదా వేధింపులను ఎదుర్కొన్నా, వాటిని తల్లిదండ్రులకు, కాలేజ్ మేనేజ్మెంట్‌కి లేదా పోలీసులకు వెంటనే తెలియజేయాలని, ఫిర్యాదు గోప్యంగా ఉంచి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంలో, నషా భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా, "సేటు నో డ్రగ్స్" ప్రతిజ్ఞను విద్యార్థులతో చేయించారు. మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా నిరాకరించి, ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరచుకోవాలని అందరిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ అధ్యాపకులు, సిబ్బంది, మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పొందని రైతులు సచివాలయంలో ఆధార్ నమోదు చేసుకోవాలి



పద్మనాభం, ఆగస్టు 13, ప్రభాతవార్త

మండలంలో పలు గ్రామాలలో అన్నదాత సుఖీభవ పథకం పొందని రైతులు గ్రామ సచివాలయంలో ఆధార్ నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి చలం కోరారు. మండలంలో అన్నదాత సుఖీభవ పొందని రైతులు సుమారు 900 మంది ఉన్నారన్నారు. వీరు తమ ఒ టి పి, ఆధార్ కార్డుని ఖాతాకి జమచేసుకోవాలని అన్నారు. దీంతో వారి ఖాతాలలో ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం నగదు జమచేస్తుందని అన్నారు.

## ఆకట్టుకున్న" శారద " గాత్రకచేరి




విశాఖపట్నం ఆగస్టు 13 ప్రభాతవార్త

జిల్లాకోర్టు ఎదురుగా గల వివియల్ శాస్త్రి సంగీత సమితి కార్యాలయంలో సమితి వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని జి శారద సుబ్రహ్మణ్యంచే గాత్రకచేరి జరిగింది. తన గాత్ర కచేరీ ద్వారా త్యాగరాజు స్వామి సంకీర్తనలు, శ్రీకృష్ణ సంకీర్తనలు, ముత్తుస్వామి దీక్షితార్ సంకీర్తనలు శ్రావ్యంగా గానం చేసి అందరిని ఆకట్టుకున్నారు. గాత్రకచేరికి మృదంగంపై వంశీకృష్ణ, వయోలిన్ పై రామ్ చరణ్, మోర్సింగ్‌పై వెంకటేష్ వాద్య సహకారం అందజేశారు. అనంతరం నిర్వాహకులు కళాకారులను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. సమితి చైర్మన్ ఏ.వెంకట్రావు, కార్యదర్శి పి జగన్మోహనరావు, సంయుక్త కార్యదర్శి వి మధుసూదనరావు, ఎం.నాగేశ్వరరావు, ఎం.మధుబాబు, శిష్యులు, సంగీత అభిమానులు పాల్గొన్నారు

## భారీ ట్రాక్టర్ ర్యాలీలో రైతు సంబరాలు

### స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ ఎమ్మెల్యే గంటా

భీమిలి, ఆగస్టు 13, ప్రభాతవార్త

రైతు సంబరాల్లో భాగంగా బుధవారం తగరపువలస జంక్షన్ నుంచి భీమిలి మార్కెట్ యార్డ్ వరకూ భీమిలి రూరల్ ఆనందపురం పద్మనాభం మండలాలకు చెందిన రైతులతో నిర్వహించిన భారీ ట్రాక్టర్ ర్యాలీలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ పాల్గొని వారిని ఉత్సాహపరిచారు. ఈసందర్భంగా రైతుకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందనే భరోసా ఇచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ యోజన కింద రూ. 20వేల పెట్టుబడి సాయం ప్రకటించడంతో రైతులు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున ర్యాలీకి తరలి రావడం ఆనందంగా ఉందన్నారు.



## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల భద్రతా ఏర్పాట్లను..

7వ తరువాయి ..

నందు జరుగు ప్రతీ కార్యక్రమం వాటికి కేటాయించిన సమయం ఇతర అంశాలను పరిశీలించి అధి కారులకు పలు సూచనలు చేశారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విచ్చేయనున్న ప్రముఖులు, స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాలు, ఉన్నతాధికారులు, ప్రజల గ్యాలరీల ఏర్పాట్లు, కల్పించాల్సిన భద్రత మొదలగు సౌకర్యాల గురించి అధికారులతో మాట్లాడి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని ఏర్పాట్లు ఘనంగా చేయాలని ఆదేశించారు.

## మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విశాఖపట్నం పోర్ట్ అథారిటీలో ప్రతిజ్ఞ

7వ తరువాయి ..

లక్ష్యాలుగా ఉన్నాయి. ఈ సందర్భంగా విపిఏ చైర్మన్ డా.ఎం.అంగముత్తు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన, మాదకద్రవ్య వ్యసన రహిత భారత దేశ నిర్మాణానికి జాతీయ స్థాయి ప్రయత్నాలకు విపిఏ అంకితభావంతో సహకరిస్తుందని తెలిపారు. సిఐఎంఎస్ మరియు ఐఎంయూ విద్యాసంస్థల్లో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని, అందులో విద్యార్థులు విస్తృతంగా పాల్గొన్నారని వివరించారు.

## ర్యాగింగ్‌పై అవగాహన ర్యాలీ

విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 13, ప్రభాతవార్త

ర్యాగింగ్ వల్ల కలిగే అనర్థాలను తెలియజెప్పడానికి, ర్యాగింగ్ చట్టాలపై అవగాహన కలిగించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో బుధవారం ర్యాగింగ్‌పై అవగాహన ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమాన్ని గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ర్యాగింగ్ నిరోదానికి నిర్ధేసించిన చట్టాలను విద్యార్థులకు వివరించారు. విద్యా సంస్థలలో విద్యార్థుల మధ్య స్నేహ సంబంధాలు, పోటీ వాతావరణం ఉండాలని ర్యాగింగ్ వంటి విష సంస్కృతికి దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి డైరక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్రప్రసాద్, గీతం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.వి.జి.రెడ్డి, గీతంలోని వివిధ విభాగాల అధిపతులు, ఎన్ఎస్ఎస్ పోగ్రామ్ ఆఫీసర్‌లు, విద్యార్థులు తరితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ర్యాగింగ్ వ్యతిరేక నినాదాలుతో ర్యాలీని నిర్వహించారు.

## జీవీఎంసీ అభివృద్ధికి రెవెన్యూ వసూలపై

విశాఖపట్నం ఆగస్టు 13 ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ అభివృద్ధి కొరకు రెవిన్యూ వసూలు పై అధికారులు దృష్టి సారించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. బుధవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరం లో జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి రమణమూర్తి, డిసి (రెవెన్యూ) ఎస్.శ్రీనివాసరావు, ప్రాజెక్టు డైరెక్టర్ (యు సి డి) పి.ఎమ్.సత్యవేణి, జోన్ల కమిషనర్లు, డిపిఓ మనీషా త్రిపాఠి, రెవిన్యూ ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తో పాటు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న వార్డు సచివాలయం అడ్మిన్ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ఆస్తి పన్నుబకాయిలను ఆగస్టు 31 నాటికి 100 శాతం వసూలు చేయాలని, 2025-26 ఆర్థిక సంవత్సరం ఆస్తిపన్నులను 60 శాతం ఆగస్టు 31 నాటికి వసూలు చేయాలని ఆదేశించారు. వార్డ్ సచివాలయం అడ్మిన్ కార్యదర్శిలు డోర్ టు డోర్ సర్వే నిర్వహించి ఆస్తి పన్నులు విధించలేనివి, అలాగే ఆస్తి పన్నులు విధించవలసిన ఆస్తులను వెంటనే గుర్తించడంతో పాటు తాగునీటి కనెక్షన్ ఉంటే వారి ఆస్తి పన్నుతో పాటు నీటి పన్ను చార్జీలు చెల్లిస్తున్నది లేనిది పరిశీలించాలన్నారు. ఆగస్టు 20వ తేదీకి పరిశీలించిన ఆస్తుల వివరాలను నివేదించాలన్నారు. ఆస్తి పన్నుల ఆస్తుల గుర్తింపు చర్యలలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన రెవిన్యూ అధికారులు బి.అప్పలరాజు, కేఎస్.పడాల్ కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డిసిఆర్ ను ఆదేశించారు. రెవిన్యూ ఆఫీసర్లు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, వార్డ్ సచివాలయం అడ్మిన్ కార్యదర్శిలకు 24 గంటల్లో ఆస్తి పన్నుల విధింపుకు సర్వే నిర్వహణపై సమావేశం నిర్వహించి అసెస్మెంట్ లు వేసే విధానంపై అవగాహనను కల్పించాలన్నారు. ఆస్తిపన్ను మొండి బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి వసూలకు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ సంస్థలు చెల్లించవలసిన ఆస్తి పన్ను లను రెండు వారాలలో వసూలు చేసే విధంగా చూడాలని జోనల్ కమిషనర్లను, డిపిఓ మనీషా త్రిపాఠి ని ఆదేశించారు. జీవీఎంసీ దుఖాణాలు, వాణిజ్య సముదాయాల అద్దెలు, ఆశీలు, మార్కెట్ల ద్వారా వచ్చే ఆదాయాన్ని నిర్ణీత సమయంలో వసూళ్ళు జరిపేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రతి వార్డులో ఒక సామాజిక భవనం ఉండే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, ప్రస్తుతం ఉన్న సామాజిక భవనాల లో మౌలిక సదుపాయాలు లేకుంటే వాటి మరమ్మతుల కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జోనల్ కమిషనర్లను ఆదేశించారు. అలాగే సామాజిక భవనం వద్ద హోర్డింగ్లుతో పాటు ప్రచారానికి సంబంధించిన ప్రకటనలు ద్వారా ఆర్థిక లాభం చేకూర్చికొని సామాజిక భవనాల నిర్వహణకు వినియోగపడేలా చూడాలన్నారు. ఒక కిలోమీటర్ల పరిధిలో ఉన్న సచివాలయాలన్నీ ఆ సమీపం లో ఒక పెద్ద సామాజిక భవనాన్ని గుర్తించి ఆయా సచివాలయాలు ఒకే చోట ఉండే విధంగా ప్రజల సౌకర్యం కొరకు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్లను కమిషనరు ఆదేశించారు. టిడ్కో గృహాల లబ్ధిదారులు వారికి కేటాయించిన గృహాలలో నివాసము లేని వారిని గుర్తించి నోటీసులు జారీ చేసి వారికి కేటాయించిన గృహాలను రద్దు చేయుటకు నివేధిక సిద్ధం చేశామని, ఇంకొంత మంది లబ్దిదారులను గుర్తించవలసి వున్నదని కమిషనరుకు యుసిడి ప్రాజెక్టు డైరెక్టరు పి.ఎమ్ సత్యవేణి తెలియపరచగా, మిగిలిన వారిని గుర్తించి నోటీసులు జారీ చేసి గృహాలను రద్దు చేయుటకు వెంటనే చర్యలు చేపట్టి నివేధికను సిద్ధం చేయాలని జోనల్ కమిషనర్లకు కమిషనరు ఆదేశించారు.

## గాజువాకలో దేవన్ రెడ్డి సుడిగాలి పర్యటన



విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 13, ప్రభాతవార్త

ప్రజా సంక్షేమ పాలన జగనన్నతోనే సాధ్యమని గాజు వాక వైఎస్ఆర్సిపి సమన్వయ కర్త తిప్పల దేవన్ రెడ్డి అన్నారు.. విశాఖ గాజువాక 71వ వార్డు వైసీపీ అధ్యక్షులు భూపతిరాజు శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో శ్రీనగర్ రామాల యం వద్ద బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా గాజువాక వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి 73వ వార్డు కార్పొరేటర్ భూపతిరాజు సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



రాష్ట్రంలో మోసపూరిత ప్రభుత్వం నడుస్తుందని అన్నారు. సూపర్ సిక్స్ హామీల పథకాలను ప్రజలకు చెప్పి గెలిచిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు రాష్ట్ర ప్రజలను మోసం చేసే పనిలో ఉందని అన్నారు.. ఇచ్చిన ఏ హామీ లను కూడా పూర్తి స్థాయిలో నెరవేర్చలేదని అన్నారు. అనంతరం 71వ వార్డులో జనసేన నుంచి వంద మందికి పైగా వైసీపీ పార్టీలోకి చేరారు. దేవన్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు మళ్ళ రవికుమార్, బొండా సూరిబాబు, బొండా అప్పారావు, వర్మ, ఎం.విజయకుమార్, కల్పన, ఎలుగుబంటి జగదీష్, వంగపండు సుకుమార్, ఎస్.శంకర్రావు, సురేష్, వినయ్, సతీష్, సరిగడం సతీష్, పూడి సత్తిబాబు, రాధా, ప. రాధా, మళ్ళ కుమారి, బిశెట్టి లక్ష్మి, లక్ష్మి, మహిళలు, పాల్గొన్నారు.

## చివరకు న్యాయమే గెలిచింది..

7వ తరువాయి ..

టీడీపీ ఛలో రుషికొండ అనే కార్యక్రమం పేరిట పిలుపు ఇవ్వటంతో పోలీసులు నాటి ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు నమోదు చేసి, దాదాపుగా అందరినీ గృహ నిర్బంధం చేశారు. కొంత మందిని పార్టీ కార్యాలయం నుంచి, వారి ఇళ్ల నుంచి బయటకు రాకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నారు. ఐతే టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు హోదాలో ప్రణవ్ గోపాల్ పోలీసులు నిలువరించినా రుషికొండ చేరుకొని అక్కడ నిరసన తెలిపారు. దీంతో ఆయనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు కు సంబంధించి జిల్లా కోర్ట్ చైర్మన్ ప్రణవ్ గోపాల్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేశ్ లు బుధవారం హాజరు కాగా, టీడీపీ లీగల్ సెల్ ప్రతినిధులు శోభన్ బాబు, పార్థ సారధి తదితరులు పాల్గొని తమ వాదనలు వినిపించారు. దీనిపై వాదనలు జరిగిన తర్వాత కేసు అక్రమంగా నమోదు చేసినట్లు భావించిన న్యాయమూర్తి ప్రదీప్ కుమార్ కేసు కొట్టి వేస్తూ తీర్పు వెలువరించారు. దీనిపై చైర్మన్ ప్రణవ్ మాట్లాడుతూ వైఎస్ఆర్సీపీ హయాంలో నాటి ప్రతిపక్ష నాయకులపై అక్రమంగా అనేక కేసులు నమోదు చేసి కట్టడి చేయాలని చూశారని, అవన్నీ తప్పుడు కేసులుగా ప్రస్తుతం నిజమవుతున్నాయని తెలిపారు. ఎప్పటికైనా నిజమే గెలుస్తుందని పేర్కొన్నారు.

## చిచ్చర పిడుగు 'భవజ్ఞ'

7వ తరువాయి ..

తృతీయ స్థానాన్ని పొంది 20 వేల రూపాయల నగదు బహుమతిని దక్కించుకున్నది. బాటిల్ ఆఫ్ బ్రష్ జాతీయస్థాయి చిత్రలేఖన పోటీలో రజిత పతకం మరియు ప్రశంసాపత్రాన్ని కైవసం చేసుకున్నది. లిటిల్ ఛాన్స్ 123 చిత్రలేఖన పోటీలో నాలుగవ స్థానాన్ని మరియు జ్ఞాపికను అందుకున్నది. ఇంతింతై వటుడింతై అన్నట్లుగా ఎదిగిపోతున్నది. 2022 క్లబ్ మహేంద్ర జాతీయస్థాయి చిత్రలేఖన పోటీలో సబ్ జూనియర్ కేటగిరీలో ఫైనలిస్టుగా స్థానం దక్కించుకున్నది. ఆర్టిక 2.1 ఆన్లైన్ చిత్రలేఖన పోటీలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నది. విశాఖపట్నం ఎన్.ఎస్.టీ.ఎల్. నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో ప్రథమ స్థానాన్ని హిందూ యంగ్ వరల్డ్ జెఎస్డబ్ల్యూ చిత్రలేఖన పోటీలలో ప్రథమ స్థానాన్ని మరియు 10 వేల రూపాయల నగదు బహుమతిని అందుకున్నది. జాతీయస్థాయి బుద్ధాపూర్ణిమ సీజన్ 2 చిత్రలేఖన పోటీలో గ్రూప్-బి నుంచి స్వర్ణ పతకాన్ని, అఖిలభారత శ్రీధర్శిని కళాయిగూడెం నేషనల్ యూత్ ఫెస్టివల్ చిత్రలేఖన పోటీలో విష్ణుకుండిన అవార్డు మరియు బెస్ట్ ప్రజెంటేషన్ అవార్డుకైవసం చేసుకున్నది. 2022 జాతీయస్థాయి యుఎన్ఎస్ చిత్రలేఖన పోటీలో గ్రూప్- బి నుంచి ప్రథమ స్థానాన్ని, అపెక్స్ రాష్ట్రస్థాయి పోటీలలో ప్రథమ స్థానాన్ని, డీవైఎస్ ఆర్ట్ గ్యాలరీ చిత్రలేఖన పోటీలో నాలుగవ స్థానాన్ని, కైవసం చేసుకున్నది. తన విజయానికి అవధులు లేవా అన్నట్లు దూసుకుపోతున్నది. 2023 విశాఖపట్నం ఎన్ఎస్.టీ.ఎల్. నిర్వహించిన చిత్రలేఖన పోటీలు ప్రథమ స్థానాన్ని, యాక్సిస్ బ్యాంక్ ఫ్లాష్ జూనియర్ క్యాటగిరి పోటీలో ప్రథమ స్థానాన్ని మరియు లక్ష రూపాయల నగదు బహుమతిని అందుకున్నది. ఐవైఎఫ్.సీ నిర్వహించిన చిత్రలేఖ పోటీలో ప్రథమ స్థానాన్ని, సాక్షి నిర్వహించిన చిత్రలేఖన పోటీలో సీనియర్ కేటగిరీలో తృతీయ బహుమతిని కైవసం చేసుకున్నది. గ్రీన్ క్లైమేట్ ఏపీపీసీబీ నిర్వహించిన పోటీలో ద్వితీయ స్థానాన్ని, జాతీయస్థాయి టయోటా డ్రీమ్ కార్ నేషనల్ ఫైనలిస్ట్ గా స్థానాన్ని దక్కించుకోవడమే కాక 5000 రూపాయల నగదు బహుమతిని సాధించుకుంది. హౌస్ టాక్ కళాకర్ నిర్వహించిన పోటీలో పాల్గొన్న వారిలో అతి తక్కువ మంది భవజ్ఞ 15వ స్థానాన్ని దక్కించుకోవడం నిజంగా గమనార్హం. 2024లో ఆల్ ఇండియా చిల్డ్రన్ అండ్ యూత్ ఆర్ట్ పోటీలో అఖిలభారత బాల చిత్రకళ అవార్డును ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారు నిర్వహించిన చిత్రలేఖన పోటీలో ప్రథమ బహుమతిని, విశాఖపట్నం మహిళా వాకర్స్ క్లబ్ నిర్వహించిన పోటీలో ప్రథమ బహుమతిని అందుకున్నది. ద హిందూ వార్తాపత్రిక బయోడైవర్సిటీ పై నిర్వహించిన చిత్రలేఖన పోటీలో సీనియర్ కేటగిరీలో ప్రథమ స్థానాన్ని. ఐవైఎఫ్ఎస్‌లో ప్రథమ స్థానాన్ని, ఇంటెక్ చిత్రలేఖన పోటీలో జాతీయ స్థాయిలో ప్రాంతీయ విజేతగా విజయాన్ని సాధించింది. విక్రమ్ సారాభాయ్ కమ్యూనిటీ స్పేస్ సెంటర్ వారు నిర్వహించిన పోస్టర్ మేకింగ్‌లో జాతీయస్థాయి (5 ఐదు నుండి 8వ తరగతి కేటగిరిలో) ప్రథమ బహుమతిని దక్కించుకుంది. లైన్స్ క్లబ్ పీస్ కాంటెస్ట్‌లో జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతిని మరియు 2000 రూపాయల నగదు బహుమతిని పొందింది. రంగ్ ద వీర్ జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీలో నాలుగవ బహుమతిని మరియు 5000 రూపాయల నగదు బహుమతిని పొందారు. ఎన్టీపీసీ రాష్ట్ర స్థాయి పోటీలో గ్రూప్-బి నుంచి ద్వితీయ బహుమతిని మరియు 30 వేల నగదును పొందింది. 2025లో చెన్నై వారు నిర్వహించిన చిత్రలేఖన పోటీలో ప్రథమ బహుమతిని మరియు 3500 నగదు బహుమతిని టొయోటా డ్రీమ్ కార్. జాతీయస్థాయి పోటీలో 12 ఏళ్ల కేటగిరిలో మూడవ స్థానాన్ని దక్కించుకుంది. ది హిందూ వార్త పత్రిక వారు నిర్వహించిన చిత్రలేఖన పోటీలో సీనియర్ కేటగిరీలో ప్రథమ బహుమతిని గెలుచుకుంది. ఇంటెక్ జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీలలో ప్రాంతీయ విజేతగా నిలిచి తన కళానైపుణ్యాన్ని తార స్థాయికి చేర్చుకుంటుంది. ఇంకా ఇంకా మరెన్నో విజయాలను తాను కైవసం చేసుకోవాలని, ఉన్నతశిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రులకు, పాఠశాలకు గొప్ప కీర్తిని తెచ్చిపెట్టాలని శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ డైరెక్టర్ చిట్టూరి వాసు ప్రకాష్ విజేతను అభినందిస్తూ ఆశీర్వదించారు.

## వినాయక చవితి ఉత్సవాల అనుమతులకు సింగిల్ విండో క్లియరెన్స్ సెల్ ఏర్పాటు

### జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



విశాఖపట్నం ఆగస్టు 13 ప్రభాతవార్త

ఆగస్టు 27న జరగబోయే వినాయక చవితి ఉత్సవాల నిర్వహణకు జీవీఎంసీ లో సింగిల్ విండో క్లియరెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ బుధవారం పత్రికా ప్రకటన ద్వారా నగర ప్రజలకు తెలియజేశారు. జీవీఎంసీ పరిధిలో ఆగస్టు 27న నిర్వహించే వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ప్రజలు, నివాసిత సంక్షేమ సంఘాలు, ఎన్జీవోస్, స్వచ్ఛంద సంస్థలు, ఉత్సవ నిర్వాహణ కమిటీలు గణేష్ ఉత్సవాలు నిర్వహించేందుకు అనుమతులు మంజూరుకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోనూ, జోనల్ కార్యాలయంలోనూ సింగిల్ విండో క్లియరెన్స్ సెల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని కమిషనర్ తెలిపారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని నోడల్ అధికారులు జివిఎంసి ప్రధాన వైద్యాధికారి ఈ.ఎన్.వి.నరేష్ కుమార్ ఫోన్ నెంబర్ 9848308823, సిటీ ప్లానర్ వి.మీనా కుమారి ఫోన్ నెంబర్ 83749966777, కార్యనిర్వహక ఇంజనీరు (ఎలక్ట్రికల్ విభాగం) డి.శ్రీధర్ ఫోన్ నెంబర్ 8187898427, అగ్నిమాపక అధికారి బి.కృపావరం ఫోన్ నెంబర్ 9912448555 అలాగే జోనల్ స్థాయిలో ఆయా జోనల్ లోని జోనల్ కమిషనర్లు, సహాయ వైద్యాధికార్లు, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు, కార్యనిర్వాక ఇంజనీర్లను సంప్రదించాలని కమిషనర్ తెలిపారు. నగర ప్రజలు, నివాసిత సంక్షేమ సంఘ సభ్యులు, ఎన్జీవోస్, స్వచ్ఛంద సంస్థలు, ఉత్సవ నిర్వాహక కమిటీల ప్రతినిధులు పర్యావరణానికి హాని కలగకుండా మట్టి వినాయక విగ్రహాలనే వినియోగించాలని ఎటువంటి రసాయనాలు, రంగులుతో కూడిన ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ధర్మాకోల్ తో తయారు చేసిన విగ్రహాలు వినియోగించరాదని కమిషనర్ తెలిపారు. ప్రజలు ఇంటి వద్ద జరుపుకునే మట్టి వినాయక విగ్రహాలను ఒక తొట్టె లో నీరు పోసి నిమజ్జనం చేయాలని, కాలనీవాసులు వారి కాలనీలో పార్కుల వద్ద ఏర్పాటుచేసిన నీటి ట్యాంకులలో నిమజ్జనం చేపట్టాలని తెలిపారు. ప్రజలు పబ్లిక్ ప్రదేశాలలో వినోదపు స్టేజ్ లు ఏర్పాటు చేయడానికి ముందుగా నోడల్ అధికారుల నుండి నిబంధనలతో కూడిన అనుమతులు తీసుకోవాలని తెలిపారు. గణేష్ ఉత్సవాల నిర్వహణ సమయంలో పరిశుభ్రత, పారిశుద్ధ్యం తప్పనిసరిగా పాటించాలని కమిషనర్ ప్రజలకు సూచించారు.

## ఘనంగా స్కోడా ఆటో 25వ వార్షికోత్సవం

విశాఖపట్నం, ఆగస్టు 13, ప్రభాతవార్త

భారతదేశ వ్యాప్తంగా 25వ వార్షికోత్సవం, విశ్వవ్యాప్తంగా 130 ఏళ్లు పర్తి చేసుకున్న సందర్భంగా స్కోడా ఆటో వారి ఉత్తమ-విక్రయ మోడల్ లైన కైలాక్, కుషక్, స్లావియా ల పరిమిత ఎడిషన్‌లను పరిచయం చేసింది. ఈ ఎక్స్‌క్లూజివ్, పరిమిత-స్థాయి ఎడిషన్‌లలో విలక్షణ రూపకల్పన మెరుగుదలలు, ప్రీమియం ఫీచర్‌లు ఉన్నాయి, వీటితో పాటు 25వ వార్షికోత్సవాన్ని ప్రతిబింబించే బ్యాడ్జింగ్, భారత మార్కెట్లో బ్రాండ్‌కు సంబంధించి నిరంతర అంకితభావం కూడా ఉన్నాయి. ఈ పరిమిత ఎడిషన్‌లు ఇప్పటికే ఉన్న హై-స్పెసిఫికేషన్‌ల ఆధారంగా తయారుచేయబడ్డాయి. అంటే కుషక్, స్లావియాల కోసం మాంటే కార్లో, కైలాక్ కోసం ప్రెస్టేజ్ సిగ్నేచర్ ప్లస్ ట్రిమ్స్ ఉన్నాయి. బ్రాండ్ 25వ వార్షికోత్సవం, ఇంకా పరిమిత ఎడిషన్ మోడళ్ల ఆవిష్కరణ గురించి స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ ఆశిష్ గుప్త మాట్లాడుతూ తాము స్కోడా ఆటో "మేము భారతదేశ 25వ వార్షికోత్సవాన్ని కైలాక్, కుషక్, స్లావియా పరిమిత ఎడిషన్‌లతో వేడుకగా జరుపు కుంటున్నాం అన్నారు. మా అభిమానులను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రత్యేక ఎడిషన్‌లను రూపొందించాం. స్పోర్టీ కనిపించే ఎలిగెన్స్‌తో పాటు కాంప్లిమెంటరీ యాక్సెసరీల కిట్‌తో సహా ప్రీమియం ఫీచర్‌లు, ఇంకా డ్రైవింగ్ అనుభూతిని మెరుగుపరిచే స్మార్ట్ ఆవిష్కరణలు కూడా ఉన్నాయన్నారు. మా ప్రయాణంలో భాగమైన కుతూహలమైన అభిమానులకు ఇది మేము ఇస్తున్న కానుక, వినియోగదారుల ప్రాధాన్యతలకు ప్రాముఖ్యతను ఇస్తూ ప్రోడక్ట్‌లను అందించే మా బలమైన అంకితభావానికి ఇది నిదర్శనం. ఇప్పటివరకు, ఇప్పుడు, ఇక మీదట కూడా ఇలాగే అంకితభావంతో ఉంటామని హామీ ఇస్తున్నాం." అని చెప్పారు.

## పరిధి దాటే ఆర్‌ఎంపి వైద్యులపై క్రమశిక్షణా చర్యలు తప్పవు

పద్మనాభం, ఆగస్టు 13,ప్రభాతవార్త

మండలంలో పలు గ్రామాలలో తమ పరిధి దాటి వైద్యం చేసి ధనార్జన చేయనున్న ఆర్ ఎం పి వైద్యులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంఘ అధ్యక్షుడు జంగం జోష్, పద్మనాభం మండల ఆర్ ఎం పి ల సంఘ అధ్యక్షుడు ఆర్ అప్పారావు హెచ్చిరిం చారు. బుధవారం వారితో పాటు సంఘ సభ్యులు ప్రసాదు తదితరులు కిడ్నీ బాధితులు ఉన్న భద్రయ్యపేట గ్రామాన్ని సందర్శించి బాధితులను పరామర్శించారు. వారు మాట్లాడుతూ ఎవరైనా గ్రామీణ వైద్యులు ప్రాథమిక వైద్యం తప్ప పరిధి దాటి వైద్యం చేయకూడదని, అటువంటి వారిపై సర్వేచేసి సభ్యత్వం రద్దు చేస్తారని వారు అన్నారు. దీంతో ఆ వైద్యులు గ్రామాలలో ఎక్కడా కూడా వైద్యం చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు పాల్గొన్నారు.



# వాలీబాల్ ఛాంపియన్ అట్టాడ చరణ్‌కి రాజభవన్ నుంచి ఆహ్వానం

గాజువాక ఆగస్టు 13,ప్రభాతవార్త



స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని విజయవాడలోని (గవర్నర్ బంగ్లా)లో జరగనున్న కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వాని తులుగా నగరానికి చెందిన అంతర్జాతీయ వాలీబాల్ బ్రోనజ్ మెడల్ ఛాంపియన్ అట్టాడ చరణ్‌కు ఆహ్వానం అందింది. ఆగస్టు 15 సాయంత్రం 5 గంటలకు జరిగే కార్యక్రమంలో పాల్గొవాలని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం అట్టాడ చరణ్ విశాఖపట్నం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అకాడమీలో శిక్షణ పొందుతూ గాజువాక వడ్లపూడి కణితి కాలనీలో మేనమామలతో కలిసి నివాసం ఉంటున్న అట్టాడ కిరణ్‌కు పలువురు శుభాకాంక్షలు తెలియజేసారు.

# బీజేఆర్ కాలనీలో వినాయక ఉత్సవ్ - 2025



గాజువాక,ఆగస్టు 13,ప్రభాతవార్త

జీవీఎంసీ 76 వ వార్డు బీ జేఆర్ కాలనీ లో కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో " వినాయక ఉత్సవ్ - 2025 " పేరుతో వినాయక చవితి నిర్వహిస్తున్నట్టు కాలనీ కమిటీ సభ్యులు తెలిపారు. బుధవారం ఉత్సవ "రాట మహోత్సవ" కార్యక్రమాన్ని నిర్వహించి మహిళలు పూజలు నిర్వహించి రాట వేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ తొమ్మిది రోజులు వినాయకుడిని ఏర్పాటు చేస్తున్నామని, ఈ తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు, మహిళలకు ముగ్గుల పోటీలు, చిన్నారులకు ఆటల పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు, గ్రామ పెద్దలు, కమిటీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ లోన్ కోసం చిరు వ్యాపారస్తులకు రిజిస్ట్రేషన




గాజువాక,ఆగస్టు 13,ప్రభాతవార్త :

విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ గణ బాబు ఆదేశాల మేరకు 62వ వార్డు అధ్య క్షులు మజ్జి మాలి నాయుడు ఆధ్వర్యంలో బుధవారం చిరు వ్యాపారస్తులకు బ్యాంకు లోన్ కొరకు రిజిస్ట్రేషన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వార్డ్ తెదేపా అధ్యక్షులు మజ్జి మాలినాయుడు మాట్లాడుతూ అర్హులు అందరూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఓ తిరుమల రావు, ఆర్ పి లత పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వానికి త్వరలో చరమ గీతం

## -వైకాపా గాజువాక సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి



గాజువాక,ఆగస్టు 13,ప్రభాతవార్త

ఎన్నికల హామీలు తప్పిన కూటమి ప్రభుత్వానికి త్వరలో చరమ గీతం తప్పదని గాజువాక వైఖపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి పేర్కొన్నారు. జీవీఎంసీ 66వ వార్డు పరిధి కైలాష్ నగర్ శ్రీ కనకదుర్గ ఆలయం కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో కూటమి పాలనకు వ్యతిరేకంగా కరపత్రాలు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా తిప్పల దేవన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక సంవత్సర కాలంలో రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందించకుండా ఏ విధంగా మోసం చేస్తుందో ప్రజలకు క్లుప్తంగా వివరించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టాం అని తెలిపారు. గడపగడపకు వెళ్లి బాబు షూరిటీ-మోసం గ్యారంటీ కరపత్రాలను పంపిణి చేస్తూ అలాగే ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల తోకూడిన సూపర్ సిక్స్ పథకాలను నేటికీ అమలు చేయకుండా ప్రజలను ఏ విధంగా మోసం చేస్తుందో క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా ప్రజలకు తెలియజేశామని అన్నారు. రాష్ట్రంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు1500 ఇస్తానని చెప్పి నేటికీ అమలు చేయకుండా ఆడపడుచులను మోసం చేసిందని అలాగే నిరుద్యోగ యువతకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి అందిస్తానని సంవత్సరం గడుస్తున్న నేటికీ ఇవ్వకుండా యువతను మోసం చేసిందని అలాగే మిగిలిన పథకాలను ఇవ్వకుండా కాలయాపన చేస్తూ ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పెదిరెడ్ల ఈశ్వరరావు,రాష్ట్ర ప్రచార విభాగం జగదీశ్ రెడ్డి, జీలకర్ర నాగేంద్ర, వార్డు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనంతపద్మనాభస్వామి ఆలయానికి ఇన్వర్టను వితరణ చేసిన ఎంపీపీ

పద్మనాభం, ఆగస్టు 13, ప్రభాతవార్త

పద్మనాభం లో వేంచేసియున్న అనంతపద్మనాభస్వామి ఆలయానికి బుధవారం ఎంపీపీ రాంబాబు వేలాది రూపాయల విలువగల ఇన్వర్టరును వితరణ చేసారు. కరెంటు లేని సమయంలో అర్చకులు, భక్తులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు సుమారు నలభై వేల రూపాయల విలువ గల ఇన్వర్టరును వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాలాడ పద్మనాభం పాల్గొన్నారు.

# ఎన్ఎస్‌టిఎల్ సెక్షన్‌లో భూగర్భ కేబుల్స్ శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు



మాధవధార, ఆగస్టు 13,ప్రభాతవార్త

ఏపీ ఈపీడీసీఎల్ జోన్ 2 లో గల ఎన్ ఎస్ టి ఎల్ సెక్షన్ లో బుధవారం 33కేవీ, 11కేవీ యూజీ భూగర్భ కేబుల్స్ కు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు పాల్గొని శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూగర్భ విద్యుత్ కేబుల్ భూమి లోపల విద్యుత్ కేబుల్స్ భూమి లోపల వేయడం వలన విద్యుత్ వ్యవస్థను మరింత సురక్షితంగా మరియు ముఖ్యంగా తుపానులు మరియు వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరాను అందించడానికి ఉపయోగపడుతుంది. ఇందులో భాగంగా అనంతరం ఎమ్మెల్యే పీఎం సూర్య ఘర్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ పథకం ద్వారా ఇంటి పైకప్పు పైనే సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసుకొని ఇంటికి సరిపడా విద్యుత్‌ను వాడుకోవచ్చు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ అందిస్తోందన్నారు. అవసరానికి ఎక్కువైన విద్యుత్‌ను ప్రభుత్వానికి విక్రయించి, ఆదాయం కూడా పొందవచ్చన్నారు.సాంప్రదాయ విద్యుత్ వనరులపై ఆధారపడటాన్ని తగ్గించడం, పర్యావరణ హితమైన విద్యుత్‌ను ప్రోత్సహించడం కోసం కేంద్ర ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని,సోలార్ ప్యానెల్స్ పెట్టుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందన్నారు. కార్యక్రమంలో జోన్ పై జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, బిజెపి నాయకులు సునీల్ అగర్వాల్, అండర్ గ్రౌండ్ కేబుల్ ఈఈ, జోన్- 2 ఈఈ బీకే నాయుడు, కంచరపాలెం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివ సత్యనారాయణ, డిపార్ట్మెంటల్ సిబ్బంది, 51 వ వార్డు కార్పొరేటర్ రేయి వెంకటరమణ, 51 వ వార్డు టిడిపి అధ్యక్షులు సనపల కీర్తి, 50వ టిడిపి అధ్యక్షులు సనపల వరప్రసాద్ ఉన్నారు.

# పద్మనాభం గ్రామంలో విజయవంతంగా హర్ ఘర్ తిరంగ్ ర్యాలీ



పద్మనాభం, ఆగస్టు 13, ప్రభాతవార్త

మండలం కేంద్రమైన పద్మనాభం గ్రామం లో రాజీవ్ గాందీ మానసేవ జాతీయ అవార్డు గ్రహీత రూపాకుల రవికుమార్ ఆధ్వ ర్యంలో బుదవారం సాయంత్రం విద్యార్థులు, అధికారులు హర్ ఘర్ తిరంగ్ ర్యాలీ కార్యక్రమంను విజయవంతంగా నిర్వహిం చారు. తహశీల్దారు కె.ఆనందరావు జాతీయ జెండాను ఊపి ప్రారంభించిన ఈ ర్యాలీ పద్మనాభం జంక్షను నుంచి కుంతీమాధవస్వామి ఆలయం వరకు భారతమాతాకే జై అని నినాదాలు చేస్తూ చేసారు. పాఠశాల స్థాయి నుండి పిల్లలకు దేశభక్తిని, జాతి సమైక్యతను పెంపొందించాలని తహశీల్దారు ఆనందరావు సూచిం చారు. భారతదేశం ప్రచీన సంస్కృతి, సాంప్రదాయాలకి నిలయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షరాలు తమటపు నాగమణి, నాయకులు కృష్ణారావు, మహేష, సోమేశ్వరరావు, వెంకట్రావు, శ్రీనివాసరావు, విద్యార్థులు, ట్రైనింగ్ ఎస్ఐ గణేష్ పాల్గొన్నారు.

# నకిలీ ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్‌లో నేరస్తుడు అరెస్ట్

## - రూ.25 లక్షలు పైగా మోసం చేసిన రిలేషన్‌షిప్ మేనేజర్ సతీష్ కుమార్



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

డిజిటల్ మోసాలకు పాల్పడుతున్నవారిపై నిఘా ఉక్కుపాదం వేస్తున్న విశాఖపట్నం సైబర్ క్రైమ్ పోలీసులు దేశవ్యాప్తంగా విస్తరిస్తున్న డిజిటల్ బ్యాంకింగ్ మోసాలను ఛేదించే దిశగా మరో కీలక చర్య చేపట్టారు. తాజాగా నకిలీ ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్‌లో నేరస్తుడుకి అర దండాలు విధించారు. ఎంవిపి కాలనీ, సెక్టర్ 6 కి చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్ (75) నుంచి ఇన్వెస్టెంట్ పేరుతో ఫేస్ బుక్ లో పరిచయం పెంచుకుని సుమారు రూ.49.72 లక్షలు దోచుకున్న కేసు లో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ,నోయిడా సెక్టార్-16 కి చెందిన సతీష్ కుమార్ అనే వ్యక్తి బ్యాంకుల్లో కరెంట్ అకౌంట్లు తెరిచి, వాటిని మూడవ వ్యక్తులకు వాడేలా ఇస్తూ మోసాలకు సహకరించడంతో అతనిపై నమోదు చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు అతన్ని అరెస్ట్ చేసి మరో కీలక ఘట్టాన్ని ఛేదించారు. ఉద్యోగాలు, వ్యాపారంవదికి ఆపై సైబర్ మోసాల వైపు 2020లో డిగ్రీ పూర్తి చేసిన సతీష్, వోలాన్స్ ఇన్ఫర్మాటిక్, టెలిపర్ఫార్మెన్స్, జస్ట్ డయల్, ఇరెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, అసెంట్ బిపిఓ, ఇన్ఫోకామ్ నెట్‌వర్క్ వంటి పలు సంస్థల్లో పనిచేశాడు. 2024 మే నుంచి నోయిడా డబల్యు టి టి టవర్‌లో రిలేషన్‌షిప్ మేనేజర్‌గా ఉన్నా, ఆదాయం సరిపోక 2023లో తన మిత్రుడు అద్వేష్ కుమార్ తో కలిసి కశ్యప్ ఎంటర్‌ప్రైజెస్ అనే పండ్ల వ్యాపారం మొదలుపెట్టినట్టు పోలీసులు చాలా తేలింది. ఆ వ్యాపారం కోసం ఐడిఎఫ్సి బ్యాంక్ (అకౌంట్ నెంబర్ 10150111227)లో కరెంట్ అకౌంట్ ఓపెన్ చేశారు. కానీ ఆరు నెలల్లో నష్టాలు రావడంతో వ్యాపారం మూసేశారు. ఖాతా మాత్రం యాక్టివ్‌గా ఉంచారు.

### ఫేస్‌బుక్ పరిచయం - సైబర్ నేరాలకు బాట

2025 మార్చిలో, సతీష్ ఫేస్‌బుక్ ద్వారా శంభాజీ అలియాస్ స్వాగత్ (), మిథాలీ రాణా సింగ్ () లతో పరిచయం అయ్యాడు. "నీ దగ్గర కరెంట్ అకౌంట్ ఉంటే మాకు ఇవ్వు, మేము సైబర్ యాక్టివిటీస్‌కి వాడతాం, నీకు 10 శాతం ఇస్తాం" అని చెప్పడంతో, సతీష్ తన ఐడిఎఫ్సి బ్యాంక్ కశ్యప్ ఎంటర్‌ప్రైజెస్ ఖాతా వారికి ఇచ్చాడు. మొదటగా రూ.2 లక్షలు అడ్వాన్స్ ఇచ్చారు. 2025 మే 30న, ఢిల్లీ ద్వారకా సెక్టార్-9లోని గెలాక్సీ హోటల్‌లో ముగ్గురూ కలుసుకున్నారు. అక్కడ రెండు రోజుల పాటు ఉన్న సమయంలో, సతీష్ ఖాతా ద్వారా భారీ లావాదేవీలు జరిగాయి. చివరగా వారికి మళ్లీ రూ.2 లక్షలు ఇచ్చి, సతీష్ తన భార్య హెచ్డిఎఫ్సి ఖాతాలో జమ చేశాడు. ఆ డబ్బును భార్యకు తెలియకుండా విత్‌డ్రా చేశాడు. విచారణలో సతీష్, తన ఐడిఎఫ్సి ఖాతాను ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్‌లో వాడుకునేలా శంభాజీ, మిథాలీ రాణాలకు ఇచ్చి, రూ.25,64,000 మోసానికి సహకరించినట్లు బయటపడింది. 2025 ఆగస్టు 7న మధ్యాహ్నం 1:30 గంటలకు, మధ్యవర్తుల సమక్షంలో సతీష్‌ను అరెస్ట్ చేసి, అతని తండ్రి సంజయ్ కుమార్ (ఆధార్: 9728 9539 2018) కు సమాచారం అందించారు. అరెస్ట్ మొత్తం వీడియో రికార్డ్ చేసి, ఫైల్ హ్యాష్ విలువలను సేకరించారు. అరెస్ట్ వివరాలను ఫేజ్-1 పోలీస్ స్టేషన్ జీడి నెంబర్: 039, తేదీ 07.08.2025లో నమోదు చేశారు. సతీష్‌ను కోర్టులో హాజరుపరిచి, 15 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. మిగిలిన నిందితులను పట్టుకోవడానికి లోతైన దర్యాప్తు జరుపుతున్నట్లు సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు.. నిందితుడు నుంచి మోటో జీ54 5జీ మొబైల్), హెచ్పి ల్యాప్‌టాప్, డెస్క్ టాప్ లను స్వాధీనం చేసుకున్నారు..

# మెడికవర్ హాస్పిటల్స్‌లో అవయవ దాన దినోత్సవం అవగాహన కార్యక్రమం

జగదాంబ, ఆగస్టు 13, ప్రభాతవార్త



అవయవ దాన దినోత్సవం ఈ నెల 13న సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ అన్ని యూనిట్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది. వైద్య నిపుణులు, ట్రాన్స్‌ప్లాంట్ కోఆర్డినేటర్లు, సిబ్బంది పాల్గొని ప్రజల్లో అవయవ దానం ప్రాముఖ్యతపై చైతన్యం కలిగించారు. మెడికవర్ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ సర్జికల్ గాస్ట్రో ఎంటరోలాజిస్ట్ అండ్ లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్. రవిశంకర్ కింజరపు మాట్లాడుతూ మరణించిన వారి అవయవాలను అవసరమైన వారికి దానం చేస్తే, వారికి కొత్త జీవితం లభిస్తుంది. ఈ విషయంలో భారత్ ఇంకా వెనుకబడి ఉంది. విదేశాలతో పోల్చితే మన దేశంలో అవయవ దానం చాలా తక్కువగా జరుగుతోంది. చాలామంది, 'మనిషి చనిపోయి ఉంటే అవయవ దానం ఎలా చేస్తాం' అని భావిస్తారు. వారి బాధను పూర్తిగా తొలగించలేము, కానీ ఆ అవయవాలను ఇతరులకు ఇస్తే, అందులో తమ వారిని చూసుకున్నట్టే అవుతుంది. జీవించి ఉన్నప్పటికీ ఒక కిడ్నీని దానం చేయడం సాధ్యమే. ప్రతి ఒక్కరికి రెండు కిడ్నీలు ఉంటాయి కాబట్టి ఒకదాన్ని దానం చేయవచ్చు. అయితే, ఇది కొన్ని వైద్యపరమైన షరతులపై ఆధారపడి ఉంటుంది. ఎవరు ఎవరికి దానం చేయగలరో, దాని సురక్షితను వైద్యులు పరిశీలించి నిర్ణయిస్తారు" అని తెలిపారు. జీవించి వున్న వారు కూడా సగభాగం లివర్ దానం చెయ్యవచ్చు . ఈ అవయవ దాన దినోత్సవం సందర్భంగా, మెడికవర్ హాస్పిటల్స్ సెంటర్ హెడ్ డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు దాతలుగా నమోదు కావాలని, అవగాహన పెంచాలని, ప్రాణరక్షణలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.

# అదిరిన 'ఆట విడుపు' కార్యక్రమం

## ఉత్సాహంగా సాగిన ఆటల పోటీలు



ఆరిలోవ, ఆగస్టు 13, ప్రభాతవార్త

పంద్రాగస్టును పురస్కరించుకుని జీవీ ఎంసీ కాంట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఆట విడుపు కార్యక్రమం అదిరింది. ఆగస్టు 15 సంద ర్భంగా కాంట్రాక్టర్లకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ రకాల పోటీలు ఏర్పాటు చేశారు. చెస్, క్యారమ్స్, షటిల్ బ్యాడ్మింటన్, క్రికెట్ పోటీల్లో కాంట్రాక్టర్లు మెరిశారు. అభ్యర్థులు తమ నైపుణ్యం ప్రదర్శించి, ఆట విడుపు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇదిలా ఉంటే క్యారమ్ బోర్డు సింగల్ విభాగ విన్నర్‌గా యలమంచిలి రమేష్ నిలిచారని సభ్యులు తెలిపారు. విజేతలకు సహచర కాంట్రా క్టర్ల బృందం అభినందించారు. సంఘం సభ్యుల్ని అన్ని విధాలా ప్రోత్సహించేందుకే ఆట విడుపు వంటి కార్యక్రమాన్ని నిర్వహించినట్టు కాంట్రాక్టర్లు తెలిపారు. అంతే కాకుండా చెస్ విన్నర్‌గా వి.రామకృష్ణ, రన్నర్ గా కాల సుధాకర్ విజయం సాధించారు. క్యారమ్ బోర్డు సింగల్ విభాగ రన్నర్‌గా మద్దాల రమేష్, షటిల్ బ్యాడ్మింటన్ విన్నర్ గా వి. రామకృష్ణ, రన్నర్ గా చక్రవర్తి, క్రికెట్ జట్టు విన్నర్స్‌గా ఎస్వీ రామయ్య టీం, రన్నర్స్‌గా గాజువాక టీం నిలిచిందని సభ్యులు తెలిపారు. ఆటవిడుపు కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు పీవీవీ నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఎం. సంజీవరెడ్డి, కోశాధికారి సిరికి శ్రీనివాసరావు, ఏఆర్ కనస్ట్రక్షన్స్ అప్పలరాజు, కె. నారాయణ రావు, జి. సింహాచలం, కార్యవర్గ సభ్యులు హాజరై ఆటగాళ్లను ప్రోత్సహించారు.

# విశాఖ వ్యాలీలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ఆరిలోవ, ఆగస్టు 13, ప్రభాతవార్త



విశాఖ వ్యాలీ పాఠశాలలో బుధవారం అత్యంత వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఐకాన్ క్యాంపస్‌లో ప్రిన్సిపల్ డాక్టర్ ఈశ్వరి ప్రభాకర్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ పరమాత్మ విగ్రహానికి ఆమె ప్రత్యేక పూజలు చేశారు. స్వామికి వెన్న తినిపించారు. అనంతరం విద్యార్థుల కరచాల ధ్వనుల మధ్య ప్రిన్సిపల్ ఈశ్వరి ప్రభాకర్ ఉట్టెను కొట్టారు. ఈ సందర్భంగా చిన్నారుల కృష్ణుడు, రాధిక, గొల్లభామల వేషాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జయ జనార్ధన.. కృష్ణా రాధికా పతే... అంటూ చిన్నారులు చేసిన నృత్యం ఎంతగానో ఆకట్టుకుంది. సాంప్రదాయం ఉట్టిపడేటట్టు కృష్ణాష్టమి వేడుకలకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# హాయిగొలిపిన ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ "వినోదాల విందు"



జగదాంబ, ఆగస్టు 13, ప్రభాతవార్త

(ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ (విశాఖ, హైదరాబాద్ )ప్రతి నెల నిర్వహించే "వినోదాల విందు లో భాగంగా 'స్థానిక పౌరగ్రంధాలయం ద్వారకానగర్ లో కామెడీ షో నిర్వహించడం జరిగింది.ఇందులో ఎం వి సుబ్రహ్మణ్యం, జబర్దస్త్ ప్రకాష్, డేవిడ్ రాజు, కుమారి, పుషమ, రాగన్ నాయుడు, నరసింహ రావు,సూర్య, ఎస్ ఎస్ నాయుడు పోర్ట్ శేషులు లఘు నాటికలు తుమ్ము, పెళ్లిచూపులు స్లిప్ ఇంటిమేసి, ధర్మం, కుక్క పేరు, నాన్న పెట్టిన బియ్యం, నాన్న పెట్టిన మినపప్పు, డబ్బు ఇచ్చేయ్ రా, పర్సు పోయింది, ప్రదర్శించారు శేఖర్ కుమార్ హ్యాస గుళికలు అందించారు.ముందుగా ఓం శ్రీ గురు నిత్యకళా నీకేతన్ వేపగుంట గురువు శివలా మౌనిక శిష్యలు వై సాయి ప్రణతి, ప్రగతి, దేదీప్యా, తన్మయి, జిజ్ఞ్యాస, శాస్త్రీయ నృత్యం చేసి అధితులు శ్రీ తిలక్ పట్నాయక్,ఆడిటర్ శ్రీ సన్ మూర్తి, సోషల్ మీడియా స్టేట్ చైర్మన్. శ్రీ బి మాల్యాద్రి, రిటైర్డ్ డీజీమ్. డా. మీగడ శశిభూషణ స్వామిల చేతుల మీదుగా కళాకారులు శ్రీ. శివ కుమార్ మా చిరకాల మిత్రుడుకి స్నేహితులు దినోత్సవం సందర్భంగా సన్మానం జరిగింది. అతిధులు కళాకారులకు మొమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమం నిర్వహణ ఎం వి సుబ్రహ్మణ్యం, జబర్దస్త్ ప్రకాష్ లచే జరిగింది.

# ఆగస్టు 21న 3వ జోన్‌లో బహిరంగ వేలం ప్రకటన

విశాఖపట్నం ఆగస్టు 13 ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 3వ జోన్ (ఆశీలు మెట్ట) పరిధిలోని పలు దుకాణాలకు ఆగస్టు 21న ఉదయం 11 గంటలకు బహిరంగబలం నిర్వహించబడునని 3వ జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్ బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. 3వ జోన్ పరిధిలో ఖాళీగా ఉన్న పలు దుకాణాలకు తేది: 21-08-2025 (గురువారం) న జీవీఎంసీ జోన్-3 ఆశీలు మెట్ట కార్యాలయంలో ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహించబడునని, ఆసక్తి గల పాటదారులు పూర్తి వివరాలకు 3వ జోనల్ కమిషనర్ కార్యాలయం లోని పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

# లండ దేవి కుటుంబానికి ఆర్థిక చేయూత

సింహాచలం, ఆగస్టు 13,ప్రభాతవార్త

అడవివరం కోపరేటివ్ పాలకవర్గ సభ్యులు కీర్తిశేషులు లండ వెంకటరమణకు అడవివరం కోఆపరేటివ్ సొసైటీలో నివాళులు అర్పించారు. శ్రీ పైడితల్లి అమ్మవారి పూజారిగా లండ వెం కటరమణ అడవివరం గ్రామానికి ఎంతో సేవలు అందించారని సొసైటీ అధ్యక్షులు కర్రీ అప్పల స్వామి కొనియాడారు. పాలకవర్గ సభ్యులు కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పాలకవర్గ సభ్యులు తమ సొంత నిధులతో లండ దేవి కుటుంబానికి రూ.1,20,000ల బాండ్ రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో అడవివరం కోఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు బంటుబిల్లి మహేశ్వరరావు, గునిశెట్టి శ్రీనివాసరావు, గొంతిన రామకృష్ణ,ఆకుల నాగరాజు, మజ్జి ధర్మరాజు, సొసైటీ కార్యదర్శి మీసాల శివ, కర్రీ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



Main tab page 7_2_Main tab page 7_2.qxd 8/13/2025 11:20 PM Page 1






## విశాఖ డైరీపార్లర్ ఆడారి ఆనంద్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభం

**కసింకోట, ఆగస్టు 13, ప్రభాతవార్త**



అనకాపల్లి యూనిట్ బయ్యవరం గ్రామంలో విశాఖడెయిరి చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ చేతుల మీదుగా నూతనంగా నిర్మించిన """"రూరల్ మిల్క్ పార్లర్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం స్థానిక విశాఖ డెయిరీ పాలక వర్గ సభ్యులు, యలమంచిలి మున్సిపల్ ఛైర్ పర్సన్ పిల్లా రమా కుమారి ఆధ్వర్యంలో జరిపించడమైనది ఈ కార్యక్రమంలో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కె.వి ప్రసాద్ మార్కెటింగ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీహరి చీఫ్ మేనేజర్ సిహెచ్. సోమునా యుడు ట్రస్ట్ డైరెక్టర్ తులసిరామ్,యూనిట్ మేనేజర్ శరగడం రమణ, మార్కెటింగ్ మేనేజర్ ప్రకాష్ స్థానిక నాయకులు, పాల సంస్థల అధ్యక్షులు, పాలక వర్గ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

**అనకాపల్లి, ఆగస్ట్ 13, ప్రభాతవార్త**



ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలని మునగపాక మండల బీజేపీ అధ్యక్షుడు మల్ల కాళేశ్వరరావు అన్నారు. బిజెపి నాయకులు ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ్ ర్యాలీ మునగపాకలో నిర్వహించారు. ఈ ర్యాలీలో నేషనల్ డిగ్రీ కాలేజ్ స్టూడెంట్స్ తో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రాజాన సన్యాసినాయుడు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రతి భారతీయుడు హర్ ఘర్ తిరంగా ర్యాలీలో పాల్గొని తన దేశ భక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 13 నుండి 15 వరకు ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా సెక్రెటరీ చిన్నా రావు, జనసేన మండల అధ్యక్షులు టెక్కలి పరుశురాం, టీడీపీ మండల ప్రెసిడెంట్ విజయ్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు బద్దం సూర్యనారాయణ, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బొడ్డేడ భాస్కరరావు, ఏవీఎస్ సత్యనారాయణ, మల్లయ్య నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లపు రాజేశ్వరరావు, బీర శ్రీనివాస్ రావు,కన్నా అప్పారావు, మల్ల రామ జోగి నాయుడు, మొల్లెటి జగదీష్, మల్ల సత్యనారాయణ, జేనసేన నాయకులు సురిశెట్టి శివ మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మద్యం బాటిళ్లు స్వాధీనం.. కేసు నమోదు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**





ఎస్. రాయవరం మండలం అడ్డ రోడ్డు, నక్కపల్లి సర్కిల్ పరిధిలో పలువుర్లో బుధవారం తనిఖీలు నిర్వహించిన ఎస్సై విభీషణరావు, ట్రైనింగ్ ఎస్సై సోహెల్ సాహెబ్ లు అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్ట్ షాప్ యజమానులపై కేసులు నమోదు చేశారు. ఎస్. రాయవరం మండలం కొరుప్రోలు గ్రామంలో ఒక వ్యక్తి వద్ద 15 మద్యం సీసాలు ఉన్నట్లు గుర్తించి కేసు నమోదు చేశామని, నక్కపల్లి మండలం అమలాపురం సమీపంలో ఆ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి వద్ద 30 మద్యం సీసాలు ఉన్నట్లు గుర్తించి కేసు నమోదు చేశామని ఇరువురు వేరువేరుగా తెలిపారు. అమలాపురం వద్ద పట్టుబడిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సాహెబ్ అంజుమ్ తెలిపారు.

## స్వచ్ఛ పర్యవేక్షణలో.. మండలంలో పర్యటించిన కేంద్ర బృందం

**గొలుగొండ, ఆగస్టు 13, ప్రభాతవార్త**



మండలంలో స్వచ్ఛ పర్యవేక్షణ గ్రామద్వాయం కార్యక్రమంలో భాగంగా కేంద్ర బృందం రెండు గ్రామపంచాయతీలో పర్యటించింది ఎంపీడీవో మేరీ రోజ్ తెలిపారు. కేంద్ర బృందంగా వచ్చిన వీరు గుండు పాల, సిహెచ్ నాగపురం పంచాయతీలను సందర్శించారన్నారు. ఈ రెండు గ్రామపంచాయతీలో స్వచ్ఛ పర్యవేక్షణలో తాము కూడా పాల్గొన్నామన్నారు. ఎంపిక జరిగినా ఈ రెండు పంచాయతీల్లో ఐఎస్ఎల్ ఇంటింటికి మరుగుదొడ్డు, వీధి కాలువలో మురికి నీరు ప్రవాహం ఆఖరి ఆఖరి వరకు వేరే విధానంపై పరిశీలించారు అన్నారు. వీటితోపాటు ప్రభుత్వ కార్యాలయాలు, చర్చిలు మసీదులు దేవాలయాలు వద్ద మరుగుదొడ్డ నిర్వహణ అములు జరుగుతున్నది లేనిది పరిశీలనలో నమోదు చేశారన్నారు. బృందానికి కావలసిన అన్ని వివరాలను తమ సిబ్బంది తోపాటు తాము కూడా దగ్గరుండి చూపించడం జరిగిందన్నారు. సెంట్రల్ నుంచి వచ్చిన ప్రవీణ్, ప్రశాంత్ ఆధ్వర్యంలో రెండు టీములుగా రెండు పంచాయతీలను సందర్శించారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మేరీ రోజ్ డిప్యూటీ ఎంపీడీఓ బాబూరావు,స్థానిక సర్పంచులు రఘురాం,కార్యదర్శులు కిరణ్మయి,ఆశోక్ కుమార్ అన్నర్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## అంబులెన్స్ ఢీ: ఒక వ్యాపారికి తీవ్ర గాయాలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**





ఎస్ రాయవరం మండలం గోకులపాడు వద్ద బుధవారం ఉదయం అదుపుతప్పిన అంబులెన్స్ ఆగి ఉన్న కూరగాయలు ఆటో ను ఢీకొట్టిన సంఘటనలో ఒక వ్యాపారి తీవ్రంగా గాయపడిన సంఘటన.! ఎస్సై విభీషణరావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి.. చెన్నై నుంచి కలకత్తా వెళ్తున్న అంబులెన్స్ అతి వేగంగా నడిపి రోడ్డు పక్కన ఉన్న కూరగాయలు ఆటోను అదుపుతప్పి ఢీకొట్టారు. ఆ ఢీకొట్టిన సందర్భంలో పక్కనే ఉన్న కాలువలోకి వ్యాపారి కొసిరెడ్డి నాగ సత్తిబాబు తో సహా బోల్తా కొట్టింది. ఆ ప్రమాదంలో నాగ సత్తిబాబు తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన సత్తిబాబును అనకాపల్లి ఉషా ప్రేమ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మాదకద్రవ్యాల వలన కలిగే అనర్థాలపై అవగాహన

**గొలుగొండ ఆగస్టు 13 ప్రభాతవార్త**



మత్తు కలిగించే మాదకద్రవ్యాలపై విద్యార్థుల్లో అవగాహన పెరగాలని తద్వారా ఎదురయ్యే అనర్థాలను వివరించిన కృష్ణా దేవి పేట ఎస్ఐ తారకేశ్వరరావు. ఏ ఎల్ పురం హైస్కూల్లో విద్యార్థినీ విద్యార్థులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మత్తు పదార్థాల వల్ల సమాజానికి కలుగుతున్న నష్టాన్ని తెలియజేశారు. నషా ముక్తి అభియాన్ ( మాదకద్రవ్య నిర్మూలన) ద్వారా నియంత్రించేందుకు ప్రతి ఒక్కరు చేయి చేయి కలపాలన్నారు. మహిళలు శిశువులు భద్రతే ప్రామాణికంగా ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరికి చేరేలా నిర్దేశించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులచే మాదకద్రవ్య నిర్మూలపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# అదనపు తరగతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్

**ఎలమంచిలి, ఆగస్టు 13, ప్రభాతవార్త**





పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలోని బుధవారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ అదనపు తరగతుల నిర్మాణానికి ముందుకు వచ్చి సహకరించిన కర్రీ ధన రెడ్డి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి నాయకులైన ఆడారి ఆదిమూర్తి ఈ పనులను దగ్గరుండి పర్యవేక్షించి, దాతలను ముందుకు వచ్చేలా కృషి చేశారని అందుకు ఆయనను అభినందిస్తున్నానని అన్నారు. ఏ దేశానికైనా యువశక్తి సమాజం దేశం అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషిస్తుందని గరిష్ట సంఖ్యలో యువత మాదకద్రవ్యా రహిత భారతదేశం ప్రచారంలో చేరడం చాలా ముఖ్యమన్నారు. దేశం యొక్క ఈ సవాలు స్వీకరిస్తూ ముక్త భారత అభియాన్ కింద ఐక్యమై, సమాజం, కుటుంబం స్నేహితులు మాత్రమే కాకుండా మనం కూడా మాదకద్రవ్య రహితంగా ఉంటామని ప్రతిజ్ఞ చేస్తున్నామన్నారు. మార్పు మనతోనే ప్రారంభం కావాలని అన్నారు. మనమందరం కలిసి మన నియోజకవర్గం మాదకద్రవ్య రహితంగా మార్చడానికి దృఢమైన నిర్ణయం తీసుకుందామన్నారు. మాదక ద్రవ్యరహితంగా మార్చుకుందాం నా దేశాన్ని మాదకద్రవ్యాల రహితంగా మార్చడానికి నా శక్తి మేరకు ప్రయత్నిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వైస్ ఎంపీపీ రాజాన శేషు, కూటమి నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, ఆదిబాబు, స్కూల్ హెచ్‌యం సుశీల, అధ్యాపక సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అనంతసాగరంలో వైద్య శిబిరం

**గొలుగొండ ఆగస్టు 13, ప్రభాతవార్త**



సీజనల్ వ్యాధులపై ప్రజల అవగాహన పెంచుకోవాలని వైద్య అధికారి డాక్టర్ శ్యామ్ కుమారి అన్నారు. చెన్నయ్యపాలెం పంచాయితీ అనంత సాగరంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం లో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్తపూతలను సేకరించి తగిన మందులను పంపిణీ చేశారు. దోమకాటు అధికంగా ఉందని వైద్యులు సూచనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన నేత గెడ్డం బుజ్జిని పరామర్శించిన "సీఎం రమేష్"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



పాయకరావుపేట నియోజకవర్గం జనసేన పార్టీ కన్వీనర్ గెడ్డం బుజ్జిని అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్ బుధవారం పరామర్శించారు. హైదరాబాదులోని స్టార్ హాస్పిటల్ లో గెడ్డం బుజ్జి గుండెకు శస్త్ర చికిత్స జరిగిన విషయం తెలుసుకున్న ఆయన ఆసుపత్రికి వచ్చి పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని బుజ్జికి ధైర్యం చెప్పారు.

## ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజును సత్కరించిన కాంట్రాక్టర్లు

**చోడవరం, ఆగస్టు 13, ప్రభాతవార్త**



చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు ను నియోజకవర్గ కాంట్రాక్టర్లు ఘనంగా సత్కరించారు 2014 నుండి 2019 వరకు సుమారు మూడు కోట్లు జరిగిన అభివృద్ధి పనులు బిల్లులను మంజూరు చేయడంతో కాంట్రాక్టులు హర్షం వ్యక్తం చేశారు కాంట్రాక్టర్లు చేసిన బిల్లులు గత ప్రభుత్వంలో మంజూరు చేయక చాలా ఇబ్బందులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గురి చేసింది. మళ్లీ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినట్లయితే బకాయి బిల్లులు మంజూరు చేస్తానని అప్పటి మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు భరోసా ఇచ్చారు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు కాంట్రాక్టర్లు కృతజ్ఞతలు తెలియజేసి గజమాలతో పుష్ప కిరీటాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ సత్తిబాబు, పప్పు శ్రీను, కొండ నాయుడు, మచ్చిరాజు, బొడ్డేడ నాగ గంగాధర్, దుమ పిడి, పంచాయతీ రాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇన్చార్జి ఎండిఓ శాంతారాం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శానిటేషన్ పనులను పర్యవేక్షించిన ఎంపీడీవో

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని దేవవరం సచివాలయం పరిధిలో ఒడ్డిమెట్ట తో పాటు పలు వార్డుల్లో బుధవారం ఉదయం శానిటేషన్ పనులతో పాటు కాలువలను శుభ్రం చేసే పనిలో భాగంగా పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణలో చేస్తున్న పనులను ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు, డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు ల పరిశీలించారు జిల్లా పంచాయతీ అధికారి సందీప్ ఆదేశాల మేరకు గ్రామంలో మంచినీటి పైపులైన్లు లకు సంబంధించి టాప్స్ లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తడి చెత్త పొడి చెత్త సేకరించే విషయంలో పలు సూచనలు చేశారు. చెత్త సంపద కేంద్రాల నిర్వహణపై సిబ్బందితోపాటు ఇంటింటికి అవగాహన కల్పించారు. ఎంపీడీవో సీతారామరాజు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంటింటికి చెత్త సేకరణకు సంబంధించి సమీక్షించారు. పలు బావుల్లోని ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయించి మంచినీటి విషయమై మహిళలతో మాట్లాడారు. గ్రామాల్లో ఎక్కడ కూడా చెత్త ఉండకుండా చూసుకోవాలని కార్యదర్శి తో పాటు సచివాలయం సిబ్బందికి తెలియచేశారు. ముందుగా గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ఆయన పరిశీలించారు. సర్పంచ్ రాఘవ కుమారి, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు గొర్ల నరసింహమూర్తి, కార్యదర్శి, సిబ్బంది ఉన్నారు.

## ప్రైవేటు ట్రావెల్ బస్సు బోల్తా.. ఆరుగురికి స్వల్ప గాయాలు

**కసింకోట, ఆగస్టు13, ప్రభాతవార్త**







కసింకోట మండలం నూతగుంటపాలెం రిలియన్స్ బంకు వద్ద 16 వ జాతీయ రహదారి పక్కన తిరగబడ్డ ప్రైవేట్ ట్రావెల్ బస్సు బోల్తా పడింది. బస్సులో పిల్లలతో సహా 35 మంది ప్రయాణిస్తున్నారు. వీరిలో ఆరుగురికి స్వల్ప గాయాలు అయ్యాయి. ప్రమాద సంఘటన విషయం తెలుసుకున్న కసింకోట సీఐ అల్లు స్వామి, ఎస్సైలు లక్ష్మణరావు,మనోజ్ కుమార్‌లు హుటా హుటిన సంఘ టన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. ప్రైవేటు ట్రావెల్ బస్సు ఒరిస్సా లోని అడ్డుబంగి నుండి హైదరాబాద్ వెళ్తున్న క్రమంలో మండలంలోని నూత గుంటపాలెం వద్ద ఘటన చోటుచేసుకుంది.వర్షాలు కురుస్తుండడంతో బస్సు స్కిడ్ అవడంతో బస్సు జాతీయ రహదారి పక్కకు ఒరిగిపోయి బోల్తాపడింది. క్షత గాత్రులను అనకాపల్లి ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ఈ ఘటనలో ప్రాణనష్టం జరగకపోవడంతో అంతఊపిరి పీల్చుకున్నారు. సిఐ అల్లుస్వామి నాయుడు కేసునమోదు చేసుకున్నారు.

## గృహాలపై రుణాలు: చైర్మన్ "కొప్పిశెట్టి బుజ్జి "

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి పిఏసిఎస్ ద్వారా పూర్తి చేసుకున్న నివాస గృహాలపై సుమారుగా 5 లక్షల వరకు ఋణాలు మంజూరు చేయుటకు చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నిర్ణయించారు. ఈ సందర్భంగా బుధవారం విలేకరులతో చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి మాట్లాడుతూ ఈ ఋణాలు పొందు వారికి మంచి అవకాశం అని, ఎవరికైనా అవసరం ఉండి తక్కువ వడ్డీకి మన బ్యాంకు ద్వారా కూడా గృహ రుణాలు ఇవ్వడానికి డిసిసిబి ముందుకు రావడం చాలా సంతోషించదగ్గ విషయని అన్నారు. రుణాలు కావలసినవారు తమ ఇంటిపత్రాలను తీసుకుని నక్కపల్లి పిఏసిఎస్ నందు సంప్రదించ వల సిందిగా తెలియజేశారు. పూర్తిస్థాయి వివరాలు పరిశీలించి అర్హత కలిగిన వారికి రుణాల మంజూరు చేయడమే కాకుండా ఆరు సంవత్సరాలు తీర్చుకునే అవకాశం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు కోసూరి శ్రీనివాసరావు, మనబాల కొండబాబు, కార్యదర్శి శ్రీనివాస్, సిబ్బంది ఖాన్ ఉన్నారు.

## రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలలో విజేతలుగా డిగ్రీ కళాశాల విద్యార్థులు

**చోడవరం, ఆగస్టు 13, ప్రభాతవార్త**



చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి క్విజ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ ఇతర అధ్యాపక బృందం అభినందించారు. సమాచార హక్కు చట్టం 2025 ,20 వసంతాలు వేడుకల సందర్భంగా విజయవాడ ఎస్ ఆర్ ఆర్ సివిఆర్ కళాశాలలో జరిగిన నాలుగు జోన్ల నుండి వచ్చిన పోటీలలో బి కృపాచంద్, ఎస్ గాయత్రి, బిఎస్సి ,వై ధనలక్ష్మి బిఏలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్ పి శామ్యూల్ జనార్ధన్ చేతుల మీదుగా బహుమతులను అందుకున్నారు. ఈ సందర్భంగా అధ్యాపక బృందం విద్యార్థులకు ఆశీస్సులు అభినందనలు తెలియ చేసిన వారిలో కళాశాల ఆర్టిఐ సమన్వయకర్త డాక్టర్ రాధాకృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రత్నభారతి బి పిచ్చమ్మ, డీ మాల్యాద్రి, వైస్ ప్రిన్సిపాల్ ఐవివి సత్యవతి, హెచ్ సుధీర్, కళాశాల అధ్యాపకులు, సమన్వయకర్త డాక్టర్ నారాయణమూర్తి, డాక్టర్ మల్లిబాబు, డాక్టర్ లక్ష్మీ మంగమ్మ, డాక్టర్ కృష్ణారావు, డాక్టర్ సంధ్య శ్రీ, రామలక్ష్మి, కోమల, శ్రీనివాసరావు, తదితరులు అభినందించారు.

## ఊసరవెల్లి సందడి

**నక్కపల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త**









అవసరానికి రంగులు మార్చేవారి గురించి ఊసరవెల్లి అంటూ రాజకీయాల్లో ఆ మాట ఎక్కువగా విన బడుతుంది. కానీ చాలా మంది ఊసరవెల్లి గురించి వినడమే తప్ప, చూసిన వారు చాలా తక్కువమందే అని చెప్పాలి. తొండ ముదిరి ఊసరవెల్లిగా మారుతుందని చెబుతుంటారు.అయితే ప్రమాదకర పరిస్థితు ల్లో మాత్రమే ఊసరవెల్లి తన రంగులను మార్చుకుంటుంది. బుధవారం ఉదయం నక్కపల్లి మండలం రేబాక రేవెళ్ల ప్రధాన రహదారిపై గ్రీన్ కలర్లో వున్న ఊసరవెల్లి కాస్సేపు సందడి చేసింది. గూడుపమ్మ ఆలయానికి సమీపంలో వున్న రహదారిపై ఊసరవెల్లి నెమ్మదిగా పాకుతూ పొలాల్లోకి వెళ్లిపోయింది

## రైతులకు యూరియా పంపిణీ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని ఉద్దండపురం గ్రామంలో రైతు సేవా కేంద్రంలో కూటమి నాయకులు ఆధ్వర్యంలో రైతులకు యూరియా పంపిణీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టి డి పి సీనియర్ నాయకులు తుమ్మల వెంకటరమణ, గ్రామ శాఖ అధ్యక్షుడు కుర్ర బాబ్జీ, జనసేన నక్కపల్లిమండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్యామ్ కిషోర్, నీటి సంఘం మాజీ అధ్యక్షులు తుమ్మల వీరబ్బాయి, ఐ టి డి పి పొడగట్ల వీరబాబు, వేలంసెట్టి శ్రీను, వెలంశెట్టి సోమరాజు అగ్రికల్చర్ పైడి ప్రశాంతి పాల్గొన్నారు.

## కశింకోట శ్రీవేణుగోపాలస్వామి ఆలయ భూములు శిస్తుకు వేలం పాట పాడిన రైతులు


**కశింకోట, ఆగస్టు 13, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన కశింకోట వేణుగోపాల స్వామి ఆలయంలో దేవస్థానం భూములకు బుధవారం ఎట్టకేలకు కౌలు వేలం జరిగిం ది. మండలంలోని వెదురుపర్తి గ్రామంలో ఉన్న 7.54 ఎకరాల భూములకు వేలంపాట నిర్వహించగా దేవాదాయ శాఖకు రూ.1.76.200లు ఆదాయం సమకూరింది. గతంలో నిర్వహించిన వేలంపాటలో ఆయా భూములకు కేవలం రూ.77 వేలు ఆదాయం రాగా ఈ ఏడాది నిర్వహించిన వేలంలో అదనంగా రూ.33,200లు అదనపు ఆదాయం గణ నీయంగా పెరగడం విశేషం. గత నెల ఈ భూములకు వేలం నిర్వహించగా స్థానిక రైతుల నుంచి అభ్యంతరాలు రావడంతో వాయిదా వేసిన విషయం తెలిసిందే తిరిగి పోలీసులు, దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో ఆయా భూములకు వేలం నిర్వహించారు. సర్వే నెంబరు 53/ఎ, బిలో రెండున్నర ఎకరాలకు మేడిద గౌరీ శంకర్ రూ.13,600లకు, ఎకరా27సెంట్లకు గౌర సూరిబాబు రూ.8.700లకు, ఎకరా 7 సెంట్లకు పప్పల విజయ రూ.63,600లకు, ఎకరా80 సెంట్లకు మునగపాక పార్వతి రూ.10.800లకు వేలం దక్కించుకున్నారు. కాగా వెదురుపర్తి గ్రామ పరిధిలో ఉన్నసర్వే నంబరు 154లో 4.36 ఎకరాలు అప్పికొండ మాణిక్యం రూ.73,500లకు వేలం పాడుకొని దక్కించుకున్నారు. గతంలో ఇదే భూమికి రూ.33,500 ఆదాయం మాత్రమే వచ్చింది. ఈ దఫా పోటీ పెరగడంతో రూ.40వేలు అదనంగా ఆదాయం వచ్చిందని దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి సత్యనారాయణమూర్తి తెలిపారు. ఈ కార్యక్ర మంలో వేణుగోపాలస్వామి ఆలయ వ్యవస్థాపక చైర్మన్ రేజేటి రామాచార్యులు, అర్చకుడు రేజేటి మారుతి, దేవాదాయ శాఖ సిబ్బంది బి.వసంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రయోజనాల కోసమే జనవాని: ఎమ్మెల్యే విజయ్‌కుమార్

**ఎలమంచిలి, ఆగస్టు 13, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం ప్రజలపక్ష ప్రభుత్వం నిరంతరం ప్రజాప్రయోజనాలకోసం పనిచేస్తుంది అని శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ అన్నారు.బుధవారం జిల్లాపరిషత్ ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో లబ్ధిదారులు నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రయోజనాల కోసమే జనవాని కార్యక్రమం నిర్వహిస్తు ప్రజా సమస్యలను తీర్చడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బొద్దపు శ్రీను, ఊటకూటి రమేష్, కొటారు శ్రీను,లోవరాజు,శివ, తదితరులు పాల్గొన్నారు.

## డొంకాడ గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షన్ సభ్యులు పర్యటన.!

**నక్కపల్లి,ప్రభాతవార్త**

మండలంలోని డొంకాడ గ్రామ పంచాయతీని ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు, డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు ఆధ్వర్యంలో బుధవారం స్వచ్ సర్వేక్షన్ సభ్యులు పర్యటించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలో జరుగుతున్న అనేక కార్యక్రమాలను పరిశీలించిన అనంతరం సర్పంచ్ చందక కొండలరావు లతో మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

Main tab page 62_Main tab page 62.qxd 8/13/2025 11:00 PM Page 1






## వాగులు వద్ద పోలీసులు భద్రతా ఏర్పాట్లు: ఎస్.ఐ నరసింహమూర్తి

**రాజవొమ్మంగి, ఆగస్టు 13, ప్రభాతవార్త**



ఎడతెరుపు లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు వల్ల ఉప్పొంగుతున్న వాగులు వద్ద పోలీసులు పహారాను ఏర్పాటు చేయడం జరిగిందని రాజవొమ్మంగి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఇ. ఎల్. నరసింహామూర్తి తెలిపారు. వాగులు దాటవద్దని ప్రజలకు ఆయన సూచించారు. ఎర్రంపాడు, నెల్లిమెట్ల, శాంతినగర్, అమ్మిరేకుల వెళ్లే రహదారి ప్రాంతాల్లో వాగులు వద్ద నిరంతర నిఘా ఏర్పాటు ఉందని, పోలీసులకు ప్రజలు సహకారం కూడా అవసరమన్నారు. రైతులు కూడా పొలాలకు రాత్రి వేళల్లో వెళ్ళాల్సి వస్తే గొడుగు, టార్చిలైట్, చేతికర్ర వెంట ఉండాలన్నారు. వర్షాలు వల్ల విషజం తువులు, సంచరిస్తాయన్నారు. గ్రామాల్లో ఏవిధమైన ప్రమాదాలు జరిగినా వెంటనే సమాచారం తెలుపాలన్నారు.

## బాల్యవివాహలపై సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలి: ఎంపిడిఓ

**రాజవొమ్మంగి, ఆగస్టు 13, ప్రభాతవార్త**



ప్రతీ నెలా మొదటి శుక్రవారం బాల్యవివాహాలు నిర్మూలనపై సచివాలయం స్థాయిలో కమిటీల సమావేశం తప్పనిసరిగా నిర్వహించాలని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు మహిళా పోలీసులకు సూచించారు. బుధవారం రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీరాజ్, ఐ. సి. డి. ఎస్, మహిళా పోలీసుల సమన్వయ సమావేశం ఎంపిడిఓ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా బాల్య వివాహలపై ప్రతీ నెలా మొదటి శుక్రవారం సచివాలయంలో గ్రామస్థాయిలో గుర్తించిన బాల్య వివాహాలపై ముందుగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. రాజవొమ్మంగి సి.డి.పి.ఓ సుజాత మాట్లాడుతూ బరువు తక్కువ చిన్నారులు జాబితా ప్రకారం సర్వే చేసి బిడ్డ ఎదుగుదలకు తీసుకోవాల్సి న జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, సి. డి. పి. ఓ సుజాత, మహిళా పోలీసులు కె. వీరలక్ష్మీ, ఆర్. జోష్న, లోవకుమారి, కె. బేబీ, వరలక్ష్మీ, గిరిజ, నాగశుభలక్ష్మి, విజయకుమారి, పండమ్మ పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయన గిరిజన కుటుంబాలకు సహాయం

**రాజవొమ్మంగి, ఆగస్టు 13, ప్రభాతవార్త**



చికిలింత పంచాయితీ కొండ లింగంపర్తి గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం జరిగిన ఆకస్మిక అగ్ని ప్రమాదంలో సుమ్మర్ల రామస్వామి, సుమ్మర్ల లక్ష్మి రెండు కుటుంబాలు నివాసం ఉంటున్న తాటాకు ఇళ్ళు దగ్ధం అయ్యి రూ.3.5 లక్షలు ఆస్తి నష్టం జరిగిందని వీఆర్వో కుంజం సత్తిబాబు తెలిపారు. వీరికి పి. వి. టి. జి. పథకంలో ప్రభుత్వ ఇళ్ళు మంజూరు కాగా ఇంటి నిర్మాణ పనులను తెచ్చుకొన్న రూ. 2 లక్షలు నగదు, ఆధార్, రేషన్, భూమి పట్టాలు, బంగారం, నిత్యా వసర వస్తువులు సర్వం కాలిపోయి కట్టుబట్టలతో మిగిలారు. బుధవారం ప్రభుత్వ సహాయంలో భాగంగా రెండు కుటుంబాలకు 40 కిలోలు బియ్యం, రెండు కిలోలు పంచదార ను సర్పంచ్ కోండ్ల సూరిబాబు చేతులు మీదుగా ఇవ్వడం జరిగిందని రెవిన్యూ ఇన్ స్పెక్టర్ శాంతకుమారి తెలిపారు. వివరాలను తహసీల్దారుకు అందజేస్తామని శాంతకుమారి అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కోండ్ల సూరిబాబు, ఆర్. ఐ శాంత కుమారి, వార్డు మెంబర్ దబ్బా సునీత, వీఆర్వో కుంజం సత్తిబాబు, సుమ్మర్ల సోమరాజు, దబ్బా రాజ్ మోహన్, డీలర్ కోసూరి శివప్రసాద్ పాల్గొన్నారు.

## బీజేపీ నాయకులు ఆధ్వర్యంలో " తిరంగ్ " ర్యాలీ

**హుకుంపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త**



మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు సాంబె.బాలకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమం నికి ముఖ్య అతిధిగా మఠం శాంతి కుమారి మఠం సర్పంచ్ మరియు జిల్లా అధ్యక్షులు మాట్లాడుతు జాతీయ కేంద్ర బీజేపీ పార్టీ కార్యాలయం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ ఆదేశాల మేరకు బుధవారం మండల హుకుంపేట మెయిన్ రోడ్డు వద్ద ఈ కార్యక్రమం నిర్వహించమన్నారు. భారత దేశంలో ప్రతి భారత పౌరులు ఇంటి మీద జాతీయ పతకం ఎగరావేయాలని కోరారు అలాగే మార్కెట్ వద్ద అల్లూరి సీతారామరాజు,స్వాతంత్ర సమర యోధులు మ్రరి. కామయ్య మహాత్మా గాంధీ విగ్రహనికిపూల మాల వేసి నివాళులు అర్పించారు .స్వాతంత్ర అమరావీరులు గుర్తు చేసుకోవాలని, భారత్ మాతాకీ పూజించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంనికి బి జె వై ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాల్ పాత్రుడు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ఎన్ వై కె ఎస్(,ఎ,ఎస్,ఆర్ జిల్లా మెంబెర్) . సలుగు. సతీష్ పడాల్, ఓం శాంతికాలేజి మరియు పాఠశాల,మరియు ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ప్రజలు పాల్గొని ర్యాలీ ని విజయవంతం చేశారు.

## కాంప్లెక్స్ పాఠశాలలకు కంప్యూటర్లు అందజేత

**రాజవొమ్మంగి, ఆగస్టు 13, ప్రభాతవార్త**



మండలంలో ఐదు స్కూల్ కాంప్లెక్స్ పాఠశాలలకు కమీషనర్ ఆఫ్ స్కూల్ ఏడ్యూకేషన్ నుండి వచ్చిన కంప్యూటర్లను యం. ఇ. ఓ కె. వి. వి. సత్యనారాయణ దొర కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు బుధవారం అందజేశారు. ఇక నుండి కాంప్లెక్స్ పరిధిలో పాఠశాలలకు సంభందించిన ఆన్ లైన్ పనులు అక్కడే చేసుకోవచ్చునని యం. ఇ. ఓ అన్నారు. బోర్నగూడెం, సింగంపల్లి, లాగరాయి, రాజవొమ్మంగి, అమినాబాద్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కంప్యూటర్లను అందుకొని స్కూల్స్ కు తీసుకొని వెళ్లారు. ఈకార్యక్రమంలో యం. ఇ. ఓ లు కె. వి. వి. సత్యనారాయణ దొర, టి. సూరయ్యరెడ్డి, ప్రధానోపాధ్యాయులు సుబ్రమణ్యేశ్వరి, రమేష్ బాబు, దినకర్, విక్టోరియా ప్రమీలారాణి, శ్రీధర్, సిఆర్పీలు శ్రీనివాస్, విష్ణువర్ధన్, మంగరాజు, సతీష్, ఆదినారాయణరెడ్డి, సిబ్బంది సుజాత, ఉష, ఏసుబాబు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో నషా ముక్తా భారత్ అభియాన్

**అరకు రూరల్, ఆగస్టు 13, ప్రభాతవార్త**



అరకులోయ మండలంలోని పాఠశాల కళాశాలలో బుధవారం పోలీసుల ఆధ్వర్యంలో నషా ముక్తా భారత్ అభినయన్ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా అరకు ఎస్సై గోపాలరావు మాట్లాడుతూ గాంజా, సారా, గుట్కా, వంటి మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని చెప్పారు. మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణం కోసం ఈ సందర్భంగా విద్యార్థులతో ఎస్సై గోపాలరావు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

# కాఫీ ప్రాసెసింగ్ పరిశ్రమను చింతపల్లిలోని ఏర్పాటు చేయాలి

- గిరిజన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి
- ఆదివాసి గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్, కాఫీ రైతు సంఘం నాయకుడు బౌడు కుశలవుడు

**చింతపల్లి ఆగస్టు 13 ప్రభాతవార్త**



కాఫీ ప్రాసెసింగ్ పరిశ్రమను మైదాన ప్రాంతానికి తరలించకుండా చింతపల్లిలోనే కొనసాగించాలని దీని ద్వారా గిరిజన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్, కాఫీ రైతు సంఘం నాయకుడు కుశలవుడు కోరారు. బుధవారం మండలంలోని గొందిపాకల పంచాయతీ గ్రామంలో అల్లూరి సీతారామరాజు అనుచరుడైన బోనంగి పండు పడాలి 135వ జయంతి సందర్భంగా అధికారిక పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్‌ను కలిసి కాఫీ పంపిన వినతి పత్రం ఇచ్చామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని కాఫీ శుద్ధి కర్మాగారాన్ని ఇక్కడే ఉంచాలని ఈ ప్రాంతం నుంచి తరలిస్తే చింతపల్లిలో 24 గంటల అష్టదిగ్బంధనం చేస్తామని తెలియజేశామన్నారు. అల్లూరి జిల్లాలో అంతర పంటగా ఉన్న కాఫీ చింతపల్లి జికే వీధి మండలాలలో వేల ఎకరాలలో ఐటీడీఏ పరిధిలో సాగుతున్నదని దీని ద్వారా ఆర్థికంగా గిరిజన కుటుంబాలు ఇప్పుడిప్పుడే ఎదుగుతున్నాయని తెలియజేయడం జరిగిందన్నారు. నూతనంగా ఏర్పడిన అల్లూరి జిల్లాకు పరిశ్రమలు లేవని గిరిజనులు సాగు చేస్తున్న కాఫీ మిరియాలు పసుపు మొక్కజొన్న చింతపండు అడ్డాకులు వంటి చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పి గిరిజన యువతి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తే గిరిజన ప్రాంతం ఆర్థికంగా ముందుకెళ్లే అవకాశం కనిపిస్తుంది అని తెలియజేయడం జరిగిందన్నారు. ఇప్పటికే ఉపాధి అవకాశాలు లేక ఎదురుచూస్తున్న గిరిజన యువతకు చింతపల్లిలో నెలకొల్పిన కాఫీ శుద్ధి కర్మాగారం మైదాన ప్రాంతానికి తరలిస్తున్నట్టు ప్రచారం జరుగుతుందన్నారు. ఇదే జరిగితే గిరిజనుల యొక్క ఆశలను నిరాశపరిచినట్లు అవుతుందని 100ఉద్యోగాలు ఇచ్చే జీవో నెంబర్ 3 రద్దు కావడంతో ఇప్పటికే గిరిజన నిరుద్యోగులు తీవ్ర నిరాశలు ఉన్నారన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ స్పందిస్తూ కాఫీ శుద్ధి కర్మాగారాన్ని చింతపల్లి నుంచి తరలించేది లేదని అవసరమైతే మరో 10 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు అన్నారు. దీంతో గిరిజన సంఘం సంతోషం వ్యక్తం చేసిందని తెలిపారు. కలెక్టర్ దినేష్ కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్లూరు జిల్లా గౌరవ అధ్యక్షులు పాంగి ధనంజయ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆదివాసి గిరిజన సంఘం గౌడ్ కుశలవుడు కాఫీ రైతు సంఘం జిల్లా ప్రతినిధి ఆదర్శ రైతు జనకాని కనకారావు కాఫీ రైతు జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జలపాతాలు వద్దకు నిషేధం..

**అనంతగిరి, ప్రభాతవార్త**



రాబోయే నాలుగైదు రోజులు వర్ష సూచన ఉన్నందున పర్యటకులు స్థానికులు జలపాతాల వద్దకు వెళ్ళవద్దని తాసిల్దార్ వీరభద్రా చారి సూచించారు. వర్షాల కారణంగా జలపాతాలు గడ్డలు ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉందని అందువలన ప్రస్తుతానికి పర్యటకులను అనుమతించేందుకు నిషేధిస్తున్నామని చెప్పారు తాడిగూడ కటికి ఎన్ఆర్‌పురం సరియా జలపాతాల వద్దకుఎవరిని వెళ్లకుండా చూసుకునే బాధ్యత ఆయా పంచాయతీల వీఆర్వోలు కార్యదర్శులు చూసుకోవాలని ఆదేశించారు. అలాగే జలపాతాలు వద్ద ప్రమాదాలు నివారణకు అవసరమైన ముందస్తు చర్యలు చేపడతామని చెప్పారు

## ఆటో కార్మికుల జీవనోపాధిని కాపాడండి: సిఐటియు డిమాండ్

**అరకులోయ, ఆగస్టు 13, ప్రభాతవార్త**




ఆటో కార్మికుల జీవనోపాధిని కాపాడాలని సిఐటియు డిమాండ్ చేసింది. దీనిలో భాగంగా బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆటో కార్మికులు తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 15 నుండి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే నిర్ణయం తీసుకుందని, దీనివలన ఆటో కార్మికులు జీవనోపాధి దెబ్బతింటుందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మహిళా ప్రయాణికులు లాభపడతారనడంలో సందేహం లేదని, అయితే ఈ నిర్ణయం కారణంగా పట్టణాలు, గ్రామాల్లో ఆటో,రిక్షా డ్రైవర్ల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింటోందని అన్నారు. ఈ నేపథ్యంలో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, రాష్ట్ర ప్రభుత్వం ఆటో రిక్షా కార్మికులకు ప్రత్యేక ఆర్థిక సాయాన్ని ప్రకటించాలని, రుణ సబ్సిడీ, ఇంధన సబ్సిడీ, మరియు వాహన బీమా సబ్సిడీ వంటి చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా సంవత్సరానికి 25 వేల రూపాయలు ఆర్థిక సహకారం చేస్తూ, ఐదు లక్షలు ఆటో కొనుగోలు నిమిత్తం బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు శంకర్రావు,ఉపాధ్యక్షులు శ్రీను,రాము,ఆనంద్,గిన్నె,కోగేశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రజల అప్రమత్తంగా ఉండాలి సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్

**రంపచోడవరం, ఆగస్టు 13, ప్రభాతవార్త**



భారీ వర్షాల కారణంగా ఏజెన్సీలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ పేర్కొన్నారు. బుధవారం సాయంకాలం రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ మాట్లాడుతూ మూడు రోజులపాటు భారీ వర్షాల కారణంగా వాగులు వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున మారుమూల ప్రాంతాలలోని ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో కాలువలు దాటవద్దని ఆయన అన్నారు. ఎవరైనా కాలువలు దాటవలసి ఉంటే పూర్తిగా కాల్వలు తగ్గిన తర్వాత కాల్వలు దాటాలని ఆయన అన్నారు. భారీ వర్షాల కారణంగా ఏజెన్సీలోని పర్యటక ప్రాంతాలు వర్షాలు తగ్గేవరకు ఎట్టి పరిస్థితిలోనూ అనుమతించబోమని ఆయన అన్నారు. మైదాన ప్రాంతాల నుండి వచ్చే పర్యటకులు వర్షాలు తగ్గేవరకు పర్యటక ప్రాంతాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని ఈ విషయాన్ని పర్యాటక ప్రాంతాలకు వచ్చే పర్యటకులు గమనించగలరని ఆయన తెలిపారు. అదేవిధంగా స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో వరదలకు సంబంధించిన కట్రోలు ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా టోల్ ఫ్రీ నెంబర్లు 18004252532, 08864243561 నెంబర్లకు వరదలకు సంబంధించిన సహాయక చర్యలకు సంప్రదించగలరని ఆయన తెలిపారు.

## జోరు వానలో కూతురు వైద్యం కోసం నాలుగు కిలోమీటర్లు నడిచిన తండ్రి

### - హృదయ విదారక సంఘటన

**చింతపల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం అంజలి శనివారం పంచాయితీ తాటిబంద గ్రామానికి చెందిన సిందరి సత్తిబాబు కూతురు లక్ష్మీ అనారోగ్యానికి గురైంది. దీంతో సత్తిబాబు నాలుగు సంవత్సరాల పాపను భుజాన ఎత్తుకొని జోరు వానలో నాలుగు కిలోమీటర్లు బచ్చుంత గ్రామం వచ్చేవరకు నడుచుకొని వచ్చారు.అక్కడినుండి ఆటోలో దవునూరు పిహెచ్సికి తీసుకొని వెళ్లగా అక్కడ వైద్యులు నర్సీపట్నం ఏరియా ఆసు పత్రికి సిఫారసుచేశారు.దీంతో అంబులెన్స్ ద్వారానర్సీపట్నం ఏరియా హాస్పిటల్‌కి తీసుకు వెళ్లడం జరిగింది.భారతదేశానికి స్వాతంత్రం వచ్చి నేటికీ79 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పివిటిజి ఆదివాసి కొందు గిరిజన గ్రామాలకు నేటికీ రోడ్డు సౌకర్యం లేదు. దీంతో భారీ వర్షంలో కూతురును భుజంపై వేసుకొని నాలుగు కిలోమీటర్లు నడుచుకొని ఆసుపత్రికి వచ్చే పరిస్థితి అత్యంత దయనీయంగా చూపరుల హృదయాలను కలచివేసింది.ఇప్పటికైనా పాలకులు అధికారులు పీవీటి జి గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఈ ప్రాంతీయ గిరిజనవాసులు కోరుతున్నారు.

## స్వాతంత్ర పోరాట ఉద్యమంలో అల్లూరి అనుచరుడు బోనంగి పండు పడాల్ పోరాట పటిమ స్ఫూర్తిదాయకం - జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్

**చింతపల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త**

పోరాట పటిమచాలా గొప్పదని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అన్నారు. బుధవారం పండు పడాల్ స్వగ్రామం గొందిపాకలు లో కూటమి ప్రభుత్వం తొలిసారిగా అధికారికంగా ఆయన 135వ జయంతి వేడుకలను నిర్వహించింది. ముందుగా పాడేరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి మరియు ఎంపీపీ కోరాబు అనూష దేవితో కలిసి పండు పడాల్ విగ్రహానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సంస్మరణ సభలో కలెక్టర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు ప్రధాన అనుచరుడుగా సాయుధ పోరాటంలో బ్రిటిష్ పాలకులను ఎదిరించిన గొప్ప వీరుడు పండు పడాల్ అన్నారు. అండమాన్ సెల్యులార్ జైల్ లో శిక్ష అంటే అది సాధారణమైంది కాదని అండమాన్ సెల్యులార్ జైల్లో శిక్ష అనుభవిస్తూనే అనేకమంది మృతి చెందారన్నారు. దేశానికి స్వాతంత్రం రావడంతో జైలు నుంచి పండు పడాల్ విడుదల కావడం, అండమాన్‌లోని స్థిరనివాసం ఏర్పాటు చేసుకుని జీవితాన్ని ముగించారన్నారు. ఆయన చరిత్రను ప్రభుత్వం సేకరించిందన్నారు. లంబసింగిలో నిర్మిస్తున్న గిరిజన స్వాతంత్ర సమరయోధుల మ్యూజియంలో ఆయన విగ్రహంతో పాటు చరిత్రను ప్రదర్శిస్తామన్నారు. నియోజకవర్గం ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ పండు పడాల్ జయంతి వేడుకలను ప్రప్రథమంగా ప్రభుత్వ పరంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఆయన చరిత్ర భావితరాలకు అందించాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే ఆయన స్వగ్రామాన్ని దత్తత తీసుకొని గ్రామాన్ని అభివృద్ధిలో నడిపించాలని కలెక్టర్‌ని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కోరాబు అనూష దేవి, ఎంపీడీవో సీతామహాలక్ష్మి, ఎంఈఓ పి.బి వీవి ప్రసాద్, డి.ఈ.ఈ రఘునాధరావు నాయుడు, ఏ.ఈ. ఈ. గడుతూరి స్వర్ణలత, బాలకిషోర్, లోకేష్, సర్పంచ్ సాగిన వరలక్ష్మీ, పిఏసిఎస్ చైర్పర్సన్ గేమిలి అబ్బాయి నాయుడు, గిరిజన ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు గౌడు గంగరాజు, టిడిపి మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు బోర్ర విజయ రాణి, వేముల ఆనందరావు, సోమేశ్, నాగభూషణం, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ యశ్వంత్, పెదిరెడ్ల బేతాళుడు, మాజీ సర్పంచ్ జనకాని రామారావు పాల్గొన్నారు.



## ప్రమాదాలు జరిగితే ఎవరిది బాధ్యత

**హుకుంపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త**



వాహనాలకు సరైన పత్రాలు లేక ప్రమాదాలు జరిగితే కుటుంబాలు వీధిన పడితే ఎవరు బాధ్యత వహిస్తారని, ఆటో డ్రైవర్లకు సిఐ సన్యాసినాయుడు హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లకు మరియు ద్విచక్ర వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్సులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలకు పత్రాలు లేక ప్రమాదాలు జరిగినప్పుడు కుటుంబాలు ఎన్నో వీధిని పడటం మనం చూస్తున్నామని దాని వలన కుటుంబాలు వీధిని పడితే ఎవరు బాధ్యత వహిస్తార ని పేర్కొన్నారు. ప్రస్తుత చట్టాల ప్రకారం తగినన్ని పత్రాలు లేని వాహనాలకు పదివేల వరకు జరిమానా విధించవచ్చునని అయితే గిరిజన ప్రాంతంలో ఆర్థికంగా వెనుకబడి ఉండడం వలన మానవతా దృక్పథంతో పత్రాలు లేకపోయినా మొదటి తప్పుగా భావించి వదిలేయడం జరుగుతుందని, అప్పుడు సక్రమంగా వాహనాలు కు పత్రాలు చేయించుకోవాలన్నారు. కానీ అందుబాటులో ఉన్న ఆర్టీవో కార్యాలయానికి డ్రైవింగ్ లైసెన్స్ పొందడానికి జాప్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే పత్రాలు లేని ఆటో డ్రైవర్లు మరియు ద్విచక్ర వాహన చోదకులు ఎక్కువమంది ప్రమాదాలకు కారణం అవుతున్నారని దానివలన పత్రాలు లేకపోవడంతో రావలసిన భీమా సౌకర్యం అందక అనేక ఇబ్బందులకు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఇకమీదట లైసెన్స్ లో లేకపోయినా వాహనాలకు సరైన పత్రాలు లేకపోయినా వారిపై మరియు వాహనాల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయితే అవగాహన కార్యక్రమానికి హాజరైన ఆటో డ్రైవర్లు మరియు ద్విచక్ర వాహనదారులు మొదటి తప్పుగా భావించి మమ్మల్ని విడిచి పెట్టాలని ,మరల ఎటువంటి సంఘటనలు పునరావతం కాకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సూర్యనారాయణ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## త్రాగునీటి కోసం ఖాళీ బిందెలప్రదర్శన

**హుకుంపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త**



మండల కేంద్రం హుకుంపేటలో త్రాగునీరు సదుపాయం కల్పించాలని,ఆదివాసి గిరిజన మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ హైమావతి ఆధ్వర్యంలో ఖాళీ బిందెలతోబుధవారం గిరిజన సంఘం కార్యాలయం నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. జిల్లా పంచాయితీ అధికారి,మండల స్పెషల్ ఆఫీసర్ కె పి చంద్రశేఖర్ నీ అడ్డుకొని పెద్దపెట్టున నినాదాలు చేసి సమస్యలతో కూడిన వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలకేంద్రం హుకుంపేట మేజర్ పంచాయతీలో గత ఐదు సంవత్సరాల నుండి సురక్షితమైన త్రాగునీరు అందించడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేసారన్నారూ. వీధి వీధకి పైపులు,టేపులు బిగించిన గుత్తేదారులకు బిల్లులు చెల్లించి నీళ్ళు సరఫరా చేయడం మరిచారని చూపించారు. సిపిఎం కోలనీ,మొదమాంబ కోలని,నిలాగడ్డ వీధులకు ఇప్పటికీ సుక్క నీరు అందించలేదు అన్నారు.వీధి లైట్లు, ఏర్పాటు చేయడం,సీసీ రోడ్లు,డ్రైనేజ్ లు నిర్మించడంలో ప్రజాల అవసరాలను పక్కన పెట్టి పంచాయితీ అధికారులు ఇష్ట రీతిన పనులు చేపడుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమానికి గిరిజన సంఘం మండల కార్యదర్శి టి క్రిష్ణరావు,నీలమ్మ, మణి,పంతులమ్మ, గౌరీ, కీర్తన మంజుల, శైలజ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మూడు పంచాయతీల్లో పీసా ఎన్నికలు..!: ఎంపీడీవో

**కొయ్యూరు, ఆగస్టు13, ప్రభాతవార్త**




ఈనెల 22నుండి 26 మధ్యలో మండలంలోని రేవళ్ల, కినపర్తి రాజేంద్రపాలెం పంచాయతీలలో పిసా ఉపాధ్యక్ష, కార్యదర్శి ఎన్నికలు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో జీడివి ప్రసాద్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజేంద్రపాలెం, కినపర్తిలో ఉపాధ్యక్షుడు, కార్యదర్శి అలాగే రేవళ్లలో ఉపాధ్యక్షుడు పదవులకు ఎన్నికలు నిర్వహించ నున్నట్లు వివరించారు. కినపర్తి లో ఏ ఎస్ ఓ కె.చైతన్య, రాజేంద్రపాలెంలో బాలికల ఆశ్రమ స్కూల్ హెచ్ఎం సిహెచ్ గోపాలం, రేవళ్ల లో సిడిపిఓ ఎల్.దేవమణి ప్రిసైడింగ్ అధికారులుగా వ్యవహరించనున్నట్టు ఆయన వివరించారు. 18న ఉదయం 11 గంటలకు ఈ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో తెలిపారు.

## అధ్వాన జాముగుడ రోడ్డుకు శ్రమదానం

### - అధికారుల నిర్లక్ష్యంతో విసిగి చెందిన గిరిజనులు

**అరకులోయ, ఆగస్టు 13, ప్రభాతవార్త**



అరకులోయ నియోజకవర్గం, డుంబ్రిగుడ మండలం పరిధిలో అధ్వానంగా మారిన జాముగుడ వంతెన సమీప రోడ్డుకు కొల్లాపుట్ రిసార్ట్ సిబ్బంది, కొత్తవలస గ్రామస్తుల సహాయంతో శ్రమదానం చేసి తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. గోతుల మాయంగా మారిన వంతెన సమీప రహదారి అభివృద్ధిపై అధికారులు పట్టించుకోకపోవడంతో విసిగి చెందిన కొల్లాపుట్ రిసార్ట్స్‌కు చెందిన సిబ్బంది, గిరి యువత, పరిసర ప్రాంతాల గిరిజనుల సహకారంతో శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రమదానం చేపట్టిన యువకులు, గ్రామస్థాయి దాసు, చిరంజీవి, అప్పారావు, కొమ్ములు, సింగు, డుంబ్రి, సొనియా, శ్రీను, రవి లు మాట్లాడుతూ కొన్నేళ్లగా కొల్లాపుట్ రిసార్ట్స్ కు వెళ్లే మార్గమధ్యలోని వంతెన సమీప రహదారి గోతులమయంగా మారడంతో ద్విచక్ర వాహన చోదకులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. అంతే కాకుండా ఈ అద్వాన్న రోడ్డు వలన జాముగుడ, జాకరవలస, కొర్రాయి, గుంజిరిగూడ, కొత్తవలస , డి కొల్లాపుట్, తోటవలస చంపగూడ, బూసిపుట్టు, వై కొల్లాపుట్ తదితర గ్రామాలకు చెందిన గిరిజనులు, కొల్లాపుట్ రిసార్ట్‌కు వచ్చిపోయే పర్యాటకులు నిత్యం ఇబ్బందులు పడుతున్నట్లు తెలియజేశారు. ఇప్పటికైనా ఈ రహదారి అభివృద్ధిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి, సమస్యను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## మాదకద్రవ్య రహిత దేశ నిర్మాణానికి ఏఎస్ఆర్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిజ్ఞ

**అరకులోయ, ఆగస్టు 13, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు పబ్లిక్ స్కూల్‌లో బుధవారం విద్యార్థిని, విద్యార్థులు మాదక ద్రవ్య రహిత భారతదేశాన్ని నిర్మించడానికి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను స్కూల్ అకడమిక్ డీన్ జి.వి. నరసయ్య విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస రాజు, పి.ఆర్.ఓ పి.వి.ఎస్.యన్.ఆర్.వర్మ, ఏ.వో సుమంత్ రాజు, అధ్యాపక అధ్యపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత బస్సు పేరుతో మా పొట్ట కొట్టొద్దు అంటూ ఆందోళన! బలిజిపేట ఆటో డ్రైవర్లు

బలిజిపేట ఆగస్టు 13 ప్రభాత వార్త



బలిజిపేట మండల కేంద్రంలో బలిజిపేట, అరసాడ, నారాయణపురం, వంతరం, నూకలవాడ, పెద పెంకి, తుమరాడ ఆటో స్టాండ్లకు చెందిన ఆటో కార్మికులు బలిసిపేట హై స్కూల్ సెంటర్ నుండి నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు! అనంతరం తహశీల్దార్‌కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మధరావు, ఆటో వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు కే సీతారాం, మోహన్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15వ తేదీ నుండి ఉచిత బస్సు పథకాన్ని అమలు చేస్తుందని ఈ పథకం అమలైన తర్వాత ఆటో కార్మికులలో 70శాతం మందికి ఉపాధి పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆటో యూనియన్ నాయకులు తిరుపతిరావు, గంగా రావు, వెంకటేష్, రమేషు, శివ రాము, నారాయణ సత్యనారాయణ, వై.శ్రీను, శంకర్రావు, నాయుడు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు

నెల్లిమర్ల, ఆగస్టు 13, ప్రభాతవార్త



రైతు సంక్షేమమే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గం ఇంచార్జ్ కర్రోతు బంగారు రాజు అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసిన దరిమిలా కర్రోతు బంగార్రాజు ఆధ్వర్యంలో బుధవారం రైతు సంబరం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎక్కాడ మండలం నాతవలస జంక్షన్ నుండి పూసపాటిరేఖ మండల కేంద్రం లోని ఏఎంసి కార్యాలయం వరకు ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి, డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్, మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, మహంతి శంకర్రావు, పార్లమెంట్ అధికార ప్రతినిధి గేదెల రాజారావు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి పతివాడ విద్యాసాగర్ నాయుడు, అవనాపు సత్యనారాయణ, లంక అప్పలనాయుడు, వెంపడాపు సూర్యనారాయణ, పోతల రాజప్పన్న, నల్లం శ్రీనివాసరావు, కర్రోతు రాజు పార్టీ నాయకులు కార్యకర్తలు,అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కోళ్ల

శృంగవరపుకోట,ఆగస్టు13,ప్రభాతవార్త

రైతు సంక్షేమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తెలిపారు.కూటమి ప్రభుత్వం ఆదేశాలు మేరకు బుధవారం అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ కార్యక్రమాన్ని కనీవినీ ఎరుగని రీతిలో బుధవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ఆధ్వర్యంలో సుమారు 200 ట్రాక్టర్లతో నిర్వహించిన ర్యాలీ కార్యక్రమం ముందుగా లకవరపుకోట మండలం గోల్డ్ స్టార్ జంక్షన్ నుంచి ప్రారంభించారు. అనంతరం విశాఖ అరుకు ప్రధాన రహదారి గుండా సంతపేట, ఎల్.కోట జంక్షన్,సోంపురం బొద్దాం,కొత్తూరు మీదుగా దాదాపు15కిలోమీటర్ల మేర ఎస్.కోట దేవిబొమ్మ జంక్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్,కూటమి నాయకులు,కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గార్డెన్ సెర్చ్ చేసిన బొబ్బిలి పోలీస్

బొబ్బిలి ఆగస్టు 13 ప్రభాతవార్త



బొబ్బిలి మండలంలో పలు గిరిజన గ్రామాలు లైసెన్స్ లేని నాటు తుపాకీలు వెదికే కార్యక్రమం బొబ్బిలి డిఎస్పి భవ్య రెడ్డి సిఐ కె సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కార్డెన్ సెర్చ్ పేరుతో పలు గిరిజన గ్రామాలు మూసురువలస చెల్లివలస బోయకొండవలస గ్రామాలలో ఉదయం 6 గంటల నుంచి 9 వరకు నాటు తుపాకీలను వెతికి పట్టుకునే కార్యక్రమం ప్రారంభించారు. మోసరోవలస గ్రామంలో 25 మద్యం సీసాలు వావిలపల్లి రామారావు పట్టుబడ్డాడు నాటు తుపాకీలు అక్రమ మద్యము వీటిపై కార్యక్రమాలు చేస్తున్న వారికి కఠిన శిక్షలు ఉంటాయని గ్రామస్థులు అవగాహన కల్పించారు. ఎస్సై రమేష్ రాంబద్రపురం ఎస్సై బి ప్రసాద్ బాడంగ్ ఎస్సై లోకేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## లలితా దేవి ఆలయానికి విద్యుత్ దీపాల వితరణ..

చీపురుపల్లి ఆగస్టు 13 ప్రభాతవార్త



చీపురుపల్లి పట్టణ కేంద్రంలోని శివరాం రోడ్‌లో శ్రీ సంతోషిమాత స్పటిక లింగ సహిత శ్రీ లలితా దేవి ఆలయం పునర్నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో బుధవారం ఆలయానికి సంబంధించిన విద్యుత్ కాంతులకు సంబంధించి పది ట్యూబ్ లైట్లు పది విద్యుత్ బల్బులను చీపురుపల్లి పట్టణానికి చెందిన కిల్లం శెట్టి సన్యాసిరావు తన తల్లిదండ్రులైన ఆంజనేయులు మాస్టర్ లక్ష్మీ దంపతుల జ్ఞాపకార్థం బుధవారం ఆలయ నిర్వాహకులు శాస్త్రి శర్మకు వితరణంగా అందజేశారు.

## అన్నివేళలా వైసిపి భరోసాగా ఉంటాది..

వైసిపి ప్రచార విభాగం విజయనగరం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు, చీపురుపల్లి మండల వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు మీసాల వరహాలనాయుడు

చీపురుపల్లి ఆగస్ట్ 13 ప్రభాతవార్త



అన్నివేళలా మీకు మేము భరోసాగా ఉంటామని వైసిపి ప్రచార విభా గం విజయనగరం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు, మండల వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు మీసాల వరహాలనాయుడు కార్యకర్తలకు, ప్రజలకు భరోసా కల్పించారు. పట్టణంలో బుధవారం పలువురు అనారోగ్య కారణాలతో ఇబ్బంది పడుతున్న వాళ్ళ ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో రామాంజనేయ కాలనీ, జి అగ్రహారం, లావేరు రోడ్డు పంచాయతీ వార్డ్ మెంబెర్ కృష్ణ, బూరడ శ్రీను, చీపురుపల్లి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రఘుపాత్రుని శివ కుటుంబాలను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస్ నాయుడుతో పాటు మీసాల వరహాలనాయుడు, రౌతు పైడిరాజు, గవిడి సురేష్, కోరుకొండ దాలయ్య, కర్రోతు ప్రసాద్, ప్రభాత్ కుమార్, అఖిల్, దబ్బాడ ఆనంద్, ఇజ్జురోతు శ్రీను, పట్నాయక్ శ్రీను, బూరడ సంతు, పిల్ల అప్పలరాజు, రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి కొరకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి: డివిజనల్ అభివృద్ధి అధికారి హేమ సుందర్

చీపురుపల్లి ఆగస్టు 13 ప్రభాతవార్త



గ్రామాల వారీగా ఓ హెచ్ ఎస్ ఆర్ నీటి ట్యాంకులను ప్రతి 15 రోజులకు ఒకసారి పరిశీలన జరిపి క్లోరినేషన్ చేయించాలని డివిజ నల్ అభివృద్ధి అధికారి హేమ సుందర్ పంచాయతీల అధికారులకు సూచించారు. బుధవారం చీపురుపల్లి మండలంలోని దేవరపుద్రం గ్రామంలో పర్యటించి వాహన ట్యాంకర్లను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వీధులు వారిగా కాలువలలో పేరుకుపోయిన చెత్త నిల్వలను తొలగించాలని సూచించారు. మండల పరిషత్ అధికారులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కంటి ఉచిత ఆపరేషన్‌లకు 34 మంది ఎంపిక..

చీపురుపల్లి ఆగస్టు 13 ప్రభాతవార్త



చీపురుపల్లి లోని మానవీహిత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి 74 మంది హాజరుకాగా 34 మంది ఆపరేషన్‌లకు గుర్తించినట్లు ఆ సంస్థ అధ్యక్షులు బివి గోవిందరాజులు తెలిపారు. చీపురుపల్లి ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్, ఆప్తమాలజీ డాక్టర్ తిరుపతిరావు సహకారంతో ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం చీపురుపల్లి రెడ్ క్రాస్ కార్యాలయం నిర్వహించారు. ఓపి 74 కాగా 34 మంది ఉచిత కంటి ఆపరేషన్ కొరకు పుష్పగిరి వైద్య శిబిరమునకు పంపించడం జరిగిందన్నారు. ఏరియా హాస్పిటల్ సూపర్నెంట్ సుధీర్, ఆప్తమాలజీ డాక్టర్ తిరుపతిరావు, పుష్పగిరి ఆసుపత్రి టెక్నీషియన్ నాగరాజు, వైద్య సిబ్బంది, కోఆర్డినేటర్ బివి గోవిందరాజులు పాల్గొన్నారు.



## ఐటీడీఏలకు పూర్తి స్థాయి ప్రాజెక్టు అధికారులను నియమించాలి

కురుపాం, ఆగస్ట్13 ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లాలో గల పార్వతీపురం, సీతంపేట ఐటీడీఏలకు పూర్తి స్థాయి ప్రాజెక్ట్ అధికారులను నియమిచాలని ఆదివాసి అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు ఆరిక చంద్రశేఖర్ కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో పనిచేసిన సబ్ కలెక్టర్‌లుగా నియమించబడి ఐటిడిఏ పీవోలుగా అదనపు బాధ్యత స్వీకరించారని అన్నారు. వారిని బదిలీ చేసి కొత్తగా సబ్ కలెక్టర్లును నియమించారని కాని ఐటీడీఏ పిఓలను నియమించలేదనిన్నారు. గిరిజన సంక్షేమ శాఖ మంత్రి దృష్టి సారించి వారిని ఐటీడీఏ పీవోలుగా కొనసాగిచే విధంగా చర్యలు చేపట్టాలి కోరారు.

## మేము అమాయకులం, అనాధలం, అధికారులు మాకు న్యాయం చేయాలి..

రామభద్రపురం, ఆగస్ట్13 ప్రభాతవార్త



మండల పరిధిలోని కారేడువలస గ్రామంలో తాము సాగుచేస్తున్న భూములకు పట్టాలు ఇచ్చేవరకు పోరాటం ఆపే ప్రసక్తిలేదని గిరిజనులు తెలిపారు. ఈ మేరకు మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. తమపై 107 కేసులు పెట్టినప్పటికి కూడా బెదిరే ప్రసక్తి లేదని, తమకు న్యాయం చేసే వరకు పోరాటం ఆడబోమని తెలిపారు. తాము సాగుచేసుకున్న భూములకు ఏపీఐఐసీకి ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. చంటిపిల్లలు, వృద్ధులు, అనారోగ్యం ఉన్న వారిపై కూడా బైండోవర్ కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్తివలస సర్పంచ్ మజ్జి రాంబాబు, గిరిజన సంఘాల నాయకులు తౌడమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా హర్ ఘర్ తరంగ్ ర్యాలీ

గరివిడి ఆగస్టు,13 ప్రభాతవార్త



గరివిడిలో హర్ ఘర్ తరంగ్ ర్యాలీ అట్టహాసంగా సాగింది. గరివిడి మండల వెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో జాతీయ భావం పెంపొందించే విధంగా నినాదాలు చేశారు.మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో ప్రారంభమైన ర్యాలీ పట్టణ ప్రధాన రహదారి గుండా సాగింది. ర్యాలీ లో ఆహారపదార్ధాలు ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం, మాజీ 3ఎంపిపి పైల బలరాం,మండల టిడిపి అధ్యక్షుడు సారేపాక సురేష్,చీపురుపల్లి ఏ ఎం సి డైరెక్టర్ గొట్టిముక్కల సత్తిరాజు, వెలుగు ఏపీఎం ధనలక్ష్మి,సీసీ లు సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

నెల్లిమర్ల, ఆగస్టు 13, ప్రభాతవార్త

హర్ ఘర్ తీరంగా కార్యక్రమం అమలులో భాగముగా నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలో నగర పంచాయతీ కార్యాలయం నుండి రామతీర్ధం జంక్షన్ వరకు బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని చైర్ పర్సన్ బంగారు సరోజిని జండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు.రామతీర్థం జంక్షన్ కూడలిలో మానవహారం చేపట్టారు. భారత్ మాతాకీ జై అంటూ నిన్నదించారు. నగర పంచాయతీ చైర్ పర్సన్ బంగారు సరోజినీ, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు,బిజెపి నాయకులు పతివాడ రాజేష్ బూర్లే శ్రీధర్ మైపాడ ప్రసాద్, కౌన్సిలర్ జనసంధ్యారాణి, జనసేన నాయకులు రవ్వ నాని, అప్పికొండ రవికుమార్, కమిషనరు టి..జయరాం, నగర పంచాయతీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, మెప్మా సిబ్బంది ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాలలో అసాంఘిక శక్తుల కదలికపై దృష్టి పెట్టాలి :ఎస్ ఐ నవీన్ పడాల్

లక్కవరపుకోట, ఆగస్టు 13, ప్రభాతవార్త



మండలంలోని ప్రతి గ్రామంలో గల పాత నేరస్థులు ఆశాంగిక శక్తుల కదలికలపై నిఘా పెట్టి వారి సమాచారం ఎప్పటికప్పుడు తమకు చేరవేయాలని ఎల్ కోట ఎస్ఐ నవీన్ పడాల్ సచివాలయ మహిళా పోలీసులకు సూచించారు బుధవారం ఎల్ కోట పోలీస్ స్టేషన్‌లో మహిళా పోలీస్ లతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడు తూ గ్రామంలో పాత నేరస్థులు ప్రతి శనివారం స్టేషన్ కి వచ్చి సంతకం చేసేలా చూడాలని వారి ప్రవర్తన గురించి అరతీస్తు ఉండాలి అన్నారు గ్రామంలో పాత బిల్డింగ్‌లలో ఏమైనా మద్యం పార్టీలు ఇతర అసాంఘిక కార్యక్రమాలు జరిగితే పోలీస్ స్టేషన్‌కి తెలిపితే సమయం చూసి ఆశాంగిక శక్తుల ఆట కట్టిస్తా అని శక్తి అప్ పై ప్రజల్లో అవగాహన కల్పించి ఎక్కువ మంది మహిళల ఫోన్‌లో ఈ అప్ ఉండేలా చూడాలన్నారు.



## భారతావనికి స్ఫూర్తి...మన జాతీయ జండా

రామభద్రపురం, ఆగస్టు 13, ప్రభాతవార్త

భిన్నత్వంలో ఏకత్వం కలిగిన సమస్త భారతావనికి నిరంతరం స్ఫూర్తినిచ్చేది మువ్వన్నెల జాతీయ జండానేనని కారుణ్యసంస్థల చైర్మన్ జెసి రాజు అన్నారు. బుధవారం నాయుడు వలస గ్రామంలో కారుణ్య సంస్థ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందితో కలిసి హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. జె సి రాజు మాట్లాడుతూ దేశంలో విభిన్న మతాలు, కులాలు భాషలు, ప్రాంతాలు,సంస్కృతులు, సంప్రదాయాలు, వేషధారణలు ఉన్నా అందరం భారతీయులం అనే భావనను కలిగిస్తూ జాతి సమైక్యతకు స్ఫూర్తిగా నిలిచేది మువ్వన్నెల జాతీయ జండానేనని అన్నారు. సచివాలయ కార్యదర్శి రామ రాజు, సంక్షేమ సహాయకులు పి రామ కృష్ణ, ఏ యెన్ ఎమ్ భవాని, మహిళా పోలీస్ మాలతి విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల్లో సామాజిక తనిఖీలు పూర్తికి చర్యలు

గరుగుబిల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామ పంచాయతీల్లో చేపట్టిన అభి వృద్ధి పనులకు సంబం ధించి గ్రామస్థాయిలో త్వరితగతిన సామాజిక తనిఖీలు పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని సామాజిక తనిఖీ విభాగం స్టేట్ రిసోర్స్ పర్సన్ ఈదుబిల్లి పున్నపు నాయుడు వెల్లడించారు. మండల పరిధిలోని కొంకడివరం గ్రామ పంచాయతీలో సామాజిక తనిఖీల్లో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన చెరువుల అభివృద్ధి పనులు, మామిడి తోటల్లో నీరు నిల్వ ఉండేలా నిర్మాణం చేపట్టి న ఫారం పాండ్స్ పనులను డి ఆర్ పి లు, ఉపాధిహామీ పథకం క్షేత్ర సహా యకులతో కలిసి సోమవారం ఎస్ ఆర్ పి పున్నపునాయుడు పరిశీలించారు.



## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

గుర్ల, ఆగస్టు 13, ప్రభాతవార్త

బీజేపీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ మండలంలో ఆనందపురం గ్రామంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ మండల అధ్యక్షులు పోలిపల్లి కనకరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు. భారత్ మాతాకీ జై అనే నినాదాలతో గ్రామంలో వీధులన్నీ పులకరించి పోయాయి. ఈ కార్యక్రమానికి గుర్లమండల అధ్యక్షులు పోలిపల్లి కనకరాజు, రాష్ట్ర మహిళా మోర్చ కార్యదర్శి పాకా నాగమల్లిక, జిల్లా కార్య దర్శి కొండపల్లి శ్రీనివాస్ రావు, మండల ప్రధాన కార్యదర్శి ఆకులు మహేష్, గ్రామ సర్పంచ్ మీసాల చిన్న అప్పలనాయుడు, కూటమి నాయకులు పొట్నూరు బంగారయ్య, నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలు లోపాలపై సభ్యులు ఆగ్రహం

నెల్లిమర్ల, ఆగస్టు 13, ప్రభాతవార్త



మండల సర్వ సభ్య సమావేశంలో సర్పంచులు, ఎంపిటిసిలు అన్న దాత, తల్లికి వందనం, రీసర్వే సమస్యలపై అధికారులను నీలాదీశారు. బుధవారం ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, ఎమ్మెల్సీ డాక్టర్ పి.సురేష్ బాబు ముఖ్య అతిధులుగా ఎంపీపీ అంబల్ల సుధారాణి అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం బుధవారం జరిగింది. బొప్పడాం, టెక్కలి, పారసాం సర్పంచులు, ఎంటిసిలు బొంతు కిరణ్, నేతేటి స్వామి నాయుడు, గోలజాన నారాయణ రావు, ఎంపిటిసి సంగం రెడ్డి జగన్నాధం మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం 20వేలు ఇస్తారని చెప్పి కేవలం 7వేలే అకౌంట్‌లో వేశారని అదికూడా కొంతమందికి పడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఎక్కడివి అక్కడే వున్నాయని లోవోల్టేజ్, వదులుగా ఉన్న తీగలు సరిచేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఎఈ ని నీలాదీశారు. దీనిపై ఆయన మాట్లాడుతూ సిబ్బంది కొరత ఉందని టైం ప్రకారం పనులు జరిపించలేక పోతున్నామని సమాధానం ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాట్లాడుతూ సభ్యులు తీసుకు వచ్చిన సమస్యలు పరిశీలించి పరిష్కారంకి కృషి చేస్తానని తెలిపారు. ఎంపిపి అంబళ్ల సుధారాణి, తహసీల్దార్ కె. శ్రీకాంత్, ఎంపిడిఓ పి.సుదర్శనం పాల్గొన్నారు.



## హత్యకు గురియైన వ్యక్తి అరెస్ట్..

కొత్తవలస, ఆగస్టు 13, ప్రభాతవార్త

మండలంలో ముసురం గ్రామంలో ఈ నెల 5న హత్య జరిగిన విషయం తెలిసిందే. కోటపాడు మండలం పాత వలస గ్రామం నాకు చెందిన సిమ్మా అప్పారావు, ముసురం గ్రామానికి చెందిన సిమ్మా అప్పారావు (55)ను నాటు తుఫాకితో పేల్చడంతో అప్పారావు అక్కడ కక్కడ మృతి చెందాడు. భూదవరం విజయనగరం డిఎస్పి ఎం.శ్రీనివాసరావు కొత్తవలసలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసిరి. ఈ సందర్భంగా అయేనా మాట్లాడుతూ జిల్లాలో నాటు తుపాకిలు గల వ్యక్తులపై ప్రేమేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ షణ్ముకరావు, ఎఎస్ ఐ యువరాజు, తాడితలు పాల్గొన్నారు.



## రైతు బాగుంటేనే అందరం బాగుంటాం..

పార్వతీపురం, ఆగస్టు13, ప్రభాతవార్త

రైతు బాగుంటేనే అందరం బాగుంటామని రైతులను ఆదుకోవడం, రైతులు బాగుండడం కోసం రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. ఇటీవల రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు జమ అయిన సందర్భంగా పార్వతీపురం మండలం నర్సిపురం గ్రామం నుంచి పార్వతీపురం మార్కెట్ యార్డ్ వరకు ఆనందోత్సవ ర్యాలీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా నర్సిపురం గ్రామంలో గల తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. నియోజకవర్గంలోని పార్వతీపురం సీతానగరం, బలిజిపేట కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వాడాడ గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

బాడింగి, ఆగస్టు13, ప్రభాతవార్త



బొబ్బిలి సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.మధుసుధన్ రావు బాడింగి మండలంలో గల వాడాడ గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని రైతులకి ఖరీఫ్ వరి సాగు యాజమాన్యం తెలిపారు. యూరియా డిఎపి ఎరువులకి ప్రత్యమ్నా యంగా నానో యూరియా, నానో డిఎపి వాడకం-ఉపయోగాలు గురించి అవగాహన కల్పించి వాటిని వినియోగించాలని కోరారు. ఎఓ సూరప్రకాష్, విఎఎ విజయ్ కుమార్, సర్పంచ్ ప్రతినిధి పూడి సూర్యనారాయణ, గ్రామపెద్దలు అర్నేపల్లి అచ్యుతరావు, రైతులు పాల్గొన్నారు

## ఏపీఎంజిఓల ఆత్మీయ కలయిక ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

లక్కవరపుకోట, ఆగస్టు13, ప్రభాతవార్త



లక్కవరపుకోట మండలంలో ఉద్యోగులతో కొత్తవలస తాలూకా ఏపీఎంజిఓల నాయకత్వం ఆత్మీయ కలయిక బుధ వారం ఎల్ కోట మండల కేంద్రంలో జరిగినది. తాలూకా యూనిట్ అధ్యక్షులు జెవి ప్రసాద రావు, ప్రధానకార్యదర్శి శ్రీనివాస్, ఎస్ కోట తాలూకా అధ్యక్షులు నారాయణరావు, ట్రెజరీ సంఘం నాయకులు కుమార్, కళావతి, భాగ్యవతి, సూర్యారావు, గణేశ్వర రావు, రమేష్, సునీల్, కృష్ణారావు పాల్గొన్నారు. స్థానిక ఎల్ కోట. ప్రాధమిక ఆరోగ్య కేంద్రం, ఎంఆర్ఓ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం, సచివాలయం ఉద్యోగులను కలవటం నాయకులు కలిశారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సిపి ఎస్ రద్దుచేసి, పాత పెన్షన్ విధానం అమలు చేయటం పై ప్రభుత్వం ద్రుష్టి పెట్టాలిఅని రానున్న రోజుల్లో ఉద్యోగులు ఐక్యతతో హక్కుల సాధన కోసం సిద్ధపడాలని పిలుపు నిచ్చారు కొత్త గా వచ్చిన రాష్ట్ర నాయకత్వం ఎ.విద్యసాగర్, దేగల వెంకట రమణ నాయకత్వంలో ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశా భావం వ్యక్తం చేశారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## రైతుల అభివృద్ధికి అందరూ కృషి చేయాలి : మంత్రి

సాలూరు ఆగస్ట్ 13 ప్రభాతవార్త



సాలూరు పిఎసిఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సం ఘం) నూతన చైర్మన్‌గా నక్కెళ్ళ రమణ ప్రమాణ స్వీకార కార్యక్రమం శ్యామలంబ ఆలయంలో బుధవారం ఉదయం నిర్వహించగా మంత్రి సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతేకాకుండా సంధ్యారాణి సమక్షంలో చైర్మన్ రమణ, సభ్యులు గాడి లక్ష్మణ రావు, మీసాల నవీన్ ప్రమాణస్వీకారం దగ్గరుండి నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పిఎసిఎస్ వ్యవస్థ రైతుల హక్కులను కాపాడటం వారి సంక్షేమాన్ని పెంపొందించడం కృషి చేయాలన్నారు. గ్రామీణ ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు ఒక ముఖ్యమైన పరిష్కార మార్గమని, రైతుల అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలని స్పష్టం చేశారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు నిమ్మాది చిట్టి, అక్యాన అప్పారావు, అప్పయ్యమ్మ, రాధ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నదాతలకు మంచి రోజులు వచ్చాయి : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

గజపతినగరం, ఆగస్టు 13, ప్రభాతవార్త



తమ కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో రాష్ట్రంలో అన్న దాతలకు మంచి రోజులు వచ్చాయని రాష్ట్ర ఎంఎస్‌ఎంఈ, ఎన్నారై వ్యవహారాల శాఖ మాత్యులు కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. అన్నదాత సుఖీభవ విజయోత్సవ రైతు ర్యాలీ బుధవారం గజపతినగరంలో టిడిపి ఆధ్వర్యంలో జరిగింది. స్థానిక పార్టీ కార్యాలయం నుంచి జాతీయ రహదారి మీదగా రైల్వే స్టేషన్ వరకు సుమారు 200 ట్రాక్టర్లతో ర్యాలీ చేపట్టారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ముందుగా ట్రాక్టర్ నడిపి ర్యాలీ ప్రారంభించగా ఆ వెనుక మిగతా ట్రాక్టర్లు నడిచాయి. అనంతరం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణంలో జరిగిన సభలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వము రైతాంగాన్ని గాలికి వదిలేసిందన్నారు. దేశానికి రైతే వెన్నెముకని, రైతు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. వ్యవసాయ రంగాన్ని లాభసాటి వనరుగా మార్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. మాజీ మంత్రి, జనసేన పిఎసి సభ్యురాలు పడాల అరుణ, ఏఎంసీ చైర్మన్ పీవీవి గోపాలరాజు, మాజీ ఎంపీపీలు కొండపల్లి కొండలరావు, గంట్యాడ శ్రీదేవి, మాజీ జెడ్పిటిసి బండారు బాలాజీ, బిజెపి జాతీయ సభ్యురాలు రెడ్డి పావని, జనసేన నాయకులు మర్రపు సురేష్, ఆదాడ మోహన్, వైకుంతం ప్రదీప్ కుమార్, పలువురు నాయకులు పాల్గొన్నారు.


మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్
రాజాం పురపాలక సంఘం

రేఖా నెం. 350/2025/A1, **బహిరంగ వేలం నోటీసు** Dt:13.08.2025

రాజాం పురపాలక సంఘము నకు చెందిన ఈ దిగువ నుదహరించిన గుర్తులు 2025-2026 సంవత్సరమునకు అనగా తే.01.04.2025 ది నుండి తే.31.03.2026 ది వరకు ఈ పురపాలక సంఘము నకు చెందిన షాపు రూములకు సంబంధించి బహిరంగ వేలంనుతే:25.03.2025 న అనగా మంగళవారం ఉదయం 11.00 గంటలకు నిర్వహించగా ఎవరు కుడా పాటలోపాల్గొననందున మరలా తే:16.04.2025ది న అనగా మంగళవారం ఉదయం 11.00 గంటలకు నిర్వహించగా ఎవరు కుడా పాటలో పాల్గొననందున మరలా తే:17.05.2025ది న అనగా శనివారం ఉదయం 11.00 గంటలకు నిర్వహించగా ఎవరు కుడా పాటలో పాల్గొననందున మరలా తే:18.06.2025ది న అనగా బుధవారం ఉదయం 11.00 గంటలకు నిర్వహించగా ఎవరు కుడా పాటలో పాల్గొననందున మరలా తే:21.07.2025ది న అనగా సోమవారం ఉదయం 11.00 గంటలకు నిర్వహించగా ఎవరు కుడా పాటలో పాల్గొననందున మరలా తే:20.08.2025ది న అనగా బుధవారం ఉదయం 11.00 గంటలకు నిర్వహించగా ఈ పురపాలక సంఘము కార్యాలయములో కమీషనర్ వారిచే గాని లేదా వారి అనుమతి పొందిన అధికారి వారిచే గాని నిర్వహించబడును. బహిరంగ వేలంలో పాల్గొనదలచిన వారు ఈ పురపాలక సంఘమునకు ఎటువంటి బకాయిలుకలిగిఉండరాదు. మరియు ఎస్ కంబైన్ సర్టిఫికేట్ మరియు రోడ్ మార్జిన్ ,కబిల సర్టిఫికేట్ ను సబ్ రిజిస్టర్ ,రాజాంవారి కార్యాలయము నుండి తే: 01.08.2025 ది తరువాత పొందిన దాఖలు చేయవలెను. సాల్వెన్సీ సర్టిఫికేట్ ను ధరావత్తు తో పటు వేలం సమయములో దాఖలు చేయవలెను.పాటదారులు గజిట్ నోటిఫికేషన్ లోని నిబంధనలకు బద్దులై ఉండవలెను.

| | షాపింగ్ కాంప్లెక్స్ పేరు | షాప్ నం. | కేటగిరి | చెల్లించవలసిన ధరా వత్తు సొమ్ము | తే:01.08.2025 ది నుండి తే:31.08.2025 ది లోగా రాజాం పురపాలక సంఘము కమీషనర్ వారిచే జారీ చేయబడిన సాల్వెన్సీ సర్టిఫికేట్ | గుర్తు కాలము |
|---|---|---|---|---|---|---|
| 1 | | 1 | OC | 5000 | 50000 | |
| 2 | | 4 | OC(G) | 5000 | 50000 | |
| 2 | | 5 | OC (G) | 5000 | 50000 | |
| 3 | రాజీవ్ గాంధీ బస్ కాంప్లెక్స్ | 6 | OC PHC(W) | 5000 | 50000 | |
| 4 | | 7 | OC (G) | 5000 | 50000 | |
| 5 | | 8 | BC | 5000 | 50000 | |
| 6 | | 9 | OC | 5000 | 50000 | |
| 7 | | 2 | BC | 5000 | 50000 | |
| 9 | బస్ స్టాండ్ అవుట్ గేటు | 5 | BC | 5000 | 50000 | |
| 10 | అన్నపూర్ణ షాపింగ్ కాంప్లెక్స్ | 2 | OC | 5000 | 50000 | |
| 11 | | 3 | OC | 5000 | 50000 | |
| 13 | | 6 | OC PHC (W) | 5000 | 50000 | |
| 14 | | 9 | BC | 5000 | 50000 | |
| 15 | | 10 | BC(W) | 5000 | 50000 | |
| 16 | | 11 | OC | 5000 | 50000 | |
| 17 | | 12 | BC | 5000 | 50000 | |
| 18 | | 13 | SC | 5000 | 50000 | |
| 19 | | 14 | BC | 5000 | 50000 | |
| 20 | | 15 | BC | 5000 | 50000 | |
| 21 | | 16 | BC | 5000 | 50000 | |
| 23 | | 18 | BC | 5000 | 50000 | |
| 24 | | 19 | BC | 5000 | 50000 | |
| 25 | | 20 | BC-A | 5000 | 50000 | |
| 26 | | 21 | BC | 5000 | 50000 | |
| 27 | బస్ స్టాండ్ అవుట్ గేటు ఖాళీ స్థలం | 2 | OC | 5000 | 50000 | |
| 28 | పురపాలక సంఘ కార్యాలయము ముందు షాప్ | 4 | BC-A(W) | 5000 | 50000 | |
| 29 | | 10 | BC-A(RAJAKA) | 5000 | 50000 | |
| 30 | | 13 | OC | 5000 | 50000 | |
| 31 | సూర్య షాపింగ్ కాంప్లెక్స్ | 14 | OC | 5000 | 50000 | |
| 32 | | 18 | SC(W) | 5000 | 50000 | |

వేలం ఏ కారణము చేత నైనవాయిదా వేయుటకు లేదా రద్దు పరుచుటకు కౌన్సిల్ వారికి అధికారము కలదు. ఇతర వివరములు కార్యాలయము పని చేయు వేళలలో తెలుసుకొనవచ్చును. గజిట్ నోటిఫికేషన్ పురపాలక సంఘము కార్యాలయము నందు లభించును. సదరు వేలం పాట పూర్తి అయిన తరువాత గుర్తుదారులు అగ్రిమెంట్ రిజిస్ట్రేషన్ కొరకు కావలసిన డాక్యుమెంట్లను పురపాలక సంఘము కార్యాలయము నందు పాట రోజునే చెల్లించవలెను.

కమీషనర్
రాజాం పురపాలక సంఘం

## డిజిపి కార్యాలయంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా

**హైదరాబాద్,ఆగస్టు 13, ప్రభాతవార్త:** మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా కేంద్రం చేబట్టిన నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా డిజిపి కార్యాలయంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. పిఅండ్ ఎల్ ఐజి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు డిజిపి కార్యాలయ సిబ్బంది అందరు పాల్గొని డ్రగ్స్ నిర్మూలనకు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఐజి రమేష్ మాట్లాడుతూ డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అందరు సమిష్టిగా పోరాడాలని, యువత పెడదారి పట్టకుండా చూడాలని కోరారు. ఈ క్రమంలో పోలీసులపై గురుతర బాధ్యత వుందని ఆయన అన్నారు. డ్రగ్స్ కట్టడికి అన్ని వర్గాల వారు విస్తృతంగా ప్రచారం చేయాలని, సమాజంలో అందరిని చైతన్యవంతులను చేయాలని ఆయన కోరారు. డ్రగ్స్ గురించి ఎవరి వద్ద ఎలాంటి సమాచారం వున్నా వెంటనే పోలీసులకు తెలపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శాంతి భద్రతల ఏఐజి రమణ కుమార్, డిఎస్‌పి ఉదయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు కాంగ్రెస్ కార్యకర్తలు అండగా ఉండాలి

### టిపిసిసి అధ్యక్షుడు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 13,ప్రభాతవార్త:** భారీ వర్షాలతో రాష్ట్రంలో విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటున్న ప్రస్తుత అపత్కాలంలో ప్రజలకు కాంగ్రెస్ కార్యకర్తలు అండగా ఉండాలని టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు. అధికార యంత్రాంగం సర్వశక్తులు ఒడ్డి పని చేస్తుందని వారికి స్థానిక పరిస్థితులపై మార్గదర్శకత్వం చేస్తూ సహక రించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో భారీ వర్షాలతో అనేక లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయి. ప్రజలు, ప్రధానంగా పిల్లలు, మహిళలు, వృద్ధులు వరదలతో చాలా కష్టపడుతున్నారని ఆవేదన చెందారు. వానబాధితులకు సహాయ సహకారాలు అందించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు ఎప్పడిక్కడ ముందుకు వచ్చి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆయన హితవు చెప్పారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండి ప్రజలను వరద బాధితులను ఆదుకోండి. ముంపునకు గురైన ప్రాంతాలలో పోలీసులు, మునిసిపల్ సిబ్బంది, రెవెన్యూ, హైడ్రా తదితర శాఖలు చేస్తున్న సేవలకు మీ వంతు బాధ్యతగా సహకారం అందించాలని ముంపు ప్రాంతాలలో ప్రజలకు ఏమైనా అవసరాలు ఉంటే మంచినీరు, పాలు, ఆహార పదార్థాలు అందించండని కోరారు.

## స్వేచ్ఛను అణగదొక్కేందుకు బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ కుట్రలు

### చంద్రబాబు, జగన్‌లు ఇద్దరూ బిజెపి బానిసలు: తూర్పు జగ్గారెడ్డి

**హైదరాబాద్,ఆగస్టు 13,ప్రభాతవార్త:** దేశ ప్రజల స్వేచ్ఛను అణగదొక్కే కుట్ర బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ చేస్తున్నాయని, అందులో భాగంగానే రాహుల్ గాంధీ కుటుంబం మీద బిజెపి కక్ష పూరితంగా వ్యవహరిస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే తూర్పుజగ్గారెడ్డి ఆరోపించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ మూడోసారి బిజెపి అధికారంలోకి రావడానికి దొంగఓటు కుట్రదోహద పడిందని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఉండకూడదని బిజెపి కుట్ర చేస్తోందని విమర్శించారు. ఎలక్షన్ కమిషన్ బిజెపి అడుగుజాడల్లో నడుస్తోందని, దొంగ ఓట్లను తయారుచేసే నైపుణ్యం కలిగినవి బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు అన్నారు. దొంగ ఓట్ల ద్వారా అధికారంలోకి వచ్చారని జయప్రకాశ్‌రెడ్డి అనుమానం వ్యక్తంచేశారు. చంద్రబాబు, జగన్‌లు ఇద్దరూ బిజెపి బానిసలు అంటూ ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు కల్లుదుకాణం తరహాలో ఉంటాయని తెలంగాణలో అందరు దమ్మున్న నాయకులే అని అన్నారు.

కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చివరి ముఖ్యమంత్రిగా పనిచేశారని ఇప్పుడు బిజెపి స్క్రిప్ట్ చదవాలి కాబట్టి అదే చేశాడని అన్నారు. కిరణ్ కుమార్ రెడ్డి బిజెపి లీడరా, ఎన్నికల కమిషనరా అర్థం కాలేదని, బిజెపి ప్రముఖ్ ఇచ్చిన చిట్టీ తీసుకుని చదివాడన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ హయాంలో కేంద్ర మంత్రిగా పని చేసినా పురందేశ్వరి ఎన్టీఆర్ కూతురైనా బిజెపి స్క్రిప్టు చదవాల్సిందే అని గుర్తు చేశారు.

## రాహుల్ ధర్నాలో జగన్ పాల్గొనాలి

### భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్ డిమాండ్

**హైదరాబాద్,ఆగస్టు 13,ప్రభాతవార్త:** తెలుగు ప్రజలను తప్పుదోవపట్టించేలా మాట్లాడటం మానుకొని విజయవాడలో జరగబోయే ధర్నాలో జగన్ కూడా రాహుల్‌గాంధీతో కలిసి పాల్గొనాలని భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాహుల్, చంద్రబాబు మధ్య రేవంత్‌రెడ్డి హాట్‌లైన్‌లో ఉంచడం వల్లే ఆంధ్రప్రదేశ్ ఎన్నికలపై రాహుల్ మాట్లాడలేదంటూ జగన్ వ్యంగంగా మాట్లాడటం తగదని మీ రాష్ట్రంలో ఏమైనా తప్పులు జరిగితే, ఎన్నికల్లో ఓటమికి కారణాలపై ఇసి, మోడీ, అమిత్‌షాలను బ్లేమ్ చేయాలికానీ లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడిని కాదని ఆయన హితవుచెప్పారు. ఇంటిగ్రిటీ గురించి మాట్లాడటం చాలా ఆశ్చర్యం కలిగిస్తోందని అన్నారు. హర్యానా, మహారాష్ట్ర, బీహార్, కర్ణాటక రాష్ట్రాల్లో ఎన్నికల కమిషన్ తీసుకుంటున్న నిర్ణయాలు దౌర్భాగ్యంగా ఉంటున్నాయని రాహుల్ అంటున్నారుఅలాంటిది మీరు రాహుల్‌గాంధీ మద్ధతు ఇవ్వాల్సిపోయి విమర్శలు చేయడం సబబు కాదన్నారు. ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత వైఎస్ జగన్ ఆలోచన విధానం ఏంటో నాకు అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే 18వ లోక్‌సభను కాపాడటానికే చంద్రబాబు ఎన్డీఏలో చేరారని లోక్‌సభలో ఎన్డీఏకూటమి బలం 275 దాటడానికి, మోడీసర్కారు అధికారంలో ఉండటానికి చంద్రబాబు కారకులని ఆయన తెలిపారు.

## కేంద్రీకృత అభివృద్ధి ఎంతో అవసరం

### సెస్ మాజీ ఛైర్మన్ సుదీప్తోం మండల్

**హైదరాబాద్,ఆగస్టు 13 ప్రభాతవార్త:** భారత దేశం అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే ఉపాధి కేంద్రీ కృత అభివృద్ధి ఎంతో అవసరమని సెస్ మాజీ ఛైర్మన్ సుదీప్తోమండల్ అన్నారు. బుధవారం జరిగిన సెస్ మాజీ ఆర్ రాధాకృష్ణ స్మారకోపన్యాసం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఇప్పటివరకు అభివృద్ధిని స్థూల అభివృద్ధి సూచికగానే చూస్తున్నారు. కానీ గత దశాబ్దకాలం నుంచి స్థూల అభివృద్ధి సూచికలో పెరుగుదల ఉన్నా అభివృద్ధి సూచికలో మాత్రం పెరుగుదల కనపడం లేదన్నారు. ప్రపంచ ఆర్థికసూచిక (ఐఎంఎఫ్) వెల్లడించిన నివేదిక ప్రకారం భారతదేశస్థూల అభివృద్ధి 6.5శాతం పెరగడం ద్వారా చైనా దేశాన్ని అధిగమించడమే కాకుండా ప్రపంచంలో రెండో అతిపెద్దఆర్థిక వ్యవస్థగా రూపొందినట్లు చెప్పారు. దేశంలో ప్రధానమైన వ్యవసాయరంగం, ఉత్పత్తిరంగం ,తయారీ రంగంలో శ్రమతో కూడిన ఉపాధిని పెంచడానికి ఆయా రంగాలను ప్రోత్సహించేందుకు తగిన ఆర్థిక,సాంకేతిక సహకారాన్ని ప్రభుత్వాలు అందించాలని సూచించారు. విద్యారంగంలో సమూల మార్పును తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. పర్యావరణ సుస్థిరతను కాపాడుకు నేందుకు వ్యసాయరగంలో పలు కార్యక్రమాలను చేపట్టడంతోపాటు వాటికి సంబంధించిన ప్రభుత్వ విధానాలను రూపొందించాలన్నారు. కార్యక్రమంలో సెస్‌డైరక్టర్ ప్రొఫెసర్ రేవతి, సెస్ వ్యస్థాపక సభ్యుడు మహేందర్‌రెడ్డి తదిరులు పాల్గొన్నారు.



తిరంగా ర్యాలీలో పాల్గొన్న ఆర్.కృష్ణయ్య తదితరులు

## దేశ సమగ్రతకు యువత కృషి చేయాలి: కృష్ణయ్య

**హైదరాబాద్, ఆగస్టు 13 ప్రభాతవార్త:** దేశ సమగ్రతకు యువత కృషి చేయాలని ఎంపీ, బీసీ సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య పిలుపునిచ్చారు. వేముల రామకృష్ణ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎదగాల్సిన ఏ దేశమైన ఆదేశ యువత చేతిలో ఉంటుందని అన్నారు. 100 శాతం అక్షరాస్యత కలిగిన దేశంగా భారతదేశం అడుగులు వెయ్యాల్సిన అవసరం ఉందన్నారు. ఉన్నోడికి లేనోడికి ఒకే విద్య అందివ్వాలని, యువత రాజకీయాల్లోకి వచ్చినప్పుడే దేశం అభివృద్ధి సాధిస్తుందన్నారు. ర్యాలీలో మేరా భారత్ మహాన్ వందేమాతరం నినాదాలతో తిరంగా జండా పట్టుకొని యువత వర్షం లెక్కచేయకుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జా కృష్ణ, కోలా జనార్ధన్, నంద గోపాల్, పృథ్వి గౌడ్, మణికంఠ, బలరాం తదితరులు పాల్గొన్నారు.


## అడ్డగోలు ఆరోపణలు సరికాదు: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:** గత ప్రభుత్వంలో అడ్డగోలుగా తప్పులు చేసి నేడు మాపై తప్పుడు ఆరోపణలు చేయడం సమంజసం కాదని టిఆర్ఎస్ నేత ప్రవీణ్ పై రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ మండిపడ్డాడ. జగిత్యాల కేంద్రంలో ఏర్పాటైన మెడికల్ కాలేజీ గెస్ట్ హౌస్‌లో బుధవారం మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. జీవో 17 గురించి కూడా ప్రవీణ్‌కు సరైన అవగాహన లేదని విమర్శించారు. కోడిగుడ్ల కొనుగోలు వ్యవహారంలో 600 కోట్ల అవినీతి జరిగింది అనే ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

ఈ సమావేశంలో జగిత్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ , పొలాస నందయ్య జిల్లా పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు.

# హైడ్రా అన్నిరాష్ట్రాలకు అవసరం

### అంబర్‌పేట్‌లోని బతుకమ్మకుంటను సందర్శించిన ఢిల్లీ మున్సిపల్ బృందం



**హైదరాబాద్, ఆగస్టు 13,ప్రభాతవార్త:** హైడ్రా వంటి సంస్థ ప్రతి రాష్ట్రంలో ఉండాలని ఢిల్లీ మున్సిపల్ అధికారుల బృందం అభిప్రాయపడింది. అప్పుడే చెరువులు, నాళాలు, కాలువలు ఆక్రమణకు గురికాకుండా ఉంటాయని పేర్కొంది. ఈమేరకు అంబర్‌పేటలోని బతుకమ్మ కుంటను ఢిల్లీ మున్సిపల్ అధికారుల బృందం సందర్శించింది. చెరువు చుట్టూ తిరుగుతూ.. అభివృద్ధిని దశలవారీ తెలుసుకుంది. ఒకప్పుడు చెత్త, నిర్మాణ వ్యర్థాలతో నిండిన ప్రాంతం చెరువులా రూపాంతరం చెందడాన్ని చూసి ఆశ్చర్యపోయింది. ఈ చెరువు నిర్మాణం జాతీయ స్థాయిలో చర్చకు వచ్చిందని ఈ బృందానికి నేతృత్వం వహిస్తున్న ఢిల్లీ మున్సిపల్ హార్టికల్చర్ విభాగం అధిపతి డా. ఆశిష్ అన్నారు. ఢిల్లీలో కూడా చెరువులు చాలవరకు కబ్జాకు గురి అయ్యాయని హైడ్రా వంటి సంస్థతో వాటిని పునరుద్ధరించడం, పరిరక్షించడం సులభం అవుతుందని అన్నారు. ఈ చెరువు లేనప్పుడు వరద ప్రభావం ఎలా ఉంది... ఇప్పుడు ఎలా ఉంది అనే అంశంపై ఢిల్లీ బృందం ఆరతీసింది. చెరువు ఔట్‌లెట్లను కూడా ఈ బృందం పరిశీలించింది. హైడ్రా అధికారులు మోహనరావు, బాలగోపాల్, చెరువులను అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్న విమోస్ టెక్నోక్రాట్ ఎండీ పి. యూనస్‌తో పాటు హెచ్ ఎండీఏ, ఆస్కీ అధికారులు కూడా ఢిల్లీ బృం దంతో పాటు బతుకమ్మకుంటను సందర్శించిన వారిలో

## విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలి

### డిప్యూటీ సిఎం భట్టిని కోరిన ఎంపి ఆర్. కృష్ణయ్య



డిసిఎం భట్టివిక్రమార్కకు వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 13,ప్రభాతవార్త:** రాష్ట్రంలో 14 లక్షల మంది విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపి ఆర్. కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.

ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ప్రైవేట్ యూనివర్సిటీ అడ్మిషన్లలో బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు అమలు చేయాలని, బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజులు ప్రభుత్వమే చెల్లించాలని అన్నారు. ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని, విద్యార్థుల తల్లిదండ్రులు పడరాని పాట్లు పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో నీలం వెంకటేష్, మణికంఠ, జిల్లపల్లి అంజి, భూపేష్, సి.రాజేందర్, పగిళ్ల సతీష్, శివ, బలరాం, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్ అనిల్‌కు అశ్రునివాళి

### సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు

### కారేపల్లి క్రాస్ రోడ్డు నుండి సూర్య తండా వరకు భారీ బైక్ ర్యాలీ

### 8 నెలల బాబుని ఎత్తుకొని హృదయవిదారకంగా రోదించిన భార్య



**కారేపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త:** దేశ సరిహద్దుల్లో 13 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ కాశ్మీర్ లోయలో జరిగిన ప్రమాదంలో వీరమరణం పొందిన ఖమ్మం జిల్లా సింగరేణి మండలం సూర్య తండా గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ బానోత్ అనిల్ కుమార్ కు అభిమానలోకం కన్నీటి వీడ్కోలు పలికింది. వీరుడా నీకు వందనం.. అమరుడా నీకు వందనం అంటూ నినదిస్తూ హోరెత్తించింది. అంతకుముందు ఆర్మీ అధికారులు అనిల్ భౌతిక కాయాన్ని ఆర్మీ వాహనంలో తీసుకురాగా, కారేపల్లి ఎక్స్ రోడ్ నుండి నుంచి స్వగ్రామం సూర్య తండా వరకు 10 కిలోమీటర్లు భారీ ర్యాలీ తీశారు. ఆర్మీ అధికారులు భౌతికకాయాన్ని మోసుకొచ్చి ఇంటి ముందు వేదికపై ఉంచగా, భార్య రేణుక తల్లి సాలు అన్న ప్రసాద్ కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదించారు. అనంతరం అశేష జనవాహిని మధ్య ఇంటి నుంచి అంతిమ యాత్రగా వెళ్లి, పొలం వద్ద సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

**ప్రముఖుల నివాళి:** జవాన్ అనిల్ భౌతిక కాయం వద్ద పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. వైరా శాసనస భ్యులు మాలోతు రాందాస్ నాయక్ ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ, మాజీ శాసనస భ్యులు లావుడియా రాములునాయక్ బానోత్ చంద్రావతి బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు తదితరులు నివాళి అర్పించారు.

## రాజకీయ అక్కసుతోనే తెలంగాణకు అన్యాయం

### సెమీ కండక్టర్ ప్రాజెక్టు కేటాయింపులో కేంద్రం వివక్ష

### పునఃపరిశీలించి న్యాయం చేయాలని మంత్రి శ్రీధర్ బాబు డిమాండ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు12:** పారిశ్రామికాభివృద్ధిలో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలుస్తున్న తెలంగాణకు రాజకీయ అక్కసుతోనే కేంద్రం అన్యాయం చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. సెమీకండక్టర్ ప్రాజెక్టు కేటాయింపులో వివక్ష చూపించి, రాష్ట్రంపై సవతి తల్లి ప్రేమను చూపిస్తుందంటూ బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో మండిపడ్డారు. ప్రపంచ స్థాయి అధునాతన సిస్టమ్ అండ్ ప్యాకేజింగ్ ఫెసిలిటీ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంది. మహేశ్వరంలో 10 ఎకరాల భూమి కేటాయించాం. అన్ని రకాల సబ్సిడీలకు ఆమోదం తెలిపాం. రికార్డు సమయంలో అన్ని అనుమతులిచ్చాం. ఇండియా సెమీకండక్టర్ మిషన్ తుది ఆమోదం లభిస్తే పనులు మొదలు పెట్టేందుకు సదరు ఇన్వెస్టర్ సిద్ధంగా ఉన్నారు. అయినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు అని విమర్శించారు. అన్ని రకాలుగా అర్హతలున్నా తెలంగాణను విస్మరించి కనీస సంసిద్ధత లేని ఏపీకి ప్రాజెక్టును ఎలా కేటాయిస్తారని మంత్రి శ్రీధర్ బాబు కేంద్రాన్ని ప్రశ్నించారు. ఇలాంటి రాజకీయ ప్రేరేపిత నిర్ణయాలు దేశ పారిశ్రామి కాభివృద్ధికి మంచిది కాదు. అందుకే ఈ నిర్ణయాన్ని మరోసారి పునఃపరిశీలించాల్సిన అవసరముంది. వాస్తవ పరిస్థితులను పరిగణలోనికి తీసుకుని తెలంగాణకు మేలు చేసేలా కేంద్రం నిర్ణయం తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి జోక్యం చేసుకుని తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి. న్యాయం జరిగేలా చొరవ చూపాలి. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన తెలంగాణ బీజేపీ ఎంపీలు చోద్యం చూస్తున్నారు. ఇప్పటికీ స్పందించకపోతే తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

## 19న ఓయు స్నాతకోత్సవంలో ఇస్రోఛైర్మన్ నారాయణన్‌కు డాక్టరేట్

**హైదరాబాద్,అగస్టు13,ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఛైర్మన్ డాక్టర్ వి. నారాయణన్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ను ప్రకటించింది. ఈ నెల 19న జరగనున్న ఓయూ 84వ స్నాతకోత్సవంలో ఓయూ కులపతి, రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ హానోరిస్ (డాక్టరేట్ ఆఫ్ సైన్స్) అందిం చనున్నట్లు ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం తెలిపారు. బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో పాలక మండలి నిర్ణయాలను ప్రొఫెసర్ కుమార్ వివరించారు. ఇస్రో ఛైర్మన్‌కు గౌరవ డాక్టరేట్ ప్రకటించటం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యఅతిథిగా ఇస్రో ఛైర్మన్ డాక్టర్ నారాయణన్ 84వ ఓయూ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తారని, ప్రపంచానికి, దేశానికి ఆయా రంగాల్లో విశిష్టసేవలందించిన అత్యంత ప్రతిష్టాత్మక వ్యక్తులకు ఉస్మానియా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్లు అందించి సత్కరించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్,

రవీంద్ర నాథ్ ఠాగూర్, పండిట్‌జవహార్‌లాల్ నెహ్రూ, సి.రాజగోపాలా చారి, బాబూ రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ, యాసర్ ఆరాఫత్, డాక్టర్ వై. నాయుడమ్మ, డాక్టర్ మన్మోహన్ సింగ్, శంతను నారాయణ్, జస్టిస్ ఎన్.వి రమణ సహా 49 మంది ప్రముఖులను గౌరవ డాక్టరేట్లతో ఓయూ సత్కరించుకుందన్నారు.

## తల్లిపాలవంటి మాతృభాష జాతి సంస్కృతికి ప్రతీక

### తెలంగాణ గవర్నరు, తెలుగు విశ్వవిద్యాలయం అధ్యక్షుడు జిష్ణుదేవ్‌వర్మ

### వైభవంగా మండలి వెంకట కృష్ణారావు శతజయంతి వేడుకలు

### సంస్కృతి పురస్కారాల ప్రదానోత్సవం



సత్యనారాయణ, మల్లికార్జున్‌లకు సంస్కృతి పురస్కారాలను ప్రదానం చేస్తున్న గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ, నిత్యానందరావు, బుద్ధప్రసాద్, రమణాచారి తదితర అతిథులు

**హైదరబాద్ (నాంపల్లి), ఆగస్టు 13 ప్రభాతవార్త :** మాతృభాష తల్లిపాలంతటి ప్రాముఖ్యత గలదని, మాతృభాష పరస్పరం సంభాషణల కోసమేకాదు జాతి సాంస్కృతికి ప్రతీక అని తెలంగాణ రాష్ట్ర గవర్నరు, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం అధ్యక్షుడు జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. అందుకే జాతీయ నూతన విద్యావిధానంలో ప్రాథమికస్థాయి వరకు విద్యార్థులకు మాతృభాషలో బోధనకు ప్రాధాన్యం ఇచ్చిందంటూ ప్రతీఒక్కరూ విధిగా మాతృభాషలో వ్రాయడం, చదవడం అభ్యసించాలని, మాతృభాషలోనే మాట్లాడుకోవాలని, ప్రతీ ఇల్లు మాతృభాష పాఠశాల కావాలని సూచించారు. ప్రముఖ గాంధేయవాది, పేద బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన సంఘసేవకుడు, మహోన్నత రాజకీయ నాయకుడు మండలి వెంకట కృష్ణారావు మాతృభాషకు చేసిన సేవలు అనితరసాధ్యమన్నారు. 1977లో ఏపి ఏర్పడిన భయంకర ఉప్పెన సమయంలో ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. తెలుగుజాతి ఐక్యతను, తెలుగుభాష–సాంస్కృతిక వికాసం, సంస్కృతి పరిరక్షణ, జాతీయ అంతర్జాతీయంగా చాటడానికి అంతర్జాతీయ తెలుగు కేంద్రాన్ని తెలుగు విశ్వవిద్యాలయానికి అనుబంధంగా పెట్టడం, ప్రతీ సంవత్సరం ఆయన ఆశయానికి కృషిచేస్తున్న వారికి సంస్కృతి పురస్కారాలతో సత్కరించడం ముదావహం అన్నారు.

తండ్రి ఆశయాలకు కొనసాగిస్తూ అన్నివిధాలా పాటుపడుతున్న మండలి బుద్ధప్రసాద్‌ను ఎంతగానో అభినం దించారు. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, మండలి వెంకట కృష్ణారావు అంతర్జాతీయ తెలుగు కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం తెలుగు విశ్వవిద్యాలయ ప్రతిష్టాత్మక మండలి వెంకట కృష్ణారావు సంస్కృతి పురస్కారాల ప్రదానోత్సవం వైభవంగా జరిగింది. విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నరు, విశ్వవిద్యాలయం అధ్యక్షుడు జిష్ణుదేవ్‌వర్మ ముఖ్యఅతిథిగా పాల్గొని గౌరవ అతిథులు తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి, ఏపి అవనిగడ్డ శాసనసభ్యుడు, ఏపి శాసనసభ పూర్వ ఉపసభాపతి డా. మండలి బుద్ధప్రసాద్, విశ్వవి ద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమం తరావు తదితరులతో కలిసి అజో–విభో–కందాళం ఫౌండేషన్, అమెరికా అధ్యక్షుడు అప్పాజోస్యుల సత్యనారాయణను ఘనంగా సత్కరించి 2024 సంవత్సరానికిగాను తెలుగు భాషాభివృద్ధి మండలి, సోలాపూర్ అధ్యక్షుడు కమటం మల్లికార్జున్‌ను ఘనంగా సత్కరించి 2025 సంవత్సరానికిగాను సంస్కృతి పురస్కారాలను ప్రదానంచేసి శుభాభినందనలు తెలిపి తెలుగు భాష, సంస్కృతికి వారు చేస్తున్న కృషిని ప్రశం సించారు. ముందుగా సభకు విశ్వవిద్యాలయ విస్తరణ విభాగం రింగు రామమూర్తి స్వాగతం పలికారు. ఆచార్య వెలుదండ నిత్యానందరావు అధ్యక్షోపన్యాసంలో గాంధేయ విలువలు, నైతిక నిష్కాగరిష్టతకు, ధర్మకర్తృత్వ సిద్ధాంతానికి, నిస్వార్థసేవా పరాయణతకు నిలువెత్తు నిదర్శ నంగా నిలిచిన రాజకీయ నాయకుడు మండలి వెంకట కృష్ణారావు అని కొనియాడారు. పురస్కార స్వీకర్తలను అభినందించారు.

డా. కె.వి.రమణాచారి దేవుడిచ్చే ఆరు సుగుణాలు కలిగివున్న మండలి వెంకటకృష్ణారావు స్మరించుకొంటుండగా కుమారుడు బుద్ధప్రసాద్ వాటిని పుణికిపుచ్చుకుని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు.

## ప్రాజెక్టులవద్ద వద్ద 24గంటలు పహారా

### అప్రమత్తంగా ఉండండి.. అలసత్వం వద్దు: మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్,ఆగస్టు 13,ప్రభాతవార్త:** రాష్ట్రంలో భారీ నుండి అతి భారీ వర్షాలు సంభవించే అవకాశం ఉందంటూ వాతావరణ శాఖా హెచ్చరిస్తున్న నేపథ్యంలో నీటిపారుదల శాఖాధికారులు పోలీసులు రెవెన్యూ అధికారులతో సమన్వయంగా ఉంటూ రోజంతా ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరా శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం నీటిపారుదల శాఖాధికారులతో నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, నాగార్జునసాగర్ ,జూరాల, కడెంతో సహా ప్రధాన ప్రాజెక్టుల పై సమీక్ష చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో నీటిపారుదల శాఖా ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, జాయింట్ సెక్రటరీ కే. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్లతో, నీటిపారుదల ఉన్నతాధికారులతో నిరంతరం సమాచారం అందించాలని ఆదేశాలు జారీచేశారు. నీటిపారుదల శాఖలో లష్కర్ నుంచి నీటిపారుదల సెక్రటరీ, ఇఎన్‌సి వంటి ఉన్నతాధికారుల వరకు అందరూ విధి నిర్వహణలో ఉండాలి.. ఎవ్వరూ సెలవులలో ఉండకూడదు, కాలువలు, చెరువులు, ప్రాజెక్టులు అన్నింటినీ ఎప్పటికప్పుడు పరిశీలన చేయండి. రాష్ట్రంలో ప్రాజెక్టులు, చెరువులు, కాలువల పరిస్థితి వాటి ఒ అండ్ ఎం విషయంలో తీసుకొన్న జాగ్రత్తలపై చర్చించి ఎక్కడైనా లోపాలు ఉంటే వాటిని సవరించుకోవాలని తెలిపారు.

## ఆరు గ్యారెంటీలపై భట్టి విక్రమార్కకు కేటీఆర్ సవాల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు13:** దాదాపు అన్ని గ్యారంటీలు అమలు చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన ప్రకటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. దమ్ముంటే ఇదే మాట తెలంగాణలోని ఏదైనా ఒక గ్రామానికి వెళ్లి ప్రజలకు చెప్పాలని సవాలు విసిరారు. ఆరు గ్యారంటీల అమలుపైన కాంగ్రెస్ మోసాన్ని, ప్రాపగండాను చూసి కాంగ్రెస్ నేతలను గ్రామాల నుంచి తన్ని తరుముతున్నారని కేటీఆర్ తెలిపారు. భట్టి విక్రమార్కకు, ఆయన క్యాబినెట్ మంత్రులకు దమ్ముంటే ఏదైనా ఒక గ్రామానికి వెళ్లి ఆరు గ్యారంటీలు అమలు చేశామని చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ గ్రామం నుంచి వీళ్ళని తరిమి వేయకుంటే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాలు విసిరారు. గ్యారంటీ కార్డులు దాచుకోండి, 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండుసంవత్సరాలైనా ఒక్క గ్యారెంటీని సరిగ్గా అమలు చేయలేదని విమర్శించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు వెంటనే వరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్లి త్రాగునీరు, పాలు, ఆహారం, మందులు, బట్టలు వంటి కనీస అవసరమైన సహాయాన్ని అందించాలన్నారు.

## ఎంఎంఆర్‌పికి నీటి విడుదలచేయండి

### ఉత్తమ్‌కు శాసనమండలి చైర్మన్ లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 13,ప్రభాతవార్త:** ఎఎంఆర్‌పి ప్రాజెక్ట్ 5వ యూనిట్ , పుట్టంగండి దగ్గర మోటార్ ని అమర్చి, 3.20 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ కోరారు. నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి లేఖ రాస్తూ ఐదవ యూనిట్ మోటార్ వల్ల నల్గొండ జిల్లాలోని 21 మండలాలకు నీరందుతుందని ఆయన లేఖలో పేర్కొన్నారు . కేవలం 148.30 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తే జిల్లాలోని రైతులకు లాభం చేకూరుతుందని గుత్తా సుఖేందర్ రెడ్డి లేఖ ద్వారా ఉత్తమ్ కుమార్ రెడ్డికి వివరించారు.

14 -8pg 9 chel.qxd OK:14 -8pg 9 chel.qxd 1/1/02 7:49 AM Page 1



# మహిళా వెల్డర్లు..



**రాజీ చెన్నమ్మ మహిళా బృందం... పేరుకి తగినట్లు అందరూ యోధులే. కాకపోతే చెన్నమ్మ దేశ స్వతంత్రం కోసం ఆంగ్లేయులతో యుద్ధం చేస్తే... వీళ్లు సంప్రదాయ పని విధానాలు, ఆలోచనలతో పోరాడారు. గాజు తెరల్ని బద్దలుకొట్టి వెల్డింగ్ వృత్తిలో రాణిస్తున్నారు. వీళ్ల గురించి తెలుసుకుదాం..**

34 ఏళ్ల సచితది ఉడిపికి సమీపంలోని ఊచిల గ్రామం. బి.కామ్ చదువుకుంది. మంచి ఉద్యోగం చేయాలన్నది ఆమె కల. కానీ స్థానికంగా ఏ అవకాశాలు రాక... ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేసేది. "2024లో ప్రాజ్, జెన్ ఎక్స్ కంపెనీ మహిళా వెల్డర్లు కావాలని ఓ ప్రకటన చేసింది. తెలియని రంగమే... కానీ మంచి జీతం, కొత్త పని నేర్చుకునే అవకాశం ఉంటుందన్న ఆశతో ఇంటర్వ్యూకి వెళ్లాను. ఎంపిక చేసుకున్నారు. మొదట్లో చాలా భయపడ్డాను. తోటి వాళ్లను చూశాక, నాకు ధైర్యం వచ్చింది అంటారు సుచిత. అనిషాది కూడా అక్కడికి దగ్గర్లో ఉన్న పడుబిద్రి. డిగ్రీ పూర్తిచేసి, ఫొటోగ్రాఫర్‌గా స్థిరపడింది. నాకు, వెళ్లాలా వద్దా అని ఆలోచించా. వెనకడుగు వేయడం ఇష్టం లేక చేరాను అంటారీమె. కటింగ్ అండ్ డ్రిల్లింగ్ విభాగంలో పనిచేస్తోంది అనిషా. ప్రజ్ఞ బెంగళూరులోని సివిల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా పూర్తి చేసింది. కానీ తను ఎంపిక చేసుకున్న రంగంలో సరైన అవకాశాలు లేక చిన్నచిన్న వెల్డింగ్ పనులు చేస్తుండేది. చదువు పూర్తయ్యాక ఈ రంగంలో పనికోసం చాలా ప్రయత్నాలు చేశాను. అమ్మాయిని ఇక్కడ నువ్వేం చేస్తావు అన్నవాళ్లే ఎక్కువ. కానీ ప్రాజ్ మాలో ప్రతిభను చూసింది. దాన్ని నిరూపించుకునే అవకాశం వచ్చింది. దీనిలో రాణించి ఉన్నత పదవుల్ని చేరుకోవాలనేదే నా ఆశ అంటారీమె. వీళ్లే కాదు, ఈ బృందంలో 50 మంది మహిళలు ఉన్నారు. తరచి చూస్తే ఒక్కొక్కరిదీ ఒక్కో కథ. అందరూ జీవితంలో ఏదైనా సాధించాలి అన్నఆశతో ఉన్నవారే. వీరందరూ శిక్షణ పూర్తిచేసుకుని క్షేత్రస్థాయిలో పనిచేయబోతున్నారు. కొందరు ఇప్పటికే విధుల్లో చేరిపోయారు కూడా. కేటాయించిన విభాగాల్లో తమదైన ముద్ర వేసి విదేశాల్లో పనిచేయాలన్నదే తమ కోరిక అంటున్నారు. అందరికీ ఆల్‌ద బెస్ట్ చెప్పేద్దామా మరి.

## తెలుసుకుందాం..



**ఆడ** శిశువులతో పోలిస్తే మగ శిశువులు ఒత్తిడిని ఎక్కువగా తట్టుకోలేరట. ముఖ్యంగా ప్రినేటల్, ప్రసానంతర కాలాల్లో ఒత్తిడి నియంత్రణకు సంబంధించి మెదడు అభివృద్ధి నెమ్మదిగా ఉండటమేదీనికి కారణమని పరిశోధనలు చెబుతున్నాయి.

# గుర్రపు డెక్కతో బయోడిగ్రేడబుల్ పేపర్

**చెరువులు, కాలువల నిండా అల్లుకువే కలుపు మొక్క ఈ గుర్రపు డెక్క(వాటర్ హయాసింత్). అది వ్యవసాయానికి చేసే నష్టం గురించి తెలియని వారుండరు. దానితోనే బయోడిగ్రేడబుల్ పేపర్‌ని తయారుచేస్తున్నారు సుస్మితా కృష్ణన్.**



సుస్మితది తమిళనాడులోని తిరుచ్చి. చిన్నప్పట్నుంచి పర్యావరణంపై ఆసక్తి ఎక్కువ. దాంతో లైఫ్ సైన్సెస్‌లో ఇంటిగ్రేటెడ్ మాస్టర్స్ చదవాలనుకున్నారు. భారతీదాసన్ విశ్వవిద్యాలయంలో చేరా. ఇది విద్యార్థుల అవకాశాలకు నెలవు. పరిశోధనలు ఎక్కువ జరుగుతుంటాయి. కాలేజీలో ఇంటర్న్‌షిప్ భాగంగా చాలా సెమినార్లకు వెళ్లేదాన్ని. అక్కడికి వచ్చిన పర్యావరణ శాస్త్రవేత్తలు చెప్పిన ఒక విషయం నన్ను ఆలోచించేలా చేసింది. అదే గుర్రపు డెక్క నీటిపై కనుచూపుమేర ఆకుపచ్చ తివాచీ పరచుకున్నట్లు, దానిపై ఊదా రంగు పువ్వులతో చూడ్డానికి అందంగా కనిపిస్తుంది. కానీ అది నీటిలోని జలచరాలకు ఆక్సిజన్ అందకుండా చేస్తుంది. ఈ మొక్క దాని జీవితకాలంలో దాదాపు 3వేల విత్తనాలను ఉత్పత్తి చేయగలదు. అంతేకాదు, 20సంవత్సరాల తర్వాత కూడా తిరిగి మొలకెత్తే సామర్థం దీని సోతం. అందుకే దాని కాండంతో బయోడిగ్రేడబుల్ పేపర్ తయారుచేయాలనుకున్నా. సరిగ్గా అప్పుడే జర్మనీలో హాంబర్గ్ విశ్వవిద్యాలయంలో ఇంటర్నేషనల్ సస్టైనబిలిటీ అకాడమీ(ఐఎస్‌ఏ) ఫెలోషిప్‌నకు ఎంపికయ్యాను. అక్కడ గుర్రపు డెక్కను కాగితంగా మార్చే ప్రయోగాలు చేశా. సాధారణంగా కలప నుంచి పేపరు తయారు చేయాలంటే దాదాపు 60 శాతం అవసరం. కానీ గుర్రపు డెక్కతో పేపర్ తయారు చేయడానికి 6 శాతం చాలు. పైగా ఈ పేపర్ నాణ్యత కూడా ఎక్కువే సాంకేతికతను ఉపయోగించి దీన్ని తయారుచేసుకుంటే దీన్ని వృథా చేయనక్కర్లేదు అంటారు సుస్మిత.


**అడుగడుగునా అడ్డంకులే...**

ఆమె కనిపెట్టిన టెక్నాలజీని సొంతదేశంలో అమలు చేయాలనుకున్నారు. చాలా పరిశ్రమల చుట్టూతిరిగా కొత్తది పైగా పెట్టుబడి, ట్రయల్ రన్‌లు, నియంత్రణ ఆమోదాలు ఇవన్నీ రిస్క్‌తో కూడుకున్నవి మాకు వద్దు అంటూ చాలామంది నిరాకరించారు. అందుకే దీని తయారీ విధానాన్ని విద్యార్థులకు, మహిళలకి నేర్పించా. తిరుచ్చిలో నేషనల్ కాలేజీలో రెండురోజులువర్క్‌షాప్ నిర్వహించాను. తయారీలో ముందుగా మొక్కను చిన్న ముక్కలుగా కోసి ఎండబెట్టాలి. తర్వాత పీచుని వేరుచేయడానికి ఆల్కలీన్ ద్రావణంలో ఉడకబెట్టాలి. మెత్తని గుజ్జు తయారవుతుంది. ఈ మిశ్రమాన్ని మెష్ ఫ్రేముల్లో వేసి ఎండలో అరబెట్టాలి. కిలో గుర్రపు డెక్కతో సుమారు 30 ఏ4 షీట్లు తయారు చేసుకోవచ్చు. ఈ మొత్తం ప్రాసెస్‌కి సుమారు గంట సమయం పడుతుంది అంటారీమె. సుస్మిత ప్రయోగం అక్కడితో ఆగిపోలేదు...తన లక్ష్యం అవగాహన పెంచడం ఒక్కటే కాదు, ఎక్కువమంది దీన్ని నేర్చుకుని, గుర్రపుడెక్క ఎక్కువ పెరిగే ప్రాంతాలు దీన్ని ఆదాయంగామార్చుకోవాలంటున్నారు. మహిళల కోసం నేపాల్‌లోని ఓ ఎన్జీఓతో కలిసి బయోడిగ్రేడబుల్ శానిటరీ ప్యాడ్స్‌నీ తయారు చేస్తున్నారు.











# ఎమరాల్డ్ ఆభరణాలు ఎంతందమో!





ఆభరణాలంటే ఇష్టపడని అమ్మాయిలుంటారంటే అతిశయోక్తేనేమో! అందుకే, రోజుకో జ్యూయెలరీ ఫ్యాషన్ వారిని మెప్పించడానికి మార్కెట్లోకి వచ్చేస్తుంది. అయితే, ఈతరం మాత్రం ఎన్ని వెరైటీలొచ్చినా... ఇటు సంప్రదాయంగానూ, అటు ఫ్యూజన్ జ్యూయెలరీగానూ మెప్పించే రాక తమ ఓటు అంటోంది. నవరత్నాల్లో ఒకటిగా, రాచరికానికి గుర్తుగా నిలిచే దీని ప్రత్యేకత గురించి.. ఎంత చెప్పుకొన్నా తక్కువ వేల ఏళ్ల నుంచి విలువైన రత్నాలుగా పేరెన్నికగన్న ఒక్కసారి పాలకులు, ధనవంతులు మాత్రమే ధరించేవారట. అదృష్టం, ప్రేమ, సంపదలకు చిహ్నంగా భావించే ఎమరాల్డ్స్ మీకు అందాన్ని తెచ్చిపెడతాయని ఈతరం అమ్మాయిలు నమ్ముతున్నారట. అందుకే, వీటిల్లో ఎన్నెన్నో రకాలొచ్చేశాయి. అలాగని పుత్తడితో జతకట్టో, ముత్యాల సరసనో, పసిడి చెక్కుళ్లలోనో కలిసిపోయో కనీ కనిపించనట్లు లేదు... పెద్దగానే ఆకట్టుకుంటున్నాయి. స్టేట్మెంట్ పీసుగా సందడి చేస్తున్నారు. హారాలు, గొలుసు నెక్లెస్‌లు... ఏ రకమైనా సరే, చివరన నీటి బిందువుల్లా వేలాడుతూ మురిపిస్తున్నాయి. భలేగున్నాయి కదూ!







# సోంపూ షర్బత్ పౌడర్

నిమ్మకాయ షర్బత్ తరచూ తాగుతాం కదా! ఎప్పుడూ అదేనా అనిపించ కుండా కొత్తగా, నాలుక్కి హితవుగా ఉండాలంటే సోంపూ షర్బత్ ప్రయత్నించండి దీన్ని అప్పటికప్పుడు చేయాల్సిన పని లేకుండా ప్రీమిక్స్ పౌడర్ చేసుకోవచ్చు.

ఈ షర్బత్ పౌడర్ కోసం... సోంపు 100 గ్రాములు, పంచదార 400గ్రా, మిరియాల పొడిఅర చెంచా, యాలకులు 20, గసగసాలు 2 చెంచాలు ఎలా తీసుకోవాలి. సోంపు, యాలకులను వేయించాలి. అవి చల్లారాక మిక్సీ జార్లో వేసి.. పంచదార, గసగసాలు,



మిరియాలపొడి జోడించి మెత్తగా గ్రైండ్ చేయాలి. ఈ ఇన్స్టెంట్ పౌడర్ తడి లేని, గాలి చొరబడని సీసాలో భద్రం చేసుకోవాలి. తాగదలచుకున్నప్పుడు గ్లాసు చల్లటి నీళ్లలో రెండు చెంచాల షర్బత్ పౌడర్ కలిపితే సరిపోతుంది. పాలు ఇష్టపడేవారు వేడిపాలలో కలిపి తాగొచ్చు. ఇది రుచి కాదు.. ఆరోగ్యం కూడా.

## చెలి చిట్కా

- వాష్ బేసిన్ రంధ్రాల్లో వాసనరాకుండా ఉండటానికి బేకింగ్ సెడావేసి వేడినీరు పోయండి.
- ఎండు కొబ్బరి ని సులభంగా తురమా లంటే దానిపై కొద్దిగా నీళ్లు చల్లి ఫ్రిజ్‌లో ఉంచాలి.
- ఉల్లి పాయలు తరిగేందుకు అరగంట ముందు వాటిని పాలథిన్ కవర్లోవేసి ఫ్రిజ్‌లో పెడితే తరిగే టప్పుడు కళ్లుమండవు

# వ్యథ: జాగ్రత్తతో సంతానయోగం



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**ప్రశ్న:** మా అబ్బాయికి పెళ్లయి 10 ఏళ్లు కావస్తోంది. చాల ఆరోగ్యంగా ఉంటాడు. అయితే మా కోడలిలో చిన్న లోపం వల్ల పిల్లలు కలగలేదు. ఆమెకు థైరాయిడ్ సమస్య ఉంది. అండం బలహీనంగా ఉండటం వల్ల సంతానం కలుగలేదని డాక్టర్లు గుర్తించారు. మూడు సార్లు ఐవిఎఫ్ చికిత్స చేసినా ప్రయోజనం లేకపోతున్నది. మా అబ్బాయి వయస్సు 35, కోడలి వయస్సు 30 ఏళ్లు. ఇద్దరు బిటెక్ చదివారు. ఇద్దరు ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. ఇద్దరు అన్యోన్యంగా ఉంటారు. అయినా పిల్లలు పుట్టక పోవడానికి జాతకదోషం కారణమని ఒక జ్యోతిష్యుడు చెప్పారు. దీనికోసం ఉపవాస దీక్షలు, పూజలు, పునస్కారాలు సూచించారు. తీర్థయాత్రలు చేస్తే మంచిదని కొందరు పెద్దలు చెప్పారు. ఏడాది నుంచి రకరకాల పూజలు వ్రతాలు చేసున్నాది. అయినా ఫలితంలేక పోతున్నది. మాకు ఒకే అబ్బాయి కావడం వల్ల మానసికంగా చాలా ఆందోళనకు గురవుతున్నాము. మా కోడలు చాల మంచిది. పిల్లల కోసం మరోపెళ్లి చేసుకోమని మా అబ్బాయికి చెప్పింది. అయితే అతను సమ్మతించలేదు. కొన్ని సందర్భాలలో మానసిక లోపాల వల్ల కూడ పిల్లల పుట్టకపోవచ్చునని నా స్నేహితురాలు ఒకామె చెప్పారు. మంచి సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయించమని సలహాఇచ్చారు. అలాగే కొన్ని రకాల యోగాసనాలు సాధన చేయడం వల్ల మంచి ఫలితం ఉంటుందని కొందరు చెప్పారు. ధ్యానం చేయడం కూడ మంచిది అంటున్నారు. ఇప్పటికే డాక్టర్లు చుట్టూ తిరిగి పూజలు, వ్రతాలు, ఉపవాసాలు చేసి విసిగిపోయి ఉన్నాము. ఇప్పుడు కౌన్సెలింగ్, యోగ ధ్యానం చేయడం వల్ల ప్రయోజనం ఉంటుందన్న నమ్మకం కలగడంలేదు. ఈ పరిస్థితుల్లో మాకు తగిన సలహా ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

- ఒక సోదరి, రాజమండ్రి.



**జవాబు:** అమ్మా మీ ఆవేదన అర్థం చేసుకున్నాను. నిజానికి సంతాన సాఫల్యత, సమస్యలు, చికిత్స లాంటి అంశాలను గూర్చి చెప్పే అర్హత నాకు లేదు. ఈ విషయాలు వైద్య నిపుణుల ద్వారా తెలుసుకోవాలి. అయితే మీరు చేస్తున్న ప్రయత్నాలు, మీ కోడలి పరిస్థితిని గమనించి సాధారణ పరిజ్ఞానంతో మీకు సలహా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాను. సహజంగా శారీక దృఢత్వం, మానసిక పటిష్టత, హార్మోన్ల సమతుల్యత, దంపతుల కలయిక సంతాన సాఫల్యతలో కీలకంగా పని చేస్తాయి. అన్ని బాగున్నప్పటికి సిగ్గు, బిడియం, భయం, ఆందోళన, ఫ్రిజిడిటి, సామర్థ్య లోపం ఉన్న వారికి మానసిక నిపుణుల కౌన్సెలింగ్ వల్ల ప్రయోజనం ఉంటుంది. అంటే వీరిలో వున్న లోపాలను సరిదిద్ది శారీరక కలయిక సాఫీగా సాగేలా చేయడం అన్న మాట. అయితే మీ కోడలిలో అండం బలహీనంగా ఉందని తెలిపారు. ఆమెలో థైరాయిడ్ సమస్య కూడ ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఉపవాసాలు వ్రతాల వల్ల లాభం కంటే నష్టం ఎక్కువ జరుగుతుందని గమనించండి. ఉపవాసాల వల్ల నీరసం, నిస్సత్తువ ఆవహించి గర్భసంచి మరింత బలహీనం అయ్యే అవకాశం ఉంది. ఉపవాసాలు చేస్తూ యోగాసనాలు చేయడం వల్ల కూడ మంచి ఫలితాలు ఉండవు. కాబట్టి తక్షణం వైద్య నిపుణుల సలహాలు తీసుకోండి. థైరాయిడ్ సమస్యను నియంత్రణలో పెట్టండి. ఉపవాసాలు మాని పోషహారం అంటే సమతుల్య ఆహారం తీసుకునేలా జాగ్రత్తపడండి. వ్యాయమాలు, యోగాసనాల సాధన ద్వారా శారీరక దృఢత్వం పెంచుకునేలా చేయండి. పొట్ట, పొత్తికడుపు బలోపేతానికి ఉపయోగపడే వ్యాయామాలు యోగాసనాల ద్వారా గర్భసంచి పటిష్టం అయ్యేఅవకాశాలు ఉన్నాయి. ధ్యానం ద్వారా ఒత్తిడి తగ్గి మనసు కుదుట పడుతుంది. నిపుణుల సలహాల పాటిస్తే సంతాన యోగం సిద్ధిస్తుందని గుర్తించండి.

# వెచ్చదనం కోసం

**రాత్రుళ్లు చలి కాస్త ఎక్కువగానే ఉంటోంది కదూ! ఎన్ని దుప్పట్లు కప్పుకొన్నా సరిపోనట్లే అనిపిస్తుంటుంది. అందుకే వెచ్చదనం కోసం బొగ్గుల కుంపటిని గదిలో ఉంచుకోవడమో....** రూమ్ హీటర్ వాడటమో చేస్తుంటారు. రాత్రంతా అలాగే ఉంచేస్తున్నారా? ప్రమాదం!మంచం కిందో... గదిలో ఓ మూలనో బొగ్గుల కుంపటిని ఉంచడం చాలామంది చేసేదే! తలుపులు మూసి ఉన్న గదిలో అలా ఉంచడం ప్రమాదం. బొగ్గులు మండినప్పుడు వాటి నుంచి కార్బన్ మోనాక్సైడ్ విడుదల అవుతుంది. ఈ విషవాయువు రక్తంలోని హీమోగ్లోబింతో కలిసిపోతుంది. ఫలితంగా ఆక్సిజన్ శరీరభాగాలకు సరఫరా అవదు. దీనితో మెదడుకు ఆక్సిజన్ అందక ఊపిరాడదు. అందుకే వీటిని గదిలోకి తేకపోవడమే మేలు.. బొగ్గుల నుంచి వచ్చే పొగ వల్ల ఇలా జరుగుతోంది... మేం వాడేది రూమ్ హీటర్ పర్లేదు అనుకుంటున్నారేమో! అదీ ప్రమాదమే. చర్మం పొడిబారడం, కళ్లు మంటలు గమనించారా? అన్ని రూమ్‌టర్ చలవే రోజులో కొద్దిసేపు వాడేవారిలో ఈ లక్షణాలు కనిపిస్తాయి. రాత్రంతా వాడేవారికి అసిఫిక్సీయా అంటే నిద్రలోనే చనిపోవడానికి కారణం. దీన్నుంచీ కార్బన్ మోనాక్సైడ్ విడుదల అవుతుంది. అందుకే వెచ్చదనం కోసం ఉపయోగించుకున్నా... అది కొద్దిసేపటికే పరిమితమవ్వాలి. కాస్త పరిమితి పెరిగినా తలనొప్పి, కళ్లు తిరగడం, కడుపులో నొప్పి, వాంతులు వగైరా కనిపిస్తాయి.



# అమ్మ ఎవరికైనా అమ్మ

ఆధ్యాత్మికం



సాయి అపార కరుణకు నోచుకున్న కుటుంబాలలో ఒకటి సాయి సచ్చరిత్ర రచయిత హేమాడ్‌పంత్ కుటుంబం ఒకటి. హేమాడ్‌పంత్ కుమార్తె కృష్ణాబాయి. ఆమెకు 1861లో రాజారాం వాలవాలకర్ తో వివాహమైంది. కాన్పు కష్టమవుతుందని హేమాడ్‌పంత్ భయపడ్డాడు. అట్లానే జరిగింది. సాయి ఉండగ దైన్యమేల? సాయి ఆయనకు ధైర్యానిచ్చారు. బిడ్డ జన్మించాడు. పాలు త్రాగడు. పసిబిడ్డను తెచ్చి సాయి చరణాల వద్ద ఉంచాడు హేమాడ్‌పత్. అంతవరకు పాలు తాగని ఆ పసిబిడ్డ నోటిలో తన అంగుష్టాన్నుంచాడు సాయి. ఆ పసికందు అంగుష్టానుంచి వచ్చిన పాలను త్రాగాడు! అది సాయి అమృత హస్తం. ఆ చిన్నవాడు సాయి భక్తుడైనాడు. అనంతీ ప్రభు వాలవాలకర్ అతని నామం, సాయి అతనికి సిద్ధులను కూడా ప్రసాదించారు. ఆయన షిరిడీని దర్శించే వాడు. ఒకసారి ఆయన తల్లికి జబ్బు చేసింది. ఇక ఆమె కాలం సమీపిం చిందని అనంత గ్రహించాడు. ఆమెకు ఒక మంత్రాన్ని ఉపదేశించి షిరిడికి బయలుదే రాడు. ఆమె ఆ మంత్రాన్ని జపించ సాగింది. అనంత షిరిడి చేరి సాయి సమాధి మందిరం లో శ్రీ సాయి సచ్చరిత్ర (తన తాత వ్రాసినదే) పారా యణ చేయసాగాడు. పారాయణ కొనసాగు తోంది. ఒక రోజు పారాయణ చేస్తుండగా తన తల్లి ఆరోగ్యం చరమ స్థాయికి చేరుకున్నదని తంతి వచ్చింది. మాతృదేవో భవ అని కదా సూక్తి. సర్వసంగపరిత్యాగి అయిన అది శంకరులకు ఇటువంటి పరిస్థితే కలిగింది. తల్లి అవసాన కాలమున నీ వద్దకు వత్తునని శంకరులు తల్లికి మాట ఇచ్చారు. తన యోగ మహిమచే సూక్ష్మ శరీరంతో తన తల్లి వద్దకు చేరాడు అది శంకరుడు. కానీ, అనంతకు అట్టి శక్తులు లేవు. దూరం ఎంతో ఉన్నది. సమయం తక్కువ. పరబ్రహ్మ స్వరూపి సాయికి తల్లిదండ్రులున్నా లేకున్నా మాతృ దేవికి పెద్ద పీట వేయిస్తాడు భక్తులతో. వెంటనే సాయి ఒక గుర్రాన్ని తెచ్చాడు. దానిపై సాయి, అనంతలు వాయు వేగ మనోవేగాల తో దాదర్‌లో ఉన్న తల్లి వద్దకు చేరి తల్లిని సంతోషపంచాడు. ఆమె సాయిలో లీనమైంది. అనంత ఆ తర్వాత కాలంలో దేవ్‌బాబా అయ్యాడు. దేవ్‌బాబా 25 మే, 1894లో సాయిలో ఐక్యం అయ్యాడు. మనం మనకి జన్మ నొసంగిన మాతృ మూర్తికి సపర్యలు చేసి కొంతైనా ఆమె రుణం తీర్చుకుంటే సాయి మనకు ఆశీర్వదిస్తాడు.

- యం.పి.సాయినాథ్

14-8-25 TERA PAGE 8.qxd:14-8-25 TERA PAGE 8.qxd 1/1/02 6:32 AM Page 1



# 'మేనిప్యులేటర్' ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల

**టాలీవుడ్ సినిమా** పరిశ్రమ కొత్తవారికి ఎప్పుడు స్వాగతం పలుకుతూ ఉంటుంది. 'ఏ స్టార్ ఈజ్ బార్న్' టైటిల్ మార్చి ఇప్పుడు 'మ్యానిప్యూలేటర్'గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మేనిప్యులేటర్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ప్రముఖ దర్శకులు బి.గోపాల్ ఆవిష్కరిం చారు. వీజే సాగర్ కథ, కథనం, మాటలు, దర్శకత్వం అందిస్తున్న ఈ సినిమాకు సి.రవి సాగర్ విజెసాగర్ నిర్మాణ సార థ్యంలో సిఆర్ ప్రొడక్షన్స్, విజె ఫిల్మ్ ఫ్యాక్టరీ నుంచి తెరకెక్కుతున్న ఈ సినిమా ద్వారా కల్యాణ్, ప్రియా పాల్, సోఫియా ఖాన్, ఊహ రెడ్డిలను తెలుగు తెరకు పరిచయం చేస్తున్నారు. క్యారెక్టర్ ఓరియంటెడ్ కాన్సెప్ట్‌తో పక్కా కల్ట్ కమర్షియల్ ఎంటర్టైన్మెంట్ సినిమాగా 'మేనిప్యులేటర్' రాబోతోంది. ఈ సందర్భంగా దర్శకుడు బి.గోపాల్ మాట్లాడుతూ...



'మేనిప్యులేటర్' టైటిల్ యువతకు కనెక్ట్ అయ్యేలా ఉందని అన్నారు, ఈ సినిమా విజయం సాధించి చిత్ర యూనిట్ సభ్యులం దరికి మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను, ప్రస్తుతం కంటెంట్ ఉన్న సినిమాల వైపే ప్రేక్షకులు మొగ్గు చూపిస్తు న్నారు, ఈ మ్యానిప్యూలేటర్ సినిమా కూడా అదే వరుసలో ఉంటుందని" అన్నారు. ప్రముఖ సంగీతదర్శకుడు సునీల్ కశ్యప్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాలో మొత్తం 5 డిఫరెంట్ సాంగ్స్ ఉన్నాయి, తనికెళ్ళ శంకర్, వరికుప్పల యాదగిరి, విశ్వ నాథ్ ఈ సినిమా కోసం సాహిత్యం అందించారు. త్వరలో ఈ చిత్ర ఆడియో లాంచ్ కార్యక్రమం గ్రాండ్‌గా జరుపుకుని, విడుదలకి సిద్ధమవుతుంది. ఈ సినిమా కేవలం నేటి యువతను దృష్టిలో పెట్టుకొని చేసి తీశారు. ప్రస్తుతం ఉన్న యంగ్ స్టర్స్ లైఫ్ స్టైల్‌ను కళ్ళకు కట్టినట్లు దర్శకుడు విజే సాగర్ మ్యానిప్యూలేటర్ సినిమాలో చూపించడం జరిగింది.

# 'త్రిబాణధారి బార్బరిక్' ట్రైలర్ విడుదల

**స్టార్ డైరెక్టర్** మారుతి సమర్పణలో వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద విజయ్ పాల్ రెడ్డి అడిదెల నిర్మించిన చిత్రం 'త్రిబాణధారి బార్బరిక్'. ఈ మూవీకి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించారు. పాన్ ఇండియన్ యాక్టర్ సత్య రాజ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఈ చిత్రంలో వశిష్ట ఎన్ సింహా, సత్యం రాజేష్, ఉదయభాను, క్రాంతి కిరణ్, సాంచీ రాయ్ వంటి వారు ప్రధాన పాత్రల్ని పోషించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పాటలు, టీజర్ ఇలా అన్నీ అందరినీ ఆకట్టుకున్నాయి. ఆగస్ట్ 22న విడుదల కాబోతోన్న ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. 'చూడు బార్బరికా.. ఈ యుద్ధం నీది.. ధర్మ ధ్వజం రెపరెపలాడాలంటే అధర్మం చేసే వారికి



దండన లభించాలి.. 'అనగనగా అందమైన తోట.. ఆ తోటలో తోటమాలి అందంగా పెంచుకుంటున్న ఓ గులాబి మొక్క.. నేను చెప్పిన ఆ కథలో తోటమాలి సామాన్యుడు అనుకుంటే పొరపాటే'.. అంటూ ట్రైలర్‌ను కట్ చేసిన తీరు, లవ్ స్టోరీ, తాత మనవరాలి ట్రాక్ ఇలా అన్నీ పర్ఫెక్ట్‌గా చూపించారు. 'పాలల్లో నీళ్లే కలుపుత.. విషం కలుప' అంటూ ఉదయభాను మీద పవర్ ఫుల్ సీన్లను చిత్రీకరించినట్టుగా కనిపిస్తోంది. మిస్సింగ్ కేసు, మర్డర్ కేసు చుట్టూ ఈ 'బార్బరిక్ కథ తిరుగుతున్నట్టుగా అనిపిస్తోంది. ఇక విజువల్స్, మ్యూజిక్, ఆర్ఆర్ ఇలా అన్నీ కూడా అద్భుతంగా ఉన్నాయని అర్థం అవుతోంది. ఈ చిత్రం టెక్నికల్‌గా హై స్టాండర్డ్స్‌లో ఉందని ట్రైలర్ చూస్తేనే తెలుస్తోంది. ఇక ఇందులో సత్య రాజ్‌ని చూస్తుంటే ఓ యోధుడిలా, ఓ సాధారణ వ్యక్తిలా కనిపిస్తున్నారు. ఇక మోహన్ శ్రీవత్స తన మేకింగ్‌తో అందరినీ ఆశ్చర్యపరిచారు. ఓ పురాణ కథకి, ప్రస్తుతం జరుగుతున్న సామాజిక సమస్యల్ని లింక్ చేస్తూ కథను అద్భుతంగా తెరకెక్కించినట్టుగా అనిపిస్తోంది. ఈ కథలో సత్య రాజ్, సత్యం రాజేష్, వశిష్ట సింహా, ఉదయ భాను, సాంచీ రాయ్ ఇలా అందరూ అద్భుతమైన పాత్రలను పోషించినట్టుగా కనిపిస్తోంది. ట్రైలర్‌తో ఒక్కసారిగా అంచనాలు పెంచేసింది చిత్రయూనిట్. ఈ మూవీని ఆగస్ట్ 22న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు.

# 'భద్రకాళి' సెప్టెంబర్ 19న రిలీజ్

**తెలుగు ప్రేక్షకులను** అలరించిన 'మార్గన్' విజయం తర్వాత విజయ్ ఆంటోనీ మరో పవర్ ఫుల్ ప్రాజెక్ట్ 'భద్రకాళి'తో వస్తున్నారు. విజయ్ ఆంటోనీకి ల్యాండ్‌మార్క్ మూవీగా నిలిచే ఈ చిత్రానికి అరుణ్ ప్రభు దర్శకత్వం వహించగా, సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్‌పై రామాంజనేయులు జవ్వాజీ నిర్మించారు. ఈ ప్రాజెక్ట్‌ను విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్, మీరా విజయ్ ఆంటోనీ సమర్పిస్తున్నారు. రగ్గడ్ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రం సెప్టెంబర్ 19న రిలీజ్ కానుందని మేకర్స్ అనౌన్స్ చేశారు. తెలుగులో మార్గన్ సినిమాను విజయం దిశగా నడిపించిన ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమాను కూడా తెలుగులో రిలీజ్ చేస్తుంది. రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా సపోర్ట్ కూడా ఉండడంతో ప్రాజెక్ట్‌పై మంచి బజ్ ఉంది. ఇప్పటికే విడుదలైన టీజర్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో వాగై చంద్రశేఖర్, సునీల్ కృష్ణపాని, సెల్ మురుగన్, తృప్తి రవీంద్ర, కిరణ్, రినీ బాట్, రియా జితు, మాస్టర్ కేశవ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తున్నారు. షెల్లీ కాలిస్ట్ డీవోపీ, విజయ్ ఆంటోనీ స్వయంగా మ్యూజిక్ అందిస్తున్నారు. రేమండ్ డెరిక్ ఎడిటర్. రాజశేఖర్ ఫైట్ మాస్టర్. శ్రీరమన్ ఆర్ట్ డైరెక్టర్. తెలుగులో డైలాగ్స్‌ని రాజశేఖర్ రెడ్డి రాశారు.



నటీనటులు: విజయ్ ఆంటోని, వాగై చంద్రశేఖర్, సునీల్ కృపలానీ, సెల్ మురుగన్, తృప్తి రవీంద్ర, కిరణ్, రినీ బోట్, రియా జిత్తు, మాస్టర్ కేశవ్. సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: అరుణ్ ప్రభు, నిర్మాత: రామాంజనేయులు జవ్వాజి (సర్వంత్ రామ్ క్రియేషన్స్), సమర్పణ: విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పొరేషన్ మీరా విజయ్ ఆంటోని , తెలుగు రిలీజ్: ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ స్పిరిట్ మీడియా, సంగీతం: విజయ్ ఆంటోని, ఎడిటర్: రేమండ్ డెరిక్, యాక్షన్: రాజశేఖర్, ఆర్ట్ డైరెక్టర్: శ్రీరామన్, తెలుగు రైటర్: రాజశేఖర్ రెడ్డి, డిజిటల్ మార్కెటింగ్ సౌత్ బే,పీఆర్వో: వంశీశేఖర్

# 'వార్ 2' సీక్రెట్స్ రివీల్ చేయకండి

## స్పాయిలర్‌లకు హృతిక్, ఎన్టీఆర్ రిక్వెస్ట్



**ఇండియన్ ఐకానిక్** స్టార్ లైన హృతిక్ రోషన్, ఎన్టీఆర్‌లతో యశ్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్ మీద ఆదిత్య చోప్రా నిర్మించిన చిత్రం 'వార్ 2'. అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన ఈ 'వార్ 2' మూవీ ఆగస్ట్ 14న రిలీజ్ కాబోతోంది. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్‌లు 'వార్ 2' మీద అంచనాలు పెంచేసిన సంగతి తెలిసిందే. ఇక రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో అభిమానులకు స్పాయిలర్‌ల గురించి హీరోలు రిక్వెస్ట్ చేశారు.'వార్ 2' సినిమాను ఎంతో ప్రేమతో, ఎంతో కష్టపడి తెరకెక్కించాం. ఎంతో ప్యాషన్‌తో చేసిన ఈ మూవీ ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. ఈ సినిమాటిక్ దృశ్యాన్ని ఎక్స్‌పీరియెన్స్ చేయడానికి అందరూ థియేటర్లలోనే సినిమాను చూడండి. దయచేసి సినిమాలోని సీక్రెట్లు, ట్విస్ట్‌లను రివీల్ చేయకండి.. స్పాయిలర్ లను ఆపండి.. ఇది మీడియా, ప్రేక్షకులు, అభిమా నులను మేం రిక్వెస్ట్ చేస్తున్నాము' అని అన్నారు. 'మీరు (అభిమానులు) 'వార్ 2'ని మొదటిసారి చూసినప్పుడు అనుభవించినంత ఆనందం, థ్రిల్, వినోదాన్ని మిగతా వారు కూడా అనుభవించాలి. స్పాయిలర్లు సీక్రెట్లు, ట్విస్టులు రివీల్ చేయడం వల్ల మిగతా వాళ్లకు ఆ అనుభూతి, అనుభవం ఉండదు. దయచేసి 'వార్ 2' కథను రహస్యంగా ఉంచండి' అని ఎన్టీఆర్ తెలిపారు. వార్ 2 నేడు (ఆగస్ట్ 14) ప్రపంచవ్యాప్తంగా హిందీ, తమిళం, తెలుగు భాషలలో విడుదల కానుంది.

# మలైకా అరోరా పరిచయం అవసరం లేదు



**పవన్ కల్యాణ్** గబ్బర్ సింగ్ లో కెవ్వు కేక సాంగ్ తో అలరించిన ఈ బ్యూటీ ఐటమ్ భామగా బాలీవుడ్ లోను ఫేమస్. ముఖ్యంగా సల్మాన్ సోదరుడు ఆర్బాజ్‌ఖాన్ నుంచి విడిపోయాక యువహీరో అర్జున్ కపూర్‌తో ప్రేమాయణం సాగించిన మలైకా నిరంతరం వార్తల్లో నిలిచింది. ప్రస్తుతం అర్జున్ నుంచి బ్రేకప్ అయిన మలైకా ఒంటరిగా ఉంది. ఇటీవల పూర్తిగా తన కెరీర్ పైనే ఫోకస్ చేసింది. కొద్దిరోజుల క్రితం కుమారుడు అర్హాన్ ఖాన్ తో కలిసి విదేశీ విహార యాత్ర నుంచి ఫోటోలు, వీడియోలను షేర్ చేసింది మలైకా. ఈ యాత్రలోను మలైకా ఎక్కడా తగ్గలేదు. వరుసగా బికినీ ఫోటోలను షేర్ చేసి ఆశ్చర్యపరిచింది. మలైకా బీచ్ షికార్లు ఎల్లప్పుడూ చర్చగా మారుతున్నాయి. తాజాగా ముంబైలో గౌరవ్ గుప్తా బ్రైడల్ కాంటూర్ కలెక్షన్ లాంచ్ ఈవెంట్‌లో మలైకా అరోరా గుబులు రేపే రూపంతో కవ్వించింది. ఏజ్ లెస్ బ్యూటీకి 50 వయసు అంటే నమ్మశక్యం కాదు. వైట్ హాఫ్ షోల్డర్ కటౌట్ గౌన్ లో మలైకా దివ్యమైన రూపం యువహృదయాలను కదిలించింది. ముఖ్యంగా మలైకా టోన్డ్ దేహశిరులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వేదిక ఏదైనా కచ్చితంగా మలైకా ఆ వేదికకు కేంద్రక ఆకర్షణగా మారుతోంది. ఇప్పుడు కూడా తన దివ్యమైన రూపంతో మతులు చెడగొట్టింది.



రకుల్ ప్రీత్ సింగ్

# ప్రభాస్ పెద్దమ్మకు నిధి అగర్వాల్ థ్యాంక్స్



**పాన్ ఇండియా స్టార్** ప్రభాస్ ప్రస్తుతం 'ది రాజా సాబ్' చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. దర్శకుడు మారుతి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను హార్రర్ కామెడీగా రూపొందిస్తున్నారు. ఇక ఈ సినిమాలో అందాల భామలు నిధి అగర్వాల్, మాళవికా మోహనన్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. అయితే, తాజాగా నిధి అగర్వాల్ తన సోషల్ మీడియా అకౌంట్‌లో ఓ వీడియో షేర్ చేసి ప్రభాస్ పెద్దమ్మ శ్యామలా దేవికి ధన్యవాదాలు తెలిపింది. ఇంతకీ అసలు విషయం ఏమిటంటే.. ప్రభాస్ తన తోటి నటీనటులకు ఎప్పుడూ భోజనం పంపించడం మనకు తెలిసిందే. అయితే, తాజాగా నిధి అగర్వాల్‌కు ప్రభాస్ పెద్దమ్మ శ్యామలా దేవి భోజనం పంపించారు. దీంతో అవాక్కయిన నిధి అగర్వాల్, ఇంతటి చక్కటి భోజనం పంపిన శ్యామలా గారికి ధన్యవాదాలు తెలుపుతూ ఓ వీడియో షేర్ చేసింది. ఆమెతో పాటు ప్రభాస్, వంశీ లకు కూడా నిధి థ్యాంక్స్ చెప్పుకొచ్చింది.

# మేం పడిన కష్టానికి తగిన ప్రతిఫలం వచ్చింది

## 'మోతెవరి లవ్ స్టోరీ' బ్లాక్ బస్టర్ సక్సెస్ మీట్‌లో హీరో అనిల్ గీలా

**భారత దేశపు** అతిపెద్ద ఓటీటీ ఫ్లాట్ ఫాం అయిన జీ5 తెలుగు గ్రామీణ తెలంగాణ ప్రాంతంలోని మూలాల్ని ప్రతిబింబించేలా 'మోతెవరి లవ్ స్టోరీ'ని ఆడియెన్స్ ముందుకు తీసుకు వచ్చింది. అనిల్ గీలా, వర్షిణి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సిరీస్ ఆగస్టు 8న ప్రీమియర్ అయి సంచలనాత్మక స్పందనను దక్కించుకుంది. శివ కృష్ణ బుర్రా రచన, దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌లో మురళీధర్, సదన్న, విజయ లక్ష్మి ్ర, సుజాత ఇతరులు కీలక పాత్రల్లో నటించారు. మధుర ఎంటర్‌టైన్‌మెంట్, మై విలేజ్ షో బ్యానర్‌లపై మధుర శ్రీధర్, శ్రీరామ్ శ్రీకాంత్ 'మోతేవారి లవ్ స్టోరీ'ని నిర్మించిన సిరీస్ ప్రస్తుతం సక్సెస్ ఫుల్‌గా దూసుకుపోతోంది. ఈ క్రమంలో మంగళవారం బ్లాక్ బస్టర్ సక్సెస్ మీట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో....అనిల్ గీలా మాట్లాడుతూ.. .. 'మోతెవరి లవ్ స్టోరీ'ని సపోర్ట్ చేస్తున్న ఆడియెన్స్ అందరికీ థాంక్స్. ఈ సిరీస్ చూస్తే మన ఇంట్లో జరిగే కథలానే అనిపిస్తుంది. మాకు ఈ ప్రయాణంలో సపోర్ట్ చేసిన జీ5 టీంకు థాంక్స్. వీలైనంతగా మా సిరీస్‌ను అందరూ సపోర్ట్ చేయండి. మేం ఎంతో కష్టపడి ఇక్కడి వరకు వచ్చాం. ఎన్నో నిద్రలేని రాత్రులు కూడా గడిపాం. మేం పడిన కష్టానికి తగిన ప్రతిఫలం వచ్చింది. మేం ఇలానే కష్టపడుతూనే ఉంటాం. ఇలానే ఆడియెన్స్ మా అందరినీ సపోర్ట్ చేయండి. మా సిరీస్ గురించి స్టాలిన్ చిత్రంలో చెప్పినట్టుగా ఓ ముగ్గురుకి చెబుతూ వెళ్లండి. ఇండియాలోనే జీ5లో టాప్‌లో ట్రెండ్ అవుతోంది. జీ5ని సబ్ స్క్రైబ్ చేసుకోండి. మా సిరీస్‌ను చూడండి' అని అన్నారు. జీ5 తెలుగు వైస్ ప్రెసిడెంట్, కంటెంట్ హెడ్ దేశ్ రాజ్ సాయి తేజ్ మాట్లాడుతూ.. .. అనిల్ యూట్యూబ్ నుంచి ఒటిటి వచ్చాడు.. ఇక ఒటిటి నుంచి సిల్వర్ స్క్రీన్‌కు వెళ్లాలి. తెలంగాణ నుంచి ఇంకా అనేక మంది కళాకారులు బయటకు రావాలి. గంగాధర్ లిరిక్స్, శ్రీకాంత్ విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. మా డైరెక్టర్ శివ ఈ సిరీస్ కోసం చాలా కష్టపడ్డారు. అనిల్, వర్షిణి ఇలా అందరూ అద్భుతంగా నటించారు. పైరసీలో సిరీస్‌లను చూడకండి. సబ్ స్క్రైబ్ చేసుకుని చూడండి. ప్రతీ నెలా మంచి సిరీస్‌లతో ఆడియెన్స్ ముందుకు రానుంది' అని అన్నారు. నిర్మాత శ్రీరామ్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. .. 'మోతెవరి లవ్ స్టోరీ' కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. అందరూ చాలా కష్టపడ్డారు. ఇది మన తెలంగాణ కథ అయినా అందరూ చూసేలా తెరకెక్కించాం. ఇక ముందు మా నుంచి ప్రపంచ స్థాయి కంటెంట్ వస్తుంది' అని అన్నారు. దర్శకుడు శివ కృష్ణ బుర్రా మాట్లాడుతూ.. .. 'మోతెవరి లవ్ స్టోరీ' మా నాన్నకి అంకితం చేస్తు న్నాను. మావి గల్ఫ్ బతుకులు.. గల్ఫ్ మెతుకులు. ఇందులోని ఫ్లాష్ బ్యాక్‌లో క్యాసెట్ సీన్‌ను నా జీవితంలో చూశాను. శ్రీకాంత్ అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. ఆయన సపోర్ట్ లేకపోయి




ఉంటే ఈ సిరీస్ ఇంత గొప్పగా వచ్చేది కాదు. అనిల్ ఈ ప్రాజెక్ట్ కోసంచాలా కష్టపడ్డాడు. త్వరలో మరింత పెద్ద హీరో అవుతాడు. వర్షిణి, మాన్సీ అందరూ అద్భుతంగా నటించారు. ఆడియెన్స్ చూపిస్తున్న ప్రేమకు నేను ఎప్పుడూ దాసోహమ'ని అన్నారు. హీరోయిన్ వర్షిణి మాట్లాడుతూ.. .. 'మోతెవరి లవ్ స్టోరీ'లో నాకు అవకాశం ఇచ్చిన శివగారికి, మధుర శ్రీధర్ గారికి, జీ5 టీంకు థాంక్స్. అనిల్‌తో కలిసి నటించడం ఆనందంగా ఉంది అన్నారు. కెమెరామెన్ శ్రీకాంత్ అరుపుల మాట్లాడుతూ.. 'మోతెవరి లవ్ స్టోరీ' కోసం టీం అంతా కలిసి కష్టపడ్డాం. ఎక్కడా కూడా మేం కాంప్రమైజ్ కాలేదు. ప్రతీ లోకేషన్‌ను అందంగానే చూపించానని అనుకుంటున్నాను. ఈ ప్రయాణంలో నాకు తోడుగా నిలిచిన అనిల్, శివలకు థాంక్స్' అని అన్నారు. కొరియోగ్రాఫర్ ప్రశాంత్ మాట్లాడుతూ.. 'మోతెవరి లవ్ స్టోరీ'లో అనిల్ అన్న అద్భుతంగా నటించాడు. ఏలదరియా పాటకు మంచి రెస్పాన్స్ వచ్చింది. తెరపై చూస్తుంటే కన్నీళ్లు వచ్చాయి. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన టీంకు థాంక్' అని అన్నారు. నటి మాన్సీ మాట్లాడుతూ.. .. 'మోతెవరి లవ్ స్టోరీ' విషయంలో మాకు ప్రకృతి ఎంతో సహకరించింది. ఈ సిరీస్‌కు పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. అందరి కష్టం వల్లే ఈ సిరీస్ ఇంత అద్భుతంగా వచ్చింది. వర్షిణి, అనిల్ అందరూ బాగా నటించారు' అని అన్నారు.

ఆట

# వన్డే ర్యాంకింగ్స్‌లో రోహిత్ నం.2

## అగ్రస్థానంలో కొనసాగుతున్న గిల్





**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ వన్డే భవిష్యత్ సందిగ్ధం కొనసాగుతుండగా, మరోవైపు ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో మాత్రం హిట్‌మ్యాన్ తన స్థానాన్ని మెరుగుపరచుకున్నాడు. గత ఐదు నెలలుగా 50 ఓవర్ల క్రికెట్‌కు రోహిత్ దూరంగా ఉన్నప్పటికీ బుధవారం విడుదల చేసిన ఐసిసి ర్యాంకింగ్స్‌లో రెండో స్థానానికి చేరుకున్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో దారుణంగా విఫలమైన పాకిస్తాన్ మాజీ కెప్టెన్ బాబర్ అజం 5 రేటింగ్ పాయింట్లు కోల్పోయి మూడో ర్యాంక్‌కు పడిపోయాడు. ఈ క్రమంలో రోహిత్ 756 రేటింగ్ పాయింట్లతో బాబర్ ర్యాంక్‌ను ఆక్రమించాడు. రోహిత్ చివరిగా ఛాంపియన్స్ ట్రోఫీ–2025లో భారత్ తరపున ఆడాడు. తన అద్భుతమైన నాయకత్వంతో భారత్‌కు ఏడో ఐసీసీ టైటిల్‌ను అందించాడు. ఈ మెగా టోర్నీలో రోహిత్ ఐదు మ్యాచ్‌లు ఆడి 180 పరుగులు చేశాడు. భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన జాబితాలో రోహిత్ నాలుగో స్థానంలో నిలిచాడు. బాబర్ ఖాతాలో ప్రస్తుతం 751 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. కాగా ఐసీసీ వన్డే బ్యాటర్ల ర్యాంకింగ్స్ అగ్రస్థానంలో టీమిండియా టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 784 రేటింగ్ పాయింట్లతో కొనసాగుతున్నాడు. ఇక టీమిండియా రన్ మిషన్ విరాట్ కోహ్లీ నాల్గవ స్థానంలో నిలిచాడు.




## పురుషుల హాకీ నేషనల్స్.. తొలిరోజు ఆరు జట్లు విజయం

### తెలంగాణ జట్టు 1-1తో డ్రా

**న్యూఢిల్లీ:** జూనియర్ పురుషుల హాకీ నేషనల్స్ టోర్నమెంట్‌లో వివిధ రాష్ట్రాలకు చెందిన ఆరు జట్లు మొదటి రోజు విజయం సాధించాయి. పుదుచ్చేరి, తెలంగాణ హాకీ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రా గా ముగిసింది. నాలుగు డివిజన్ సి. మూడు డివిజన్ బి లీగ్ మ్యాచ్‌లతో ప్రారంభమైన 15వ హాకీ ఇండియా జూనియర్ పురుషుల జాతీయ ఛాంపియన్‌షిప్-2025లో పంజాబ్, కేరళ హాకీ, ఛత్తీస్‌గఢ్ హాకీ, హాకీ రాజ్ డివిజన్ సి లో తమ తమ మ్యాచ్‌లను గెలుచుకోగా, హాకీ అరుణాచల్, హాకీ బెంగాల్ మరియు ఢిల్లీ డివిజన్ బి లో గెలిచాయి. కేరళ హాకీ తరఫున (57) అద్భుతమైన హ్యాట్రిక్‌లు సాధించారు. అభిషేక్ యాదవ్ (29, 45), షాలిక్ కెఎస్ (23), అభినంద్ పిఎస్ (30), ఆదిత్య కుమార్ (52) కూడా విజేత జట్టుకు గోల్స్ అందించారు. త్రిపుర హాకీ తరఫున కెప్టెన్ కల్లై కగేంద్ర (46) ఏకైక గోల్ చేశాడు. రెండవ మ్యాచ్‌లో పుదుచ్చేరి హాకీ, తెలంగాణ హాకీ జట్లు తమ పూల్ ఎ ఆటలో 1-1తో డ్రాగా ముగిసిన తర్వాత పాయింట్లను పంచుకున్నాయి. తెలంగాణ హాకీ తరఫున మనోజ్ అగ్గు (10) మొదటి క్వార్టర్‌లో గోల్ చేయగా, రెండవ క్వార్టర్‌లో అన్బుపతి (28) ఈక్వలైజర్ సాధించి మ్యాచ్‌ను టైగా ముగించాడు. డివిజన్ సి లోని పూల్ బి లో, ఛత్తీస్‌గఢ్ హాకీ జట్టు గోవా హాకీపై 5-1 తేడాతో ఘన విజయం సాధించింది. కెప్టెన్ మోహిత్ నాయక్ (20, 60) తన జట్టు తరఫున కీలకమైన 2 గోల్స్ సాధించగా, ఓం కుమార్ యాదవ్ (17), సుమిత్ మింజ్ (25), రితిక్ యాదవ్ (42) కూడా స్కోర్‌షీట్‌లో ఉన్నారు.

## స్టార్ ప్లేయర్లకు నో ఛాన్స్

### జైస్వాల్ నుండి రాహుల్ వరకు ప్లేస్ నిల్

### ఆసియా కప్: చివరి దశకు టీమ్‌ఇండియా కసరత్తు

**న్యూఢిల్లీ:** ఇంగ్లాండ్ సిరీస్ ముగియడంతో ఇప్పుడు అందరి దృష్టి ఆసియా కప్-2025పై నిలిచింది. సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ఈ మెగాటోర్నీ ప్రారంభం కానుంది. వచ్చే ఏడాది టీ20 ప్రపంచ కప్ జరగనుండడంతో ఈ మెగా టోర్నీని ఇదే ఫార్మాట్‌లో నిర్వహించనున్నారు. కాగా ఈ టోర్నీలో పాల్గొనే భారత జట్టు కసరత్తుకు సంబంధించి ఈ నెల 20 నాటికి పూర్తి కానుంది. టీమ్‌ఇండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో ఇప్పటికే సాధన ప్రారంభించాడు. అతడి ఫిట్‌నెస్‌ను సెలక్టర్లు పరిశీలిస్తున్నారు. ఇక ఆసియా కప్ జట్టులో పెద్దగా మార్పులు ఉండబోవని సమాచారం. అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యాలు కూడిన బ్యాటింగ్ లైనప్ దాదాపుగా ఖాయం చేశారు. అభిషేక్ శర్మ ప్రస్తుతం టీ20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉండగా, సంజూ




శాంసన్ గత పర్యటనల్లో అటు బ్యాటింగ్, ఇటు కీపింగ్‌లో అద్భుతంగా రాణించాడు. అలాగే టీమ్‌ఇండియా టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ఐపీఎల్‌లోనూ అతడు రాణించాడు. ఈ క్రమంలో ఒక్కో స్థానానికి ఎక్కువ ప్రత్యామ్నాయాలు ఉండడంతో జట్టు ఎంపిక సెలక్టర్లకు పెద్ద తలనొప్పి అయింది. టాప్ ఆర్డర్‌లో చాలా మంది ఉండడంతో యువ ఆటగాళ్లు యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్‌లకు చోటు కష్టమనే చెప్పాలి. వన్డేల్లో ప్రధాన వికెట్ కీపర్‌గా ఉన్న కేఎల్ రాహుల్‌కు కూడా చోటు కష్టంగానే ఉంది. ప్రధాన వికెట్ కీపర్‌గా శాంసన్‌తో పాటు, ధ్రువ్ జురెల్, జితేశ్ శర్మలలో ఒకరికి రెండో కీపర్‌గా అవకాశం ఇస్తున్నారు. పేస్ ఆల్‌రౌండర్‌గా హార్దిక్ పాండ్యాను కొనసాగిస్తున్నారు. ఇంగ్లాండ్ టెస్టు సిరీస్‌లో నితీశ్ కుమార్ గాయపడటంతో, ఇంకా దీని నుంచి కోలుకోలేదు. దీంతో అతడిని పరిగణలోకి తీసుకోవడం లేదు. స్పిన్ ఆల్‌రౌండర్లుగా అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్‌లకు చోటు ఖాయమైంది. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్‌కు చోటు దక్కనుంది. పేస్ విభాగంలో బుమ్రాతో పాటు, అర్ష్‌దీప్ సింగ్, మూడో పేసర్ కావాలనుకుంటే ప్రసిద్ధ్ కృష్, హర్షిత్ రాణాలలో ఒకరికి చోటు కల్పిస్తున్నారు.



## సిన్సినాటి ఓపెన్‌లో... భాంబ్రీ జోడీ నిష్క్రమణ

### ఇప్పటికే బోపన్న ద్వయం ఓటమి

**న్యూఢిల్లీ:** సిన్సినాటి ఓపెన్-2025, పురుషుల డబుల్స్ మొదటి రౌండ్‌లోనే భారత్ డబుల్స్ స్టార్ యుకీ భాంబ్రీ నిష్క్రమించాడు. ఈ ఎటిపి మాస్టర్స్ టోర్నమెంట్‌లో న్యూజిలాండ్‌కు చెందిన మైఖేల్ వీనస్‌తో జతకట్టిన యుకీ మూడు సెట్ల ఓటమిని ఎదుర్కొన్నాడు. బుధవారం అమెరికాలోని ఒహియోలోని లిండ్నర్ ఫ్యామిలీ టెన్నిస్ సెంటర్‌లో జరిగిన సిన్సినాటి ఓపెన్ తొలి రౌండ్‌లో భాంబ్రీ-మైఖేల్ ద్వయం తొలి సెట్ గెలిచినప్పటికీ 6-3, 6-7, 4-10 తేడాతో పోర్చుగల్‌కు చెందిన ఫ్రాన్సిస్కో కాబ్రాల్-ఆస్ట్రియాకు చెందిన లూకాస్ మిడ్లర్‌ల ప్రత్యామ్నాయ జత చేతిలో 1 గంట 50 నిమిషాల పాటు జరిగిన మ్యాచ్‌లో హోరా హోరీగా పోరాడి ఓడిపోయారు. ఈ ఉత్తర అమెరికా పర్యటనలో ఇండోకివీ జంటకు ఇది నాల్గవ మ్యాచ్‌లో మూడో ఓటమి. యుకీ-వీనస్ మ్యాచ్‌లో మంచి ఆరంభాన్ని సాధించారు, మొదటి సెట్‌ను 6-3 తేడాతో సునాయాసంగా గెలుచుకున్నారు. కానీ ఆ తర్వాత మ్యాచ్‌లో పట్టు కోల్పోయారు. రెండవ సెట్‌లో నాలుగు డబుల్ ఫాల్ట్‌లతో సహా బహుళ అన్‌ఫోర్స్డ్ ఎర్రర్‌లను చేశారు. ఈ పోరులో ఎదురొడ్డి ఏడు పాయింట్ల భారీ లోటుతో 2-9తో ఓడిపోయారు. రెండు మ్యాచ్ పాయింట్లను ఆదా చేసినప్పటికీ వారు నిర్ణయాత్మక ఆటను కోల్పోయారు. అంతకు ముందు, భారత అనుభవజ్ఞుడు రోహన్ బోపన్న, అతని అమెరికన్ భాగస్వామి ఈథన్ క్విన్ కూడా టోర్నమెంట్ నుండి నిష్క్రమించారు, ఎటిపి మాస్టర్స్ 1000 టోర్నమెంట్ యొక్క మొదటి రౌండ్లోనే భారతదేశం యొక్క ప్రచారాన్ని ముగించారు.

## మహిళల 50 ఓవర్ల మ్యాచ్‌లో భారత్ విక్టరీ

### 3 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా ఓటమి




న్యూఢిల్లీ: మహిళల తొలి 50 ఓవర్ల మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై భారత్ విజయం సాధించింది. ఇండియా మూడు టి 20లలో ఓడిపోయిన తర్వాత ఈ విజయం సాధించింది. బ్రిస్బేన్‌లోని ఇయాన్ హీలీ ఓవల్‌లో బుధవారం జరిగిన తొలి మ్యాచ్‌లో కెప్టెన్ రాధా యాదవ్ బంతిని 3-45తో అద్భుతంగా ఆడింది. యస్తిక భాటియా, షఫాలీ వర్మల 77 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యం ఆస్ట్రేలియాను మూడు వికెట్ల తేడాతో ఓడించింది. మొదట బౌలింగ్ లోకి దిగిన ఇండియా మెరుగైన బౌలింగ్‌తో ఆస్ట్రేలియాను 47.5 ఓవర్లలో 214 పరుగులకు ఆలౌట్ చేసింది. రాధాతో పాటు, మిన్ను మణి, టైటాస్ సాధు 2 వికెట్లు పడగొట్టారు. ఛేజింగ్‌లో యాస్టిక 70 బంతుల్లో 59 పరుగులు చేయగా, షఫాలి 31 బంతుల్లో 36 పరుగులు చేసింది. వారి 77 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యం కేవలం 10.4 ఓవర్లలోనే ముగిసింది. రాఘవ్వీ బిస్ట్ 25 పరుగులతో అజేయంగా నిలిచింది. ఇంకా 8 ఓవర్లు మిగిలి ఉండగానే భారత్ విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న ఆస్ట్రేలియా తొలి 10 ఓవర్లలోనే తహ్లియా విల్సన్, అలిస్సా హీలీ వెనుదిరిగారు. 12వ ఓవర్లో తహ్లియా మెక్‌గ్రాత్ వెనుదిరిగినప్పుడు వారి సమస్యలు మరింత పెరిగాయి. రాచెల్ ట్రెనామన్, అనికా లియరాయిడ్ 4 వికెట్‌కు 63 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ తర్వాత ఆమె 51 పరుగుల వద్ద ధారా గుజ్జర్ చేతిలో రనౌట్ అయింది. తదుపరి అనికా 90 బంతుల్లో 8 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 92 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది. ఛేజింగ్‌లో షఫాలి వేగంగా స్కోరింగ్ చేస్తూ 36 పరుగులు చేసింది. యాస్టిక, కిమ్ గార్త్ చేతిలో బౌలింగ్ వేయడానికి ముందు తన ఇన్నింగ్స్‌లో 7 ఫోర్లు కొట్టింది.

# వాణిజ్యం

## సెన్సెక్స్ నిఫ్టీలకు ఆసియా సూచీల మద్దతు

### లాభాల్లో ముగిసిన ఈక్విటీ మార్కెట్లు

**ముంబయి, ఆగస్టు 13:** భారత్‌స్టాక్ మార్కెట్ సూచీలు మూడోరోజు లాభాల్లో ముగిసాయి. ఆసియా మార్కెట్ల సానుకూల ధోరణులు, ఆటోమెటల్; ఫార్మా షేర్లలో కొనుగోళ్ల వంటి వాటితోసూచీలు రాణించాయి. అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలు కూడా అంచనాలకు తగినట్లు రావడంతో సెప్టెంబరులో ఫెడ్ రిజర్వు వడ్డీరేట్లలోకోత ఉంటుందన్న అంచనాలతో ఆసియా మార్కెట్లతోపాటు మన మార్కెట్



సూచీలురాణించాయి. దేశీయంగాను రిటైల్‌ద్రవ్యోల్బణం 8 ఏళ్ల కనిష్టానికి చేరడం పాజిటివ్‌సెంటిమెంట్‌కు కారణం అయిందని అంచనా. ఈక్రమంలో నిఫ్టీ మళ్లీ 24,600 స్థాయికి చేరింది. ఆసియా మార్కెట్ల ధోరణులతో సెన్సెక్స్ ఉదయం 80, 492.17 పాయింట్లవదనద లాభాల్లో ప్రారంభం అయింది. రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 80,683.74 పాయింట్లవద్ద గరిష్టాన్ని తాకినసూచీ చివరికి 304.32 పాయింట్ల లాభంతో 80,539.91వద్ద ముగిసింది. నిఫ్టీ 131. 95 పాయింట్ల లాభంతో 24,619.35వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.43గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో భెల్, ఎటెర్నెల్, కోటక్ మహీంద్ర బ్యాంకు, టాటామోటార్స్, మహీంద్ర అండ్ మహీంద్ర షేర్లు లాభాల్లోముగిసాయి. ఆదానిపోర్టులు, ఐటిసి అల్ట్రాటెక్‌సిమెంట్ టైటాన్ యాక్సిస్‌బ్యాంకు షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయవిపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్‌దర 65.68 డాలర్లవద్ద కొనసాగుతుండగా బంగారం ఔన్స్ ఒక్కింటికి 3364.10 డాలర్లవద్దట్రేడ్ అవుతోంది.

## పంద్రాగస్టునుంచి ఎస్‌బిఐ ఐఎంపిఎస్ సేవల రుసుం పెంపు!




**ముంబయి, ఆగస్టు 13:** భారతీయ స్టేట్ బ్యాంకు తన తక్షణ చెల్లింపుల సేవలు ఐఎంపిఎస్ లావాదేవీల ఛార్జిలను సవరించనున్నట్లుప్రకటించింది. ఈనెల 15వ తేదీనుంచి రిటైల్‌కస్టమర్లకు ఐఎంపిఎస్‌సేవల్లో సవరణలు ఉంటాయని వెల్లడించింది. ఎక్కువ మొత్తం బదలీలకు ఈ కొత్త ఛార్జిలు వర్తిస్తాయి. అయితే కొన్ని లావాదేవీ లశ్లాబ్‌లు మాత్రం ఎలాంటి మార్పులుండవు. ఎక్కువ వవిలువలున్న ఐఎంపిఎస్ లావాదేవీలు 25 వేలకు మించి ఉంటే నామినల్ ఛార్జిలుమాత్రమే వేస్తున్నారు,. ఇపుడు ఇవన్నీ కూడా మారతాయి. ఇపుడు 25వేలవరకూ మాత్రమే నిల్‌ఛార్జిలుంటాయి. ఆన్‌లైన్ కస్టమర్లకు మాత్రం ఉచితంగానే ఉంటుంది. నిర్వహణ వ్యయాలను తగ్గించేందుకే ఈచర్యలుచేపట్టినట్లు చెపుతోంది. దేశవ్యాప్తంగా కస్టమర్లు తమ నిధులు బదలాయించుకునేసౌకర్యం ఎన్‌పిసిఐ కల్పించింది. లావాదేవీలపరిమితి ఐదు లక్షలుగా విధించింది. 25వేలకుపైబడిన లావాదేవీలనుంచి ఛార్జిలు మొదలవుతాయి. లక్ష వరకూ కూడా ఛారజ్జ రెండురూపాయలు ప్లస్ జిఎస్‌టి ఉంటుంది. ఒక లక్షనుంచి రెండు లక్షలవరకూ రూ.6 ప్లస్ జిఎస్‌టి, 2 లక్షలనుంచి ఐదు లక్షలరూపాయలవరకూ రూ.10 ప్లస్ జిఎస్టీ వంటివి వర్తిస్తాయని ఎస్‌బిఐ ప్రకటించింది. బ్రాంచ్ లావాదేవీలపరంగా ఎస్‌బిఐ ప్రస్తుతం ఉనన రూ.2 ప్లస్ జిఎస్టీని రూ.20 ప్లస్ జిఎస్టీకి సవరించింది. ప్రస్తుతం రిటైల్ కస్టమర్లకే పరిమితం అయిన ఈ ఛారజ్జలు వచ్చే సెప్టెంబరు 8 నుంచి కార్పొరేట్‌కస్టమర్లకు కూడా వర్తింపచేస్తున్నట్లు తెలిపింది. గోల్డ్, డైమండ్, ప్లాటినమ్, రోడియమ్ ఖాతాలు, ప్రభుత్వశాఖలు, ఇతర ఏజెన్సీల ఖాతాలకు ఐఎంపిఎస్ ఛార్జిలనుంచి మినహాయింపు ఉంది.

## గూగుల్‌క్రోమ్ కొనుగోలుకు పర్‌ప్లెక్సిటీ స్టార్టప్ రెడీ!

### 34.5 బిలియన్ డాలర్లకు ఆఫర్



**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** కృత్రిమ మేథ స్టార్టప్ కంపెనీ పర్‌ప్లెక్సిటీ ప్రపంచంలోనే ప్రజాదరణ కలిగిన ఓపెన్‌సోర్స్ వెబ్‌బ్రౌజర్ గూగుల్‌క్రోమ్‌ను కొనేందుకు ఆసక్తిచూపింది. అరవింద్ శ్రీనివాస్ నేతృత్వంలోని ఈ కంపెనీ గూగుల్‌కి మొత్తం 34.5 బిలియన్ డాలర్లు ఆఫర్‌చేసింది. ఈమొత్తం ఆ కంపెనీ విలువ లకంటే ఎక్కువగా ఉంది. బ్రౌజర్ పరంగా గూగుల్ క్రోమ్ గుత్తాధిపత్యంలో ఉంది. దాన్ని అమ్మేయాలని అమెరికా ప్రభుత్వంనుంచి ఒత్తిడికూడా పెరుగుతోంది. ఈక్రమంలోనే పర్‌ప్లెక్సిటీ భారీ ఆఫర్ ప్రకటించింది. డీల్‌కోసం సంస్థ బయటి ఇన్వెస్టర్ల సాయం తీసుకుంటున్నది. బహుళ పెట్టుబడిదారులు పూర్తిగా ఫైనాన్స్ చేయడానికి అంగీకరించినట్లు కంపెనీసిబిఓ దిమిత్రి షెవెలెంకో చెప్పారు. కంపెనీ జూలైలోనే 100 మిలియన్ డాలర్లు సేకరించింది. ఆ ఫండింగ్‌రౌండ్‌లో కంపెనీ మొత్తం విలువ సుమారు రూ.1.57 లక్షలకోట్లుగా లెక్కించారు. ఆలెక్కనచూస్తే కంపెనీ విలువ కంటేగూగుల్‌క్రోమ్‌కు ఆఫర్‌చేసిన మొత్తం రెట్టింపు అని భావించాలి. క్రోమ్‌కోర్ ఇంజిన్ అయిన క్రోమియంనును ఓపెన్‌సోర్స్‌గా కొనసాగిస్తాయని, ఏటా సుమారు 3 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెడతాయని హామీ ఇచ్చింది. ఈ డీల్ విజయవంతమైతే పర్‌ప్లక్సిటీని వినియోగదారుల డిఫాల్ట్ సెర్చ్ ఇంజిన్‌గా మార్చబోమనిగూగుల్‌క్రోమ్‌నే ఉంచుతామని వెల్లడించింది. అయితే క్రోమ్ విక్రయాలపై క్లారిటీలేదు. క్రోమ్‌బ్రౌజర్‌పరంగా గూగుల్ గుత్తాధిపత్యం కోసంయత్నించిందన్న ఆరోపణలునిజమేనని కొలంబియా జిల్లాకోర్టు తేల్చింది. శాంసంగ్, యాపిల్‌సహా బడా కంపెనీలతోగూగుల్ ఒప్పందాలుచేసుకుందని తర్వాత గూగుల్ సెర్చ్ డిఫాల్ట్‌గా ఉండేటట్లు వారికి చెల్లింపులుచేసిందని ఆరోపిస్తు యుఎస్.జస్టిస్ డిపార్టుమెంట్‌తోపాటు కొన్ని రాష్ట్రాలు కోర్టుకెక్కాయి. కాగా పర్‌ప్లెక్సిటీ కృత్రిమ మేధ ఆధారంగాపనిచేసే సర్చింజన్, చాట్‌జిపిటి తరహా యాప్ ఇది కామెట్‌పేరుతోబ్రౌజర్ సేవలు కూడా అందిస్తోంది. 2026 నాటికి ఈ బ్రౌజర్‌పదికోట్ల నుంచి వందలకోట్ల యూజర్లను చేరుకోవాలని కంపెనీ టార్గెట్ పెట్టుకుంది. ఇందుకోసం స్మార్ట్‌ఫోన్ తయారీదారులతో చర్చలుజరుపుతోంది.




## యుఎస్ ఖజానాకు 150 బిలియన్ డాలర్లు!

**వాషింగ్టన్, ఆగస్టు13:** అమెరికా అధ్యక్షుడుగా డొనాల్డ్‌ట్రంప్ వచ్చీరావడంతోనే ప్రవేశపెట్టిన ట్యారిఫ్‌లతో అమెరికాకోశాగారం కళకళలాడింది. గడచిన పదేళ్లలో ఇంత భారీ ఎత్తున నిధులు సమకూరిన దాఖలాలులేవని ఆర్థిక నిపుణులు చెపుతున్నారు. గతనెల 29వ తేదీనాటికి 150 బిలియన్ డాలర్లు సుంకాల వసూళ్లు ఉన్నట్లు వైట్‌హౌస్ ప్రకటించింది. ఒక్క జులైలోనే 28 బిలియన్ డాలర్లు సుంకాలరూపంలో వసూలు అయ్యాయి.ఏప్రిల్‌నుంచి ప్రారంభించిన భారీ సుంకాలతో అమెరికా ఖజానా కళకళలాడింది. అన్ని దిగుమతులపైనా కనీసం పదిశాతం సుంకం విధించారు. అదనపుసుంకాలపేరిట అమెరికా అధ్యక్షుడు 100శాతం సుంకాలు విధించిన దేశాలు కూడా ఉన్నాయి. దీనితో అమెరికా వాణిజ్యలోటు గణనీయంగా తగ్గిందని అంచనా. మొదటి నాలుగునెలల్లో సుమారు 100 బిలియన్ డాలర్లు సమకూరాయి. గత ఏడాది ఇదేకాలంలో సమకూరిన మొత్తం కంటే మూడురెట్లు అధికంగా ట్యారిఫ్‌లరూపంలో వసూళ్లు ఉన్నట్లు తేలింది. ఈ ట్యారిఫ్‌లతో అమెరికా ఖజానాకు సాలీనా 300 బిలియన్ డాలర్లవరకూ సమకూరుతాయని వాణిజ్య మంత్రి హోవార్డ్ లుత్నిక్ ప్రకటించారు. నెలవారీగా కూడా సగటున 50 బిలియన్ డాలర్లు వస్తాయని ఆయన చెప్పారు. దిగుమతులపరంగా ఇరుగుపొరుగు దేశాలనుంచి వస్తుంటే విదేశీ ఉత్పత్తులపై యుఎస్ కస్టమ్స్ బోర్డర్ ప్రొటెక్షన్ వ్యవస్థ ఓడరేవుల్లోనే వసూలుచేసి ట్రెజరీ విభాగం సాధారణ ఫండ్‌కు పంపిస్తుంది. ఇక కాంగ్రెస్ ప్రతినిధుల సభ ఈ మొత్తం ఎలా వ్యయంచేయాలన్నది నిర్ణయిస్తుంది. అయితే ఈ ట్యారిఫ్‌ల కారణంగా అమెరికాలోధరలు భారీగా పెరుగుతున్నాయి. ట్రంప్ పెంచిన సుంకాల భారాన్ని దిగుమతి దారులు, అమెరికా కంపెనీలు చివరకు వినియోగదారులపైనే వేస్తుండటంతో కొనుగోళ్ల భారం అయ్యాయి.

ట్యారిఫ్ రాబడుల వల్ల ఫెడరల్‌ప్రభుత్వ ఆర్థికలోటు 1.3 లక్షలకోట్ల డాలర్లను గణనీయంగా తగ్గించుకోవచ్చని అంచనా. ఈ ట్యారిఫ్‌లలోఅమెరికన్లకు రిబేట్ ఉంది. అయితే వీటిని ప్రతినిదులసభ ఆమోదించాలి. ట్రంప్ అమలుకనఉ తెచ్చిన వన్‌బిగ్ బ్యూటిఫుల్ బిల్‌ద్వారా వచ్చే దశాబ్దకాలంలో 3.4లక్షలకోట్లు రుణఖాతాకు తోడవుతాయని నిపుణుల అంచనా. అయితే ట్యారిఫ్‌లవల్ల ఎగుమతిదేశాలు కూడా సుంకాలు విధిస్తాయని గతంలోచైనా ఉత్పత్తులపై 370 బిలియన్ డాలర్లమేర సుంకాలువేస్తే అమెరికా వ్యవసాయ ఎగుమతులపై 27 బిలియన్ డాలర్లమేర చైనా సుంకాలువేసింది. ట్రంప్ విధించిన ట్యారిఫ్ రాబడులు అమెరికా రుణభారాన్ని పూర్తిగా భర్తీచేయలేవు. మొత్తం దేశ రుణభారం 36 లక్షలకోట్ల డాలర్లుగా ఉంది. ఆర్థికవేత్తలు ఇప్పటికే హెచ్చరికలుచేస్తున్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.